
'ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంత కృషి చేయడానికైనా నేను సిద్ధం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16+40 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 6.00 సంపుటి: 10 సంచిక: 342

ఆదివారం 4-3-2018

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

SUNDAY Special



ఎందుకంటే నువ్వున్నావ్

శ్రీదేవి పెద్ద కుమార్తె జాన్వీ అంతరంగం

- ఫ్యామిలీలో



ఇక చెప్పకోం.. చేసి చూపిస్తాం

మహిళలు ఎదగడానికి ఆకాశమే హద్దు అంటున్న గుత్తా జ్వాల

- ఫ్యామిలీలో

చలో ఢిల్లీ!

తెలంగాణవాడి సత్తా చూపిస్తా: సీఎం కేసీఆర్



- దేశంలో గుణాత్మక మార్పు కోసం కొత్త కూటమి రావాల్సిందే
- ఇందుకు ఇప్పటికే ప్రయత్నాలు మొదలయ్యాయి
- చాలా పార్టీల నేతలతో మాట్లాడుతున్నాం
- కాంగ్రెస్, బీజేపీ మినహా మిగిలిన పార్టీలను ఏకం చేస్తా
- అవసరమైతే నేనే నాయకత్వం వహిస్తా
- 70 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీ చేసిందేముంది?
- ఉత్తమ్ గడ్డాలు పెంచితే అధికారంలోకి వస్తరా

" రైతుల సమస్యలపై 70 నిమిషాలు మాట్లాడితే 2 నిమిషాల్లో వచ్చినదాన్ని పట్టుకుని 'గాడు' అని చిత్రీకరించి చొక్కాలు చించుకుంటున్నారు. మిగిలిన 68 నిమిషాల్లో మాట్లాడిన అంశాలకు భయపడే గాయి గాయి చేస్తున్నరు.

సాక్షి, హైదరాబాద్

''తెలంగాణవాడి సత్తా ఏంటో దేశానికి చూపిస్తా. ఐదారేళ్లు మినహా దేశాన్ని కాంగ్రెస్, బీజేపీలే పాలించాయి. దేశాన్ని 70 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీతో అధికార మార్పిడి తప్ప గుణాత్మకమైన మార్పు ఏమీ లేదు. గుణాత్మక మార్పు కోసం కొత్త రాజకీయ కూటమి రావాల్సిందే. ఇందుకు ఇప్పటికే ప్రయత్నాలు ఆరంభమయ్యాయి. దేశంలోని చాలా పార్టీల నేతలతో మాట్లాడుతున్నాం. నేనే కాకుండా మాట్లాడాల్సిన వాళ్లు కూడా మాట్లాడుతున్నరు. మొన్న ఢిల్లీలో సీతారాం ఏచూరితో మాట్లాడిన. దేశంలో గుణాత్మక మార్పుకోసం పెద్ద ప్రయత్నమే జరుగుతోంది. నాకున్న శక్తి మేరకు అవసరమైతే దానికి నేను నాయకత్వం వహిస్తా..''అని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఉద్ఘాటించారు. థర్డ్ ఫ్రంట్ కావొచ్చు, మరో ఫ్రంట్ కావొచ్చు.. మార్పు కోసమే దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం ప్రగతి భవన్‌లో విలేకరుల సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా దేశ రాజకీయాలకు

మిగతా 2వ పేజీలో ▶

ముట్టుకుంటే భస్మమే!

- ప్రధానిని విమర్శించొద్దని రాజ్యాంగంలో ఉందా?: కేసీఆర్
- 12 నుంచి బడ్జెట్ సమావేశాలు

2 లో

ఆ రోజు ఏం జరిగిందంటే..

12 లో

టీఆర్ఎస్ నేతలే టార్గెట్

- దాడులు తప్పవు: మావోయిస్టు పార్టీ ప్రతినిధి జగన్ హెచ్చరిక
- ఎన్‌కౌంటర్‌లో పెద్ద నేతలెవరూ చనిపోలేదని వెల్లడి

- 16లో

'ఎర్ర'కోటలో కాషాయం


త్రిపురలో వామపక్ష కూటమికి బీటలు

- మాణిక్ 'సర్కారు'ను కూలదోసిన కమలదళం
- మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ హవా
- నాగాలాండ్ ప్రభుత్వంలో భాగస్వామి!
- మేఘాలయలో హంగ్.. అతిపెద్ద పార్టీగా కాంగ్రెస్
- అధికారంకోసం చిన్న పార్టీలతో 'హస్తం' బేరసారాలు

5 లో


2

భారత పురాణాల్లో రెజ్లింగ్ (మల్లయుద్ధం) ప్రస్తావన ఉంది. మహాభారతంలో భీముడు ప్రసిద్ధ మల్లయోధుడిగా గుర్తింపు పొందాడు. జరాసంధుడు, దుర్యోధనుడు, కర్ణుడికి కూడా మల్లయుద్ధంలో మంచి ప్రావీణ్యం ఉంది.





ఇది 'అణు' విమానం



ఈ ఫొటోలో ఉన్నది ఓ విమానం. అంతరిక్షంలోకి వెళ్లే నౌకలా ఉందనుకుంటున్నారా.. అయితే సాధారణ మానవులు ప్రయాణించేందుకే దీన్ని రూపొందించా రు. అసలు విశేషమేంటంటే ఇది మామూలు విమానాలు నడిచే ఇంధనంతో కాకుండా అణుశక్తితో నడుస్తుంది. అంటే విమానయాన రంగంలో ఇదొక సంచలనంగా చెప్పుకోవచ్చు. దీని వేగం ఎంతో తెలుసా గంటకు 1,852 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుందట. దీని నుంచి కొంచెం కూడా కార్బన్ వెలువడదట. ఈ విమానాన్ని డిజైనర్ ఆస్కార్ విన్సల్స్ రూపొందించారు. దీనికి పెట్టిన పేరు 'మాగ్నావెమ్' అంటే పెద్ద పక్షి అని అర్థం. లండన్ నుంచి న్యూయార్క్‌కు 3 గంటల్లోనే ఈ రెండు నగరాల మధ్య ప్రయాణం సాగించొచ్చట. రియాక్టర్ దీనికి కావాల్సిన ఇంధనాన్ని సమకూరుస్తుందట. ఇందులో దాదాపు 500 మంది ప్రయాణికులు ప్రయాణించొచ్చని చెబుతున్నారు. అయితే ఇది మన ముందుకు రావాలంటే ఇంకో పదేళ్లు పడుతుందట.

చలో ఢిల్లీ!

► మొదటి పేజీ తరువాయి

సంబంధించిన అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, పార్టీ ఎంపీలు 16 మందితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఆరోగ్యం సహకరిస్తే, అవకాశం వస్తే తెలంగాణవాడి సత్తా ఏమిటో ప్రధాని మోదీనే కలిసి చూపిస్తానన్నారు. రాజకీయాల్లో ఊహించని మార్పులెన్నో జరుగుతుంటాయి.. అందుకు ఉదాహరణగా దేశంలో మూడు సందర్భాలను ఉటంకించారు. "జనతా పార్టీ పుట్టిన 60 రోజుల్లోనే అధికారంలోకి వచ్చింది. ఎన్టీఆర్ నేతృత్వంలో టీడీపీ 9 నెలలో అధికారంలోకి వచ్చింది. టీఆర్ఎస్ పుట్టిన 60 రోజులకే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించింది. వచ్చే ఎన్నికల్లో వందశాతం మార్పు వస్తుంది. దేశంలో కాంగ్రెస్, బీజేపీ మినహా మిగిలిన పార్టీలను ఏకం చేస్తా. అవసరమైతే దానికి నాయకత్వం కూడా వహిస్తా. ఇందుకు ఢిల్లీకి బహిరంగంగానే వెళ్తా. ఇందులో రహస్యమేమీ లేదు. ఢిల్లీకి వెళ్లే ముసుగు కప్పుకుని వెళ్ల. భాజాప్తా వెళ్లే రాజకీయంగానే అందరితో చర్చిస్తా"అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ యేతర కూటమి కోసం ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయన్నారు. దేశాన్ని ఏకం చేయాల్సిన అవసరం ఉందని, ఇందులో ఎవరెవరు ఉంటారో స్పష్టత రాలేదన్నారు.

గాయిగాయి చేస్తున్నారు... దేశంలో రైతాంగం అసహనానికి గురవుతోందని, ఇంకా వారి సహనాన్ని పరీక్షించొద్దని సీఎం అన్నారు. "రైతుల సమస్యలపై 70 నిమిషాలు మాట్లాడితే కేవలం రెండు నిమిషాల్లో వర్నించిందన్న పట్టుకుని 'గాడు'అని చిత్రీకరించి చొక్కాలు చించుకుంటున్నారు. మిగిలిన 68 నిమిషాల్లో మాట్లాడిన అంశాలకు భయపడి, ఆ రెండు నిమిషాలను పట్టుకు గాయిగాయి చేసి లొల్లి పెడుతున్నరు. నేను చెప్పిన సిద్ధాంతాలు, అంశాల విషయంలో కాంగ్రెస్, బీజేపీలు దొందూదొందే. దేశంలో గుణాత్మక మార్పు రావడం లేదు. ఏదో జరుగుతుందని చూడటం కాదు. చాలా సీరియస్‌గా ఏదో ఒకటి జరగాల్సిన అవసరం ఉంది. 70 ఏళ్ల నుంచి ఇదే మూసలో పోయి, ఈ దేశం ఇట్లే బీరిపోవాల్సిన అవసరం లేదు. దేశ రాజకీయాల్లో అనేక విషయాల్లో తప్పకుండా ప్రబలమైన మార్పు రావాలి. దానికి నేను కట్టుబడి ఉన్న. ఏ పరిస్థితిలో దానిపై ఏ పార్టీ నిలబడుతుందని"అని స్పష్టంచేశారు. రాష్ట్రంలో బీజేపీని ఒక రాజకీయ పార్టీగానే గుర్తించబోమన్నారు. బీజేపీకి ఇప్పుడున్న సీట్లు కాపాడుకోవడం కాదు, ఒక్క సీటు కూడా రాదని వ్యాఖ్యానించారు. ప్రజలకు సేవ చేసి, మెప్పించి అధికారంలోకి రావాలన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలాగా గడ్డాలు పెంచి, సన్యాసంలో కలిసిపోతామంటే ప్రజలు గెలిపిస్తారా అని ప్రశ్నించారు. రాజకీయ సన్యాసాలు అంటూ పాతకాలం రాజకీయాలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అలాగే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తారో లేదో చెప్పాలని కేంద్రాన్ని నిలదీశారు. ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ గెలుపుపై మాట్లాడుతూ.. అలాంటి విజయాలు సహజమేనని పేర్కొన్నారు. ఈ నిమిషానికి ఈ ఫలితాలుంటాయని, రేపటికి మారిపోతాయని చెప్పారు.

కాలుష్య ప్రమాణాలు పాటించకుంటే చర్యలు

- 'ఫార్మా' ప్రతినిధులతో పరిశ్రమల మంత్రి కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ఫార్మా కంపెనీలు నిర్దేశిత కాలుష్య నియంత్రణ ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడబోమని రాష్ట్ర పరిశ్రమల మంత్రి కె. తారకరామారావు హెచ్చరించారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఆయన చెప్పారు. శనివారం కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ఆయన బల్క్ డ్రగ్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (బీడీఎంఏ) ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ దేశ ఫార్మా రాజధానిగా హైదరాబాద్‌ను తయారు చేసేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను తమ ప్రభుత్వం అందిస్తుందని, అందులో భాగంగా ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సిటీ ఏర్పాటులో కాలుష్య సమస్య లేకుండా అత్యుత్తమ సాంకేతిక పద్ధతులను పాటిస్తున్నామని చెప్పారు.

'ఔటర్'వెలుపలికి కాలుష్య కారక పరిశ్రమలు

హైదరాబాద్‌లోని కాలుష్య కారక పరిశ్రమలను ఔటర్‌రింగ్ రోడ్డు అవతలకు తరలించే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. క్లస్టర్ల వారీగా పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని పారిశ్రామిక వాడల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో కంపెనీలు పాలుపంచుకోవాలని కోరారు. మంత్రి విజ్ఞప్తి మేరకు పటాన్‌చెరువు, బొల్లారం ప్రాంతాల్లో చెరువులు, జలవనరుల అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.

ముట్టుకుంటే భస్మమే!

ప్రధానిని విమర్శించొద్దని రాజ్యాంగంలో ఉందా? • విమర్శించడం ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కు: కేసీఆర్

- దేశంలో మాట్లాడినోళ్లందరినీ జైలుకు పంపిస్తారా? • నేను చేసిందేంటి.. నేను జైలుకు వెళ్లేదేంటి?
- ప్రధాని గురించి తప్పుగా మాట్లాడలేదు • లేనిదానిని ఉన్నట్లు చిత్రికరించారు.
- కాంగ్రెస్‌లో ఓ మెంటల్ కేసు ఉంది • పిచ్చిప్రేలాపనలు చేసుకుంటూ బస్సుయాత్రలు
- విభజన హామీలపై కేంద్రంపై పోరాడతామని వెల్లడి



శనివారం ప్రగతిభవన్‌లో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్. చిత్రంలో ఎంపీలు వినోద్‌కుమార్, బాల్క సుమన్, కవిత

సాక్షి, హైదరాబాద్:

ఎవరినైనా విమర్శించడం ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కు అని, ప్రధాన మంత్రిని విమర్శించకూడదని రాజ్యాంగంలో ఉందా అని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రశ్నించారు. బీజేపీ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, కొన్ని సందర్భాల్లో కొందరిని ముట్టుకుంటే భస్మమవుతారని వ్యాఖ్యానించారు. బీజేపీ, కాంగ్రెస్‌లపై తాను చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నానని.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై పోరాడతామని స్పష్టం చేశారు. సోమవారం నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వైఖరిపై చర్చించేందుకు టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ శనివారం పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ అధ్యక్షతన ప్రగతిభవన్‌లో సమావేశమైంది. అనంతరం కేసీఆర్ విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోదీపై తప్పుడు వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ నేతలు విమర్శలు గుప్పించిన నేపథ్యంలో తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే..

"మాట్లాడితే జైలుకు పంపుతారా?

ఒకాయనేమో ప్రధానమంత్రినే విమర్శిస్తారా? అంటున్నడు. ప్రధానమంత్రిని విమర్శించవద్దని రాజ్యాంగంలో ఎక్కడైనా ఉందా? ఇది ప్రజాస్వామ్యం. అవసరమని భావించినప్పుడు దేశంలో ఎవరినైనా సరే విమర్శించే అవకాశం ఇస్తది ప్రజాస్వామ్యం. కేసీఆర్‌కు జైలుకు పోవాలని ఉందా? అని ఓ బీజేపీ ఎమ్మెల్యే మాట్లాడుతరు. అంటే జైలుకు పంపుతారా? దేశంలో మాట్లాడినోళ్లందరినీ జైలుకు పంపిస్తారా? ఇదేం రాజకీయం నాకర్థం కాదు. ఇదేమైన తానాషాహీనా? ఎవరినైనా సరే.. మేమేదో చేయగలం అనుకుంటే కష్టం. కొన్ని సందర్భాల్లో కొందరిని ముట్టుకుంటే భస్మమైతరు. ఏం జైలుకు వెళ్తరండి? నాకున్నదేంటి.. నేను జైలుకు వెళ్లేదేంటి? బీజేపీ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. తమ పరిధిలో ఉండి మాట్లాడాలి.

పిచ్చి పనులు చేసే అవసరం లేదు..

ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీలకు చందాలిస్తరు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయాలు ఎలా నడుస్తాయో టీఆర్ఎస్ రాజకీయాలు సైతం అలానే నడుస్తాయి. ఆ సమయం వస్తే మాకు కూడా బోలెడు మంది సానుభూతిపరులున్నరు. పార్టీ సభ్యులే 70 లక్షల మంది ఉన్నరు. ఎన్నికల్లో పిచ్చి పిచ్చి పనులు చేసే అవసరం మాకు లేదు. మేము కడుపుగట్టుకొని, నోరు గట్టుకొని అద్భుతమైన పాలన కొనసాగిస్తున్నం. ఈ ప్రధాన మంత్రే నాకు పది సార్లు కితాబిచ్చారు. దేశంలో కరెంట్ ప్రాజెక్టులు అంతా ప్రైవేటు వారికి ఇస్తే.. ఈయనొక్కరే బీహెచ్ఈఎల్‌కి ఇచ్చిండని పొగిడిండు. ఇక మేం చేసిన కుంభకోణం ఏంటి.. ఎవరూ మమ్మల్ని ఏమీ చేయలేరు. అంత నిటారుగా ఉన్నం.

కేసీఆర్ ఎవరికీ భయపడడు..

మాకున్న ఆస్తులుగానీ తోకలు గానీ అంతా బహిరంగమే. మా కుటుంబం కలిసి ఇంతకు మించి ఆస్తులు వద్దని తీర్మానం కూడా చేసుకున్నం. దుర్మార్గమైన ఆస్తులు, సంపాదన అక్కర లేదని అనుకున్నం. కాబట్టే మాకు ఎంత ఉందో ఎప్పటికప్పుడు నికరంగా నా జేబుకు ఉండే పెన్నుతో సహా ప్రతి సంవత్సరం ఐటీ లెక్కలు సమర్పిస్తున్నం. మేం సన్నాసులం కాదు. ఎన్నికల్లో నిలబడ్డప్పుడు అఫిడవిట్లు సమర్పిస్తం. దాని ప్రకారమే కచ్చితత్వంతో ఉన్నం. అంతకు మించి మమ్మల్ని ఎవరూ ఏం చేయగలిగింది లేదు. దొంగ పనులు, తప్పు పనులు, కుంభకోణాలు చేసినోళ్లు, అక్రమ సంపాదన చేసుకున్నోళ్లు భయపడుతరు. కానీ కేసీఆర్ భయపడడు. మేం భయపడం. ఆ అవసరం లేదు. ముట్టుకుంటే తెలుస్తుంది కథేంటో..

అనకున్నా.. అన్నట్లు చిత్రీకరించారు..

ప్రధానమంత్రి గారినో లేక మరొకరినో తూలనాడిన అని మాట్లాడుతున్నరు. అది వంద శాతం శుద్ధ తప్పు. దానిని ఖండిస్తున్న. లేనిదానిని ఉన్నట్లు చిత్రికరించారు. నేను అనలేదు. నిజంగానే అన్నానా? అని టేప్ తెప్పించుకుని చూసిన. ప్రధాన మంత్రి గారికి అని, మోదీ గారికి అని స్పష్టంగా చెప్పినట్లు ఉంది. దాన్ని 'గాడికి'అన్నట్లు మాట్లాడుతున్నరు. ఇక నేనేం చెప్పలేను. ప్రధాన మంత్రిని మేమే కించపర్చుకుంటమంటే మీ ఖర్మ తప్ప మేమేం చేసేది లేదు. నాకు వ్యక్తిగతంగా మోదీతో పంచాయితీ లేదు. ఆయనంటే గౌరవం ఉంది. మోదీ, నేను మంచి స్నేహితులం. మధ్యలో ఉన్నవారే పరేషాన్ అవుతుండ్రు. నేను మాట్లాడిన సందర్భం వింటే ప్రతి ఒక్కరికి సులువుగా అర్థం అవుతుంది. అక్కడ 'గాడు'లాంటి మాటను అనాల్సిన అవసరం కూడా లేదు. రెండు సందర్భాల్లో వాడు వీడు అని పదజాలం మాట్లాడిన. మోదీ గారిని కాదు. ఒక సందర్భంలో.. కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా, బీజేపీ అధికారంలోకి వచ్చినా.. 70 ఏళ్లలో వీరు చేసిందేమీ లేదన్న. ఇదే పాత చింత కాయ పచ్చడి తప్ప మరేం రాదని చెప్పిన. ఆ మాటలకు నేను కట్టుబడి ఉన్న. ఆ విషయంలో నా వైఖరిలో మార్పు లేదు.

రాజకీయాల గురించి మాట్లాడిన..

తర్వాత వాడు వీడు అనే పదాన్ని ఏపీ రాజకీయాలకు సంబంధించి మాట్లాడిన. నేను చెప్పిందేమిటంటే.. 30 ఏళ్లుగా ఎంపీగా, ఎమ్మెల్యేగా ఉన్న. అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్న. టీడీపీ అధికారంలో ఉంటే అసెంబ్లీకి కాంగ్రెస్ పార్టీ వాడు జొన్న కంకులు, ఎండిపోయిన వరి నార్లు, కందులు తీసుకొచ్చిండ్రు.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ వాడు తీసుకొచ్చిండు.. వీడు అధికారంలో ఉంటే వాడు తెచ్చిండు.. వాడు అధికారంలో ఉంటే వీడు తెచ్చిండు.. కానీ పల్లెల్లో మాత్రం కరెంట్ ఇవ్వలేదు. అదొకటి గులాబీ జెండా మాత్రమే తెచ్చిందని చెప్పిన.. అంతకు మించి ఎవరిని దూషించలేదు. దూషించే అలవాటు నాకు లేదు. తెలంగాణలో రోజూ ప్రజలు మాట్లాడే సాధారణ భాషే మాట్లాడిన. లేని రావత్తులు, కావత్తులు పెట్టి సంస్కృతాలు మాట్లాడడం నావల్ల కాదు. ప్రజలతో మాట్లాడుతున్నప్పుడు సింపుల్ వ్యవహారిక భాషలో మాట్లాడుతం. మీ కోసం నా భాష మార్చుకోను. మార్చుకోవాల్సిన ఖర్మ నాకు లేదు

దృష్టి సారించుకొమ్మనండి

నిర్మలా సీతారామన్ వచ్చి ఇకపై తెలంగాణపై దృష్టిసారిస్తదంటరు. ఎవరు వద్దన్నరు. నాకర్థం కాదు. ఎవ్వరైనా ఆగబట్టినరా? ఇప్పటిదాక ఎవరో ఆగబట్టినరట.. బతిమిలాడారట.. దృష్టి రోజూ సారించుకోమ్మనండి. గంట గంటకు సారించుకొమ్మనండి. ఇదో పెద్ద జోక్.

చాలెంజ్.. కాంగ్రెస్ 10 సీట్లు దాటదు

కాంగ్రెస్ పార్టీ ఎన్ని సర్కస్ ఫీట్లు చేసినా 2019 ఎన్నికల్లో 10 సీట్లు దాటదు. నేను చాలెంజ్ చేస్తున్న. అది కూడా మేం పట్టించుకోకపోతనే. బీజేపీ మొత్తం గల్లంతయ్యే పరిస్థితి. ఉన్న సీట్లు వస్తే చానా గొప్ప. బీజేపీకి తెలంగాణ ఉన్న సీట్లు ఎన్ని? అసలు ఆ పార్టీ తెలంగాణలో ఉందా? పెద్ద జోకు కాకపోతే? మేమే ప్రత్యామ్నాయమని లక్ష్మణ్ అప్పుడప్పుడు పెద్ద జోకులు మాట్లాడుతారు. వరంగల్ ఉప ఎన్నికల్లో అమెరికా నుంచి బీజేపీ తరఫున డాక్టర్ దేవయ్యని పెట్టారు. మాకు 4.60 లక్షల మెజారిటీ వచ్చింది. బీజేపీ పార్టీని మేం రాజకీయ పార్టీగా పరిగణించం.

సన్యాసం తీసుకుంటే మాకేంటి?

సర్వేలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోసం చేయించినమా? మా కోసం మేం చేయించుకున్నం. మా పొజిషన్ ఎలా ఉందో తెలుసుకోవడానికి, ప్రజలు మమ్మల్ని, మా పార్టీని, మా నాయకులను ఏం అనుకుంటున్నరో తెలుసుకోవడానికి చేసుకున్నం. రెండు సర్వేలు చేయించుకున్నం? రెండు సర్వేలు కలిపి ఆరున్నర లక్షల శాంపిల్స్. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల మందితో సర్వే జేసినం. ఒక సర్వేలో 106 గెలుస్తామని, మరోక దాంట్లో 103 గెలుస్తమని వచ్చింది. నేనేం జేయాలె దానికి. ఒకాయనేమో నేను సన్యాసం తీసుకుంట అంటడు. నువ్వు సన్యాసం తీసుకుంటే మాకేంటి?

పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నరు

కాంగ్రెస్ వారికి మెంటల్ కేసు ఉంది. వారి నిరాశ, నిస్పృహలను ప్రజలకున్నట్లు భావించుకుని పిచ్చి ప్రేలాపనలు చేసుకుంటూ పోతున్నరు. వారి బస్సు యాత్రకు ఐదారు వేల మందికి మించి రావట్లేదు. వీరి వెంబడిపోయినోళ్లే సగం మంది ఉన్నరు. పదేళ్ల కాంగ్రెస్ పాలనలో 23 జిల్లాలపై రూ.1.19 లక్షల కోట్ల పెట్టుబడి వ్యయం చేస్తే.. కేవలం నాలుగేళ్ల టీఆర్ఎస్ పాలనలో 10 జిల్లాల్లో మేం రూ.1.15 లక్షల కోట్ల వ్యయం చేశాం. మేం చేస్తున్న పనులన్నీ ప్రజలకు తెలుసు.

కేంద్రాన్ని నిలదీస్తాం


రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు అమలు కాలేదు. వాటిపైనే పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, పోరాటం చేయాలని అనుకున్నం. చాలా సందర్భాల్లో దరఖాస్తులు ఇచ్చినం. ప్రతినిధి బృందాల రూపంలో వెళ్లి చెప్పినం. మా పార్లమెంటరీ పార్టీ లోక్‌సభ, రాజ్యసభ నాయకులు సైతం వెళ్లి మాట్లాడారు. మంత్రులు కూడా వెళ్లి చెప్పారు. కానీ ఆశించిన ప్రతిస్పందన రాలేదు. ముఖ్యంగా రిజర్వేషన్ల విషయాన్ని ప్రధానికి స్వయంగా నేనే చెప్పడం జరిగింది. 70 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఇంకా రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం వద్ద పెట్టుకోవడం సరికాదు. అసెంబ్లీలో తీర్మానం చేసినప్పుడు కూడా ఈ మాట బలంగా చెప్పి కేంద్రానికి పంపించినం. దానిపైనా స్పందన లేదు. ఈ విషయంలో పాత పద్ధతిని యథాతథంగా కొనసాగిస్తామన్నది కేంద్రం అభిప్రాయం. దీనికి వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటం చేస్తాం. రిజర్వేషన్ల విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఉన్నా రాజ్యాంగ సవరణ చేయవచ్చు. రాజ్యాంగ సవరణకు దేశవ్యాప్తంగా డిమాండ్ ఉంది. కేంద్రం అనుకుంటే ఆర్టికల్ 16ను సవరించేందుకు అవకాశం ఉంది. రాజ్యాంగ సవరణ చేస్తే అన్ని రాష్ట్రాలు మద్దతిస్తాయి. కానీ ఈ విషయంలో కేంద్రం పెత్తనాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేదు. పునర్విభజన చట్టం హామీ మేరకు రాష్ట్రానికి పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందించాలని లోక్‌సభలో పోరాడతాం. రెండు రాష్ట్రాలకు ప్రోత్సాహకాలిస్తామని చెప్పి ఏం ఇవ్వలేదు. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లకు ఇస్తున్న విధంగా ఇస్తేనే కొత్తగా ఏర్పడిన రాష్ట్రాల్లో పెట్టుబడులు వస్తాయి. ఉపాధి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని మా పార్టీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తెస్తారు. తెలంగాణకు రావాల్సిన బయ్యారం ఉక్కు కర్మాగారంతోపాటు గత బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి ఇచ్చిన హామీలు ఎయిమ్స్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం కేంద్రాన్ని నిలదీస్తాం.

అదనంగా ఒక్క రూపాయి ఇవ్వలేదు

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అదనంగా ఒక రూపాయి ఇచ్చింది లేదు. రాజ్యాంగం ప్రకారం పన్నుల వాటాతో పాటు ఆర్థిక సంఘం నిధులు కలిపి నాలుగేళ్లలో రూ.81,362 కోట్లు మాత్రమే వచ్చాయి. ఇదే నాలుగేళ్లలో తెలంగాణ నుంచి అంతకు నాలుగు రేట్లు పన్నులు కేంద్రానికి వెళ్లాయి. మిషన్ భగీరథకు రూ.19 వేల కోట్లు, మిషన్ కాకతీయలకు రూ.5 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసినా ఒక్క రూపాయి ఇవ్వలేదు. కేంద్ర ప్రయోజిత పథకాలకు సైతం నాలుగేళ్లలో రూ.23 వేల కోట్లే ఇచ్చారు. మా హక్కు కోసం పోరాడుతాం.

12 నుంచి బడ్జెట్ సమావేశాలు

ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఈ మేరకు చెప్పారు. 14, 15న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది.



'పౌర సరఫరాల' సంస్కరణలు దేశానికే ఆదర్శం

- కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ కార్యదర్శి రవికాంత్
- రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించిన కేంద్ర బృందం
- ఎఫ్‌సీఐ బకాయిలు త్వరగా చెల్లించాలి: సీవీ ఆనంద్

సాక్షి, హైదరాబాద్: సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో రాష్ట్ర పౌర సరఫరాల కృషి అభినందనీయమని కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ కార్యదర్శి రవికాంత్ అన్నారు. పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యతనిస్తూ పౌరసరఫరాల శాఖలో తలపెట్టిన వినూత్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని ప్రశంసించారు. ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఓపీఎంఎస్), కమాండ్ కంట్రోల్ సెంటర్, గోదాముల్లో సీసీ కెమెరాలు, టీ-రేషన్ యాప్ చాలా బాగున్నాయని కొనియాడారు. రెండ్రోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ బృందం సభ్యులు శనివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. అలాగే కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరును పరిశీలించారు. రేషన్ సరుకులు తరలించే వాహనాల కదలికలను, రాష్ట్రవ్యాప్తంగా పౌర సరఫరాల సంస్థ గోదాముల్లో జరిగే వ్యవహారాలను సీసీ కెమెరాల ద్వారా వీక్షించారు. రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంస్కరణలపై కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ముషీరాబాద్‌లోని ఎంఎల్ఎస్ పాయింట్‌లో సీసీ కెమెరాల పనితీరును, రేషన్ బియ్యం నాణ్యతను పరిశీలించారు. పంజగుట్టలోని రేషన్‌షాపులో ఈ-పాస్ విధానం అమలు తీరుతో పాటు అక్కడి లబ్ధిదారులతో ముచ్చటించారు.

భారం పడకుండా చూడండి

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు బాధ్యతను పూర్తిగా రాష్ట్రాలకు అప్పగించడంతో ఆర్థిక భారం పడుతోందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్రాలపై భారం పడకుండా ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలను త్వరగా విడుదలయ్యేలా చూడాలన్నారు. గన్నీ సంచులకు సంబంధించి పాత విధానాన్నే కొనసాగించాలని కోరారు.

'రెడ్ జోన్'లో గ్రీన్‌హౌస్!

కూరగాయలు సాగుచేసి నష్టపోతున్న రైతులు ● గత్యంతరం లేక మధ్యలోనే వదిలేస్తున్న వైనం



ఈ రైతు పేరు నాగి రెడ్డి.. ఖమ్మం జిల్లా ఎర్రు పాలెం మండలం లక్ష్మీపురం. రెండేళ్ల కింద ఎకరా విస్తీర్ణంలో గ్రీన్‌హౌస్ సాగు మొదలుపెట్టారు. రూ.10లక్షలు అప్పుచేసి మార్జిన్ మనీగా ప్రభుత్వానికి చెల్లించారు. భూమిలో మట్టి మార్పు, ఎరువులు, విత్తనాలు, ఇతర ఖర్చులకు మరో రూ.5 లక్షలు ఖర్చు చేశారు. గ్రీన్‌హౌస్‌లో క్యాప్సికం, టమాటా సాగుచేశారు. కానీ దిగుబడులు సరిగా రాలేదు. సీజన్‌లో టమాటా బాగా పండినా ధర లేక నష్టం వాటిల్లింది. ఏడాదిగా గ్రీన్‌హౌస్‌ను ఖాళీగా ఉంచారు. ఇప్పుడా భూమిని అమ్మకానికి పెట్టారు.



నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మం డలం మారెపల్లికి చెందిన ఈ రైతుపేరు రాజిరెడ్డి. రెండేళ్ల క్రితం మూడెకరా ల్లో గ్రీన్‌హౌస్ సాగు మొదలుపెట్టారు. కీరా, క్యాప్సికం, టమాటా పంటలు వేశారు. టమాటా ఏపుగా పెరిగినా దిగుబడి రాలేదు. గతేడాది క్యాప్సికం వేసినా.. గ్రీన్‌హౌస్ నిర్మాణం దెబ్బతిని పంటకు నష్టం వాటిల్లిందని వాపోతున్నారు. మార్కెటింగ్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని పేర్కొంటున్నారు.



ఏడాదిగా నిరుపయోగంగా ఉన్న నాగిరెడ్డి గ్రీన్‌హౌస్

.. రాష్ట్రంలో గ్రీన్‌హౌస్ రైతుల వెతలు ఇవి. గ్రీన్‌హౌస్‌లో కూరగాయలు సాగు చేసిన రైతులంతా నష్టాలపాలై అప్పుల్లో కూరుకుపోతున్నారు. ప్రభుత్వం గ్రీన్‌హౌస్ సాగుకు ప్రోత్సాహం కోసం 75 శాతం సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రీన్‌హౌస్ సాగుకు ఎకరానికి దాదాపు రూ.40 లక్షల వరకు ఖర్చయితే.. ప్రభుత్వమే రూ.30 లక్షలు భరిస్తుండగా, రైతులు రూ.10 లక్షలు చెల్లిస్తున్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 1,042 ఎకరాల్లో గ్రీన్‌హౌస్‌లకు అనుమతి ఇచ్చారు. అందులో 600 ఎకరాల్లో జరబెర, 150 ఎకరాల్లో గులాబీ, చామంతి తదితర పూల సాగు జరుగుతోంది. మిగతా 292 ఎకరాల్లో రైతులు కూరగాయలు సాగు చేస్తున్నారు. అయితే సరైన విత్తనాలు, సాంకేతిక అవగాహన కరువై నష్టాలపాలవుతున్నారు. –సాక్షి, హైదరాబాద్

పూలతో లాభాలు

జరబెర వంటి పూల సాగుతో రైతులు లాభాలు పొందుతున్నారు. కూరగాయల సాగుతో మాత్రం చాలా చోట్ల నష్టాలే వస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో అయితే పూల సాగులోనూ పెద్దగా లాభాలు రాని పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. రైతులకు అవగాహన లేకపోవడం, అధికారుల నుంచి సహకారం లభించకపోవడం, వాతావరణంలో వచ్చే మార్పులను అంచనా వేసే పరిస్థితి లేకపోవడం తదితర కారణాల వల్ల రైతులు నష్టపోతున్నారు. ఉదాహరణకు చేవెళ్ల మండలం చెనుపల్లిలో ఒక రైతు సీజన్‌లో టమాటా సాగు చేశారు. కానీ ధర కిలో రెండు మూడు రూపాయలకు పడిపోవడంతో తీవ్రంగా నష్టాల పాలయ్యారు. ఏ సమయంలో ఏయే కూరగాయలు సాగు చేయాలన్న అవగాహన లేక ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది.

సూచనలతో లాభదాయకం

అయితే పలు చోట్ల రైతులు స్వయంగా సొమ్ము ఖర్చు చేసుకుని.. శాస్త్రవేత్తల సూచనలతో లాభాలు పొందుతున్నారు. చేవెళ్ల మండలం చెనుపల్లిలో 45 గ్రీన్‌హౌస్‌ల సాగును పరిశీలించేందుకు నెలకోసారి పుణే నుంచి శాస్త్రవేత్త వస్తుంటారు. వచ్చినప్పుడల్లా ఒక్కో రైతు రూ.3 వేల చొప్పున రూ.1.35 లక్షలు ఆయనకు చెల్లించి.. తగిన సూచనలు పొందుతుంటారు. దీంతో అక్కడ గ్రీన్‌హౌస్ సాగు లాభదాయకంగా ఉంది. మిగతా చోట్ల ఈ పరిస్థితి లేదు. సాధారణ రైతులకు అవగాహన లేక, ప్రభుత్వం నుంచి తగిన తోడ్పాటు లేక నష్టాలపాలవుతున్నారు.

నెట్‌హౌస్‌లపై దృష్టి..

గ్రీన్ హౌస్‌లకు ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చయ్యే నెట్ హౌస్‌పై రైతులు దృష్టి సారిస్తున్నారు. దీనికి ఎకరానికి రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షలు మాత్రమే ఖర్చవుతుంది. పంజాబ్, హరియాణాల్లో నెట్‌హౌస్ పద్ధతిలో కూరగాయల సాగు చేస్తున్నారు. ప్రభుత్వం కూడా కూరగాయల సాగుకు నెట్‌హౌస్‌లను ప్రోత్సహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రత్యేక నిర్వహణ అవసరం

''గ్రీన్‌హౌస్‌లో కూరగాయలు సాగు చేయా లంటే ప్రత్యేక శ్రద్ధ వహించాలి. రోజువారీగా పరిజ్ఞానం పెంచుకోవాలి. నిర్వహణ సరిగా లేకపోతే నష్టాలు తప్పవు. ఏ సీజన్‌లో ఏ పంటలు వేసుకోవాలన్న అవగాహన ఉండాలి. వర్షాకాలంలో ఆకుకూరలు, చలికాలంలో బెండ, బీర, కాకరకాయలు పండించాలి. క్యాప్సికం, కీరాలకు ఎప్పుడూ మార్కెట్ ఉంటుంది. మార్కెట్ సరళిని బట్టి పూల సాగు చేపట్టాలి..''

–వెంకట్రామిరెడ్డి, ఉద్యానశాఖ కమిషనర్

గ్రీన్‌హౌస్‌లకు కేటాయింపులు, నిధుల విడుదల తీరిదీ.. (రూ.కోట్లలో)

అంశం	2015-16	2016-17	2017-18	మొత్తం
బడ్జెట్ కేటాయింపులు	250	199.5	94.53	449.5
విడుదలైన సొమ్ము	58.5	62.14	78.36	199.05
గ్రీన్‌హౌస్‌సాగు (ఎకరాల్లో)	628	414	10	1,042
రైతుల సంఖ్య	419	427	7	846

బంగారు లక్ష్మణ్ సతీమణి కన్నుమూత

హైదరాబాద్: బీజేపీ జాతీయ మాజీ అధ్యక్షుడు, దివంగత నేత బంగారు లక్ష్మణ్ సతీమణి, మాజీ ఎంపీ బంగారు సుశీల(69) శనివారం సాయంత్రం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ఆమె గత నెల 17న ఆసుపత్రిలో చేరారు. డయాలిసిస్ కొనసాగుతుండగానే రాత్రి 7 సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆమె భౌతికకాయాన్ని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్–10లోని స్వగృహానికి తరలించారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు పంజగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

సాక్షి
నల్లగొండ
ఆదివారం । మార్చి । 4 । 2018
www.sakshi.com

విపక్ష వ్యూహమేది?

కార్తీ (చిదంబరం తనయుడు) రాయని డైరీ

మాధవ్ శింగరాజు

కస్టడీ కంఫర్ట్‌గా ఉంది. ఫేస్‌లే ఫ్రెండ్లీగా లేవు. క్వొశ్చన్స్ కూడా కంఫర్ట్‌గా ఉన్నాయి. క్వొశ్చనింగే అన్‌ఫ్రెండ్లీగా ఉంది.

'ఎంత తిన్నావ్?' అని నవ్వుతూ అడిగితే, 'ఇంత తిన్నాను' అని నవ్వుతూ చెప్పనా?! నేనెక్కడ నవ్వుతూ చెబుతానోనని, నాకెక్కడా నవ్వు రాకుండా అడుగుతున్నారు వీళ్లు. అయినాగానీ సడన్‌గా నవ్వొచ్చేస్తోంది.

"ఊరికే నవ్వెందుకొస్తుంటుంది! నువ్వు ఎవరి అదుపులో ఉన్నావో తెలుసా?" అన్నారు రెండో రోజు ఇంటరాగేషన్‌లో.

"నేను ఎవరి అదుపులో ఉన్నా, నవ్వు నా అదుపులో ఉండదు. నవ్వడం నాకు ఇష్టం" అన్నాను.

"నీ ఇష్టం నీ ఇంట్లో" అన్నాడు కుర్ర ఆఫీసర్. అతడెక్కడో ఆ మాట విన్నట్లున్నాడు. దాన్ని నా మీద ప్రయోగించాడు. అలాంటివే ఏవో రెండు మూడు కూడా ఉదయం ఇంటరాగేషన్ మొదలవగానే అతడే ప్రయోగించాడు. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగితే తెలియదనుకున్నావా? చట్టానికి వెయ్యి కళ్లు.. ఇలాంటివి!

"నా ఇష్టం నా ఇంట్లోనా! అయితే నన్ను ఇంటికి పంపించండి. కాసేపు నవ్వుకుని వచ్చేస్తాను" అన్నాను.



కుర్ర ఆఫీసర్‌కి నవ్వు రాబోయింది. ఆపుకున్నాడు. సీనియర్ ఆఫీసర్‌లకు కోపం రాబోయింది. ఆపుకున్నారు. ఈ ఆఫీసర్లెందుకో రాబోతున్న దానిని ఆపుకుంటారు!

సీబీఐ ఆఫీసర్ ఆపుకుంటున్నాడని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆపుకుంటున్నాడనీ, అడ్వొకేట్ జనరల్ ఆపుకుంటున్నాడనీ.. నేనెందుకు ఆపుకోవాలి?!

"నా నవ్వును ఆపకండి. ఆపితే, నవ్వుతో పాటు, నా ఆన్సర్లూ ఆగిపోతాయి" అని నవ్వాను.

"నీతో నిజం ఎలా కక్కించాలో మాకు తెలుసు" అన్నాడు కుర్రాఫీసర్. అతడిని సీరియస్‌గా చూశాడు సీనియర్ ఆఫీసర్. "సారీ సర్.. బెదిరిస్తే నవ్వు ఆపుతాడనీ.." అన్నాడు కుర్రాఫీసర్.

"బెదిరిస్తే నా నవ్వు ఇంకా ఎక్కువౌతుంది. చిన్నప్పుడు స్కూల్లో మా హెడ్‌మాస్టర్ నవ్వొద్దని చెప్పినందుకు నేను నవ్వును ఆపుకోలేక చచ్చాను" అని చెప్పాను. "తర్వాతేమైంది?" అని ఆసక్తిగా అడిగాడు కుర్రాఫీసర్. అతడి వైపు మళ్లీ సీరియస్‌గా చూశాడు సీనియర్ ఆఫీసర్.

సాయంత్రం అయింది.

"మళ్లీ రేపొస్తాం. రేపైనా నవ్వకుండా చెప్పు" అని కుర్చీల్లోంచి లేచారు ఆఫీసర్లు.

"ఒక్కసారి సెల్‌ఫోన్ ఇవ్వండి. మా మమ్మీడాడీతో మాట్లాడి ఇచ్చేస్తాను" అన్నాను.

ఆఫీసర్ల ముఖంలోకి నవ్వొచ్చింది!

"ఈ ఐదు రోజులూ మీ లాయరే మీ మమ్మీడాడీ. అది కూడా, రోజుకు ఒక గంట మాత్రమే అతడు మీ మమ్మీడాడీ" అని, అందరూ ఒకేసారి వెళ్లిపోయారు.

సీబీఐ ఆఫీసర్లైనా నవ్వితే ఎంత కళగా ఉంటారు!! రేపు వచ్చినప్పుడు వాళ్లకీ సంగతి చెప్పాలి.

త్రికాలమ్


కె. రామచంద్రమూర్తి



తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) 'ఫెడరల్ ఫ్రంట్' గురించి ఆలోచిస్తున్నారనీ, దానికి తానే స్వయంగా నాయకత్వం వహించాలని తలపోస్తున్నారనీ 'సాక్షి' పతాక శీర్షికగా ప్రచురించిన శనివారం నాడే ఆ వార్తను కేసీఆర్ స్వయంగా ధ్రువీకరించడం విశేషం. దేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయనీ, అస్పష్టత రాజ్యమేలుతోందనీ, ప్రగతి మందగించిందనీ చెబుతూ, పరిస్థితులు మారాలనీ, పరివర్తన సాధించాలనీ, అవసరమైతే అందుకు తాను చొరవ తీసుకుంటాననీ ముఖ్యమంత్రి ప్రకటించారు. మూడు ఈశాన్య రాష్ట్రాలలో బీజేపీ ప్రాబల్యం అసాధారణ స్థాయికి పెరిగి, కాంగ్రెస్, వామపక్షాలు కోలుకోలేని దెబ్బతిన్నట్టు ఎన్నికల ఫలితాలు వెల్లడించిన రోజే కేసీఆర్ జాతీయ రాజకీయాలపై దూకుడుగా మాట్లాడటం కాకతాళీయం కాకపోవచ్చు. బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందేనని విమర్శిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం స్థానంలో బీజేపీ ప్రభుత్వం వచ్చినంత మాత్రాన ఒనగూరే ప్రయోజనం ఏమీ లేదనీ, నూతన రాజకీయ వ్యవస్థ ఆవశ్యకత ఉన్నదనీ ఉద్ఘాటించారు. ఆత్యయిక పరిస్థితి అనంతరం జరిగిన ఎన్నికలలో జనతా పార్టీ విజయం సాధించినట్టు, 1983లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం స్థాపించిన తర్వాత తొమ్మిది మాసాలకే కాంగ్రెస్‌ను మట్టికరిపించి అధికారంలోకి అట్టహాసంగా వచ్చినట్టు, తెలంగాణ రాష్ట్ర సమితి కొత్త రాష్ట్రం ఏర్పడిన వెంటనే జరిగిన ఎన్నికలలో విజయఢంకా మోగించినట్టు ఏదో ఒక కొత్త పరిణామం సంభవించి విప్లవాత్మకమైన పరివర్తన రావలసిన అగత్యం ఉన్నదని ఉద్ఘోషించారు.

బీజేపీ విజయపరంపర కొనసాగిస్తూ దేశంలోని మొత్తం 29 రాష్ట్రాలలోనూ 21 రాష్ట్రాలలో అధికారం చెలాయిస్తున్న దశలో కేసీఆర్ ఇటువంటి అసాధారణ ప్రకటన చేయడం ఆశ్చర్యకరం. ఇటీవల కరీంనగర్ సభలో కేసీఆర్ ప్రసంగిస్తూ నరేంద్రమోదీని అమర్యాదగా సంబోధించడంపట్ల రాష్ట్ర బీజేపీ నాయకులు అభ్యంతరం చెప్పడం, రక్షణమంత్రి నిర్మలాసీతారామన్ తీవ్రంగా ఆక్షేపించడం, నోరు జారి (స్లిప్ ఆఫ్ ద టంగ్) ఉండవచ్చునంటూ కేసీఆర్ కుమారుడు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) కేంద్రమంత్రికి సంజాయిషీ ఇచ్చినట్టు వార్తలు రావడం, ప్రధాని పట్ల కేసీఆర్‌కు అపారమైన గౌరవభావం ఉన్నదంటూ ముఖ్యమంత్రి కుమార్తె కవిత వ్యాఖ్యానించడం పత్రికలు చదివేవారికీ, టీవీ న్యూస్‌చానళ్ళు చూసినవారికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో తనకు ప్రధాని పట్ల గౌరవాభిమానాలు ఉన్నాయనీ, ఆయనతో స్నేహం కూడా ఉన్నదనీ, వ్యక్తిగతంగా మోదీ పట్ల వీసమెత్తు వ్యతిరేకత లేదనీ చెప్పడం మాత్రమే ఉద్దేశమైతే కేసీఆర్ మీడియా గోష్ఠి అంతవరకే పరిమితమై ఉండేది. జాతీయ రాజకీయాల గురించి శషభిషలు లేకుండా మాట్లాడటం, 64 ఏళ్ళ వయసున్న తాను శేష జీవితాన్ని దేశప్రజల సేవకు అంకితం చేయడంలో తప్పు ఏమున్నదంటూ వాదించడం చర్చోపచర్చలకు తావు ఇస్తుంది. ఎన్నికలకు ఏడాది మాత్రమే వ్యవధి ఉన్న సమయంలో తాను జాతీయ స్థాయిలో పని చేస్తానంటూ ప్రకటించడం దేనికి సంకేతం? రాష్ట్రంలో పగ్గాలు కేటీఆర్‌కు అప్పజెప్పడానికి భూమిక సిద్ధం చేస్తున్నారనే అనుమానం కొంతమందికి రావచ్చు. 2019 ఎన్నికల నాటికి బీజేపీ ప్రభావం తగ్గితే, కాంగ్రెస్ పుంజుకోకపోతే ప్రాంతీయ పార్టీల కూటమి అధికారంలోకి వచ్చే అవకాశం లేకపోలేదు. అటువంటి కూటమికి నాయకత్వం వహించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించుకోవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కంటే ఒక అడుగు ముందు ఉండటం ఉద్దేశం కావచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో 25 లోక్‌సభ స్థానాలు ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీకి అయిదారు కంటే ఎక్కువ దక్కే అవకాశం లేదనీ, తెలంగాణలోని 17 స్థానాలలో అత్యధిక స్థానాలు టీఆర్ఎస్ గెలుచుకుంటుందనీ ఆయన అంచనా కావచ్చు. రెండు సర్వేలు జరిపించినట్టు చెబుతున్నారు కానీ వివరాలు వెల్లడించలేదు. ఆయన లెక్కలు ఆయనకు ఉంటాయి.

చారిత్రక సందర్భం

తెలంగాణ కంటే పెద్ద రాష్ట్రాలలో విజయాలు సాధించే అవకాశం ఉన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కానీ, మహారాష్ట్ర నాయకుడు శరద్‌పవార్ కానీ ఫెడరల్ ఫ్రంట్ ప్రస్తావన చేయలేదు. ఒకానొక చారిత్రక సందర్భంలో జాతీయ స్థాయిలో కీలకమైన పాత్ర పోషించడానికి సంసిద్ధత వ్యక్తం చేయడం ద్వారా కేసీఆర్ ప్రమాదపుటంచుల్లో విన్యాసాలు చేసే స్వభావాన్ని మరోసారి వెల్లడించారు. మోదీని ప్రత్యక్షంగా విమర్శించకుండా సంయమనం ప్రదర్శించారు. ఇదే వైఖరి కొనసాగిస్తే మోదీకి వ్యతిరేకంగా మాట్లాడవలసి రావచ్చు. పరిస్థితులను బట్టి ఎవరిపైన దాడి చేయాలో నిర్ణయించుకుంటారు. కారు గేరు మార్చి వేగం పెంచినప్పుడు ఎవరు అడ్డు వస్తే వారిని ఢీకొంటుంది. ఎన్‌టి రామారావు ముఖ్యమంత్రిగా ఉంటూనే నేషనల్ ఫ్రంట్ నడక నచ్చని ప్రతిసారీ భారతదేశం పార్టీని జాతీయ స్థాయిలో నెలకొల్పుతానంటూ ప్రకటించి సంచలనం సృష్టించేవారు. అంత పని చేయలేదు. కేసీఆర్ కూడా తన ప్రతిపాదనకు ప్రతిస్పందన ఎట్లా ఉంటుందో తెలుసుకునేందుకు ఈగ వదిలే ఉద్దేశంతో (కైట్ ఫ్లయింగ్) ఫెడరల్ ఫ్రంట్ గురించి మాట్లాడి ఉండవచ్చు. ఆ ప్రస్తావన మళ్ళీ చేయకపోతే ఆయనను ప్రశ్నించేవారు ఎవ్వరూ లేరు.

జాతీయ స్థాయిలో ఫెడరల్ ఫ్రంట్ ఏర్పడే అవకాశాలు నిజంగా ఉన్నాయా? రెండు జాతీయ పార్టీల వైఖరి గమనించినట్లయితే అటువంటి అవకాశాలు లేవని చెప్పడం కష్టం. ఇటీవల రాజస్థాన్ ఉప ఎన్నికలలో బీజేపీ పరాజయం ఆ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ. కాంగ్రెస్‌కి మంచి ఊపు ఇచ్చిన సందర్భం. కానీ కాంగ్రెస్, సీపీఎంలు వ్యవహార శైలిని మార్చుకోకుండా పాత పద్ధతులనే కొనసాగిస్తే బీజేపీకి ఓటమి భయం ఉండదు. ప్రస్తుతం మూడున్నర రాష్ట్రాలకు (కర్ణాటక, పంజాబ్, మిజోరం, పుదుచ్చేరి) పరిమితమైన కాంగ్రెస్ రేపు కర్ణాటకలో అధికారం నిలబెట్టుకుంటే, ఈ యేడాది జరగబోయే మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీని ఓడించగలిగితే 2019లోజరిగే సార్వత్రిక ఎన్నికలలో అధికార పార్టీకి గట్టి పోటీ ఇవ్వగలుగుతుంది. ఏడేళ్ళ కిందట పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ వామపక్ష సంఘటనను ఓడించినప్పుడే ఆ నాయకత్వం ఆత్మవిమర్శ చేసుకొని, లోపాలను గుర్తించి, వాటిని అధిగమించి, సృజనాత్మకంగా వ్యవహరించి ఉంటే త్రిపురలో పరాభవం తప్పేది. కాంగ్రెస్ పాత నాయకులతో, పాత పద్ధతులతోనే కొనసాగితే పర్యవసానం ఎట్లా ఉంటుందో త్రిపుర, నాగాలాండ్ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. ఓట్ల లెక్కింపునాడే కాంగ్రెస్ అధ్యక్షుడు దేశంలో లేకుండా ఇటలీ వెళ్ళడం ఒక ప్రహసనం. విదేశీ పర్యటనలూ, విరామ విహారాలూ పూర్తిగా మానివేసి ఈ యేడాది పూర్తిగా పార్టీ పునర్నిర్మాణంపైన దృష్టి పెట్టకపోతే కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదు. అన్ని రాష్ట్రాలలో కీచులాడుకుంటున్న ముఠాలను ఏకం చేసి చావోరేవో తేల్చుకోవలసిందిగా కట్టడి చేయకపోతే కాంగ్రెస్‌కు నిష్కృతి లేదు.


బీజేపీ రణతంత్రం

బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులలో ఉన్న సంకల్ప బలం, దీక్షాదక్షతలు కాంగ్రెస్ నాయకులలో కనిపించవు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించాక వెంటనే బీజేపీ నాయకులకు మోదీ, అమిత్‌షా దిశానిర్దేశం చేశారు. తూర్పు రాష్ట్రాలపైనా, ఈశాన్య రాష్ట్రాలపైనా దృష్టి కేంద్రీకరించాలంటూ ఆదేశించారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్ అప్పటి నుంచి ఏకాగ్రచిత్తంతో ఈశాన్య రాష్ట్రాలలో పార్టీ విజయావకాశాలు పెంపొందించే పనిలో నిమగ్నమై ఉన్నారు. వారణాసిలో మోదీ ఎన్నికలను పర్యవేక్షించిన సునీల్ దేవ్‌ధర్‌ను త్రిపుర వ్యవహారాల పర్యవేక్షకుడిగా పంపించారు. ఆయన త్రిపురలో 500 రోజులు మకాం ఉండి క్షేత్ర వాస్తవికతను అధ్యయనం చేసి, ఆదివాసీలనూ, ఇతరులనూ ఐకమత్యంగా పని చేసే విధంగా ప్రోత్సహించారు. పార్టీ నియమించిన అన్ని కమిటీలలో ఆదివాసీలకు ప్రాతినిధ్యం కల్పించి తామూ పార్టీలో భాగస్వాములమనే విశ్వాసం కలిగించారు. మణిక్ సర్కార్ సచ్ఛీలుడు. నిరాడంబరుడు. ప్రతిపక్షాలు సైతం గౌరవించే మచ్చలేని వ్యక్తిత్వం ఆయనది. కానీ దిగువ స్థాయి సీపీఎం నాయకులలో, కార్యకర్తలలో అలసత్వం, నిరంకుశ ధోరణి ప్రబలి ప్రజలను పార్టీకి కొంత దూరం చేశాయి. అయినప్పటికీ కాంగ్రెస్‌తో పోల్చితే సీపీఎంది అంత ఘోరమైన పరాజయం కాదు. పాతికేళ్ళ ప్రభుత్వం పట్ల ప్రజలలో అసంతృప్తి పేరుకుపోవడం సహజం. సీపీఎంకు గత ఎన్నికల కంటే ఈసారి ఆరు శాతం ఓట్లు మాత్రమే తగ్గాయి. కాంగ్రెస్ ఒక్క స్థానం కూడా గెలుచుకోలేకపోయింది. పార్టీ నాయకులు కట్టకట్టుకొని బీజేపీలో చేరుతుంటే కాంగ్రెస్ అధిష్ఠానం నిమ్మకు నీరెత్తినట్టు చేష్టలుడిగి ప్రేక్షకపాత్ర పోషించిందే కానీ వలసలను అరికట్టే ప్రయత్నం చేయలేదు. అస్సాం నుంచి త్రిపుర వరకూ బీజేపీ ఒకే వ్యూహాన్ని జయప్రదంగా అమలు చేసింది. దాన్ని తిప్పికొట్టడానికి అవసరమైన నేర్పు, సమయస్ఫూర్తి కాంగ్రెస్ నాయకత్వంలో లేదు. ఆ పార్టీలో ఒక రాంమాధవ్, ఒక దేవ్‌ధర్, ఒక విప్లవ్ కుమార్ దేవ్ వంటి నాయకులు మచ్చుకైనా లేరు. మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రంలో పదిహేను సంవత్సరాలుగా ప్రతిపక్షంలో కూర్చున్నా ముఠా రాజకీయాలకు స్వస్తి చెప్పి పని చేయాలన్న సద్బుద్ధి సీనియర్ కాంగ్రెస్ నేతలకు లేదు. రాజకీయాలకు పూర్తి సమయం కేటాయిస్తూ ప్రతి రాష్ట్రాన్నీ ఒక ప్రత్యేకమైన అంశంగా పరిగణించి, అక్కడి కుల సమీకరణాలనూ, మతాల ప్రభావాలనూ, సామాజికాంశాలనూ క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఇతర పార్టీలలో సమర్థులుగా పేరు తెచ్చుకున్న నాయకులను అరువు తెచ్చుకొని, కేంద్ర ప్రభుత్వానికి సహజంగా ఉండే అపారమైన ప్రాబల్యాన్నీ, వనరులనూ వినియోగించి విజయాలు సాధిస్తోంది బీజేపీ. యుద్ధంలోనూ, ప్రేమలోనూ ఏమి చేసినా చెల్లుతుందనే సూత్రాన్ని బీజేపీ ఎన్నికలకూ వర్తింపజేస్తున్నది. గతంలో మెజారిటీ లేకపోయినా గోవా, మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వాలు నెలకొల్పడం ఆ వైఖరి ఫలితమే. కాంగ్రెస్‌లో మంచి పేరున్న అస్సాం నేత హేమంత్ విశ్వాస్ శర్మను బీజేపీ ఆకర్షించింది. రాజకీయ కౌశలం దండిగా కలిగిన శర్మ ఈశాన్య రాష్ట్రాలలో కాంగ్రెస్ భరతం పడుతున్నారు.

ప్రతిపక్షాలు గుణపాఠం నేర్చుకుంటాయా?

కాంగ్రెస్, సీపీఎంలు గుణపాఠాలు నేర్చుకొని పార్టీల పునర్నిర్మాణానికి సకాలంలో సరైన చర్యలు తీసుకుంటేనే బీజేపీ రథాన్ని నిలువరించే అవకాశం ఉంటుంది. వామపక్ష వ్యతిరేక శక్తులన్నింటినీ సమీకరించడం ద్వారా బీజేపీ త్రిపురలో విజయం సాధించిందని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వ్యాఖ్యానించారు. అదే యుద్ధనీతిని ప్రతిపక్షాలు సైతం అనుసరించకపోతే బీజేపీకి తిరుగుండదు. కాంగ్రెస్‌తో పొత్తుపైన సీపీఎంలో సాగుతున్న చర్చకు ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఒక అర్థవంతమైన ముగింపు పలుకుతాయేమో చూడాలి. త్రిపురలో 2013లో ఒకే ఒక్క నియోజకవర్గంలో ధరావతు దక్కించుకున్న బీజేపీ 'శూన్యం నుంచి శిఖరం'(మోదీ మాట) దాకా ఎదిగింది. బీజేపీని నిందించడం కంటే బీజేపీ రణనీతిని అర్థం చేసుకొని దానికి తగినట్టు ప్రతివ్యూహాలు రూపొందించుకొని ప్రజలతో మమేకమై అంకితభావంతో కృషి చేయవలసిన బాధ్యత ప్రతిపక్షాలపైన ఉంది. కాంగ్రెస్‌లో పరివర్తన రాకపోతే కేసీఆర్ ప్రతిపాదించిన 'ఫెడరల్ ఫ్రంట్'కు అవకాశం ఉంటుంది. కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ భవిష్యత్తుపైన ఒక అవగాహన రావచ్చు.

భారతీయులందరూ హిందువులేనా?


కరణ్ థాపర్

ఉపఖండంలో ఒకానొక కాలంలో హిందూయిజమే ఏకైక, అసలు మతంగా ఉండేది కాబట్టి మనందరం హిందువులమే అనే వాదన నన్ను పెద్దగా ప్రభావితం చేయదు. ఎందుకంటే కాలంలో వెనక్కు వెళ్లి మనందరినీ కలిపి ఉంచుతున్న ఉమ్మడి లక్షణం ఏమిటని మనం నిజంగా తెలుసుకోదల్చినట్లయితే... మనందరం కోతులుగా, చింపాంజీలుగా, ఒరాంగుటాన్‌లుగా లేదా చార్లెస్ డార్విన్ చెప్పినదానికి సరిగ్గా సరిపోయేలా ఉండేవారిమన్నదే వాస్తవం. నిజానికి ఇంకా వెనక్కు వెళ్లినట్లయితే, నిస్సందేహంగా మనందరం ఏకకణ జీవులుగా మొదలై ఉంటాం. ఇంకా వెనక్కు వెళితే మనందరం ఒకే బిగ్ బ్యాంగ్ నుంచి ఆవిర్భవించి ఉంటాం. అయితే ఏమిటి?

మనం ఎప్పుడు ఎక్కడినుంచి పుట్టుకొచ్చాం అనేదానికంటే మనం ఎలా మారాం.. మనల్ని గురించి మనం ఏమని భావిస్తున్నాం.. దేన్ని మన ఉనికిగా ఇష్టపడుతున్నాం.. అనేవి ఇప్పుడు ప్రధానం అయిపోయాయి. నిజానికి ఇది మన ఉనికి, గుణగణాలకు చెందిన కీలకాంశంగా ఉండవచ్చు కూడా. కాబట్టి మనం ఇవాళ ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు, సర్వాత్మవాదులు లేదా నాస్తికులుగా ఉండటమే ప్రధానమైంది. అంతే తప్ప మనల్ని కలిపి ఉంచిన పురాతన బంధం హిందూ కాబట్టి మనందరం ఇప్పుడు హిందువులమే అని చెబితే అది మూర్ఖత్వం, తప్పిదం అవుతుంది. పైగా హిందూ అన్నదొకటే మన పురాతన బంధం కాదు. మన మానవ సంబంధ పురాతన బంధాన్ని మతం కంటే, ఇంకా చెప్పాలంటే మానవ ఉనికి కంటే ఇంకా వెనక్కు వెళ్లి చూడాల్సి ఉంటుంది.

మన పురాతన గతంపై నేను చేస్తున్న చర్చకు కారణం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు చెందిన సరసంఘచాలక్. భారతీయులందరూ హిందువులే అని తాను చేసిన ప్రకటన ఇతర మతస్తులను ఎంత గాయపరుస్తుందో ఆయనకు తెలియకపోవచ్చు. ఆయన గుర్తించకపోయినప్పటికీ, దీనికి భిన్నంగా ఆలోచించే, అనుభూతి చెందే వారి విలక్షణ వ్యక్తిత్వాన్ని ఆయన భావన తోసిపుచ్చుతోంది, తృణీకరిస్తోంది. ఆయన అభిప్రాయం అలాంటి వారిని అధిక్షేపిస్తుంది. పైగా అది అవమానం కూడా.

మీరట్‌లో గత ఆదివారం ఆయన ఏం చెప్పారో జాగ్రత్తగా పరిశీలించండి. ఆయన మాటల్లో మొదటిది 'ప్రతి భారతీయుడూ నా సోదరుడే'. మరి హిందువులు కాని భారతీయుల మాటేంటి? సరసంఘచాలక్ చెబుతున్న ఈ సోదరత్వం మత హద్దుల్లోనే ఆగిపోతుందా? అలాగైతే హిందువులు కానివారెవరు? ఆయన దృష్టిలో వారు శత్రువులు కారనే నేను భావిస్తున్నాను.

తదుపరి ప్రకటన. 'భారత్‌లో ఒక్కొక్కరు ఒక్కొక్క భిన్నమైన ఆహార అలవాట్లను అనుసరించవచ్చు. విభిన్నమైన దేవుళ్లను పూజించవచ్చు. వివిధ తాత్విక ధోరణులను, భాషలను, సంస్కృతిని అనుసరించవచ్చు. కానీ వీళ్లందరూ హిందువులే'. ఆయన ఇంకా ఇలా అన్నారు. 'దేశంలో ఇంకా చాలామంది హిందువులు ఉన్నారు కానీ వారు దాని గురించిన ఎరుకతో లేరు'. అంటే,

ఆదిత్య హృదయం



ఇంతవరకు హిందూయేతరులుగా గుర్తింపు పొందిన వారు తమ కిష్టం ఉన్నా లేకున్నా వాస్తవానికి వారు కూడా హిందువులే అన్న మాట. ప్రత్యేకించి ఈ భావనే చాలా ప్రమాదకరమైంది. ఇది ఒక అనూహ్యమైన అనివార్యతను వారిపై రుద్దుతోంది. రెండో అంశం. సరసంఘచాలక్ చెప్పిందే సరైందని, తమ భావన తప్పు అని ఇలాంటివారు భావించారనుకోండి. అలాంటప్పుడు వారు స్వతంత్రంగా తమగురించి ఆలోచించే హక్కును కోల్పోయినట్లే లెక్క.

ఏదేమైనా, సరసంఘచాలక్ ప్రకటనలో తుది అంశం ప్రత్యేకించి కలవరానికి గురిచేస్తోంది. ఇక్కడ ఆయన ఎవరు హిందువు, ఎవరు హిందువు కాదు అనే అంశంపై సంకుచిత నిర్వచనం ఇచ్చారు. 'భారతమాతను తమ మాతృమూర్తిగా భావించేవారు మాత్రమే నిజమైన హిందువులు' అట. నావరకైతే భారత్‌ను నా మాతృభూమిగా పరిగణిస్తాను కాని దేశాన్ని నా తల్లిగా పరిగణించను. తమ తల్లి స్థానంలోకి ఎవరు కూడా మరొకరిని తీసుకురాలేరు. మరి అలాగైతే నేను నిజమైన హిందువును కానా? వాస్తవానికి సరసంఘచాలక్ హిందువు అయితే నేను కూడా హిందువునే!

బహుశా ఎస్ఎస్ (ఇలా పొట్టిపేరుతో పిలవడాన్ని ఆయన అనుమతిస్తే) తల్లికి, మాతృభూమికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించకపోయి ఉండవచ్చు. తల్లి అనే భావన విడదీయరాని, తృణీకరించలేని జీవసంబంధమైన అనుసంధానాన్ని తెలియపరుస్తుంది. ఇక రెండోది మీ మాతృదేశం మాత్రమే. అయితే దేశభక్తి భావన మిమ్మల్ని మాతృదేశానికి కట్టుబడేలా చేయవచ్చు కానీ తల్లిని ప్రేమించడం.. ఏరకంగా చూసినా పూర్తిగా భిన్నమైన అంశం.

చివరగా, భారతీయ ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు, సర్వాత్మవాదులు లేక నాస్తికులు అందరూ ఈ దేశాన్ని తమ మాతృదేశంగానే పరిగణిస్తున్నారు. అయినప్పటికీ వారు హిందువులు కారు. అలా వారు హిందువులుగా ఉండాల్సిన అవసరమూ లేదు. కానీ వీరందరూ భారతీయులే. ఇదే ప్రధానమైన అంశం. సరసంఘచాలక్ దీన్ని మాత్రమే అభినందించవచ్చు.

వ్యాసకర్త సీనియర్ పాత్రికేయులు
ఈ-మెయిల్ : karanthapar@itvindia.net

ఈ సప్త అంశాలూ అత్యంత కీలకం

మన దేశంలో సొంత ప్రచారం కోసం ప్రభుత్వాలు వాణిజ్య ప్రకటనల రూపంలో చేసే ఖర్చు అంతా ఇంతా కాదు. అన్నిటికన్నా భారీయెత్తున ప్రచారానికి వ్యయం చేసేది కేంద్ర ప్రభుత్వమే. గత ఏడాది కేంద్రం ఇందుకోసం చేసిన వ్యయం రూ. 1,280 కోట్లు. డియోడరెంట్లు మొదలుకొని లక్స్ సబ్బు, తాజ్‌మహల్ టీ వరకూ అన్నిటినీ ఉత్పత్తి చేసే హిందూస్తాన్ యూనీలీవర్ సంస్థ వార్షిక ప్రకటనల వ్యయం రూ. 900 కోట్లు మాత్రమే. రాష్ట్ర ప్రభుత్వాలు సైతం స్వీయ ప్రచారానికి బాగానే నిధులు కేటాయిస్తున్నాయి.

అవలోకనం


ఆకార్ పటేల్

ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలపై ఈ వారంలో కనబడినంత ఆసక్తి దేశంలో మును పెన్నడూ లేదు. అలవాటు ప్రకారం నేను శనివారం వేకువజామునే లేచి 7 గంటలకు న్యూస్‌చానెళ్లను గమనించేసరికి ఆశ్చర్యం కలిగింది. అందరూ వారి వారి నిపుణులతో త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కోసం సిద్ధంగా ఉన్నారు! ఇదొక మంచి పరిణామం. కొన్నేళ్లక్రితం 'ఇండియా టుడే' మాగజిన్ రాసిన సంపాదకీయ వ్యాఖ్య నాకు గుర్తుంది. మన దేశం ఈశాన్య భారతాన్ని ఏవిధంగా నిర్లక్ష్యం చేస్తున్నదో చెప్పడం ఆ వ్యాఖ్య సారాంశం. చిత్రమేమంటే ఎనిమిది రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగే ఎన్నికల గురించిన కథనాలున్న ఆ సంచిక ముఖపత్రంపై కేవలం అయిదు పెద్ద ఉత్తరాది రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించిన వివరాలున్నాయితప్ప అదే సమయంలో జరుగుతున్న ఈశాన్య రాష్ట్రాల ప్రస్తావనే లేదు. ఇప్పుడు ఈ వైఖరి మారుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. అందువల్లే దీన్ని మంచి పరిణామమని అన్నాను.

ఈ ఫలితాలు... ముఖ్యంగా త్రిపుర ఫలితాలు ఆసక్తిదాయకమైనవి. ప్రపంచంలోని ప్రధాన ప్రజాస్వామ్య వ్యవస్థల్లో క్రియాశీల కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్న దేశాల్లో మనది ఆఖరుదని చెప్పుకోవాలి. ఇంతక్రితంతో పోలిస్తే ఒక శక్తిగా కమ్యూనిస్టుల ప్రాధాన్యం తగ్గి ఉండొచ్చుగానీ వారి వల్ల రాజకీయాలకు విలువ పెరుగుతోంది. అయితే నేనివాళ కాంగ్రెస్‌పై కేంద్రీకరిస్తాను. గత నెలలో రాజస్థాన్‌లో వెలువడిన కొన్ని ఉప ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ నాయకుడు సచిన్ పైలట్ మాట్లాడుతూ 'రాష్ట్రాలు గెలుచుకోవాలంటే మీరు మున్సిపల్ ఎన్నికల్లో, వార్డు ఎన్నికల్లో నెగ్గాలి. ఆ ఎన్నికలు ఒక సంస్థకు పునాదిలాంటివి. మనం రాష్ట్రాలు నెగ్గాలి. రాష్ట్రాల్లో మంచి సంఖ్యలో సీట్లు గెల్చుకోకుండా ఏ పార్టీ కూడా జాతీయ స్థాయిలో న్యూఢిల్లీని గెల్చుకోవాలన్న ఆలోచన చేయలేదు' అన్నారు.

జాతీయ పార్టీలకు రాష్ట్రాల్లో గెలుపు ఎందుకంత ముఖ్యం? ప్రాంతీయంగా ఉండే అధికారానికి ఉండే ప్రాముఖ్యతేమిటి? చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఇప్పుడు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు అధికారం లేకుండా పోయింది గనుక వీటి గురించి పరిశీలించక తప్పదు. అయితే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో జరగబోయే ఎన్నికల తర్వాత ఇందులో కొంత మార్పు ఉండొచ్చు. ఈ ఎన్నికలు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీకి ఎందుకు కీలకమైనవి?



మొదటి ప్రయోజనం స్పష్టమైనదే. అధికారంలో ఉండటమే రాజకీయాల పరమార్థం. అధికారంలో ఉండే పార్టీ తన సిద్ధాంతంలోని నిర్దిష్టతలను అమల్లోకి తెచ్చి ఎజెండాను నిర్ణయిస్తుంది. ఉదాహరణకు బీజేపీ హర్యానా, మహారాష్ట్రల్లో పశు మాంసాన్ని, పశువధను నిషేధించడం ద్వారా దాన్ని జాతీయ స్థాయి అంశంగా మార్చింది. కార్పొరేషన్‌లు, రాష్ట్ర అసెంబ్లీల్లో అధికారం ఉంటే రాజకీయ నాయకులకు తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం రెండో ప్రయోజనం. పొద్దస్తమానం ప్రజలు విద్యుత్ కనెక్షన్లు మొదలుకొని తమ పిల్లల అడ్మిషన్ల వరకూ ఎన్నో అంశాల కోసం రాజకీయ నాయకులపై ఒత్తిళ్లు తెస్తుంటారు. అధికారంలో ఉన్న పార్టీ ఇవన్నీ చేయగలదు తప్ప ప్రతిపక్షం చేయలేదు. మూడోది-నిధుల సేకరణ. ఇది రెండు మార్గాల్లో పనిచేస్తుంది. వాస్తవం ఏమంటే రాజకీయ నాయకులు వ్యక్తిగతంగా అవినీతిపరులు కాకపోయినా తమ పార్టీ కోసం విరాళాలు తీసుకుంటారు. ప్రముఖ జర్నలిస్టు స్వర్గీయ ధీరేన్ భగత్ మాజీ ప్రధాని వీపీ సింగ్‌పై తాను రాసిన 'కాంటెంపరరీ కన్సర్వేటివ్' పుస్తకంలో దీన్ని గురించి చక్కగా చెప్పారు. అధికారంలో ఉన్న పార్టీకి కార్పొరేట్ల నుంచి అధికారికంగానే నిధులు ప్రవహిస్తాయి. అలా ఎందుకు జరుగుతుందో ఎవరికీ తెలియనిది కాదు. నాలుగో అంశం- ఆ వచ్చిన నిధుల్ని అభ్యర్థులు ఖర్చు పెట్టడానికి సంబంధించిన విషయం. ప్రతిపక్షంలో ఉన్న పార్టీల తరపున ఎన్నికల్లో పోటీచేసేవారు ఇతోధికంగా నిధులు ఖర్చు పెట్టలేరు. ఇది వారిని రంగంలో తగిన పోటీదారుగా నిలపలేదు.

అయిదో అంశం- అధికారంలో ఉన్నవారికి సమాచారాన్ని చేరేసే ప్రక్రియను నియంత్రించే శక్తి ఉండటం. ఉదాహరణకు ప్రభుత్వాలు వాణిజ్య ప్రకటనలకు చేసే వ్యయం. దేశంలో భారీగా ఖర్చు చేసే ప్రకటనకర్త కేంద్ర ప్రభుత్వం. గత ఏడాది అది ప్రధాని, ఆయన పథకాల ప్రచారం కోసం రూ. 1,280 కోట్లు వ్యయం చేసింది. దీన్ని మరింత స్పష్టంగా చెప్పాలంటే... డియోడరెంట్లు మొదలుకొని లక్స్ సబ్బు, తాజ్‌మహల్ టీ వగైరాల వరకూ అన్నిటినీ ఉత్పత్తి చేసే హిందూస్తాన్ యూనిలీవర్ సంస్థ వార్షిక వాణిజ్య ప్రకటనల వ్యయం రూ. 900 కోట్లు. దేశంలోని టెలికాం సంస్థలు అన్నీ కలిసి వాణిజ్యప్రకటన కోసం చేసే ఖర్చు కేంద్ర వ్యయం కన్నా చాలా తక్కువ. రాష్ట్ర ప్రభుత్వాలన్నీ సొంత ప్రచారం కోసం తగిన నిధుల్ని కేటాయిస్తుంటాయి. ఢిల్లీలోని అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం 2015లో ప్రచారం కోసం రూ. 526 కోట్లు ఖర్చు చేసింది. ఇక ఆరోది-ఇలా ప్రచారం కోసం భారీయెత్తున చేసే వ్యయమంతా మీడియాను పాలకపక్షం వైపు నిలుపుతోంది. ముఖ్యంగా ప్రాంతీయ పత్రికల విషయంలో ఇది వాస్తవం. ఉదాహరణకు దేశంలో కోటిన్నరమంది పాఠకులుండి ఏడో స్థానంలో నిలిచిన 'రాజస్థాన్ పత్రిక' వసుంధర రాజే ప్రభుత్వం తమకు వాణిజ్య ప్రకటనలు ఇవ్వడం లేదంటూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బహుశా ఆ ప్రభుత్వానికి 'రాజస్థాన్ పత్రిక' అనుకూలంగా లేకపోవడమే ప్రకటనలు ఆపడానికి కారణం కావొచ్చు. ఏడోది, ఆఖరుది-ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకోవడం. ఎన్నికల సంఘం దీనిపై కొంతవరకూ కన్నేసి ఉంచుతోంది. కానీ ఎన్నికల తేదీలు ప్రకటించాకే అది మొదలవుతుంది. మిగిలిన అయిదేళ్లూ అధికారంలో ఉన్న పార్టీ పోలీసుల్ని ఉపయోగించుకోవచ్చు. అస్మదీయులకు పదవులు పంచిపెట్టొచ్చు. ప్రభుత్వ విభాగాలన్నిటినీ వినియోగించుకోవచ్చు. దుర్వినియోగం కూడా చేయొచ్చు. అడిగేవారుండరు. రాజకీయ పార్టీలను పోషించే, నిలబెట్టే అంశాలు మన దేశంలో ఇంకా చాలా ఉన్నాయి. స్థానిక అధికారం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిలకడగా, క్రమబద్ధంగా శక్తి పుంజుకుని కొనసాగనట్టయితే 2019లో రాహుల్‌గాంధీ జాతీయ స్థాయిలో స్వతస్సిద్ధమైన పోటీదారుగా మారడం కష్టం.

వ్యాసకర్త కాలమిస్టు, రచయిత । a a


పిన్నలకు మాత్రమే

సెక్స్‌టింగ్ అని ఇంకో మాట వినపడుతోంది. అంటే అశ్లీల చిత్రాలని స్మార్ట్ ఫోన్ల ద్వారా (ప్రధానంగా)పంపించుకోవడం, అందుకోవడం. ఈ ప్రమాదం మీద 2009లో ఒక సర్వే జరిగింది. ఇప్పుడు మరో సర్వే జరిగింది. సెక్స్‌టింగ్ బాగా పెరిగిందని తేలింది. పెద్దలకు చెందిన వెబ్‌సైట్లలోని 'పెద్దలకు మాత్రమే' చిత్రాలను 12-18 ఏళ్ల మధ్య వయస్కులు సంగ్రహిస్తున్నారట. సెక్స్‌టింగ్‌లో 15 శాతం పిల్లలు బాగా చురుకుగా ఉంటున్నారట. అంటే బొమ్మలు పంపుతున్నారు. 27 శాతం నిరభ్యంతరంగా తీసుకుంటున్నారు. 12 శాతం పిల్లలు అవతలివారి అనుమతితో పని లేకుండానే వాటిని బట్వాడా చేస్తున్నారు. లక్షా పదివేల మంది పిల్లల మీద ఈ సర్వే జరిపారు. షికాగో ట్రిబ్యూన్‌లో ఇవి వెల్లడయ్యాయి. ఇంకొక విషయం ఏమిటంటే సెక్స్‌టింగ్‌లో బాలురు, బాలికలు కూడా సమ సంఖ్యలోనే ఉన్నారట.

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం
ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం
తిథి బ.తదియ రా.3.15 వరకు, తదుపరి చవితి
నక్షత్రం హస్త రా.10.20 వరకు, తదుపరి చిత్త
వర్జ్యం ఉ.6.48 నుంచి 8.23 వరకు
దుర్ముహూర్తం సా.4.28 నుంచి 5.15 వరకు
అమృతఘడియలు సా.4.21 నుంచి 5.56 వరకు.

నమాజ్ వేళలు



ఫజర్	:	5.20
జొహర్	:	12.28
అసర్	:	4.45
మగ్రీబ్	:	6.23
ఇషా	:	7.35

సూర్యోదయం : 6.22
సూర్యాస్తమయం : 6.03
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

'ఎర్ర'కోటలో కాషాయం



బీజేపీ కేంద్ర కార్యాలయంలో మోదీని గజమాలతో సత్కరిస్తున్న అమిత్ షా

మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ హవా

- ఘోరంగా దెబ్బతిన్న కాంగ్రెస్
- మేఘాలయ, నాగాలాండ్‌లో హంగ్
- మేఘాలయాలో అతిపెద్ద పార్టీగా కాంగ్రెస్

న్యూఢిల్లీ

ఈశాన్య భారతంలో బీజేపీ హవా పెరుగుతోంది. శనివారం వెల్లడైన మూడురాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయదుందుభి మోగించింది. ఇప్పటికే అస్సాం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో అధికారంలో ఉన్న బీజేపీ.. తాజాగా కమ్యూనిస్టుల కంచుకోటను బద్దలుకొట్టి త్రిపురలో భారీవిజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఒక్క కౌన్సిలర్ కూడా లేని త్రిపురలో 25 ఏళ్ల మాణిక్ 'సర్కారు'ను గద్దెనుంచి కూలదోసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోతోంది. 'శూన్యం నుంచి శిఖరానికి చేరుకున్నాం' అని ఎన్నికల ఫలితాల అనంతరం మోదీ పేర్కొన్నారు. అటు నాగాలాండ్ ప్రభుత్వంలో భాగస్వామ్యమయ్యేలా కమలదళం వ్యూహాలు రచిస్తోంది. మేఘాలయలో హంగ్ ఏర్పడినప్పటికీ.. ఎన్పీపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అటు, మేఘాలయలో అతిపెద్ద పార్టీగా అవతరించిన కాంగ్రెస్.. త్రిపుర, నాగాలాండ్‌లలో ఖాతా తెరవలేదు.

ఎలాగైనా ప్రభుత్వంలో..

నాగాలాండ్‌లో బీజేపీ–ఎన్డీపీపీ కూటమి మెజారిటీ సాధించలేకపోయింది. అటు అధికారంలో ఉన్న ఎన్పీఎఫ్‌కూ స్పష్టమైన మెజారిటీ లేదు. అయినా ఎన్పీపీ, జేడీయూ, స్వతంత్ర అభ్యర్థులతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశాలున్నాయి. అటు, బీజేపీ తమతో కలసిరావాలంటూ ఎన్పీఎఫ్ ఆహ్వానం పంపింది. 'బీజేపీ నేతృత్వంలో ఈశాన్య ప్రజాస్వామ్య కూటమిలో ఎన్పీఎఫ్ భాగస్వామిగానే ఉంది. మాతో కలిసి వారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చు' అని సీఎం, ఎన్పీఎఫ్ నేత టీఆర్ జెలియాంగ్ పేర్కొన్నారు. దీంతో నాగాలాండ్‌లో ప్రభుత్వం ఏర్పాటులో బీజేపీ పాత్ర కీలకం కానుంది. ఎన్నికల ముందు వరకు ఎన్పీఎఫ్–బీజేపీ అధికారంలో ఉన్నాయి.

మేఘాలయ ఎవరిది?

మేఘాలయ ప్రజలు ఏ పార్టీకీ సంపూర్ణ మెజారిటీ ఇవ్వలేదు. 59 సీట్లున్న అసెంబ్లీలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ 21 సీట్లలో విజయం సాధించి.. మెజారిటీకి 9 సీట్ల దూరంలో నిలిచింది. బీజేపీ 2 చోట్ల గెలవగా.. నేషనలిస్ట్ పీపుల్స్ పార్టీ (ఎన్పీపీ) 19 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఏ పార్టీకి మద్దతు రాకపోవటం చిన్న పార్టీల పాత్ర కీలకంగా మారింది. దీంతో పరిస్థితి చేయి దాటకుండా కాంగ్రెస్‌పార్టీ అహ్మద్ పటేల్, కమల్‌నాథ్‌లను రంగంలోకి దించింది. అటు బీజేపీ కూడా ఎన్పీపీతో కలిసి సర్కారు ఏర్పాటుకు లోపాయకారిగా సహాయం చేస్తున్నట్లు తెలుస్తోంది. మూడు రాష్ట్రాలకు బీజేపీ అబ్జర్వర్లను నియమించింది. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, జువల్ ఓరమ్‌లను త్రిపురకు, జేపీ నడ్డా, పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్‌లను నాగాలాండ్‌కు, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, అల్ఫోన్స్ కన్నథాణంలను మేఘాలయకు పంపింది.

2019 ఎన్నికలకు.. :తాజా ఫలితాలు బీజేపీ మరింత విశ్వాసంతో 2019 సార్వత్రిక ఎన్నికలు వెళ్లేందుకు బాటలు వేస్తున్నాయి. అసలు స్థానం లేని ఈశాన్య రాష్ట్రాల్లో మరీ ప్రత్యేకంగా పార్టీ జెండా ఎగరలేని త్రిపురలో అధికారాన్ని సంపాదించటం దేశవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల్లో విశ్వాసాన్ని పెంచాయి. త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోనూ భారీ విజయం సాధించేందుకు ఇది ఉపయోగపడుతుందని బీజేపీ భావిస్తోంది. పశ్చిమబెంగాల్, ఒడిశాలో పార్టీ పట్టును పెంచుకుంటున్న కమలదళం.. దక్షిణాదినుంచి మరిన్ని సీట్లను ఖాతాలో వేసుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. మొత్తంగా 2019లో తిరిగి అధికారాన్ని నిలుపుకునేందుకు కాంగ్రెస్‌తోపాటు ప్రాంతీయ పార్టీల జోరునూ అడ్డుకునేందుకు షా–మోదీ ద్వయం వ్యూహాలు రచిస్తోంది.

ఒక్కోరాష్ట్రం కమలమయం

2014కు ముందు దేశవ్యాప్తంగా బీజేపీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాలు కేవలం ఏడు మాత్రమే. గుజరాత్, రాజస్తాన్, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్, గోవా, పంజాబ్, అరుణాచల్ ప్రదేశ్‌లు మాత్రమే బీజేపీ ఖాతాలో ఉన్నాయి. కానీ మోదీ ప్రధాన మంత్రిగా ఎన్నికయ్యాక బీజేపీ జోరు పెరిగింది. జమ్మూకశ్మీర్, ఉత్తరాఖండ్, యూపీ, మహారాష్ట్ర, జార్ఖండ్, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్‌తోపాటు ఈశాన్య రాష్ట్రాల్లోనూ అడుగుపెట్టింది. తాజా ఫలితాలతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా.. కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లో (కర్ణాటక, పంజాబ్, మిజోరం) మాత్రమే ఉంది.

త్రిపురలో లెఫ్ట్‌కు చెక్



అగర్తలాలో విజయోత్సవాలు చేసుకుంటున్న బీజేపీ మహిళా కార్యకర్తలు

త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం

- బీజేపీ–ఐపీఎఫ్‌టీ కూటమికి 43 సీట్లు
- కౌన్సిలర్ కూడా లేని స్థానం నుంచి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు
- కలిసొచ్చిన ప్రభుత్వ వ్యతిరేకత.. కేంద్ర అభివృద్ధి అజెండా



త్రిపుర అసెంబ్లీ ఫలితాలు
మొత్తం సీట్లు: 60

	సీట్లు	ఓట్లశాతం
బీజేపీ	35	43.0%
ఐపీటీఎఫ్	8	7.5%
సీపీఎం	16	42.7%

* ఒక స్థానానికి పోలింగ్ జరగలేదు

అగర్తలా: త్రిపురలో 25 ఏళ్ల అప్రతిహత కమ్యూనిస్టు పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. బీజేపీ–ఐపీఎఫ్‌టీ (ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర) కూటమికి భారీ మెజారిటీతో పట్టంగట్టారు. ఇంతవరకు త్రిపురలో ఒక్క కౌన్సిలర్ సీటు కూడా లేని బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోతోంది. ఫిబ్రవరి 18న త్రిపుర అసెంబ్లీకి ఎన్నికలు జరగగా.. శనివారం ఫలితాలు వెల్లడయ్యాయి. బీజేపీ కూటమి 43 ఎమ్మెల్యే స్థానాల్లో విజయం సాధించింది. కమలం పార్టీ సొంతంగా 35 స్థానాలను కైవసం చేసుకోగా.. ఐపీఎఫ్‌టీ 8 చోట్ల విజయం సాధించింది. మాణిక్ సర్కార్ నేతృత్వంలోని సీపీఎం 16 సీట్లకే పరిమితమైంది. గత అసెంబ్లీలో 10 స్థానాలతో విపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్‌కు ఒక్క సీటుకూడా దక్కలేదు. విపక్ష మొత్తం 60 స్థానాలకు గానూ 59 సీట్లకు ఎన్నికలు జరిగాయి. అభ్యర్థి మృతితో ఒక స్థానంలో ఎన్నిక వాయిదా పడిన సంగతి తెలిసిందే.

వామపక్షానికి షాకింగ్ ఓటమి

త్రిపురలో సీపీఎంకు ఇంత దారుణమైన ఓటమి ఎన్నడూ ఎదురుకాలేదు. 1988లో కాంగ్రెస్–త్రిపుర ఉపజాతి జుబా సమితి కూటమి అధికారం సంపాదించినా.. ఇంత తక్కువ సీట్లను పొందలేదు. అటు, కౌన్సిలర్ సీటుకూడా లేని స్థానం నుంచి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ తీవ్రంగా శ్రమించింది. ప్రభుత్వ వ్యతిరేకతను సరిగ్గా వినియోగించుకుని వ్యూహాత్మక ప్రచారంతో దూసుకెళ్లింది. మొత్తం 51 స్థానాల్లో బీజేపీ పోటీ చేయగా దాదాపు 43 శాతం ఓట్లు సంపాదించింది. 9 చోట్ల అభ్యర్థులను నిలిపిన ఐపీఎఫ్‌టీ దాదాపు 7.5 శాతం ఓట్లను పొందింది. బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విప్లవ్ దేవ్ ఘన విజయం సాధించారు. గత ఎన్నికల్లో 50–60 శాతం ఓట్లను పొందిన వామపక్ష కూటమి ఈసారి 42.7 శాతం ఓట్లు సాధించింది. ఒక్కసీటు కూడా గెలవని కాంగ్రెస్ రెండు శాతానికన్నా తక్కువ ఓట్లు పొందింది. గిరిజనుల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో బీజేపీ భారీ మెజారిటీ సంపాదించింది.

ప్రజలు మార్పుకు ఓటేశారు

త్రిపుర ప్రజలు మార్పును కోరుకోవటమే తమ ఘన విజయానికి కారణమని బీజేపీ నేత రాంమాధవ్ పేర్కొన్నారు. 'మేం 'పరివర్తన్' నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం. ప్రజలు కూడా మార్పును బలంగా కోరుకున్నారు. అందుకే మాకు పట్టంగట్టారు' అని ఆయన పేర్కొన్నారు. అస్సాం మంత్రి, త్రిపుర బీజేపీ ఇంచార్జ్ హిమంత బిస్వ శర్మ మాట్లాడుతూ.. 'మాణిక్ సర్కార్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉంది. 25 ఏళ్లుగా వారే పాలిస్తున్నా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. అందుకే ప్రజలకు వారిని గద్దెదించి బీజేపీకి అవకాశమిచ్చారు. గిరిజన ప్రాంతాల్లో బలంగా ఉన్న ఐపీఎఫ్‌టీ కూడా బీజేపీ విజయంలో కీలక భాగస్వామి. త్రిపుర జనాభాలో 35 శాతం ఓట్లు గిరిజనులవే. వారు ఏకపక్షంగా బీజేపీకి మద్దతిచ్చారు' అని వెల్లడించారు. మైనారిటీలు మరీ ముఖ్యంగా క్రిస్టియన్లు బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారన్న వార్తల్లో వాస్తవం లేదని.. వారంతా మనస్ఫూర్వకంగా బీజేపీకి మద్దతు తెలిపారని శర్మ పేర్కొన్నారు. 'త్రిపుర ప్రజలు రాష్ట్రంలో బీజేపీ కూటమికి అధికారమిచ్చారు. 25 ఏళ్లుగా వారికి సేవచేసే అవకాశం ఇచ్చినందుకు ప్రజలకు ధన్యవాదాలు. బీజేపీ త్రిపురతోపాటు దేశవ్యాప్తంగా విభజన రాజకీయాలకు పాల్పడుతోంది' అని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ విమర్శించారు.

నేను సిద్ధమే.. కానీ పార్టీ నిర్ణయిస్తుంది



త్రిపురలో బీజేపీ అధికారంలోకి రావటంలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై చర్చ మొదలైంది. ఇప్పటికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విప్లవ్ కుమార్ దేవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రచారం జరుగుతోంది. అయితే అవకాశం ఇస్తే సీఎంగా సేవలందించేందుకు తాను సిద్ధమేనని.. కానీ నిర్ణయం తీసుకోవాల్సింది పార్టీ పార్లమెంటరీ బోర్డేనన్నారు. 'బాధ్యతలు తీసుకునేందుకు నేను సిద్ధమే. నాకు అప్పజెప్పిన పని నుంచి నేనెప్పుడూ పారిపోను. పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు నాకు ఇచ్చారు. దీన్ని నా సామర్థ్యానికి అనుగుణంగా నెరవేరుస్తున్నాను' అని విప్లవ్ తెలిపారు. బీజేపీ ఇచ్చిన పిలుపుతో 25 ఏళ్ల కమ్యూనిస్టు కోటను కూకటివేళ్లతో పెకిలించి.. తమకు అధికారాన్ని కట్టబెట్టిన త్రిపుర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, పార్టీ చీఫ్ అమిత్‌షాలు తనను వెన్నంటి ప్రోత్సహించారన్నారు. ఇక త్రిపురను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. 'సీపీఎం పాలనలో రాష్ట్రం నష్టపోయింది. మేం సుపరిపాలనలతో పరిస్థితిలో మార్పు తీసుకొస్తాం' అని దేవ్ పేర్కొన్నారు.

విజయంలో ఆ నలుగురు

బీజేపీ గెలుపులో వీరిదే ప్రధాన భూమిక



హిమంత



దేవధర్

న్యూఢిల్లీ: 2014కు ముందు ఈశాన్యరాష్ట్రాల్లో బీజేపీ జెండా పట్టుకునే వారే లేరు. 10–15 ఏళ్ల ముందునుంచి ఆరెస్సెస్ తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ రాజకీయంగా బీజేపీకి వార్డు మెంబర్లు కూడా లేని పరిస్థితి. కానీ ఈ మూడున్నరేళ్లలో పరిస్థితి చాలా మారింది. ఆరెస్సెస్ క్షేత్రస్థాయి పనికి బీజేపీ జాతీయ నాయకత్వం వ్యూహాలు తోడవటంతో బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటుచేసే స్థాయికి ఎదిగింది. అస్సాంలో అధికారంతో మొదలైన బీజేపీ 'ఈశాన్య' పయనం త్రిపుర విజయంతో మరింత విశ్వాసంగా ముందుకెళ్లేందుకు మార్గం సుగమం చేసింది. త్రిపురలో కమ్యూనిస్టుల కోటను బద్దలు కొట్టడం, నాగాలాండ్‌లోనూ బీజేపీకి విజయాన్ని అందించటంలో నలుగురు నేతలు అన్నీ తామై వ్యవహరించారు. వారే.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, అస్సాం మంత్రి, బీజేపీ ఈశాన్య రాష్ట్రాల బాధ్యుడు హిమంత బిస్వా, త్రిపుర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విప్లవ్ కుమార్ దేవ్, ఆరెస్సెస్ వ్యూహకర్త సునీల్ దేవధర్.

విప్లవ్ కుమార్ దేవ్

బీజేపీ త్రిపుర ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో ముందువరసలో ఉన్నారు. బీజేపీ త్రిపుర రాష్ట్ర అధ్యక్షుడు. మాజీ ఆరెస్సెస్ ప్రచారక్ కూడా. ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించనప్పటికీ.. బీజేపీ ఈయన్నే ముందుండి ప్రచారాన్ని నడిపించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే సుదీప్‌రాయ్ బర్మన్ సహా పలువురు ముఖ్యమైన కాంగ్రెస్ నేతలను బీజేపీలో చేర్చటంలో కీలకంగా వ్యవహరించారు.

రామ్‌మాధవ్

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి. జమ్మూకశ్మీర్ నుంచి ఈశాన్య రాష్ట్రాల వరకు బీజేపీ కూటములు ఏర్పాటుచేయటంలోరామ్ మాధవ్ అసలైన వ్యూహకర్త. చాలా ఓపికగా వ్యవహరించటం. వ్యూహాలు రచించటంలో దిట్ట. ఎన్డీపీపీతో బీజేపీ పొత్తులోనూ హిమంతతో కలిసి పనిచేశారు.

హిమంత బిస్వా శర్మ

2015లో బీజేపీలో చేరకముందు ఈయన కాంగ్రెస్ నేత. దశాబ్దానికి పైగా అస్సాం కాంగ్రెస్‌కు సేవలందించారు. అప్పటి సీఎం తరుణ్ గొగోయ్‌తో భేదాభిప్రాయాలతో కాంగ్రెస్‌ను వదిలి బీజేపీలో చేరారు. ఈయన సామర్థ్యాన్ని గుర్తించిన బీజేపీ.. పార్టీలోకి వస్తూనే 2015 అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన వ్యూహకర్తగా అవకాశాన్నిచ్చింది. పలువురు బీజేపీ కేంద్ర నాయకులతో కలిసి బిస్వా రూపొందించిన వ్యూహాలు.. గొగోయ్ కోటను బద్దలు కొట్టి బీజేపీకి పట్టంగట్టాయి. ఈశాన్య రాష్ట్రాలపై మంచి అవగాహన ఉన్న హిమంతకు ఆ తర్వాత నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర పగ్గాలను పార్టీ అప్పగించింది. అవతలి పార్టీల నేతలను చేరుకుని కూటములు ఏర్పాటు చేయటం, బీజేపీలోకి ఆహ్వానించటంలో శర్మ రూటే సెపరేటు. వనరులను సృష్టించటంలోనూ ఈయన అందెవేసిన చేయి. త్రిపురలో ఐపీఎఫ్‌టీతో, నాగాలాండ్‌లో ఎన్డీపీపీతో పొత్తుల విషయంలో హిమంత కీలకంగా వ్యవహరించారు.

సునీల్ దేవధర్

ఆరెస్సెస్ ముఖ్య నేత. పదేళ్లుగా ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల్లో ప్రధాన భూమిక నిర్వహిస్తున్నారు. ఏడు రాష్ట్రాల్లో సంఘ్ ప్రభావం పెంచటంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే దేవధర్‌ను.. అమిత్ షా త్రిపుర ప్రధాన వ్యూహకర్తగా నియమించారు. అదీ ఎన్నికలకు మూడేళ్ల ముందుగానే. బీజేపీ ఇంటింటి ప్రచారం విజయవంతం కావటంలో ఈయన పాత్ర అత్యంత కీలకం.

మేఘాలయలో హంగ్

అతి పెద్ద పార్టీగా కాంగ్రెస్ • బీజేపీ రెండు స్థానాలకే పరిమితం

- 21 స్థానాల్లో కాంగ్రెస్, 19 చోట్ల ఎన్పీపీ విజయం
- చిన్న పార్టీలు, స్వతంత్రుల మద్దతుపైనే అందరి దృష్టి



విజయసంకేతం చూపిస్తున్న సంగ్మా దంపతులు

షిల్లాంగ్: మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట ప్రజలు ఏ పార్టీకి పట్టం కట్టలేదు. ఎవరికీ పూర్తి మెజార్టీ రాకపోవడంతో హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. 59 స్థానాలకుగాను అధికార కాంగ్రెస్ 21 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. నేషనల్ పీపుల్స్ పార్టీ(ఎన్పీపీ) 19 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. 47 స్థానాల్లో పోటీచేసిన బీజేపీ రెండు చోట్ల మాత్రమే గెలిచింది. మేఘాలయ అసెంబ్లీలోని 60కి గాను 59 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. బాంబు పేలుడులో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) అభ్యర్థి మరణించడంతో ఒక స్థానంలో ఎన్నిక వాయిదా పడింది. మేఘాలయలో ఏ పార్టీ లేదా సంకీర్ణ కూటమైనా ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే కనీసం 30 స్థానాలు అవసరం. అతిపెద్ద పార్టీగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నాల్ని ముమ్మరం చేయగా.. అటు ఎన్పీపీ, బీజేపీలు ఇతర చిన్న పార్టీలు, స్వతంత్రులతో సంకీర్ణ సర్కారు ఏర్పాటు సన్నాహాల్లో ఉన్నాయి.

ప్రాంతీయ పార్టీలే కీలకం

ఈ ఎన్నికల్లో యునైటెడ్ డెమొక్రటిక్ పార్టీ(యూడీపీ) ఆరు చోట్ల, పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్(పీడీఎఫ్) నాలుగు, హిల్ స్టేట్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ(హెచ్ఎస్పీడీపీ) రెండు చోట్ల గెలుపొందాయి. కేహెచ్ఎన్ఏఎం, ఎన్సీపీలు చెరొక స్థానంలో, స్వతంత్రులు మూడు స్థానాల్లో గెలిచాయి. యూడీఎఫ్, హెచ్ఎస్పీడీపీలు పొత్తుపై ఈ ఎన్నికల్లో పోటీ చేశాయి.

సంకీర్ణం ఏర్పాటుకు ప్రయత్నాలు

ఇతర పార్టీలు, స్వతంత్రులతో కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు పీఏ సంగ్మా కుమారుడు కొనార్డ్ సంగ్మా నేతృత్వంలోని ఎన్పీపీ పావులు కదుపుతోంది. ప్రస్తుతం ఆ పార్టీ అటు కేంద్ర ప్రభుత్వంలో, ఇటు మణిపూర్‌లో బీజేపీ భాగస్వామిగా కొనసాగుతోంది. కొనార్డ్ మాట్లాడుతూ..'ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్న నమ్మకంతో ఉన్నాం. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారు. మార్పు కోసం ఎదురుచూస్తున్నారు' అని చెప్పారు. భావ సారూప్యత కలిగిన పార్టీలతో ప్రభుత్వ ఏర్పాటు చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



మేఘాలయ ఫలితాలు

	సీట్లు	ఓట్లశాతం
కాంగ్రెస్	21	28.5%
ఎన్పీపీ	19	20.6%
యూడీపీ	6	11.6%
పీడీఎఫ్	4	8.2%
బీజేపీ	2	9.6%
స్వతంత్రులు	3	10.8%
ఇతరులు	4	10.7%

బీజేపీతో సంకీర్ణ సర్కారు ఏర్పాటుపై మాత్రం స్పందించలేదు. బీజేపీ.. చిన్న పార్టీలు, స్వతంత్రులతో చర్చించేందుకు హిమంత శర్మను మేఘాలయకు పంపింది.

గోవా, మణిపూర్ అనుభవంతో కాంగ్రెస్ అప్రమత్తం

ప్రభుత్వ ఏర్పాటు సాధ్యాసాధ్యాలు, ఇతర పార్టీలతో పొత్తు చర్చల కోసం సీనియర్ నేతలు అహ్మద్ పటేల్, కమల్ నాథ్‌లను కాంగ్రెస్ మేఘాలయకు పంపింది. గతేడాది గోవా, మణిపూర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్ద పార్టీగా అవతరించినా ప్రభుత్వ ఏర్పాటులో నిర్లిప్తంగా ఉంది. దీంతో మణిపూర్, గోవాల్లో చిన్న పార్టీలు, స్వతంత్రులతో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాల్ని ఏర్పాటు చేసింది. దీంతో ఈసారి కాంగ్రెస్ అప్రమత్తమైంది. 'మేం ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ద్వారా ప్రజల అభిమతం నెరవేరనుంది. మేం ప్రతి ఒక్కరితో చర్చిస్తున్నాం. ధనబలంతో వీలైనంత గందరగోళం సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది' అని కమల్‌నాథ్ పేర్కొన్నారు.

నాగాలాండ్‌లో ఉత్కం'టై'

- చెరో 29 సీట్లు గెలుచుకున్న ఎన్డీపీపీ, ఎన్పీఎఫ్ కూటములు
- ఖాతా తెరవని కాంగ్రెస్



ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో కేరింతలు



నాగాలాండ్ ఫలితాలు

	సీట్లు	ఓట్లశాతం
ఎన్పీఎఫ్	27	39.1%
ఎన్డీపీపీ	17	25.5%
బీజేపీ	12	14.4%
ఎన్పీపీ	2	7.0%
జేడీయూ	1	4.6%
స్వతంత్రులు	1	4.3%

కోహిమా: నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఊహించని ఫలితం. శనివారం ఉదయం నుంచి నువ్వా?నేనా? అన్నట్లు సాగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ తీవ్ర ఉత్కంఠ రేకెత్తించి, చివరికి ప్రధాన పక్షాల మధ్య సమంగా ముగిసింది. ఏ పార్టీ, కూటమికి స్పష్టమైన ఆధిక్యం లభించక అధికార నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్పీఎఫ్), బీజేపీ–నేషనలిస్ట్ డెమొక్రటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ(ఎన్డీపీపీ) కూటములు చెరో 29 స్థానాల్లో గెలుపొందాయి. దీంతో ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేసినా, అందులో బీజేపీ భాగస్వామిగా చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఎన్డీపీపీతో ఎన్నికల ముందస్తు పొత్తు పెట్టుకున్న బీజేపీ..అంతకు ముందు ఎన్పీఎఫ్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. కాంగ్రెస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఇతరులు రెండు చోట్ల విజయం సాధించారు. ఎన్డీపీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నేఫియూ రియో ఉత్తర అంగామి 2 స్థానం నుంచి ఏకగ్రీవంగా గెలుపొందిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి, ఎన్పీఎఫ్ చీఫ్ టీఆర్ జెలియాంగ్ 5,432 ఓట్ల తేడాతో పెరెన్ స్థానం నుంచి గెలుపొందారు. బీజేపీ 20 స్థానాల్లో, మిత్ర పక్షం ఎన్డీపీపీ 40 స్థానాల్లో పోటీచేశాయి. 60 సీట్లున్న నాగాలాండ్ అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సాధారణ మెజారిటీ 31 కాగా, ఆ మార్కును ఏ పార్టీ, కూటమి చేరుకోలేక పోయింది.

బీజేపీకి ఎన్పీఎఫ్ ఆహ్వానం..

తమతో కలసి ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రావాలని బీజేపీని సీఎం టీఆర్ జెలియాంగ్ ఆహ్వానించారు. ఎన్నికలకు కొంతకాలం ముందే బీజేపీ ఎన్పీఎఫ్‌తో తెగతెంపులు చేసుకుని, నేఫియూ రియో నేతృత్వంలో కొత్తగా ఏర్పడిన ఎన్డీపీపీతో జట్టుకట్టింది. ఇతర పార్టీలతో కలసి నాగాలాండ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తామని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ ఇన్‌చార్జ్ కిరణ్ రిజిజు వెల్లడించారు. నాగాలాండ్ అసెంబ్లీకి ఒక్క మహిళ కూడా ఎన్నికకాలేదు. బరిలో నిలిచిన ఐదుగురు మహిళా అభ్యర్థులు ఓటమిపాలయ్యారు.

మోదీ వల్లే త్రిపురలో విజయం

బీజేపీ ప్రధానకార్యదర్శి రామ్‌మాధవ్



అగర్తలాలో సంబరాల్లో పాల్గొన్న రామ్‌మాధవ్, విప్లవ్

అగర్తలా: త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీకి, మార్పునకు రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని బీజేపీ ప్రధాన కార్యదర్శి రామ్‌మాధవ్ అన్నారు. 'ప్రధాని త్రిపురలో 4 ర్యాలీల్లో ప్రసంగించారు. మా ప్రచారాన్ని నిరంతరం పర్యవేక్షించడంతో పాటు పార్టీ విజయం కోసం కృషిచేశారు. ఈ విజయం క్రెడిట్ ఆయనకే దక్కుతుంది' అని అన్నారు. త్రిపుర సీఎం అభ్యర్థిపై బీజేపీ అత్యున్నత నిర్ణాయక మండలి అయిన పార్టీ పార్లమెంటరీ కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ ఎన్నికల్లో సీపీఎం మంచి పోరాటపటిమను ప్రదర్శించిందనీ.. ఏదేమైనా త్రిపుర ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకున్నారని పేర్కొన్నారు.

ధనబలంతోనే బీజేపీ విజయం: సీపీఐ

సాక్షి, న్యూఢిల్లీ: ధనబలం సహా అన్ని శక్తులను వాడి బీజేపీ రాజకీయాలను ఏమార్చి ఈశాన్య రాష్ట్రాల్లో గెలిచిందని సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా ఆరోపించారు. త్రిపురలో ఇండిజెనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర(ఐపీఎఫ్‌టీ)తో బీజేపీ పొత్తు పెట్టుకోవడం ఎన్నో సందేహాలు రేకెత్తిస్తోందని అన్నారు. త్రిపుర ఎన్నికల్లో వామపక్ష వ్యతిరేక ఓట్లను బీజేపీ కూడగట్టిందని, ప్రధానంగా ప్రతిపక్ష కాంగ్రెస్ ఓటు బ్యాంకును తన వైపు తిప్పుకోగలిగిందని పేర్కొన్నారు.

రోజూ స్కూల్‌కి వెళ్లి, సబ్జెక్టుల్లో మంచి మార్కులు తెచ్చుకుంటూ బాధ్యతగా వ్యవహరిస్తున్నారా? అయితే మీ వృత్తి జీవితానికి తిరుగుండదు. విద్యార్థి దశలో బాధ్యతగా మెలుగుతూ చదువులో చురుగ్గా ఉన్న విద్యార్థులు భవిష్యత్తులో వృత్తి జీవితంలో గొప్ప స్థాయికి వెళ్లగలరని జర్మనీలోని టూబింగెన్ వర్సిటీ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో తేలింది.


చనిపోయిన వారితో చాటింగ్!



చనిపోయిన వారితో చాటింగ్ చేయడం ఏంటి..? కాస్త విడ్డూరంగా ఉందా.. ఇది వాస్తవంగా వాస్తవం. మీకిష్టమైన వారు మీకు దూరం అయినప్పుడు వారితో మాట్లాడే వీలు కలిగిస్తామని చెబుతోంది స్వీడన్‌కు చెందిన అంత్యక్రియలు నిర్వహించే ఓ కంపెనీ. కృత్రిమ మేధస్సుతో దీన్ని సాధ్యం చేస్తామంటోంది ఫెనిక్స్ వాంటింగ్ అనే కంపెనీ. అయితే ఇందుకు సోఫియా లాంటి రోబోనో తయారు చేయట్లేదు. 'బోట్స్' అనే కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌ను ఇందుకోసం ఆ కంపెనీ రూపొందించాలని భావిస్తోంది. ఈ ప్రోగ్రాం ద్వారా చనిపోయిన వారు కూడా మనతో మాట్లాడుతున్నట్లే ఉంటుందని చెబుతోంది. ఈ కంపెనీకి చెందిన కృత్రిమ మేధతో కూడిన చాట్‌బోట్‌లో అంత్యక్రియలకు సంబంధించి వివరాలను తెలుసుకునేందుకు కస్టమర్లు చాటింగ్ చేస్తుంటారు. అయితే వారు నిజంగా మనిషితో చాట్ చేస్తున్నట్లు వారు పొరపడతారని ఫెనిక్స్ సీఈవో చార్లెట్ రునియస్ పేర్కొన్నారు. దీన్ని ఆధారంగా చేసుకుని చనిపోయిన వారు తమ బంధువులతో చాటింగ్ చేసినట్లు ప్రోగ్రామింగ్ చేస్తామని చెప్పారు. ఇదంతా ఓ ఊహలా ఉన్నా ప్రస్తుతం ఉన్న సాంకేతికత ఇదంతా సుసాధ్యం చేయగలదని ఆమె చెబుతున్నారు. అచ్చు ఇలాంటిదే రష్యాలో యూజినా అనే ప్రోగ్రామర్ తయారు చేశారట. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీకి చెందిన ఆమె కారుప్రమాదంలో చనిపోయిన స్నేహితుడితో చాటింగ్ కూడా చేశారట.

పెళ్లి ఖాయం!





బ్రుటిగామ్‌సీష్
డోడార్ ఫోర్స్ట్
23701 యూటిన్, జర్మనీ

ఇదెవరి అడ్రస్ అనుకుంటున్నారా.. జర్మనీలోని ఓ చెట్టు అడ్రస్. జర్మనీలో చెట్టుకు కూడా అడ్రస్ ఉంటుందా అని ఆశ్చర్యపడకండి. అయితే ఆ ఒక్క చెట్టుకే అడ్రస్ ఉంది. ఇదో వోక్ చెట్టు. దీనికి వయసు దాదాపు 500 సంవత్సరాలు. అయితే ఏంటంటారా.. ఈ చెట్టుకు ఉత్తరం రాస్తే అబ్బాయిలకు పెళ్లవుతుందట. అందుకే దీనికి 'పెళ్లి కుమారుడి' చెట్టు అని పిలుస్తారు. ఆ ఉత్తరం చివరికి ఆ చెట్టుకు ఉన్న తొర్రలోకి వెళ్తుంది. ఆ తర్వాత కోరుకున్న అమ్మాయితో పెళ్లవుతుందని అక్కడి వారి నమ్మకం. నమ్మకమే కాదు అలా ఉత్తరాలు రాసిన వందలాది మందికి వారు కోరుకున్నట్లుగానే పెళ్లయిందట. ఓర్ట్ అనే అమ్మాయి తన బాయ్‌ఫ్రెండ్ ఫెల్షీకి చేరవేసేందుకు ఓ ఉత్తరాన్ని ఈ చెట్టు తొర్రలో వేసిందట. దీంతో వారిద్దరికీ 1891 జూన్ 2న పెళ్లయిందట. అప్పటి నుంచి ఆ నమ్మకం కొనసాగుతోంది.

కేసీఆర్, బీజేపీల మధ్య రహస్య ఒప్పందం



జైపాల్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్, భారతీయ జనతా పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని కేంద్ర మాజీమంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి ఆరోపించారు. ప్రగతిశీల శక్తులు, అల్ప సంఖ్యాక వర్గాలను మోసం చేసేందుకే కేసీఆర్ బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని అన్నారు. శనివారం గాంధీభవన్‌లో జైపాల్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నోట్ల రద్దుతోపాటు అనేక అంశాల్లో కేసీఆర్ బీజేపీకి మద్దతిచ్చారని, సిద్ధాంతపరంగా వారి మధ్య రహస్య అవగాహన ఉందన్నారు. 2014లోనే బీజేపీతో సర్దుకుపోయేందుకు ప్రయత్నించారని, అయినా టీడీపీ, బీజేపీలు టీఆర్‌ఎస్‌ను తిరస్కరించాయని చెప్పారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో బీజేపీతో విడిపోయినా ఎన్నికల తర్వాత కేసీఆర్ బీజేపీతో కచ్చితంగా కలుస్తారని జోస్యం చెప్పారు. ఏకవచనంతో మాట్లాడటం కేసీఆర్‌కు అలవాటేనని, మోదీనే కాదు రాహుల్‌గాంధీని కూడా ఆయన ఏకవచనంతోనే సంబోధించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై తానెప్పుడూ బయట మాట్లాడలేదని, ఆ అలవాటు తనకు లేదని చెప్పిన జైపాల్ తాను ఈసారి ఎన్నికల్లో మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేస్తానని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కేసీఆర్‌ను తరిమే రోజులొచ్చాయ్

మా బస్సుయాత్రతో టీఆర్‌ఎస్ నేతల గుండెల్లో రైళ్లు : ఉత్తమ్

తెలంగాణ సొమ్ము తిని కేటీఆర్ కళ్లు నెత్తికెక్కాయని ఫైర్



సాక్షి, హైదరాబాద్: కేసీఆర్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజులొచ్చాయని పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రజలను పూర్తిగా విస్మరించి కేవలం తన కుటుంబ క్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. శనివారం శాప్ మాజీ చైర్మన్ రాజ్‌ఠాకూర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టేందుకే తాము బస్సుయాత్ర చేపట్టామని, ఈ యాత్రకు ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన చూసి టీఆర్‌ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. తెలంగాణలో ఉన్న సెటిలర్లు కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని ఉత్తమ్ కోరారు. మిషన్ భగీరథ పేరుతో కమీషన్లను బాగా తిన్న కేటీఆర్ కళ్లు నెత్తికెక్కి పొగరుబోతు మాటలు మాట్లాడుతున్నాడని ఉత్తమ్ అన్నారు. కేటీఆర్‌ను తిట్టేందుకు రేవంత్‌రెడ్డే సరైనోడని అన్నారు. తనపై కేసులున్నాయని, 2014 ఎన్నికలలో డబ్బులు దొరికాయని కేటీఆర్ పదేపదే అంటున్నారని, ఈ కేసును హైకోర్టు కూడా కొట్టివేసిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఎన్నికల తర్వాత ఏదో వాహనంలో రూ.1.75 లక్షల రూపాయలు దొరికితే ఆ డబ్బు తనదని పెట్టిన కేసులో నిజం లేదని కోర్టు కొట్టివేసిందని చెప్పారు.

బచ్చా కాదు... లుచ్చా

ఈ సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, బచ్చా అంటే ఊరుకోనని కేటీఆర్ అంటున్నారని, అందుకే ఆయన బచ్చా కాదు లుచ్చా అని అంటున్నామని, ఏం చేస్తాడో చేసుకోవాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీపై అడ్డగోలు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మీద కేసులున్నాయని కేటీఆర్ పదేపదే బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, మా మీద కేసులుంటే అధికారంలో ఉన్న టీఆర్‌ఎస్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. కాగా, కాంగ్రెస్‌లో చేరిన శాప్ మాజీ చైర్మన్ రాజ్‌ఠాకూర్‌తో పాటు ఎల్లారెడ్డి, నిజామాబాద్‌ల నుంచి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఉత్తమ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి మధుయాష్కి, మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి దానం నాగేందర్, కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కొత్త జిల్లాల్లో గొర్రెలు, మత్స్యకారుల సొసైటీలు



తలసాని

సాక్షి, హైదరాబాద్: నూతనంగా ఏర్పాటైన 21 జిల్లాల్లో గొర్రెల పెంపకందారులు, మత్స్యకారులతో కూడిన నూతన సొసైటీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మత్స్య, పశుసంవర్ధక శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో పశుసంవర్ధకశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, మత్స్యశాఖ కమిషనర్ సువర్ణ, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మారెడ్డిలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందున్న 9 జిల్లాల జిల్లా స్థాయి గొర్రెల పెంపకందారుల సొసైటీల్లో మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల సొసైటీల పదవీకాలం ముగిసిందని, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాస్థాయి సొసైటీల పదవీకాలం వచ్చే ఏడాది ముగియనుందని పేర్కొన్నారు. ఇవే కాకుండా రాష్ట్రంలో 8,025 గొర్రెల పెంపకందారుల సొసైటీలు ఉండగా, వీటిలో 3,257 పాత సొసైటీలు, 3,780 కొత్త సొసైటీలు కలిపి మొత్తం 7,037 సొసైటీలకు ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రాష్ట్రంలోని 3,820 మత్స్య సహకార సొసైటీల్లో 946 సొసైటీలకు ఎన్నికలు జరగాల్సి ఉందని, 153 సొసైటీలు పర్సన్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయని వివరించారు. సొసైటీలకు కో–ఆపరేటివ్ చట్టం ప్రకారం ఎన్నికలు నిర్వహించాలన్నారు. త్వరలో కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం ఏర్పాటు చేసి సొసైటీలకు ఎన్నికలు నిర్వహించే విషయమై సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

102వ రోజు
03–03–2018,
శనివారం
తాళ్లూరు శివారు, ప్రకాశం జిల్లా



సహచరుల్లో స్ఫూర్తి నింపుతూ ఢిల్లీ ప్రయాణానికి జెండా ఊపాను

ఈ రోజు ఉదయం శివరాంపురం సమీపంలో కంది రైతులు కలిశారు. 'అన్నా.. ఇంతకు మునుపు సాగర్ నీళ్లొచ్చేవి.. వరి వేసుకునేవాళ్లం. గత నాలుగేళ్లుగా ఆ నీళ్లు రాకపోవడంతో విధిలేక కంది వేసుకుంటున్నాం. ఒకప్పుడు క్వింటాకు రూ.10 వేలు పలికిన ధర.. ఇప్పుడు రూ.5,450కి పడిపోయింది. పోనీ, ఆ ధరకైనా అమ్ముకుందామంటే.. మార్కెట్ యార్డులో రెండు క్వింటాళ్లకు మించి కొనడంలేదు. మిగిలిపోయిన పంటను విధిలేని పరిస్థితుల్లో రూ.4 వేలకే దళారీల అవతారమెత్తిన టీడీపీ వారికే అమ్ముకోవాల్సి వస్తోంది. నాలుగేళ్ల నుంచి ఇదే పరిస్థితి..' అంటూ ఆవేదన వెలిబుచ్చారు. సాగునీరు లేక, గిట్టుబాటు ధరా రాక, పండిన పంటను అమ్ముకోలేక కంది రైతులు విలవిల్లాడుతుంటే.. దళారీల రూపంలో దోచుకోవడం ఎంత దారుణం? వారిని ప్రోత్సహిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి?

శివరాంపురంలో కలిసిన ఎర్రసాని మాధురి అనే చెల్లెమ్మ దీన గాథ మనసును కలచివేసింది. పదో తరగతి చదువుతున్న మాధురికి 15 ఏళ్లకే పెళ్లి చేశారట. పెళ్లయిన ఏడాదికే భర్త చనిపోయాడట. ఆ ఏడాదిలోపలే వరకట్న వేధింపులకు గురైందట. ఇప్పుడామెకు ఓ చిన్న బిడ్డ. ఆ కష్టాల మధ్యనే పదో తరగతి, ఇంటర్ మంచి మార్కులతో పూర్తిచేసిందట. ఇప్పుడు టీటీసీ చదువుతోందట. బిడ్డను ఎత్తుకుని వచ్చిన ఆ చెల్లెమ్మ 'అన్నా.. మన ప్రభుత్వం వచ్చాక నాకేదైనా ఉద్యోగం చూపించండి..' అని అడిగింది. జీవితంలో ఇబ్బందులున్నా.. చెక్కు చెదరని మనోధైర్యంతో, పట్టుదలతో చదువుకుంటున్న ఆ చెల్లెమ్మను మనస్ఫూర్తిగా అభినందించాను. మంచి భవిష్యత్తు కోసం మనసారా దేవుడిని ప్రార్థించాను. ఇలాంటి ప్రతి చెల్లెమ్మకూ అండగా ఉండే అవకాశం ఆ భగవంతుడు ఇవ్వాలని, వారికి మంచి చేయగల స్థితిలో దేవుడు నన్ను ఉంచాలని మనసులో అనుకుంటూ ముందుకు సాగాను.

ఈ రోజు సమరోత్సాహంతో నా కళ్లెదుట వచ్చి నిలబడ్డ నా సహచరుల్ని చూడగానే.. అంతులేని ఉత్తేజం ఉప్పొంగింది. అవును మరి.. ఆరు కోట్ల ఆంధ్రుల ప్రత్యేక హోదా హృదయ ఘోషను దేశ రాజధానిలో ప్రతిధ్వనింపజేయడానికి బయలుదేరిన సైన్యమది. అశాస్త్రీయంగా, అన్యాయంగా, అడ్డగోలుగా విడగొట్టబడిన ఈ రాష్ట్రం పడుతున్న తీవ్ర ఇబ్బందులను, రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని, చంద్రబాబు చేసిన మోసాన్ని, హోదా ఆవశ్యకతను ఆసేతు హిమాచలం వరకూ తెలియజేయాలి. హోదా మనకు జీవనాడి. తెలుగు వాడి ఆశ, శ్వాస. హోదాతో పాటు విభజన చట్టంలోని ప్రతి హామీనీ అమలుచేసేదాకా ఈ పోరు ఆగదు. రాష్ట్రాన్ని విభజించినప్పటి నుంచి ఇప్పటి దాకా హోదా కోసం చిత్తశుద్ధితో అలుపెరుగని పోరాటం చేస్తున్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే.. అని చెప్పడానికి గర్వంగా ఉంది. మా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సమన్వయకర్తలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు అందరిలోనూ ఒకటే లక్ష్యం, ఒకటే గమ్యం.. అన్న స్ఫూర్తి కనిపించింది. కోట్లాది మంది ప్రజలు మనపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా, వారందరి ఆలోచనలకు, అంచనాలకు తగ్గట్టుగా, మరొకరు వేలెత్తి చూపని విధంగా.. నిజాయితీతో సమరం సాగించాలి. 'కణం కణం, క్షణం క్షణం, నిరంతరం హోదా కోసం..' అంటూ సహచరుల్లో స్ఫూర్తి నింపుతూ ఢిల్లీ ప్రయాణానికి జెండా ఊపాను. పాదయాత్రలో నాకు అవకాశం ఉన్న ప్రతిచోటా.. హోదా కోసం ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తూ, ఉద్యమానికి సన్నద్ధం చేస్తూ, ప్రతి సభలోనూ ప్రత్యేక హోదా గళాన్ని వినిపిస్తూ, హోదా మన హక్కు.. ప్యాకేజీతో మోసం చేయొద్దని పాలకుల్ని హెచ్చరిస్తూ ముందుకు సాగుతున్నాను. ఈ ఆశయ సాధనలో ఎన్ని అవరోధాలెదురైనా, ఎన్ని కష్టాలొచ్చినా, చంద్రబాబుగారు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా.. హోదా కోసం తుదికంటా పోరాడదాం. ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడదాం. ప్రజల సహకారంతో, దేవుడి ఆశీస్సులతో ఈ పోరాటంలో తప్పక విజయం సాధిస్తామని నాకు గట్టి నమ్మకం. ఈ విషయాలనే నా సహచరులకు చెబుతూ, ఈ పార్లమెంట్ సమావేశాలు ముగిసేలోపు హోదా రాకుంటే.. తెలుగు ప్రజల మనోభావాలకు అద్దంపడుతూ, రాష్ట్రం గర్వించేలా.. పదవులకు రాజీనామాలు చేసి రావాలని, హోదా కోసం వారు చేసే ఈ పోరాటంలో ఆల్ ది బెస్ట్ చెబుతూ సాగనంపాను.

ముఖ్యమంత్రిగారికి నాదో ప్రశ్న.. హోదా కోసం రాష్ట్రమంతా ఉద్యమిస్తున్న తరుణంలో రాష్ట్ర పెద్దగా సహకరించకపోగా, పూటకో మాట మాట్లాడి గందరగోళం సృష్టిస్తూ.. మీ శక్తియుక్తులను, అన్ని వ్యవస్థలనూ ఉపయోగించి పథకం ప్రకారం ఉద్యమాన్ని నీరుగార్చాలనుకోవడం ధర్మమేనా? మొదటి అస్త్రంగా వాడాల్సిన మంత్రుల రాజీనామాలను ఆఖరి అస్త్రంగా ప్రయోగిస్తామనడంలోనే.. హోదాపట్ల మీకున్న చిత్తశుద్ధి తెలుస్తోంది. ఉద్యమానికి ఇది మీరు చేస్తున్న ద్రోహం కాదా?



కేసీఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి

బీజేపీ శాసనసభా పక్ష నేత కిషన్‌రెడ్డి డిమాండ్
- రాష్ట్రానికి ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి
- రైతు రుణమాఫీ పూర్తిగా ఎందుకు చేయలేదో చెప్పాలి
- బీజేపీని అంతం చేయడం ఒవైసీ తరం కాదన్న కిషన్‌రెడ్డి



హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీపై ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రజల్లోకి చేరనివ్వకుండా ఆయన కుటుంబ సభ్యులు దాని స్థాయిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ శాసన సభా పక్ష నేత కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. నోరు జారి మాట్లాడారన్న ఎంపీ కవిత వ్యాఖ్యలను స్వాగతిస్తూనే.. కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ నాంపల్లిలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ వ్యాఖ్యలు సీఎం స్థాయిని దిగజార్చేలా, ప్రధాని పదవిని అవమానించేలా ఉన్నాయన్నారు. రాష్ట్రానికి కేంద్ర సాయం లభిస్తోందంటూ శాసనసభలో పొగిడిన కేసీఆర్ ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయలను వాడు, వీడు అంటూ వ్యాఖ్యానించడం కేసీఆర్ నీచ రాజకీయాలకు నిదర్శనమన్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో లబ్ధి పొందుతూ రాష్ట్ర పథకాలుగా మార్చి వాటికి కేసీఆర్ కిట్ అంటూ నామకరణం చేసుకున్న చరిత్ర కేసీఆర్‌దని నిప్పులు చెరిగారు. రైతాంగానికి బీజేపీ ఏమి చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 11 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కేంద్రం చేయూతను ఇచ్చినట్లు వివరించారు. నాలుగేళ్లలో రాష్ట్రానికి ఏమి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మీ చేతగాని తనాన్ని కేంద్రంపై రుద్దే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు. రైతుల రుణమాఫీ ఎందుకు పూర్తిగా చేయలేదో సమాధానం చెప్పాలన్నారు.

బీజేపీని ఒవైసీ అంతం చేస్తాడట!...

దేశ వ్యాప్తంగా బీజేపీ హవా నడుస్తోందని దాన్ని అంతం చేయడం ఎంఐఎం నేత అసదుద్దీన్ తరం కాదన్నారు. ఏనుగులు వెళ్తుంటే కుక్కలు మొరిగినట్లుగా ఒవైసీ ప్రవర్తన ఉందన్నారు. సికింద్రాబాద్‌లో పాగా వేస్తాం.. అంబర్‌పేటలో గెలుస్తామంటూ గతంలో అసదుద్దీన్ అనేకమార్లు సవాల్ విసిరారని, ఎక్కడా గెలువలేకపోయారన్నారు. ఒవైసీకి దమ్మూ ధైర్యం ఉంటే రాబోయే ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో పోటీ చేసి గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ ఎంపీ సెగ్మెంట్‌లోనూ బీజేపీనే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఒవైసీ సోదరులు ఎలా చెప్తే కేసీఆర్ అలా నడుచుకుంటున్నారన్నారు. ఒవైసీ, కేసీఆర్ ఎన్ని రాజకీయాలు చేసినా బీజేపీ గెలుపును ఆపలేరని కిషన్‌రెడ్డి విమర్శించారు.

మిలియన్ మార్చ్ స్ఫూర్తి సభకు తరలిరండి

ప్రజలకు కోదండరామ్ పిలుపు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ సమయంలో చేపట్టిన మిలియన్ మార్చ్ స్ఫూర్తితో ఈ నెల 10న హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించే సభకు భారీగా తరలిరావాలని ప్రజలకు టీజేఏసీ చైర్మన్ కోదండరామ్ పిలుపునిచ్చారు. సభ నిర్వహణపై శనివారం మఖ్దూం భవన్‌లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయిందని విమర్శించారు. ఉద్యమ ఆకాంక్షను ప్రభుత్వానికి గుర్తుచేసేందుకే స్ఫూర్తి సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 10న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని, కార్యక్రమానికి ప్రభుత్వం అనుమతివ్వాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమ ఆకాంక్షను ప్రభుత్వం నెరవేరుస్తుందని మూడేళ్లు ఎదురు చూశామని, కానీ వాటిని పట్టనట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.

కందుల సేకరణలో కేంద్రం వివక్ష

- కొనుగోళ్లపై ఎన్ని లేఖలు రాసినా స్పందన లేదు
- మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం



సాక్షి, హైదరాబాద్: రైతాంగానికి మద్దతు ధర కల్పించడంతో, కందుల సేకరణలో కేంద్రం తీరుపై మార్కెటింగ్ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కందుల కొనుగోళ్లపై కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖలు రాసినా ఇంతవరకూ స్పందన లేదని, కేంద్రం వివక్ష చూపుతోందన్నారు. కందుల కొనుగోళ్లపై శనివారం సచివాలయంలో సమీక్షించారు. ఇప్పటివరకు రూ.1,315 కోట్ల విలువ చేసే 24.13 లక్షల క్వింటాళ్ల కందులను ప్రభుత్వం సేకరించిందని, మరో 1.50 లక్షల మెట్రిక్ టన్నులు మార్కెట్‌కు వస్తున్నట్టు చెప్పారు. ఈసారి 2.51 లక్షల హెక్టార్లలో కందిపంట వేశారని, 75 వేల మెట్రిక్ టన్నుల సేకరణకే కేంద్రం అంగీకరించడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. కంది రైతుల బకాయిల చెల్లింపునకు ప్ర భుత్వం రూ.600 కోట్ల బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిందన్నారు. వెంటనే బకాయిలు చెల్లించాలని మార్క్‌ఫెడ్, హాకాలను కోరారు. గోడౌన్లు లేని 164 మండలాల్లో 5 ఎకరాల చొప్పున స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్లకు లేఖ లు రాయాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్లు మంజూరైనా భూ సేకరణ పూర్తికాని ప్రాంతాల్లో, ప్రత్యామ్నాయ స్థలం ఎంపిక చేయాలన్నారు. ప్రైవేట్ గోడౌన్లలో 4 లక్షల మెట్రిక్ టన్నుల సరకులుండటంపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన మంత్రి.. గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలోని గోడౌన్లకే ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

పది పరీక్షల్లో 'నిమిషం' నిబంధన

ఖరారు చేసిన విద్యాశాఖ

సాక్షి, హైదరాబాద్: పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నిమిషం నిబంధన విధించాలని విద్యాశాఖ నిర్ణయించింది. పరీక్ష సమయానికి నిమిషం ఆలస్యంగా వచ్చిన విద్యార్థిని కేంద్రంలోకి అనుమతించరు. వాస్తవానికి గతేడాది ఈ నిబంధన అమలు చేయాలని భావించినా చివరకు ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ కల్పించారు. ఇంటర్‌తోపాటు ఇతర పరీక్షల మాదిరిగా పదో తరగతి పరీక్షలను పక్కాగా నిర్వహించేందుకు యంత్రాంగం చర్యలు చేపడుతోంది. రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 11,109 పాఠశాలల నుంచి 5,38,867 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు.

రిజిస్ట్రేషన్ ఉద్యోగుల ఉద్యమబాట

- రాష్ట్రవ్యాప్తంగా సెలవు పెట్టి వెళ్లిపోయిన సబ్‌రిజిస్ట్రార్లు
- తమ శాఖలో రెవెన్యూ ప్రమేయాన్ని వ్యతిరేకిస్తూ..

సాక్షి, హైదరాబాద్: రిజిస్ట్రేషన్ల శాఖ ఉద్యోగులు ఉద్యమబాట పట్టారు. సబ్‌రిజిస్ట్రార్లు లేని చోట్ల తహశీల్దార్లకు రిజిస్ట్రేషన్ బాధ్యతలివ్వాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటానికి దిగారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 141 కార్యాలయాల్లోని సబ్‌రిజిస్ట్రార్లు శనివారం మూకుమ్మడిగా సెలవు పెట్టి హైదరాబాద్‌లోని ఆ శాఖ ప్రధాన కార్యాలయంలో సమావేశమయ్యారు. అఫ్జల్‌గంజ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి నాంపల్లి సీసీఎల్ఏ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి సీసీఎల్ఏ డైరెక్టర్, ఇంచార్జి రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ వాకాటి కరుణకు వినతి పత్రం సమ ర్పించారు. ఎట్టి పరిస్థితుల్లో తమ శాఖలో రెవెన్యూ సిబ్బంది ప్రమేయాన్ని సహించేది లేదని వారు తేల్చి చెప్పారు.

12 నుంచి ప్రత్యక్షంగా

తహశీల్దార్లకు రిజిస్ట్రేషన్ బాధ్యతల విషయమై ఇప్పటికే అనేక సార్లు నివేదించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రత్యక్షంగా ఆందోళన చేపట్టాలని రిజిస్ట్రేషన్ల శాఖ ఉద్యోగులు నిర్ణయించారు. మార్చి 12 నుంచి తహశీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని సీఎం ప్రకటించడంతో ఆలోపే పునరాలోచించాలని, లేదంటే రిజిస్ట్రేషన్ల వ్యవస్థను స్తంభింపజేసేలా నిర్ణయం తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. రెవెన్యూ సంఘాలూ రిజిస్ట్రేషన్ల బాధ్యతలకు విముఖతను బహిరంగంగానే ప్రకటించిన నేపథ్యంలో ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు.

బాబు తీరు వల్లే హోదా రాలేదు

ప్యాకేజీ కోసం హోదాను నీరుగార్చి మొసలికన్నీరు కారుస్తున్నారు..
తాళ్లూరు సభలో ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మండిపాటు

ప్రజా సంకల్ప యాత్ర నుంచి
సాక్షి ప్రత్యేక ప్రతినిధి :

ఏపీ సీఎం చంద్రబాబు తీరు వల్లే రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల సమయంలో 15 ఏళ్లు ప్రత్యేక హోదా కావాలన్న పెద్ద మనిషి ప్యాకేజీ కోసం హోదాను అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. ప్రత్యేక హోదా కోసం పోరు తుది దశకు చేరుకుందని, దాన్ని సాధించే వరకు విశ్రమించేది లేదన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శనివారం 102వ రోజు ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం తాళ్లూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. బాబు సీఎం అయినప్పటి నుంచి ప్రకాశం జిల్లాకు కరువొచ్చిందని రైతులు వాపోతున్నారన్నారు. బాబు అబద్ధాలు, మోసం వల్ల నాలుగేళ్లలో మనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. ఈ సభలో జగన్ ఇంకా ఏమన్నారంటే...

పూటకో మాటతో మభ్యపెడుతున్నారు

ఎన్నికలకు ముందు ప్రత్యేక హోదా సంజీవని అన్న పెద్ద మనిషి ఆ తర్వాత ప్లేటు మార్చారు. కోడలు మగపిల్లాడిని కంటానంటే అత్త వద్దంటుందా? అని వెటకారం ఆడారు. ప్యాకేజీ కావాలంటూ మోసం చేస్తున్నాడు. ఏమీ ఇవ్వకపోయినా ఏదో ఇచ్చినట్టు బొమ్మ (పిక్చర్) చూపిస్తున్నాడు. కానీ ఈయన కేంద్రం నుంచి తెచ్చుకున్న ప్యాకేజీ ఏమిటో తెలుసా? విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వమే నిర్మించాలి. చంద్రబాబు కేంద్రం వద్దకు వెళ్లి పోలవరాన్ని నాకు ఇవ్వండి.. నేనే కట్టుకుంటాను. నేనే సబ్ కాంట్రాక్టులు నా బినామీలకు కట్టబెట్టి కమీషన్లు తీసుకుంటానన్నారు. అన్ని రేట్లు తగ్గినా అంచనాలు పెంచి మంత్రి వర్గంలోని యనమల వియ్యంకుడికి పోలవరం కాంట్రాక్టు అప్పగించారు. హోదా ఉద్యమం తుది ఘట్టానికి చేరుకుంది. 1న జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నా చేశాం. ప్యాకేజీతో మోసం చేయవద్దు.. హోదా మా హక్కు అని నినదించాం. ఢిల్లీలో ధర్నా చేసేందుకు నిన్న (శుక్రవారం) ప్రత్యేక రైలు వెళ్లింది. ఇవాళ (శనివారం) ఢిల్లీ వెళ్లే మన ప్రజాప్రతినిధుల బృందానికి జెండా ఊపి బయలుదేరతీశాం. 5న ఢిల్లీలో ధర్నా చేయబోతున్నాం' అని చెప్పారు.



ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం తాళ్లూరులో శనివారం జరిగిన బహిరంగ సభకు భారీ ఎత్తున హాజరైన జనసందోహంలో ఓ భాగం. ప్రసంగిస్తున్న ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

ఏమయ్యా.. చంద్రబాబు పార్టనర్.. ఇప్పుడేమంటారు?

''చిత్తశుద్ధి ఉంటే అవిశ్వాస తీర్మానం పెట్టమని చంద్రబాబు పార్టనర్ (పవన్ కళ్యాణ్) చెప్పారు. ఆయన ఉద్దేశం ఏదైనా, మరెవ్వరూ వేలెత్తి చూపకుండా విశ్వసనీయతకు అర్థం తెస్తూ ఆ పార్టనర్ సలహా మేరకు ఈనెల 21న అవిశ్వాసం పెట్టబోతున్నాం. చంద్రబాబు గారి పొలిట్‌బ్యూరో మీటింగ్ నిన్న జరిగిందని విన్నా. అందులో చంద్రబాబు నాయుడు అన్న మాటలేమిటో తెలుసా? ప్రత్యేక హోదాను ఆయన వద్దనలేదట. దశలవారీగా పోరాటం చేస్తారట. తొలి అస్త్రం కావాల్సిన కేంద్ర మంత్రి పదవులకు ఆఖరున రాజీనామా చేయిస్తారట. అయ్యా.. చంద్రబాబు పార్టనర్ గారూ.. మీరు చంద్రబాబు గారితో నిలబడి రాష్ట్రానికి చెందిన 25 మంది ఎంపీలు ఒకే తాటిపై నిలబడి అవిశ్వాస తీర్మానానికి ముందుకు రండీ అని చెప్పాం. అప్పటికి కూడా కేంద్రం దిగిరాకపోతే పార్లమెంట్ సమావేశాల చివరి రోజయిన ఏప్రిల్ 6న మొత్తం 25 మంది ఎంపీలు రాజీనామాలు సమర్పించి ఇంటికి వద్దామని చెబుతున్నా. అలా చేస్తే కేంద్రం దిగివస్తుంది. దేశం మొత్తానికీ ఆంధ్రరాష్ట్రం అంతా ఒక తాటి పై ఉందనే సంకేతాలు పోతాయి. అప్పుడు ప్రత్యేక హోదా అనేది మన హక్కుగా కనిపిస్తుంది. కానీ చంద్రబాబు తీరు చూస్తుంటే పైకి ఒక మాట.. లోపల ఒక మాటగా ఉంది. ముఖ్యమంత్రి తీరు వల్లే రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాని పరిస్థితి ఉంది'' అని వైఎస్ జగన్ చెప్పారు

సాక్షి ఫ్యామిలీ
నేను శక్తి
నల్లగొండ
ఆదివారం, 4-3-2018



“ మహిళ అయినందున మనకు ఏర్పడిన పరిమితులు ఏవీ లేవు, ప్రపంచంలో ప్రతీదీ మనం సాధించగలిగినదే.

- మిషెల్ ఒబామా, మాజీ తొలి మహిళ, అమెరికా

మహిళ కష్టాల గురించి ఓ... తెగ మాట్లాడేశారు. ఉద్యమాలు చేసేశారు. కొంతమంది మగాళ్లు పుస్తకాలే రాసేశారు.
ఇక చాలు. మేము చెప్పుకోవడమూ చాలు... వాళ్లు రాసుకోవడమూ చాలు.
సాధికారిత చెప్పుకుంటే రాదు. ఎవరో డప్పు కొడితే రాదు. అయ్యో అని నలుగురు సానుభూతి చూపిస్తే రాదు.
సాధికారత నాలో ఉంది. నేను శక్తి. మీలో ఉంది. మీరు శక్తి.

ఇక చెప్పుకోం... చేసి చూపిస్తాం



● గుత్తా జ్వాల, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి

‘మహిళలకు ఎన్నో అవకాశాలున్నాయి, ఎదగడానికి ఆకాశమే హద్దు’ అనే మాటలు వినడానికి ఎంత బాగున్నప్పటికీ వాస్తవంలో అలా ఏ మాత్రం లేదంటున్నారు ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి గుత్తా జ్వాల. సాధికారత సాధనలో మహిళలకు అడుగడుగునా అవాంతరాలే ఎదురవుతున్నాయని, కెరీర్‌లో నిలదొక్కుకోవడం కంటే మహిళ అయిన కారణంగా ఎదురయ్యే విమర్శలను, వివక్షను ఎదుర్కోవడానికే ఎక్కువ శక్తి అవసరమన్నారామె.

“ఫిఫ్టీ– ఫిఫ్టీ అనేది ఒక ముసుగు మాత్రమే. క్రీడాకారుల్లో పది మంది అబ్బాయిలుంటే అమ్మాయిలు ముగ్గురో నలుగురో ఉంటారు. ఆ ముగ్గురు నలుగురిని చూపించి మహిళలకు ఎన్ని అవకాశాలో అని భూతద్దంలో చూపించుకుంటారు. క్రీడారంగంలోకి రావాలనే ఆసక్తి ఉన్న అమ్మాయిలకు కొదవలేదు. అయితే పరిస్థితులే అందుకు అనుకూలంగా లేవు. స్పోర్ట్స్ ప్రాక్టీస్ చేయడానికి స్టేడియాలున్నాయి. కానీ కోచ్‌లే తగినంతగా లేరు. ప్రభుత్వం కోచ్‌లను నియమించి ట్రెనింగ్ ఇప్పిస్తూ, వాటిలో దిగువ స్థాయి బాలికలకు అవకాశం ఇస్తే వారిలో నుంచి ఎంతోమంది క్రీడాకారిణులు వస్తారు. అలాంటి ప్రయత్నమే కనిపించడం లేదు. రాను రాను బ్యాడ్మింటన్ రిచ్‌మెన్ గేమ్‌గా మారిపోయింది.

కారణం ఒక్కటే!

నేను 2006లో కామన్వెల్త్ గేమ్స్‌లో మెడల్ సాధించిన తర్వాత నా గ్రాఫ్ పెరిగింది. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో ఆడకుండా తప్పించారు. మనసులో మరేవో కారణాలు పెట్టుకొని, ఫిట్‌నెస్ వంకతో తప్పించారు. మగ బ్యాడ్మింటన్ ప్లేయర్ 30 ఏళ్ల వయసులో కూడా ఆడుతూ మెడల్ సాధిస్తున్నప్పుడు నేను 24 ఏళ్లకే ఫిట్‌నెస్ కోల్పోయానా? ఆ తర్వాత 2010లో ఢిల్లీలో జరిగిన కామన్వెల్త్‌లో గోల్డ్ సాధించాను, 2011 వరల్డ్ చాంపియన్ షిప్‌లో కాంస్య పతకం వచ్చింది. నిజానికి ఫిట్‌నెస్ కోల్పోయి ఉంటే ఇవన్నీ ఎలా సాధ్యమయ్యాయి?

ఆ మాటలోనే ఉంది ఆధిపత్యం!

ఎన్ని కబుర్లు చెప్పుకున్నా సరే మనది మేల్ డామినేటెడ్ సొసైటీ. ‘మహిళలకు ఎన్నో అవకాశాలిస్తున్నాం’ అనే మాటలోనే ఆధిపత్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అంటే ఇచ్చే స్థాయిలో వాళ్లు తీసుకోవాల్సిన స్థితిలో మహిళలు ఉన్నారనేగా ఈ మాటలు చెప్పే మగవాళ్ల ఉద్దేశం. మా ఆటలో కూడా మెన్స్ డబుల్స్ ఉన్నట్లు విమెన్స్ డబుల్స్ ఉండవు. ఆ బారికేడ్లను దాటడానికి ఎంతో శ్రమించాల్సి వచ్చింది. విమెన్స్ డబుల్స్ గురించి మాట్లాడితే ‘విమెన్ సింగిల్స్ ఉన్నాయి చాలు కదా’ అంటారు. ఇంకా గట్టిగా అడిగితే మిక్స్‌డ్ డబుల్స్ పెట్టేవారు.

> “ మహిళలు జనాభాలో సగభాగం ఉన్నారు, అయినా అవకాశాల్లో మైనారిటీలే. అందుకే మహిళలు సాధికారత సాధించాలంటే ప్రోత్సాహకాలు ఇవ్వాలి, ప్రోత్సాహకరమైన వాతావరణం కల్పించాలి.

సాధికారత సాధించాలనే తపన ఉన్న మహిళలకు కొదవ లేదు. తమ చేతిలో ఉన్న అధికారాన్ని కాస్తంత వదులుకోవడానికి సిద్ధంగా లేని మగవాళ్లే ఎక్కువగా ఉన్నారు, అడ్డంకులను ఎదుర్కొని తమను తాము నిరూపించుకోవాలని ప్రయత్నించే వాళ్లంతా తీవ్రమైన వివక్షను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఏదైనా అసమానతలను ప్రశ్నిస్తే వారికి ఒక ముద్ర వేసేస్తారు. అందుకు ఉదాహరణ నేనే. సోషల్ మీడియా విస్తరించడం వల్ల సమాజం నిజస్వరూపం బయటపడుతోంది. ఎంత ఇరుకుగా ఆలోచిస్తారో తెలుస్తోంది. ముఖ్యంగా యూత్ ఆలోచనలు ఇలా ఉంటే రాబోయే తరం మహిళ పరిస్థితి ఎలా ఉంటుంది? కమింగ్ జనరేషన్‌కి తండ్రులు ఈ యువతే కదా! సొసైటీ ఈ లేబిలింగ్ హ్యాబిట్ పోనంత వరకు మహిళ సమానత్వం అనేది సాధ్యం కాదు. సమానత్వం కోసం, సాధికారత కోసం పోరాటమే ఉంటుంది. 21వ శతాబ్దంలో కూడా ఇంకా ఫెమినిజం, సమానత్వం, వివక్ష, వేధింపులు, సాధికారత సాధన వంటి పదాలు వినిపిస్తున్నాయంటే... ఇందుకు తలదించుకోవాల్సింది మహిళలు కాదు మొత్తం సమాజం. ఈ పదాలు వినిపించని రోజు, వీటి అవసరం లేని రోజు మనం సంపూర్ణ సాధికారత సాధించినట్లు.

మా నాన్నలాంటి నాన్న ఉంటే!

మనది పితృస్వామ్య సమాజం. కాబట్టి సమాజం మహిళనే ప్రశ్నిస్తుంది. మహిళలు ప్రశ్నిస్తే సహించదు. అమ్మాయి ఇలాగే ఉండాలి... అన్నట్లు కండిషన్ అయిపోయింది సొసైటీ. ఆ మైండ్‌సెట్ నుంచి సొసైటీ బయటపడాలి. ఉదాహరణకు నన్ను మా నాన్న చాలా లిబరల్‌గా పెంచారు. అప్పట్లో మా నాన్నను అందరూ ‘ఏంటి అలా పెంచుతున్నావు, మగపిల్లలా ఉంటోంది’ అనేవాళ్లు. మా నాన్న ధైర్యంగా ఉండడు కాబట్టి ఈ రోజు నేను సమాజం ముందు తలెత్తుకుని నిలబడగలిగాను. అలాంటి నాన్నలు లేని అమ్మాయిలు చాలా మంది అందరిలో ఒకరిలా జీవిస్తున్నారు.

ఇప్పటి వరకు నేను ఎవరి ముందూ తలవంచలేదు. ఆ తత్వాన్ని తలబిరుసుగా ముద్ర వేస్తుంటారు. నా జీవితంలో పాతికేళ్లు బ్యాడ్మింటన్ ప్రాక్టీసే ఉంది. నన్ను నేను ప్రూవ్ చేసుకుంటూనే ఈ స్థాయికి వచ్చాను. అయినప్పటికీ నా ముఖాన్నే ‘ఈమె ఆడగలదా’ అన్నారు. నేను దేశం కోసం ఆడాను, దేశానికి విజయాలు తెచ్చాను. పరాయి దేశంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించినప్పుడు ఎంత సంతోషపడ్డానో దేశానికి పతకాలు తెచ్చినప్పుడూ అంతే సంతోషపడ్డాను. అవేవీ కనిపించలేదు ఈ మేల్ డామినేటెడ్ సిస్టమ్‌కి. నా కళ్లెదురుగా జరిగే తప్పుల్ని ‘అలా ఎందుకు’ అని ప్రశ్నించడమే వాళ్లకు గుర్తొచ్చింది. దేశంలో నంబర్‌వన్ పొజిషన్‌లో ఉన్నప్పుడు కూడా నన్ను అకారణంగా తప్పించారు.

- వాకా మంజులారెడ్డి, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

● గెస్ట్ ఎడిటర్

నిర్ణయాలలో ఆమె గొంతు!

ప్రపంచంలో 50 శాతం మహిళలే. అయితే మహిళలకు అవకాశాలు మగవారితో పోలిస్తే సమానంగా ఉండటం లేదు. దీనికి కారణం... ప్రతి రంగంలో ఆడవాళ్లకంటే మగవాళ్లు ఎక్కువగా ఉండటమే.



- వనిత దాట్ల, వైస్ చైర్‌పర్సన్, ఎలికో లిమిటెడ్. రీజనల్ చైర్‌ఉమన్, సిఐఐ-ఐడబ్ల్యుఎన్ (సదరన్ రీజియన్)

ఒక సంస్థను నడిపించడానికి తీసుకునే నిర్ణయాల్లో గానీ, చట్టాలు, విధానాలను సూత్రీకరించడంలో కానీ ఆడవాళ్ల ఇన్‌పుట్స్‌ను ఆహ్వానించడం తక్కువగా ఉంటోంది. ఆడవాళ్ల దృష్టి కోణం వాళ్లు మాట్లాడినప్పుడే వస్తుంది. మగవాళ్లు ఎంత విశాలంగా ఆలోచించినా ఆడవాళ్లలాగ ఆలోచించరు. ఆడవాళ్లకు ఏమి అవసరమో ఊహించి చట్టాలు, విధానాలు చేయరు మగవాళ్లు. ఆడవాళ్ల అవసరాల గురించి వాళ్లకు అర్థమైనట్లు తోచినట్లు సమకూర్చుకుంటారు. ఆ చట్టాలు, విధానాలకు అనుగుణంగానే ఆడవాళ్లు మెలగాల్సి వస్తోంది.

ఆడపిల్లలు చాలా బాగా చదువుకుంటారు. కానీ... అనేక కారణాల వల్ల ఉద్యోగ రంగంలో, వివిధ రంగాలలో పై స్థాయికి ఎదగక పోయేసరికి మగవారితో సమాన ఆర్థిక పరమైన వ్యవస్థ సొంతంగా కలిగించుకోలేకపోతున్నారు. ఎన్నో దశాబ్దాల నుంచి మహిళలు కూడా ఆ బాధ్యత మగవాళ్లకే వదిలేశారు. అందుకే ఇప్పుడు పరిస్థితి ఇలాగ ఉంది. ఇక మీదట కూడా వాళ్లకే వదిలేస్తే మనదేశం ముందుకి వెళ్లదు. దేశం అభివృద్ధి చెందదు.

‘ఆడపిల్లలకు కూడా ఆర్థిక విషయాల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంది’... అనుకోవాలి, నేర్పించాలి కూడా. ఊరికే డిగ్రీలు సంపాదిస్తే చాలదు. మహిళల తెలివితేటలు, సమర్థతలు దేశాభివృద్ధికి దోహదం చేయాలి. అలాగే ప్రతి ఒక్క మహిళ... ఏదో ఒక విషయంలో సాటి మహిళను ప్రభావితం చేయగలగాలి. మహిళాభివృద్ధికి దిక్సూచి కావాలి.

మును పటి రోజుల్లో ఏ దేశానికి భౌతిక వనరులు సమృద్ధిగా ఉండేవో ఆ దేశాల్లో అభివృద్ధి ఎక్కువగా ఉండేది. నేటి కాలంలో ఏ దేశానికి మానవ వనరులు సమృద్ధిగా ఉన్నాయో ఆ దేశం ముందుకి వెళ్లడానికి అవకాశాలు మెండుగా ఉంటున్నాయి. మన దేశానికి ఉన్న పెద్ద ప్రయోజనం మన మానవ వనరులే. అందులో సగభాగం మహిళలే. మహిళాశక్తిని వినియోగించుకుంటే దేశం త్వరితంగా వృద్ధి చెందుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు ఏ చిన్న అవకాశాన్ని కూడా వదలకుండా ఉపయోగించుకుంటేనే మహిళాభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్యమవుతాయి. అప్పుడే ఈ తరం మహిళలు భవిష్యత్తు తరాల మహిళలకు చక్కటి దారిని వేసినట్లవుతుంది. ఆడ, మగ సమానత్వం గురించి ఉండే ఇబ్బందులు తొలగిపోతాయి. ఆపైన స్వావలంబన, సాధికారత అనే మాటల అవసరమే ఉండదు.

పరిస్థితులను మనమే మార్చుకోవాలి




కె. గీతామూర్తి, స్టేట్ కన్వీనర్, బేటీ బచావో... బేటీ పడావో తెలంగాణ

‘రాజకీయాల్లో ఉన్నప్పుడు అన్ని సెక్టార్ వాళ్లతో కలసి పనిచేయాలి. వివక్ష ఎదురైనా వ్యక్తిత్వాన్ని పోగొట్టుకోకుండా, మన గౌరవాన్ని మనమే కాపాడుకోవాలి. సమస్యలు అన్ని చోట్లా ఉన్నట్లే రాజకీయాల్లోనూ’ అన్నారు కొత్తూరు గీతామూర్తి.

‘నేను 20 ఏళ్లుగా ప్రజల మధ్య ఉన్నాను. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్యేగా పోటీ చేశాను. పార్టీలో ఉంటూ రకరకాల సమస్యల మీద సమాచారం ఇవ్వడం, పోలీస్ వ్యవస్థతో అవసరమైన సదస్సులు నిర్వహించడంతోపాటు 23 జిల్లాలకు డైరెక్టర్‌గా, పార్టీ కోర్ కమిటీ మెంబర్‌గా చేశాను. గ్రామ కో ఆర్డినేటర్‌గా చేశాను. ఏ ఉద్యోగమైనా ఓ టైమ్ లిమిట్ ఉంటుంది. పాలిటిక్స్‌లో ఉదయం ఆరుగంటల నుంచే డ్యూటీ మొదలైతే అర్ధరాత్రి దాటాకా ఫోన్లు వస్తుంటాయి. ఇక్కడ ఆడ, మగ తేడా లేదు. ధర్నాలు, రాస్తారోకోల్లో పాల్గొనాలి. రాజకీయాల్లో మహిళల పట్ల వివక్ష ఉంది. అలాగని దూరంగా ఉంటే ఇంకా దూరం పెట్టేస్తారు. ఇప్పటికీ చాలా పార్టీలలో మగనాయకులు ఆడవాళ్ల సేవలను మంగళహారతులకు, పూల దండలు వేయడానికి సరిపెడుతున్నారు.

కొన్ని కొన్ని విషయాల్లో నాకూ ఆత్మన్యూనత ఉండేది. అది పోవడానికి నెట్‌వర్కింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకున్నాను. రాజకీయాల్లో ఉన్న మహిళ ప్రతి రోజు తనని తాను కొత్తగా మార్చుకోవాలి. నిరంతరం ప్రజల్లో ఉండాలి, వారి కష్టసుఖాలు తెలుసుకోవాలి, వాటిని సాధ్యమైనంత పరిష్కరించాలి. యాక్టివ్‌గా ఉంటేనే అది సాధ్యమవుతుంది. బేటీ బచావో ప్రోగ్రామ్‌లో అంగన్‌వాడీ స్థాయి నుంచి అవేర్‌నెస్ ప్రోగ్రాములు నిర్వహిస్తున్నాం. ఆడపిల్లలకు ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ అండగా మేము నిలబడుతున్నాం. మా ఇంట్లో వాళ్లు నాకు మంచి సపోర్ట్. అలా ఉండేలా ఇంటి వాతావరణాన్ని మనమే మార్చుకోవాలి. అప్పుడే రాజకీయాల్లోనూ విజయం సాధించగలం.’’

- నిర్మలారెడ్డి



> “ ● మహిళలకు తమ మీద తమకు సందేహం ఉండకూడదు. తానిది చేయగలనా అని మనమే సందేహపడితే ఇక ప్రోత్సాహం ఎక్కడ నుంచి లభిస్తుంది? ఎవరైనా వేలెత్తి చూపించగానే బెంబేలు పడిపోవడం మానేయాలి. అమ్మాయిలు తమకు ఇష్టమైన రంగంలో రాణించడానికి ముందడుగు వేయాలి. పరిస్థితులను ఎదుర్కోవడానికి ధైర్యాన్ని సమకూర్చుకోవాలి. ● సినిమాలలో హీరోయిన్ పాత్రతో పోల్చుకోవడం మానేయాలి. ఎందుకంటే మన సినిమాల్లో హీరోయిన్ పాత్ర చాలా బలహీనమైనది. ఆమెకు కష్టం వస్తే హీరో వచ్చి రక్షించే సీన్లకోసం, హీరో పాత్రను ఎలివేట్ చేయడం కోసం అలా చిత్రీకరిస్తుంటారు. అది కమర్షియల్ ఎలిమెంట్ కావచ్చు. అమ్మాయిలు ఆ మైండ్‌సెట్‌లో కూరుకుపోకూడదు. కళ్ల ముందు ఏమి జరుగుతున్నా తలదించుకుని వెళ్లిపోతుంటే మంచి అమ్మాయి అనే బిరుదు వస్తుంది. ఆ బిరుదు కోసం ఎవరూ తమ ఉనికిని పణంగా పెట్టకూడదు. ● ఈ తరం పేరెంట్స్ ప్రోగ్రెసివ్‌గా ఆలోచిస్తే... రాబోయే తరం అమ్మాయిలు, అబ్బాయిలకు అవకాశాలలో సమానత్వం వస్తుంది. మహిళలకు సాధికారత అందుబాటులోకి వస్తుంది.

రాస్తే పుస్తకమే అవుతుంది!

ఏ స్పోర్ట్స్ పర్సన్ కూడా స్టార్‌డమ్ కోసం ఆట మొదలు పెట్టరు. ఆట మీద ప్యాషన్‌తో శ్రమిస్తాం. సక్సెస్ సాధించిన తర్వాత స్టార్‌డమ్, సెలబ్రిటీ హోదాను సమాజమే ఇస్తుంది. మేము కోరేది క్రీడాకారులుగా ఆదరించమనే. అయితే అందులోనూ మగవాళ్లకు ఆడవాళ్లకు తేడా చూపిస్తుంటే ఏంటిది అనిపిస్తుంది. నేను అనుభవించిన తేడాలను రాస్తే పుస్తకమే అవుతుంది. ఎదురీదాల్సిన పరిస్థితులు ఎన్ని వచ్చినా వెనుకడుగు వేయలేదు. నాకు తెలుసు నేనేమిటో? అందుకే ఎటువంటి వివక్షనీ ఖాతరు చేయలేదు. నేను నేనుగా నిలబడగలిగాను. నన్ను నేను నిరూపించుకోగలుగుతున్నాను.

అక్కడా పోరాటమే!

సమానమైన పనికి సమాన వేతనం అనే డిమాండ్‌ని ఇప్పుడు క్షేత్రస్థాయిలో వింటున్నాం. కానీ ఒకప్పుడు స్పోర్ట్స్‌లోనూ ఈ వివక్ష ఉండేది. బ్యాడ్మింటన్‌లో మగవాళ్లకు ఇచ్చినంత ప్రైజ్‌మనీ ఆడవాళ్లకు ఇచ్చే వారు కాదు గతంలో. మనదేశంలోనే కాదు, ప్రపంచ స్థాయిలోనే ఇంతటి వివక్ష ఉండేది. ఈ కండిషన్ నుంచి ఈక్వల్ రెమ్యూనరేషన్ కోసం ప్లేయర్‌లు పోరాడి సాధించుకోవాల్సి వచ్చింది.

ఫండమెంటల్ రైట్స్...

- మహిళలకు మగవాళ్లతో సమానమైన హక్కు
- మహిళల పట్ల లింగవివక్ష నిషేధం
- అవసరమైనప్పుడు రాజ్యం... మహిళల ప్రయోజనాల కోసం నిశ్చయాత్మకమైన చర్యలు తీసుకోవాలనే సూచన
- ఉద్యోగాల కల్పనలో ప్రతి పౌరునికీ సమాన అవకాశాలుండాలి... అని చెప్తున్నాయి.



మహిళల బ్యాంకు అకౌంట్‌లు గతంలో కంటే ఇప్పుడు యాక్టివ్‌గా ఉంటున్నాయి. చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు మహిళలకు ప్రభుత్వం ఇచ్చే ముద్రా రుణాలను నేరుగా బ్యాంకు అకౌంట్‌లోనే జమ చేయడం, ఉపాధి హామీ పథకాల డబ్బును కూడా అకౌంట్‌లోనే జమ చేయడం వంటి నిర్ణయాలతో అకౌంట్‌లు యాక్టివ్‌గా ఉంటున్నాయి.

అమ్మాయిలకు చిన్నప్పటి నుంచి ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ నేర్పిస్తే, పెద్దయ్యాక ఎమోషనల్‌గా ఖర్చు చేయరు. ‘ఆడవాళ్లకు డబ్బును తెలివిగా ఖర్చు చేయడం చేతకాదు’ అనే అపోహను తుడిచివేయవచ్చు. ఆస్ట్రేలియాలో పెళ్లి చేసుకోబోయే వాళ్లకు ఫైనాన్షియల్ ఇండిపెండెన్స్ కౌన్సెలింగ్ ఉంటుంది. జీవిత భాగస్వామితో ఘర్షణ తలెత్తకుండా ఎవరి స్వాతంత్య్రాన్ని వాళ్లు కాపాడుకుంటూ సాధికారతను నిలబెట్టుకోవడం నేర్పిస్తారు.

రాజ్యాంగ ప్రవేశికలో..

న్యాయం, సామాజిక, ఆర్థిక, రాజకీయపరంగా అవకాశాలు, గౌరవమర్యాదలు ప్రతి ఒక్కరికీ సమానంగా ఉంటాయి అని రాజ్యాంగ ప్రవేశిక చెప్తోంది. అంటే మహిళలు, మగవాళ్లు అనే తేడా రాజ్యాంగంలో చెప్పడం లేదు. మరి సమాజంలో ఈ అంతరం ఎందుకు ?








మహిళా బ్యాంకుల ఏర్పాటు ఒక విప్లవం. జార్ఖండ్‌లో 10 మహిళా బ్యాంకుల స్థాపన వల్ల **32,000** మంది మహిళలు బ్యాంకు లావాదేవీలతో అనుసంధానమయ్యారు. వారిలో **17,000** మంది మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ లబ్ధిదారులు.

పిఎమ్‌జెడివై (ప్రధానమంత్రి జన్ ధన్ యోజన) పథకంలో ఓపెన్ చేసిన బ్యాంకు అకౌంట్‌లలో ఎక్కువ భాగం మహిళలకే ప్రాధాన్యం ఇచ్చింది. మహిళలకు బ్యాంకు ఖాతాలు పెరగడానికి అది కూడా ఓ కారణం. ఓపెన్ అయిన అకౌంట్‌లను నిరర్థకంగా వదిలేయకుండా లావాదేవీలు నిర్వహించడం మహిళల్లో పెరుగుతున్న ఆర్థిక చైతన్యానికి సూచిక.

అమ్మాయిలదే అగ్రస్థానం!

గడచిన దశాబ్దకాలం మహిళకు ఒక టర్నింగ్ ఎరాగా నిలిచింది. అప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నట్లే అమెరికా యూనివర్సిటీల్లో కూడా అమ్మాయిలు తక్కువగా ఉండేవారు. గత పదేళ్లుగా మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. 2009 నుంచి మొదలైన పెరుగుదల క్రమంగా పుంజుకుంటోంది.





గేట్స్ ఫౌండేషన్ నిర్వహించిన సర్వే ప్రకారం మనదేశంలో ...



(2013, 2014, 2015) శాతం మహిళలకు బ్యాంకు అకౌంట్ ఉంది

(2016, 2017) శాతం మహిళలకు బ్యాంకు అకౌంట్ ఉంది



358 మిలియన్ల భారతీయ మహిళలకు బ్యాంకు అకౌంట్‌లున్నాయి.


గతంలో అకౌంట్ ఉన్నప్పటికీ చాలా వరకు లావాదేవీలు జరిగేవి కాదు. ఇప్పుడు యాక్టివ్ అకౌంట్‌లు **29** నుంచి **42** శాతానికి పెరిగాయి.

కెన్యా, టాంజానియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఇండోనేసియాలతో పోలిస్తే భారతీయ మహిళలు చాలా ముందున్నారు.

ఉమెన్ ఎంపవర్‌మెంట్ అంటే?

- మహిళలకు తమ శక్తిసామర్థ్యాల మీద అవగాహన కల్పించడం
- తమకు ఇష్టమైన రంగాలను గుర్తించగలగడం, వాటిని కెరీర్‌గా ఎంచుకునే హక్కు కలిగి ఉండడం
- సమాన అవకాశాలు పొందడానికి ఉన్న దారులను తెలుసుకోవడం, వాటిని సాధించుకోవడం
- తమ మీద, తమ జీవితం మీద సంపూర్ణ అధికారం తమదే అనే స్పృహ మహిళలో కలిగించడం, దానిని నియంత్రించుకునే శక్తిని, సంపాదించుకునే హక్కు కలిగి ఉండడం
- ఆర్థిక అంశాలతోపాటు సమాజానికి మరింత ఎక్కువ కంట్రిబ్యూషన్ ఇచ్చేటట్లు శక్తి పెంపొందించడం

(ఇవి... మహిళా సాధికారత కోసం ఐక్యరాజ్యసమితి సూచించిన సూత్రాలు)



సాక్షి ఫ్యామిలీ

నల్లగొండ
ఆదివారం, 4-3-2018

నేను శక్తి సాక్షి

ప్రపంచంలో రాజకీయంగా మహిళా అభివృద్ధి



వివక్ష, హింస, ఎన్నో ఒత్తిళ్లు, ఆర్థిక అసమానతలను దాటుకొని ఒక మహిళ రాజకీయ శక్తిగా ఎదగాలంటే ఎన్నో అడ్డంకులను ఛేధించే స్థైర్యం, ధైర్యం, నైపుణ్యం ఉండాలి. మన దేశంలో స్త్రీ ఇంటి ముందు గదిలోకి కూడా రానవసరం లేదన్న సంకెళ్ల నుంచే తన బాగు చూసుకోవడమే కాకుండా చుట్టూ ఉన్నవారి సమస్యలపైనా దృష్టి సారించడానికి ఏళ్లకు యేళ్లు పట్టింది.

ప్రస్తుతం ప్రపంచ రాజకీయ కార్యాలయాల్లో మహిళకు ఎలాంటి అవకాశాలు అందుతున్నాయో చూద్దాం.

యు.ఎన్ నివేదిక 1975 నుంచి..:

- 1975లో యునైటెడ్ నేషన్స్ ఆధ్వర్యాన మొదటి సారి మెక్సికో పట్టణంలో ఉమెన్ కాన్ఫరెన్స్ జరిగింది. రాజకీయాల్లో పురుషులకు సమానంగా స్త్రీల పార్టిసిపేషన్ ఉండాలనేది దాని సారంశాం. ఇది జరిగి ఈ ఏడాదికి 42 ఏళ్లు పూర్తి చేసుకుంది.



- 1975లో ప్రపంచవ్యాప్తంగా మహిళా పార్లమెంటేరియన్ల శాతం 10.9 శాతంగా ఉంది. ఆ తర్వాత పదేళ్లకు అంటే 1985 నాటికి ఒకే ఒక్కశాతం పెరిగి 11.9 కి చేరింది.




- ఇదే సంవత్సరం బీజింగ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉమెన్ కాన్ఫరెన్స్‌లో మహిళల విజయం, అభివృద్ధి, లింగ సమానత్వం, శాంతి కోసం కృషి చేసేందుకు ప్రభుత్వాలు ఇంకా ముందుకు వచ్చాయి. మహిళలపై హింస వారి పురోగతికి ఒక అడ్డంకిగా గుర్తించారు.
- 992 నాటికి మహిళలు రాజకీయాల్లో ఎంత ముందంజలో ఉన్నారో సర్వే చేసి ఒక స్టేట్‌మెంట్‌ని విడుదల చేసింది.

ప్రజాస్వామ్యానికి సంబంధించిన రాజకీయ పాలసీలు, జాతీయ చట్టాలు పురుషులు -స్త్రీలు సంయుక్తంగా నిర్ణయించినప్పుడే నిజమైన సమానత్వం లభిస్తుందని ఈ సర్వే ద్వారా అభిప్రాయపడ్డారు.

ఐపియు...

- ఇంటర్నేషనల్ పార్లమెంటేరియన్ యూనియన్ (ఐపియు) 1997 సెప్టెంబర్‌లో ఐపియు ఒక సార్వత్రిక నిర్ణయాన్ని తీసుకుంది. ప్రజాస్వామ్యంలో స్త్రీ-పురుషుల ఇద్దరి భాగస్వామ్యం ఉండాలనే నిర్దేశాలను చేసింది. అయితే, ఆచరణలో మాత్రం లింగ సమానత్వం, భాగస్వామ్యం సమానస్థాయిలో లేవని, లింగ వివక్ష, హింస, అసమానతలు తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ప్రపంచవ్యాప్తంగా ఈ కాన్ఫరెన్స్‌లో జరిగిన చర్చల్లో అభిప్రాయపడ్డారు.
- 1995 నుంచి 2010 వరకు ప్రపంచంలో అన్ని చట్టసభల్లో మహిళల ప్రాధాన్యత ముఖ్యంగా మంత్రి పదవుల్లో ఉన్న మహిళల శాతం 18.6గా ఉంది.



- రాజకీయ భాగస్వామ్యంలో మహిళలు రావడానికి ఆమె సామర్థ్యం, తెలివి, భాషలు, వ్యక్తిత్వం వంటివి చూడటం ప్రధానాంశంగా జోడించారు.

ఇప్పటికీ ప్రధానంగా హింసను ఎదుర్కోవడంలోనే మహిళ పోరాడుతోంది. అన్ని అసమానతలను ఎదర్కొని మహిళ శక్తిగా ఎదగాల్సిన అవసరం నేడు ఆసన్నమైందని ఈ యూనియన్ అభిప్రాయపడింది.

నేను శక్తి **సూపర్ పేరెంట్స్**

మమ్మీ... డాడీ...

అవును.. మమ్మీ డాడీ లేకుండా అసలు నేను లేను. అంతకంటే ఇంపార్టెంట్ గ్రేట్ వ...
'నేను శక్తి' ని కాలేను. మా సూపర్ పేరెంట్స్ మీ అందరికీ నచ్చే మీ సూపర్ పేరెంట్స్ లా...

వారి పెంపకం ఓ బహుమతి

నేను ఎస్‌బిఐ శ్రీకాళహస్తిలో క్లర్క్‌గా పనిచేస్తున్నాను. నాన్న షణ్ముగం. అమ్మ జయలక్ష్మి. మా అమ్మానాన్నలకు మేం ఇద్దరాడపిల్లలం, ఒక తమ్ముడు. మా ముగ్గురిలో మగపిల్లాడికి మాత్రమే సమాజం విలువిస్తుంది. కానీ మా యింట్లో అటువంటి భేదాలు ఎప్పుడూ లేవు.


● అమ్మానాన్న, సహోదరులతో హరిత

మా ముగ్గురునీ సమానంగా పెంచారు మా నాన్న. ఒకరకంగా చెప్పాలంటే ఆడపిల్లలం కనుక మాపైన ఎక్కువ శ్రద్ధ పెట్టారు. మా భవిష్యత్తు బాగుండాలంటే చదువు ప్రధానమని భావించారు. ఎటువంటి ఆస్తిపాస్తులూ లేకపోయినా చదువొక్కటే ఈ సమాజంలో ఆడపిల్లలను కాపాడగలుగుతుందని అమ్మానాన్నా నమ్మేవారు. మా ఊళ్ళో హైస్కూలు లేకపోతే కేవలం నా చదువుకోసం మా ఫ్యామిలీని గండువారి పల్లి నుంచి శ్రీకాళహస్తికి మార్చారు. అప్పుడు మా పల్లెలో వాళ్ళు ఆడపిల్ల చదువుకోసం కుటుంబాన్ని వేరే ఊరు మారుస్తారా అని విడ్డూరంగా చెప్పుకున్నారు. ఏదో ఈ ఊళ్ళో ఉన్నంత వరకు చదివించి ఆ తరువాత పెళ్ళి చేస్తే పోతుందిగా అన్నారు. ఊరికే అనవసరమైన ఖర్చులు, ఇబ్బందులు పడతారని ఇరుగూ పొరుగూ, బంధువులూ నచ్చజెప్పాలని ప్రయత్నించారు. అంతగా అయితే మా తమ్ముడు ఆరోతరగతికొచ్చాక అప్పుడు మారొచ్చని సలహా ఇచ్చారు. కానీ మా అమ్మానాన్నా ఒప్పుకోలేదు. ఆడపిల్లలకు చదువెందుకులే అని ఆలోచించలేదు. తన ఒక్కడి సంపాదనతో ఇల్లు గడవడం కష్టం అవుతుంది కనుక మమ్మల్ని కాదని, మా తమ్ముడిని మాత్రమే చదివించాలని కూడా మా నాన్న భావించలేదు. మగపిల్లల్లాగానే ఆడపిల్లలకి కూడా చదువు చాలా ముఖ్యమనీ, అదే మన పిల్లలకి మనమిచ్చే గొప్ప బహుమతి అని స్పష్టంగా చెప్పి, శ్రీకాళహస్తి బాయ్స్ హై స్కూల్ లో నన్ను చేర్పించారు. అలా మార్చినందుకు ఆర్థికంగా ఎన్నో కష్టాలు పడ్డారు. అయినా మా చదువుకోసం అన్నీ భరించారు. వాళ్ళ సుఖాలన్నింటినీ త్యాగం చేసి మేం కష్టపడకుండా పెంచారు. తేడా అంటకుండా పెంచారు. సమాజాన్ని అర్థం చేసుకోవడం నేర్పారు. మా నాన్నగారు మాష్టారు అయినా కూడా ఇంటర్ తరువాత కూడా ఏం చదవాలో తను నిర్ణయించకుండా మా ఇష్టానుసారం ఏం చదవాలో ఎంచుకునే స్వేచ్ఛనిచ్చారు. మా ఎదుగుదలకు పూర్తి ప్రోత్సాహాన్నిచ్చారు. కేవలం చదువు విషయంలోనే కాదు ప్రతి చిన్న విషయంలోనూ వాళ్ళిచ్చిన స్వేచ్ఛని మేం దుర్వినియోగం చేసుకోలేదు. వారి ప్రేమ మమ్మల్ని ఏ తప్పూ చేయనివ్వలేదు. ఒక భక్తి, ఒక బాధ్యత, ఒక లక్ష్యం, అది సాధించుకోవాలన్న తపనను అందిపుచ్చుకునేలా చేసింది. వారు నేర్పిన క్రమశిక్షణ, వారు మా పై ఉంచిన విశ్వాసం మమ్మల్ని సమాజంలో తలెత్తుకొని నిలబడేలా చేసింది.

- హరిత, శ్రీకాళహస్తి

నాన్నకు వారసులం మేమే!

మా అమ్మ సుజాత, నాన్న కూరపాటి సాంబరెడ్డి. నేను జంగారెడ్డిగూడెంలో ప్రతిభ స్కూల్ అకడమిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాను. మేము పుట్టినప్పుడే కాదు ఇప్పటికీ ఆడపిల్ల మైనస్ అనీ, మగపిల్లాడు ప్లస్ అని వ్యవహరిస్తూ... ఆడపిల్లలను తక్కువ చేస్తుంటారు. ఆ కారణంగానే మా నాన్నమ్మకి ఇద్దరు ఆడపిల్లల తర్వాతైనా మగపిల్లాడు పుడతాడేమోనని ఆశ. మరోసారి కనాల్సిందేనని పట్టుపట్టిందట. వారసుడి కోసం మా నాన్నమ్మ ఎంత పోరుబెట్టినా వినకుండా, మా నాన్నమ్మకి తెలియకుండా అమ్మకి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించారు మా నాన్న. మేము వారసులం అన్నట్లు పెంచారు. స్త్రీపురుష అంతరాలు సమాజాన్ని వెనక్కి నడిపిస్తాయనీ, మగపిల్లలైనా ఆడపిల్లలైనా ఒకటేననీ మా యిద్దరినీ కళ్ళల్లో పెట్టుకుని కాపాడారు. మేము సమాజంలోని లింగ వివక్షను ధిక్కరిస్తూ స్వేచ్ఛగా ఎదిగేలా ప్రోత్సహించారు అమ్మానాన్న. ఆడపిల్లలు దేనిలోనూ తీసిపోరని నిరూపిస్తూ ఇంటర్ అవగానే మా ఇద్దరికీ స్కూటర్, కార్ డ్రైవింగ్ నేర్పించారు. ఎవ్వరిపైనా ఆధారపడకుండా స్వతంత్రంగా బతకడమెలాగో నేర్పించారు. ఆడపిల్లలకు చదువు అంత ముఖ్యం కాదన్న వాదనను పక్కనబెట్టి, మమ్మల్నిద్దరినీ ఉన్నత


● తండ్రి, సోదరితో సింధు (ఎడమ)

చదువులు చదివించి, మానవతా విలు...
అలుముకున్న చీకటిని పారద్రోలేందు...
నేను ఎదిగానంటే అందుకు మా అమ...

- కాసర సింధూరెడ్డి...


● కుటుంబంతో భవాని (ఎడమ)

తొలి మెకానికల్ ...

మాది సిద్దిపేట జిల్లా కొండపాక మండల...
నాన్న నాగిరెడ్డి నిజంగా సూపర్ పేరెంట్స్...
మూటగట్టి మాకిచ్చారు వాళ్ళు. బ్యానర్లు, ...
ముందు నిలిచినవి మా చిన్ననాటి జ్ఞాపకా...
వరకట్న వ్యతిరేక పోరాటం కావచ్చు, మలి...
అక్కా ఇద్దరం పాల్గొనే వాళ్ళం. పాటలు ప...
అది. అన్ని సాంస్కృతిక కార్యక్రమాల్లో మే...
మా తల్లిదండ్రులే.


1969 తొలి తెలంగాణ పోరాటంలో వ...
స్వయంగా పాల్గొన్నారు. ఆ ఉద్యమంలో ...
జీవితాన్ని కథలు కథలుగా వింటూ పెరిగా...
చేపట్టిన నిరాహార దీక్ష మాకెంతో స్ఫూర్తిని...
గురించీ తెలుసుకున్నాం కనుకనే మా యిం...
అమ్మ శారద, మా నాన్న నాగిరెడ్డి మా ఊ...
నాకింకా గుర్తు. ఇల్లిల్లూ తిరిగి ఇంటిల్లిపాది...
అహరహం శ్రమించారు అమ్మానాన్నా. నా...
తల్లిదండ్రుల చైతన్య పాఠాలే తొలి సమాన...
నిర్దేశించింది. నాకు జీవితాంతం దిశానిర్దేశ...
తరిమికొట్టడంలో తొలి ఘట్టం నేను మెకానికల్ రంగంలో డిప్లొమా చేయాలన్న నిర్ణయంతో ఆరంభం అయ్యింది. ఆటోమొబై...
ఉద్యోగం సంపాదించాను. ఆర్టీసిలో మెకానికల్ విభాగంలో ఉద్యోగం. అది మగాళ్ళ సామ్రాజ్యం. అప్పటి వరకు ఉన్న మెక...
చార్జ్ ఉమన్‌గా మార్పుకి పరోక్షంగా నేనే కారణం అయ్యాను. ఆ తరువాత ఎలాగైనా బిటెక్ చేయాలన్న తపన నన్ను ఓయులో...
చేసింది. ఆ తరువాత పెళ్ళి. పెళ్ళితో నాలో జీవితంలో ఏదైనా సాధించాలన్న తహ తహకు తెరపడలేదు. ఆర్థికంగా, సామాజ...
కాపాడుకునేందుకు ఆస్ట్రేలియాలో ఎంఎస్ చేసి 'ఆస్‌గ్రిడ్'లో ఉద్యోగం సంపాదించాను. అంతటితో సరిపెట్టుకోకుండా ఇండి...
ఇక్కడికి వచ్చాను. కన్‌స్ట్రక్షన్ రంగంలోకి ప్రవేశించాను. ప్రస్తుతం పురుష సామ్రాజ్యంగా భావించే కన్‌స్ట్రక్షన్ రంగంలో నాదా...
సాగిపోతున్నాను. సమాజంలో నాకంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పర్చుకోవడానికి, నాకు నేనుగా ఎదగడానికీ, నా స్వశక్తి...
ఉద్యమ స్ఫూర్తే కారణం. నా ఎదుగుదలకి నా అక్క, తమ్ముడి తోడ్పాటు సైతం మరచిపోలేనిది.

సన్నిధి

అతిథి దేవోభవ

ఇచ్చినవాడే నమస్కారం చేస్తాడు

అతిథిగా వచ్చినా ఎవరి ఆశ్రమధర్మాన్నిబట్టి వాళ్ళు స్వీకరిస్తారు తప్ప ఇంకొకటి పుచ్చుకోకూడదు. ఒక సన్యాసి ఉన్నాడనుకోండి. ఆ పూటకు కావలసిందే తీసుకోవాలి. రేపటి కోసమని తీసుకోకూడదు. బ్రహ్మచారి అయినా ఆరోజువరకే. రేపటికని పుచ్చుకోగలిగిన అధికారం ఒక్క గృహస్థుకే ఉంది.


బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

భాగవతంలో వామనమూర్తి ఘట్టం- సాక్షాత్తూ శ్రీమహావిష్ణువే ఒక చిన్న బ్రహ్మచారి రూపంలో బలిచక్రవర్తి యజ్ఞం చేస్తున్న ప్రదేశానికి వచ్చాడు. 'స్వస్తింమంగళములు'అని ఆశీర్వదించాడు. ఆయన కూడ 'ఏంకావాలో చెప్పు, ఇచ్చేస్తాను' అన్నాడు. 'చేలములో, మాడలో, ఫలములో, వన్యంబులో, గోవులో, కాంచనమో... ధరణీ ఖండమో... నీకేం కావాలో చెప్పు' అన్నప్పుడు... అవన్నీ నాకెందుకు, బ్రహ్మచారి పుచ్చుకోకూడదు కదా! కమండలమో, గొడుగో, యజ్ఞపవీతమో.. ఇటువంటివి అడగాలి కానీ గుర్రాలు, ఒంటెలు, ఏనుగులు, ఆడపిల్లలు, బంగారం, వెండి... ఇవన్నీ బ్రహ్మచారినయిన నాకెందుకు, మూడు అడుగుల నేల ఇయ్యి చాలు'' అన్నాడు. అది ఇచ్చేటప్పుడు కూడా బలి చక్రవర్తి మామూలుగా ఇవ్వలేదు. 'రమ్మా మానవకోత్తమ! లెమ్మా నీవాంఛితంబు లేదనకిత్తుందెమ్మా యడుగుల నిటు రానిమ్మా కడుగంగవలయు...' అంటాడు. అదీ అతిథిపూజ అంటే. ''నీవు కేవలం బ్రహ్మచారివి, నేనేమో చక్రవర్తిని... ఇస్తున్నాను'' అని ఇవ్వలేదు. అదుగో బంగారు కంచం పెట్టాను. అందులో కాళ్లు పెట్టు. నీ పాదం కడిగి నేను నువ్వడిగిన మూడు అడుగులు ధారపోస్తానయ్యా!'' అన్నాడు. మధ్యలో శుక్రాచార్యుడు అడ్డుతగిలి వచ్చినవాడు శ్రీమహా



విష్ణువు. ఇవ్వకు, ఇస్తాననలేదని అబద్ధం ఆడు... ఫరవాలేదు. తప్పులేదు. లేకపోతే నీనెత్తిన కాలుపెట్టి తొక్కేస్తాడు' అని కూడా హెచ్చరించాడు. ''నిజంగా వచ్చినవాడు విష్ణువే అయితే ఆయన చేయికింద ఉండి, నాచేయి పైన ఉండడం దానితో బ్రహ్మం ప్రీతి పొందడం కన్నా మరో గొప్ప అదృష్టం ఏముంటుంది నాకు'' అని బలి బదులిచ్చాడు. అదీ ఆదరబుద్ధి అంటే.


వచ్చినవాడు విష్ణువన్న భావనతో ఇస్తాం. అంతేకానీ నాకేం నేను బాగా ఉన్నవాడిని కాబట్టి నేను ఇస్తున్నాను, లేనివాడు, చేతకానివాడు కాబట్టి వాడు తీసుకుంటున్నాడని కాదు. ఆ భావనే తప్పు. పుచ్చుకున్నవాడు ఇచ్చినవాడికి నమస్కారం చేయడం అన్నది సనాతన ధర్మంలో ఉండదు. ఎవడు ఇస్తున్నాడో వాడు పుచ్చుకున్నవాడికి నమస్కారం చేస్తాడు. నిజంగా తీసుకుంటున్నవాడు లేనివాడే అయినా, ఇచ్చినవాడు బట్టలుపెట్టి పుచ్చుకున్నవాడి పాదాలకు నమస్కారం చేస్తాడు. ఎందుకో తెలుసా? లేనివాడి రూపంలో విష్ణువు వచ్చి- నీ దగ్గర బట్టలు బీరువానిండా మూలుగుతున్నాయి కాబట్టి...''ఓరి పిచ్చివాడా! బీరువానిండా పెట్టుకుంటే ఈ జన్మకు సరే, ఉత్తరజన్మలలో ఏం కట్టుకుంటావ్, ఇప్పుడు నాకు పెడితే ఆ పుణ్యంతో దానిని ఉత్తరజన్మలో నీకిస్తానురా' అని వచ్చే జన్మకి నీకు పుణ్యధనంగా ఇస్తున్నాడు. అందుకోసం ఇచ్చినవాడు పుచ్చుకున్నవాడికి నమస్కారం చేస్తాడు. అంతేకానీ ఓ పంచో, తువ్వాలో, చీరో ఇస్తూ ఫొటోలు తీయించుకుని పేపర్లో వేయించుకోవడం, అందరికీ ప్రదర్శించుకోవడం సనాతన ధర్మం కాదు. భగవంతుడు అతిథిరూపంలో వచ్చి మనతో పుణ్యకార్యాలు చేయించి పుణ్యధనం ఇస్తున్నాడు. అందువల్ల భవతే విష్ణుస్వరూపాయ అంటాం. ఒక అతిథి ఇంటికొస్తే ఎలా గౌరవించాలి, ఎలా పూజించాలి, ఎలా సత్కరించాలన్నది మనకు భగవంతుడే స్వయంగా నేర్పాడు.

సువార్త

పరలోకాన్ని చేరిన ప్రార్థన ఆయనది...

యూదా గోత్రానికి చెందిన యబ్బేజు అనే ఒక వ్యక్తి చేసిన ప్రార్థనను బైబిల్‌లో ప్రస్తావించారు (1 దిన 4 :9,10). ఆ గ్రంథం మొదటి 9 అధ్యాయాల్లో యూదా గోత్రానికి చెందిన వెయ్యికి పైగా పేర్లున్నాయి. ఒక్క యబ్బేజుకు సంబంధించి మాత్రమే, అతని తల్లి ఎంతో వేదనతో అతన్ని కన్నదని, అతని సహోదరుల్లో అతను ఘనుడుగా ఎంచబడ్డాడని పేర్కొంటూ అతను చేసిన ఒక ప్రార్థనను ప్రస్తావించి ఆ ప్రార్థనను దేవుడు అనుగ్రహించాడని బైబిల్ చెబుతోంది. 'నీవు నన్ను తప్పకుండా ఆశీర్వదించి, నా సరిహద్దును విశాలపర్చి, నీ చెయ్యి నాకు తోడుగా ఉంచి, నన్ను కీడు నుండి తప్పించు' అన్నది యబ్బేజు చేసిన ప్రార్థన. ఒక మామూలు వ్యక్తి చేసిన అతి మామూలు ప్రార్థనలో అంత ప్రత్యేకత ఏమున్నదని బైబిల్‌లో దేవుడు ఆ విషయాన్ని ప్రస్తావించాడు?

దేవునితో మానవుని అనుసంధానం చేసే ఒక అద్భుతమైన ఆత్మీయ ప్రక్రియ ప్రార్థన. దేవుడే మనకిచ్చిన అంతటి పవిత్రమైన, శక్తివంతమైన సాధనాన్ని 'నాకు అదివ్వు, ఇదివ్వు' అని అడిగి పొందే దైనందిన 'లావాదేవీల తంతు' గా మనం మార్చేశాము. అంటే మనం కోహినూర్ వజ్రం చేతికొస్తే విలువ తెలియక దాన్ని బల్లమీద పేపర్ వెయిట్‌గా వాడుకొంటున్న అవివేకులమన్నమాట!! ప్రార్థనల పేరిట మన కోరికలన్నీ దేవుని సన్నిధిలో కుప్పలుగా పోస్తాం కాని మనమడిగేవన్నీ మనకు ఆశీర్వాదకరమైనవేనా? అని మాత్రం ఎప్పుడూ ఆలోచన చేయము. అందుకే ప్రార్థనలో మనల్ని మనం దేవుని వశం చేసుకునే విధేయతాంశం ఉంటే మాత్రం అలాంటి ప్రార్థనకు పరలోకం లోనికి చొచ్చుకొని పోయి దేవుని కదిలించి ఆయన అనుగ్రహాన్ని పొందే శక్తి చేకూరుతుంది. యబ్బేజు అనామకుడే కాని అతని ప్రార్థనలో ఆ ప్రత్యేకత వుంది. తన కోరికలు, అవసరాలు ఏకరువు పెట్టకుండా, 'నన్ను ఆశీర్వదించు' అంటూ వేడుకొని ఒక్క మాటతో దేవుని హృదయాన్ని గెల్చుకున్నాడు. చాంతాడంత కోరికల జాబితాతో చెట్టంత ప్రార్థన చేసేకన్నా, దేవునిపైనే భారం వేస్తూ చిన్న విత్తనమంత విశ్వాసంతో చేసే అతి మామూలు ప్రార్థన పరలోకాన్ని పులకరింపజేసి ఆశీర్వాదాలు వర్షం కురిపిస్తుంది. నా కోరిక మేరకు కాదు నీ సంకల్పం మే...



...హించు అన్నదే నిజమైన ప్రార్థన. యేసుక్రీస్తు తన శిష్యులకు నేర్పి...
కూడా 'నీ చిత్తమే నెరవేరునుగాకా' అన్నదే. నా సరిహద్దులు విశా...
యబ్బేజు ప్రార్థనలోని మరో దివ్యమైన అంశం. ఎంతసేపూ నేను, ...
సంకుచిత పరిధిలో తిరిగే ఊకదంపుడు ప్రార్థనలు కాదు, నన్ను ప...
దంగా చెయ్యి, నావల్ల పదిమందీ ఆనందంగా బతికేలా నా సరిహ...
అన్న విశ్వాసి ప్రార్థన దేవుని ప్రసన్నుణ్ణి చేస్తుంది. ఎం...
హృదయం కూడా. విశ్వాసులను ఆశీర్వదించడం ద్వా...
తద్వారా సమాజాన్నంతా ఆశీర్వదించాలన్నదే దేవుని ...
పెంచు' అన్న ఒక్కమాటతో యబ్బేజు దేవుని ఆ అజె...
య్యాడు. దేవుని రాజ్యనిర్మాణంలో మనల్ని భాగస్వా...
అది. 'నాకు నీ చెయ్యి తోడుగా ఉంచు, నన్ను కీడు ను...
యబ్బేజు ప్రార్థనలో అతని నిస్సహాయత, దేవునిపై ప...
అనుభవం ప్రతిధ్వనిస్తోంది. అన్ని ఆశీర్వాదాలకన్నా గ...
తోడే అని యబ్బేజు తెలుసుకోవడం అతని ఆత్మీయ ...
దురైనపుడు దేవుడు కాపాడాలని కోరే హక్కు కూడా ...
దేవుడు మనల్ని కాపాడేందుకు ఆనందంగా ముందుకొ...
ఎంతో వేదనతో ఆరంభమైన యబ్బేజు జీవితం, ఆత్మీ...
మాన విశ్వాసంతో ప్రార్థించి దేవుని ప్రసన్నుణ్ణి చేసుక...
అత్యంత విజయవంతంగా ముగిసింది. ప్రార్థనలో విశ...
ఎంత తగ్గించుకుంటే అతని ప్రార్థన అంత ఫలభరితం...
మవుతుందని ఈ లెంట్ కాలంలో గ్రహించాలి. ఇంటి ...
ప్రార్థనలు కాదు, పరలోకాన్ని చేరి దేవుని హృదయా...
చిన్న ప్రార్థన చాలు మన జీవితం ఆశీర్వాదా...

- రెవ...

ఇస్లాం వెలుగు

ఆదర్శ మహిళ బీబీ ఖదీజా (ర)

సమాజం ఇంతగా అభివృద్ధి చెందినా నేటికీ ఒక మహిళ భర్త దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండాల్సిందేనని, ఉద్యోగం, వ్యాపారం మహిళల వల్ల ఏమవుతుందిలే అన్న చిన్నచూపు సమాజంలో ఉంది. కాని, నేటికి వేయిన్నర సంవత్సరాలనాడే మహిళా స్వేచ్ఛకు, సాధికారతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు హజ్రత్ ఖదీజతుల్ కుబ్రా రజియల్లాహు అన్ హా.

ఈమె మక్కా నగరానికి చెందిన గొప్ప సంపన్నురాలు. వ్యాపారవేత్త. దానశీలి. యమన్, సిరియా, ఇరాన్ దేశాల వరకు ఈమె వ్యాపార సామ్రాజ్యం విస్తరించి ఉండేది. కమీషన్ పద్ధతిపై మనుషులను నియమించుకొని వ్యాపారం కొనసాగించేవారు. ఈ క్రమంలోనే నీతి నిజాయితీలకు మారుపేరైన ముహమ్మద్ (స) గార్ని గురించి ఈమె విన్నారు. అత్యంత విశ్వసనీయుడైన వ్యక్తిగా ప్రజలు వేనోళ్ళా కీర్తించడాన్నీ గమనించారు. ఇలాంటి నమ్మకస్తుడైన మనిషి ద్వారా వ్యాపారం నిర్వహిస్తే బాగుంటుందన్న ఉద్దేశ్యంతో ముహమ్మద్ (స)గారితో వ్యాపార ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ యేడు ఖదీజా సేవకుడితో కలసి ముహమ్మద్ (స) వ్యాపారనిమిత్తం సిరియా వెళ్ళారు. అనూహ్యమైన లాభాలతో తిరిగొచ్చారు. వ్యాపారంలో ఆయన పాటించిన నీతి నిజాయితీలను, తద్వారా చేకూరిన లాభాలను అపారమైన వ్యాపార అనుభవం వెలుగులో సమీక్షించిన ఖదీజా సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. ఇటువంటి నిజాయితీ పరుడు, విశ్వసనీయుడైన వ్యక్తి జీవితభాగస్వామిగా లభిస్తే బాగుండునన్న ఆలోచన ఆమెలో మొగ్గ తొడిగింది. ఆమె తన స్నేహితురాలి ద్వారా ముహమ్మద్ (స) బాబాయి అబూతాలిబ్‌తో సంప్రదించారు. అబూతాలిబ్ ఖదీజా కుటుంబీకులతో మాట్లాడారు. నిరాడంబరంగా వివాహం జరిగిపోయింది. అప్పుడు ఆమె వయసు నలభై సంవత్సరాలు. సంతానం కూడా ఉన్న వితంతువు. ముహమ్మద్ (స) వయసు ఇరవై ఐదు సంవత్సరాలు.



తరువాతి క్రమంలో ముహమ్మద్ (స) వారిపై దౌత్యభారం పడినప్పుడు, ఆయన తీవ్రమైన భయాందోళనలకు లోనయ్యారు. పరుగు పరుగున ఇంటికొచ్చి 'దుప్పటి కప్పు, దుప్పటి కప్పు' అని దుప్పటి కప్పుకొని పడుకున్నారు. అప్పుడామె 'అయ్యో.. ఏమైందండీ.. ఇప్పుడెలా..?' అని బేలగా మాట్లాడలేదు. అధైర్యపడలేదు. జరిగిన విషయం తెలుసుకొని, ఓదార్చారు.'మీరు పరుల మేలుకోరేవారు. పేదసాదలు, అనాథలు, అన్నార్తులను ఆదుకునేవారు. బంధుమిత్రులను ఆదరించేవారు. మీకు ఏమీ కాదు, ఎట్టి పరిస్థితిలోనూ దేవుడు మిమ్మల్ని ఆపదలో వేయడు. తప్పకుండా మీకు సహాయం చేస్తా...


వి...గా, స్వయం నిర్ణయాధికారం కలిగిన మహిళగా, ...
వ్యాపారవేత్తగా, అన్నిటికీ మించి ఆదర్శవంతమైన ...
తాను నిరూపించుకున్నారు. అందుకే యావత్తు ఇస్లా...
మాతృమూర్తిగా స్వీకరించింది.

- ముహ...

పుస్తకం

బుద్ధ బాలశిక్ష

నీతికథలెన్ని చెప్పుకున్నా, వాటిలో జాతక కథలు ఉండి తీరాల్సిందే. తన సంఘంలోని భిక్షువులను సరైన దారిలో పెట్టడానికి, వారి ప్రవర్తన లోపాలను చక్కదిద్దడానికి వారికి బుద్ధుడు చెప్పిన నీతి కథలకే జాతక కథలని పేరు. మన మర్యాద రామన్న కథల నుంచి ఈసప్ టేల్స్ వరకు, పంచతంత్ర కథల దగ్గర నుంచి పరమానందయ్య శిష్యుల కథల వరకు, అరేబియన్ నైట్స్ నుంచి, అక్బర్ బీర్బల్ కథల వరకు... బుద్ధుడు చెప్పిన జాతక కథలు విడదీయరానంతగా కలిసిపోయి ఉన్నాయి. ఈ కథలను ఇంతకుముందు ఎంతోమంది ఎన్నో విధాలుగా చెప్పారు. కాని, ఆధునిక బౌద్ధసాహితీ రచయితలలో మకుటాయమానంగా పేర్కొనదగిన వారిలో అగ్రగణ్యులు డా. బొర్రాగోవర్దన్ ఈ కథలను చెప్పడానికి ఎంచుకున్న పద్ధతి ఎంతో విలక్షణమైనది, వైవిధ్యభరితమైనది. తేలికైన మాటలతో, ఇంపైన రీతిలో ఒక నానమ్మ, తన మనవడికీ, మనవరాలికీ చెప్పినట్లుగా ఉన్న ఈ కథలు పిల్లలనే కాదు, పెద్దలను కూడా ఎంతో ఆసక్తిగా చదివిస్తాయి. నీతిసూత్రాలను నేర్పుతాయి. ఒక ఆధ్యాత్మిక మాసపత్రికలో ధారావాహికగా రాసిన ఈ కథలను 'నానమ్మ చెప్పిన జాతక కథలు'గా గుదిగుచ్చి మన ముందుంచింది ధర్మదీపం ఫౌండేషన్. నాణ్యమైన కాగితంపై అందమైన బొమ్మలతో చూడచక్కగా మలిచిన ఈ పుస్తకం ప్రతి గ్రంథాలయంలోనూ ఉండదగ్గది.



నానమ్మ చెప్పిన జాతక కథలు
రచన: డా. బొర్రా గోవర్ధన్, పుటలు: 103,
వెల రూ. 150 ; ప్రతులకు: ఆర్ట్స్ అండ్ లెటర్స్, కేరాఫ్ హైదరాబాద్ స్టడీ సర్కిల్, 1-2-365/25/సి, ఇందిరా పార్క్ క్రాస్ రోడ్స్, దోమల్‌గూడ, హైదరాబాద్ - 500029. రచయిత ఫోన్:7075476901

- డి.వి.ఆర్.

			5			7	1	
2	1			6				8
4	7				1			9
5				9	3			4
7		1				8		6
3			7	8				1
9			6				8	5
6				3			2	7
	2	8			5			

నిబంధనలు:
ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నేను

...మ్మీ గ్రేట్ డాడీ లేకుండా
...ంటి మా సూపర్ పేరెంట్స్..!



...వలు నేర్పారు. స్త్రీల జీవితాల్లో
...కు మహిళా చైతన్య సమాఖ్య కార్యకర్తగా
...మ్మానాన్నలు అందించిన చైతన్యమే కారణం.
..., జంగారెడ్డి గూడెం, పశ్చిమగోదావరి జిల్లా

...చార్జ్ ఉమన్‌ని

...ం. నాగిరెడ్డిపల్లి గ్రామం. అమ్మ శారద,
... ఎవ్వరికీ లేని ఎన్నో అనుభవాలను
...ప్లకార్డులతో ప్రతి సామాజిక పోరాటంలో
...లు. అది సారానిషేధ ఉద్యమం కావచ్చు.
... తెలంగాణ ఉద్యమం కావచ్చు. నేను
...డేవాళ్ళం. ఉద్యమాలతో మా అనుబంధం
...ముండాల్సిందే. కానీ ఆ స్ఫూర్తికి కారణం
...మా నాన్న నాగిరెడ్డి ఎన్నో కీలక ఘట్టాల్లో
...అరెస్టయి ఆయన తాండూరు జైలు
...ం మేం. మా అమ్మ తెలంగాణ పోరాటంలో
...చ్చిన విషయం. నాటి స్త్రీల పోరాటాల
...ల్లో అసమానతలకు తావు లేదు. మా
...ళ్ళో వయోజనవ విద్యకోసం చేసిన శ్రమ
...నీ అక్షరాస్యులుగా మార్చేందుకు
...కూ, అక్కా, తమ్ముడు. ముగ్గురికీ మా
...త్వ బీజాలు. అదే స్ఫూర్తి నా ప్రతి కదలికనీ
...ం చేసింది. స్త్రీపురుష అసమానతలను
...ల్ డిప్లొమా కోర్సులో చేరి ఆర్టీసి లో
...నికల్ చార్జ్‌మెన్ పోస్ట్ పేరుని మెకానికల్
...లో మెకానికల్ ఇంజనీరింగ్ చదివేలా
...ికంగా నా స్వతంత్రతని
...యాలోనే నేను పనిచేయాలనుకుని తిరిగి
...రినే రహదారిగా మార్చుకొని
...తో పాటు నా తల్లిదండ్రులు నాకిచ్చిన

- భవానీ, నాగిరెడ్డి పల్లి, సిద్ధిపేట

ఈత నేర్పించారు



● తల్లిదండ్రులు, సోదరితో వెన్నెల (ఎడమ)

నాకు ఒక చెల్లి. పేరు చలన. అమ్మ స్వరూప, నాన్న సిద్ధరాములు. అమ్మ ప్రభుత్వోద్యోగి, నాన్న లాయర్. వివక్షకు దూరంగా పెంచారు మా తల్లిదండ్రులు. ఆడపిల్లలైతే ఇంటిపట్టునే ఉండాలనీ, ఇలాగే ఉండాలనీ ఆంక్షలేవీ పెట్టలేదు. మమ్మల్ని విభిన్నంగా పెంచారన డానికి మాకు నేర్పిన విద్యలే నిదర్శనం. పొద్దున్నే 5 గంటలకు పల్లెటూళ్ళో ఈత నేర్పించడానికి చెరువుకి తీసుకెళ్ళే వారు నాన్న. చుట్టుపక్కల వాళ్ళేమనుకుంటారోనని ఏ రోజు ఆలోచించలేదు. ఆడపిల్లలు ఈ రోజుల్లో బయటకెళ్ళి బతకాలంటే ఎన్ని అవరోధాలూ, ఎన్ని అడ్డంకులూ ఎదుర్కొంటున్నారో మనం చూస్తున్నాం. ఆడపిల్లలకు రక్షణ కరువైన సందర్భాలను ధైర్యంగా ఎదుర్కోవాలంటే ముందు కావాల్సింది ఆత్మస్థైర్యం. అది ఉంటేనే ఆత్మరక్షణ సాధ్యం. మా ఇద్దరికీ కరాటేలో తర్ఫీదునిప్పించారు. ఎన్నో పతకాలు కూడా గెలుచుకున్నాం. నాన్న శిక్షణలో మాకు సహజంగా ఆడపిల్లలు ఇష్టపడే విషయాలకంటే భిన్నమైన అభిరుచులు అలవడ్డాయి. మాకు మ్యాజిక్ అంటే ఇష్టమని నాన్నతో అంటే ఆయన కాదనలేదు. ఈ విషయంలో కూడా మా యిష్టాల్ని గౌరవించారు. మా అంకుల్ సంజీవ్ దగ్గర శిక్షణనిప్పించారు.

కేవలం ఎక్స్‌ట్రా కరికులర్ యాక్టివిటీస్ మాత్రమే కాదు. చదువు విషయంలోనూ వారి ప్రోత్సాహమే మా ఇద్దరినీ ఉన్నతస్థానంలో నిలిపిందని చెప్పాలి. మా తల్లిదండ్రుల ప్రోత్సహానికి ప్రతిఫలంగా ఇంటర్ (ఎంపిసి) మొదటి సంవత్సరంలో మా చెల్లి చలన 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ డిగ్రీ (సివిల్స్ కోచింగ్‌లో భాగంగా) చేస్తోంది. నేను బిఇడి చేస్తున్నాను. 2015 ఫిబ్రవరిలో 365 నువ్వుల గింజలపై పదినిముషాల్లో గులాబీ ముల్లుతో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రాసి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్పెషల్ జ్యూరీ అవార్డు 2015 రికార్డ్ హోల్డర్ రిపబ్లిక్, ఇండియన్ టాలెంట్ అవార్డ్‌లు అందుకున్నాను. అందుకు మమ్మల్ని ఆడపిల్లలు అని తక్కువగా కాకుండా అందరికన్నా ఉన్నతంగా పెంచడమే కారణం.

- క్యాతం వెన్నెల, కామారెడ్డి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

'నేను శక్తి' వేడుకలు

'నేను శక్తి'. స్త్రీలు అనుభవిస్తోన్న తరతరాల అంతరాలను తొలుచుకుని మహిళల్లో దాగివున్న శక్తిని చాటిచెప్పే కార్యక్రమం. అసమానతల్ని అధిగమించి ఇంటా, బయటా, సమాజప్రగతి ప్రతిమూలమలుపులో తనదైన ముద్రవేసిన మహిళలెంద రినో స్మరించుకున్న సందర్భం. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాధానత్యను స్త్రీ పురుష సమానత్వంగా భావించి, మహిళల అసలైన అభివృద్ధి భావనను సాక్షి సొంతం చేసుకున్న అపురూపమైన సందర్భం. స్త్రీల పుట్టుకనుంచి మొదలుకొని జీవితమంతా ఎదుర్కొన్న సవాళ్ళను చర్చించి పరిష్కారం దిశగా పయనించి, మహిళా సాధికారతను ఆకాంక్షిస్తూ సాగిన ప్రయాణంలో నెలరోజుల పాటు సాక్షి అందించిన, అందిస్తోన్న కథనాలు, కథలు, వాస్తవికతలు పాఠకలోకం ఆసాంతం అక్కున చేర్చుకుంది. సమానత్వ సాధనకోసం సాక్షి చేపట్టిన లింగ వివక్షా వ్యతిరేకోద్యమంలో ఎందరో పాఠకులు భాగస్వాములయ్యారు. స్త్రీపురుషుల మధ్య అసమానతల్ని సవాల్ చేస్తూ సమానత్వం దిశగా వేసిన సాక్షి ముందడుగుని మేధావులు, రచయిత్రులు, కవులు, ప్రజాస్వామిక వాదులెందరో అభినందించారు.

'నేను శక్తి' క్యాంపెయిన్‌లో మొదటిగా లింగ వివక్ష, గృహహింస, లైంగిక వేధింపులు, సాధికారత అనే నాలుగు అంశాలపై సాక్షి విస్తృతంగా చర్చించింది. వివక్షను ఎదిరించి నిలిచేవారిగా మహిళలను తీర్చి దిద్దిన వారి తల్లిదండ్రులను 'సూపర్ పేరెంట్స్'గా సత్కరించుకునేందుకు, అటువంటి కథనాలతో కూడిన 10 నిముషాల నిడివిగల 'షార్ట్ ఫిల్మ్స్'ని కూడా సాక్షి పాఠకులనుంచి ఆహ్వానించింది. సాక్షి పాఠకుల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. వాటిలో మాకు అందిన ఎంట్రీల నుంచి కొన్ని ఎంపిక చేసి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'నేను శక్తి' ముగింపు వేడుకల్లో సత్కరించాలని భావిస్తున్నాం.

ఈనెల 7వ తేదీన హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో నిర్వహించే 'నేను శక్తి' అంతర్జాతీయ మహిళాదినోత్సవానికి మిమ్మల్నందర్నీ ఆహ్వానిస్తున్నాం. ఈ వేడుకల్లో పాల్గొనాలనుకునేవారు 9595555020 నంబర్‌కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కోరుతున్నాం.

ప్రమిద కాదు... ప్రమిదలో ఉన్న వత్తి కాదు.
నేను కాలి మరొకరికి వెలుగునిచ్చే ఉత్తి వత్తిని కాదు.
పాఠం నేను. అక్షరాల్లో కనపడే పాఠం కాదు.
జీవితంలో చూడాల్సిన పాఠం నేను. నేనే తిరిగొచ్చా.
అగ్నిలో బాధను కడుక్కొని తిరిగొచ్చాను. వెలుగునై వచ్చాను. నేను శక్తి.

వెలిగిన గాయం



నీహారి (ప్రస్తుతం)

మాది కృష్ణాజిల్లా, అవని గడ్డ మండలం, పులిగడ్డ. మా అమ్మమ్మ వాళ్లది విజయవాడ. మాది సంపన్న కుటుంబం కాదు, మధ్య తరగతి కుటుంబమే, అయినా ఆర్థిక కష్టాలు లేవు. అమ్మమ్మ, అమ్మానాన్నల దగ్గర చాలా గారంగా పెరిగాను. ప్రపంచం ఎంతో అందంగా కనిపించేది. నాకు ఫ్యాషన్ డిజైనింగ్ ఫీల్డ్ ఇష్టం. భవిష్యత్తు కూడా అంతే కలర్‌ఫుల్‌గా కనిపించసాగింది. ఇంటర్ పూర్తయింది. ఇంతలో తెలిసిన వారి నుంచి 'మంచి సంబంధం' అంటూ పెళ్లి సంబంధం వచ్చింది. ఆ సంబంధం చేసుకుంటే నా జీవితం ఎంతో అందంగా ఉంటుందను కున్నారు అమ్మానాన్న. నా చదువు ఆశను మెల్లగా గిల్లేశారు. పెళ్లికి ఒప్పుకోమని సర్ది చెప్పారు.



నీహారి (పెళ్లప్పుడు)

హైదరాబాద్ అత్తగారిల్లు!

పెళ్లి చేసుకుని హైదరాబాద్‌కి వచ్చాను. వంట, ఇంటి పనులు చేసేదాన్ని. కానీ వాటిలో నాకప్పటికి చేయి తిరగలేదు. వచ్చీరానట్లు చేస్తుండడంతో సూటిపోటి మాటలతో మొదలైన ఆరళ్లు క్రమంగా వేధింపుల స్థాయికి వెళ్లాయి. 'ఏ పనీ నేర్పకుండా మా ఇంటి మీద తోసేశారు' అని మా అమ్మను తిట్టేది మా అత్తగారు. మా అమ్మను అలా అంటుంటే నాకు గుండెల్లో మెలిపెట్టినట్లుండేది. ఇరుగుపొరుగు వాళ్ల ముందే తిట్టేది. అత్తగారు ఇలా ఉంటే... భర్త వేధింపు మరోలా ఉండేది. 'మరీ చిన్న పిల్ల, కాపురం చేయడం చేతగాని దాన్ని చేసుకుని ఏం సుఖ పడాలి' అంటూ చీదరించుకునేవాడు, కొట్టేవాడు.

మా అమ్మకు ఫోన్ చేసినప్పుడు అన్నీ చెప్పకపోయినా, కొన్నింటిని చెప్పేదాన్ని. అమ్మ సముదాయించేది. సర్దుకుపోవడానికే నిర్ణయించుకున్నాను. రోజులు గడిచే కొద్దీ అతడి ధోరణి ఇంకా వికృతంగా మారిపోయింది. తనకున్న వివాహేతర సంబంధాలను చెప్పేవాడు. వాళ్లు అతడితో ఎలా గడిపేవాళ్లో చెప్పే వాడు. నేను వినకపోతే ఊరుకోడు. అతడొక సైకో అని నేనంటే నమ్ముతారో లేదో. కానీ నన్ను గది దాటి బయటకు వెళ్లనిచ్చేవాడు కాదు, కనీసం బాత్‌రూమ్‌కు కూడా. అత్తగారు మా గది వాకిలి బయట మంచం వేసుకుని పడుకునేది. 'రాత్రి ఆ టైమ్‌లో లైటు వెలుగుతుందే మిటి? ఈ టైమ్‌లో లైట్ ఆపేశావెందుకు?' అని అడిగేది. ఆమె ప్రశ్నలు మరింత బాధించేవి. మామ గారు నన్ను ఏమీ అనేవారు కాదు. కానీ ఇలా ఎందుకు చేస్తున్నారని వాళ్లని కూడా ఏమీ అడిగే వాడు కాదు.

భర్త పైశాచికత్వం నాకు వెలకట్టే స్థాయికి చేరింది. 'నీతో పొందిన సంతోషానికి వెల ఇంత' అనేవాడు. ఈ స్థితిలో నేను పిల్లల్ని కనాలా వద్దా అని ఆలోచించుకునే అవకాశం కూడా లేకనే పెళ్లయిన మూడవ నెలకంతా గర్భం వచ్చింది. పుట్టింటికి పంపించడానికి ఒప్పుకో లేదు. మొండికేసి పుట్టింటికి వెళ్లాను. అక్కడికి వెళ్లినా ఫోన్ చేసి వేధించేవాడు. భర్త నుంచి సెక్సువల్ హెరాస్‌మెంట్ అంటే వినడానికి విచిత్రంగా ఉంటుందేమో. కానీ ఫోన్‌లో కూడా అదే మాటలతో విసిగించేవాడు.

అమ్మానాన్నలకు అన్నీ చెప్పేద్దాం... అనుకునే లోపు వాళ్లే నాకు సర్ది చెప్పడం మొదలుపెట్టారు. ఇక జీవితం అంతా ఇంతేనా అనిపించి చాలా దిగులేసింది. ఓ రోజు 'ఇప్పుడేంటి దారి' అని అమ్మానాన్న, నేను కూర్చుని మాట్లాడుకుంటున్నాం. తిరిగి అత్తగారింటికి వెళ్లాల్సిందే... అనుకుంటే ఎక్కడలేని దుఃఖం వచ్చింది. ఉన్నట్లుండి... వంటగదిలోకెళ్లి కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాను.

● ❖ ●

మెలకువ వచ్చే సరికి హాస్పిటల్ బెడ్ మీద ఉన్నాను. నాన్న తలుపులు బద్దలు కొట్టి మంటలు ఆర్పేశాట్ట. ఒళ్లు 55 శాతం కాలిపోయింది. చర్మం ఊడివచ్చేస్తోంది. ఆ స్థితిలో బిడ్డ పెరగకూడదని అబార్షన్ చేసేశారు. నాకు వైద్యం చేయించడానికి నాన్నకు ఏడు లక్షలకు పైగా ఖర్చయింది. కోలుకోవడానికి ఏళ్లు పట్టింది.



కోలుకున్న తర్వాత...: డిగ్రీ పొలిటికల్ సైన్స్ పూర్తి చేసి, ప్రస్తుతం ప్లాస్టిక్ అండ్ కాస్మెటిక్ సర్జరీ కౌన్సెలర్ గా కెరీర్ ప్రారంభించాను. నాలాగ బాధపడిన ఎంతో మంది బర్న్ సర్వైవర్స్, ఆసిడ్ విక్టిమ్స్, ఎలక్ట్రికల్ కెమికల్ అండ్ సన్ బర్న్‌తో బాధపడే వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నాను. అలాంటి వారి కోసం 2014 లో 'బర్న్ సర్వైవర్ మిషన్ సేవియర్' ఫౌండేషన్ స్థాపించాను. వారిలో ఆత్మవిశ్వాసం పెరగడానికి ఫ్యాషన్ షో లు, బైక్ ర్యాలీలు, సెల్ఫ్-కాన్ఫిడెన్స్ సెషన్‌లు నిర్వహిస్తున్నాం. ఏటా మెడికల్ క్యాంప్‌లు, సర్జికల్ క్యాంప్‌లు పెడుతున్నాం. 400 మందికి పైగా మా సేవలు అందుకుంటున్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లో కేరళలో ఆ రాష్ట్ర మంత్రిత్వ శాఖ సహకారంతో డౌన్స్ సర్వైవర్స్ కోసం క్యాంప్ పెట్టి 24 మందికి సర్జరీలు చేయించాం. అలా మొత్తం ఇప్పటి వరకు 54 మందికి ఉచితంగా ప్లాస్టిక్ సర్జరీలు చేయించాం. పరోక్షంగా చాలా మంది నాకు సహాయం చేస్తున్నారు. ప్లాస్టిక్ సర్జన్‌గా డాక్టర్ హరికిరణ్‌గారు ఫ్రీ సర్వీస్ ఇస్తున్నారు. నా గతం గాయం రూపంలో గుర్తు చేస్తూనే ఉంటుంది. కానీ ఆ గాయం నన్నిప్పుడు బాధించడం లేదు.

- నీహారి మండలి, 'బర్న్ సర్వైవర్ మిషన్ సేవియర్' ఫౌండర్

- శిరీష చల్లపల్లి

...రకు నన్ను అనుగ్ర
...న పరలోక ప్రార్థన
...లపర్చు అన్నది
... నా కుటుంబం అన్న
...దిమందికీ ఆశీర్వా
...ద్దులు విశాలం చెయ్యి
...దుకంటే అదే దేవుని
...ా వారి తోటివారిని
...అజెండా. 'నా పరిధిని
...డాలో భాగమ
...ముల్ని చేసే ప్రార్థన
...ండి తప్పించు' అన్న
...ర్తిగా ఆధారపడిన
...గొప్పది మనకు దేవుని
...్థాయికి నిదర్శనం. కీడె
...తి ఒక్కరికీ ఉంది.
...స్తాడు కూడా. ఇలా
...య పరిణతి, అస
...న్న కారణంగా
...్యాసి తనను తాను
..., జీవితం అంత ధన్య
...పైకప్పు దాటని వేలాది
...న్ని తాకే ఇలాంటి ఒక
...లతో నిండడానికి.

...డా. టి.ఎ.ప్రభుకిరణ్

...డు' అని ధైర్యాన్ని నూరిపోశారు.

ఈవిధంగా హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్ హా, వ్యాపారం విషయంలో, వివాహం విషయంలో, దాన ధర్మాల విషయంలో, ధైర్య సాహసాల పరంగా, అన్ని విధాలా స్వేచ్ఛాజీ
...విజయవంతమైన
...గృహిణిగా తనను
...ామీయ జగత్తు ఆమెను

...మ్మద్ ఉస్మాన్ ఖాన్

...కాసుకో ...సుడోకు

నిన్నటి జవాబు

9	5	4	6	7	8	1
7	3	1	8	6	9	2
6	7	2	9	6	3	4
3	2	8	4	1	5	6
5	6	7	1	9	4	3
4	9	3	6	2	7	8
2	4	6	3	8	1	5
6	1	5	7	4	2	9
1	8	9	2	3	5	7

కౌన్సెలింగ్

తెలిసీ తెలియని భర్త

నేను బిటెక్ చేశాను, మంచి ఉద్యోగం. పెళ్లికి ముందు నా జీవితం ఒకలా ఉండేది. ఆర్థిక ఇబ్బందులు లేని నేపథ్యం. అన్నీ అమర్చిపెట్టే తల్లిదండ్రులు. నేను అడగక ముందే నా అవసరాలనే కాదు, ఇష్టాలను కూడా తీర్చేవారు. పెళ్లయిన తర్వాత జీవితం మరోలా ఉంది. భర్త ఎందుకూ నోరెత్తనివ్వడు. నీకేం తెలియదంటూ తరచూ హేళన చేస్తుంటాడు. నేను మాట్లాడబోతే 'ఆ చెప్పొచ్చావు ఊరుకో' అంటాడు. పిల్లలు కూడా నా నిస్సహాయ స్థితిని చూసి జాలిపడుతున్నారు. జీవితం అంతా ఇతడితోనే కలిసి ఉండాలని తలుచుకుంటే భయంగా ఉంది.

– ఎస్. శ్రావణి, హైదరాబాద్



శ్రావణి పాంపర్డ్ చైల్డ్. ఆమె భర్తది డామినేటింగ్ పర్సనాలిటీ. తనకు మాత్రమే అంతా తెలుసు అన్నట్లు, ఎదుటి వారి అభిప్రాయాలను చెప్పనివ్వకుండా తానే నిర్ణయాలు తీసేసుకునే మనస్తత్వం. ఈ అమ్మాయికి బ్యాంకులావాదేవీల్లాంటివేవీ తెలియకపోవడంతో ఇక అన్నింటికీ తనను ఇన్నోసెంట్‌గా చిత్రీకరించేశాడు. నిజానికి ఆ అమ్మాయి తెలివైనదే. చదువు, ఉద్యోగంలో మంచి నైపుణ్యం ఉన్న అమ్మాయి. అయితే ఇంటి పనులు, ఇతర పనులలో ఏ వస్తువు ఎక్కడ లభిస్తుందో కూడా తెలియకుండా పెరిగింది. బ్యాంకు లావాదేవీ ఫారమ్ నింపడానికి కూడా బిడియపడేది. ఆ స్థితికి ఆమెకు నేర్చుకునే అవసరం, అవకాశం రాకపోవడమే అందుకు కారణం. దాంతో ఆమె డబ్బు మీద కూడా భర్తదే నిర్ణయాధికారం. ఆమె ఏది కొనాలన్నా కొట్టిపారేసేవాడు. తన చిన్న చిన్న ఇష్టాలు కూడా తీరేవి కాదు. పిల్లల విషయంలోనూ అతడి ధోరణి అలాగే ఉండేది. పిల్లలు చాక్లెట్ అడిగినా కొనివ్వలేని స్థితి ఆమెది. అన్నింటికీ నాన్న వద్దన్నారని చెప్పేది. క్రమంగా 'నువ్వు ఉద్యోగం చేస్తున్నావుగా, నీ దగ్గర డబ్బులు ఎందుకు ఉండవు' పిల్లలు ప్రశ్నించడం మొదలుపెట్టారు. ఆమె నిస్సహాయ స్థితి కొలీగ్స్‌కీ అర్థమైంది. వాళ్లు పనిగట్టుకుని అనకపోయినా మాటల్లో తేలికదనం ఆమెను బాధించేది. ఇలా మనసు హర్ట్ అవ్వడం అనేది డైలీ రొటీన్ అయిపోయింది. ఆమె భర్తకు తనకన్నీ తెలుసనే అతిశయం తప్ప భార్యకు మనసు ఉంటుందని తెలియని మూఢుడు.

ఇలాంటి వాళ్లకు పరిస్థితిని ఎదుర్కొనే విధంగా కౌన్సెలింగ్ ఇస్తే చాలు. ఈ చిన్న కౌన్సెలింగ్ ఇచ్చే ఆత్మీయులు లేక జీవితాలను దుర్భరం చేసుకునే వాళ్లు చాలా మంది ఉంటారు. శ్రావణిని జీతం సంపాదించే యంత్రంగా, ఇంట్లో అన్నీ అమర్చి పెట్టే సాధనంగా చూసే భర్తకు గట్టిగానే చెప్పాం. అతడు... ఆడవాళ్ల మాటకు పెద్దగా విలువ ఇవ్వకుండా నోటికి ఎంత మాట వస్తే అంత మాట మాట్లాడే నేపథ్యంలో పెరిగాడు. శ్రావణి స్త్రీని హుందాగా, గౌరవంగా చూసే కుటుంబం నుంచి వచ్చింది. ఈ వైరుధ్యం వారి జీవితాలను చెరోదిక్కుకూ లాగుతుంటే... ఇద్దరికీ విడిగా కౌన్సెలింగ్ ఇచ్చి సర్దుబాటు చేశాం. ఆరు నెలల తర్వాత ఫాలో అప్ కన్సల్టేషన్ కోసం పిలిచినప్పుడు కొత్త శ్రావణి కనిపించింది. అతడు కూడా మొండిగా ఉండకుండా సౌమ్యంగా కనిపించాడు. అమ్మాయిలు ఆర్థిక సాధికారత కోల్పోతే తిరిగి జాగ్రత్తగా సాధించుకోవాలి. ఎందుకంటే బయటి వ్యక్తులతో అయితే ఆ పోరాటం వేరుగా ఉంటుంది. స్త్రీ ఆర్థిక సాధికారత కోల్పోయేది ఇంట్లో వ్యక్తి నుంచే. కాబట్టి దానిని సాధించుకోవడంలో నైపుణ్యంగా వ్యవహరించాలి.




- సి. వాణీమూర్తి,
ఫ్యామిలీ కౌన్సెలర్

మాకు పంపండి: ఒక మహిళగా మీరు గృహహింస వంటి వేధింపులకు గానీ, సామాజికంగా వివక్షకుగానీ లేదా సంబంధిత ఇతర సమస్యలతో బాధపడుతున్నారా? మీ సమస్యను రాసి మాకు మెయిల్ ద్వారా పంపించండి.ఆయా రంగాలకు చెందిన నిపుణులతో మీకు తగిన సూచనలు / సలహాలు ఇప్పించే ఏర్పాటు చేస్తాం. మీరు మీ ప్రశ్నలను పంపాల్సిన మెయిల్ ఐడీ : nenusakthiquestions@gmail.com

మళ్లీ చెప్పుకుందాం! రీటోల్డ్ కథలు - 22

నలుపు





● కుప్పిలి పద్మ

బీరువా తెరిచి నిలుచున్నాను.

ఈయన బట్టలు ఇన్ని ఉన్నాయి. నావి అన్నేసి ఉన్నాయి. పిల్లలిద్దరివీ ఇన్నేసి అన్నేసి.

కాని మసిగుడ్డకు పనికొచ్చేది మాత్రం ఒక్కటీ కనిపించలేదు.

ఇందాక పాలు దించుతూ ఉంటే చేయి చ్రుమంది. ఆరునెలలుగా వాడీవాడీ ఆ మసిగుడ్డ చేతులెత్తేసింది. మారుద్దాం మారుద్దాం అనుకుంటూ పాలుమారాను. ఇవాళ తప్పలేదు.

మళ్లీ ఒకసారి బీరువావైపు చూశాను. ఊహూ. ఒక్కటీ లేదు.

కుర్చీ వేసుకుని కప్‌బోర్డ్‌లో పాత బట్టలమూట దించాను. పాత చీరలు, లంగాలు, చొక్కాలు, చిన్నవైనవి, స్టీలు సామానుకు వేయదగ్గవీ... మధ్యలో కనిపించింది... లేత బ్రౌన్ కలర్ జాకెట్... చేతిలోకి తీసుకొని చూశాను. అమ్మది. పోయినసారి వచ్చినప్పుడు వదిలేసి వెళ్లింది. అటూ ఇటూ తిప్పాను. బాగానే ఉంది. కాని మెడ దగ్గర పిగిలి ఉంది.

మసిగుడ్డకు ఇదే కరెక్ట్.

మూట కట్టి వంటింట్లోకి వచ్చాను. వంట మొదలెట్టాను. అన్నం వండాను. మసిగుడ్డతో దించాను. కూర చేశాను. మసిగుడ్డతో దించాను. ఫ్రై ఒకటి. మళ్లీ మసిగుడ్డే.

బెల్ మోగింది.

వెళ్లి తీస్తే కింద ఫ్లాటామె. చేతిలో కొత్త ఫోన్ పట్టుకుని ఉంది.

'ఏమీ అనుకోకుండా నాకీ ఫోన్ ఆపరేట్ చేయడం నేర్పిస్తారా?'

'ఏంటి విశేషం?'

'పిల్లల స్కూలు మెయిల్సన్నీ ఆయన ఈ మెయిల్‌కే వస్తున్నాయి. వాళ్లూ వాళ్లూ మాట్లాడుకుంటున్నారు. ఏమైనా అడిగితే నీకేం తెలియదుపోమ్మా అంటున్నారు. ఇవాళ స్కూల్‌కి వెళ్లి నా మెయిల్ ఐడి ఇచ్చి వచ్చాను. ఇంకా ఆన్‌లైట్ అకౌంట్ ఆపరేట్ చేయడం, సినిమా టికెట్స్ బుక్ చేయడం, పేటీఎం, ఓలా ఊబర్ ఆప్స్ ఇవన్నీ తెలియకపోతే పిల్లల దృష్టిలో మనిషే కాకుండా పోయేలా ఉన్నాను. నాకు ఇంగ్లిష్ రావడం లేదని లెక్క చేయకపోతే స్పొకెన్ ఇంగ్లిష్ చేరాల్సి వచ్చింది. మేథ్స్ తెలియదు పో అంటే ఆ కుస్తీ కూడా పట్టాను. ఇప్పుడు ఫోన్ కుస్తీ. కొంచెం సాయం చేద్దురూ'...

'అలాగే' అని ఇంకా రెండు మూడు మాటలు మాట్లాడి పంపించేశాను.

సోఫాలో కూలబడ్డాను. కొంచెం సిగ్గేసింది.

ఒకరోజు అమ్మ స్కూలు పుస్తకాలు సర్దుతూ ఇంగ్లిష్ టెక్స్ట్ కుతూహలంగా తిరగేస్తూ కనిపించింది.

'ఏయ్.. అమ్మా... అక్కడ పెట్టు. అది ఇంగ్లిష్ టెక్స్ట్. నీకేం తెలియదు' అని పెద్దగా అరిచాను. అంతేనా? ఆ రోజంతా ఆట పట్టిస్తూ, ఆ సంగతి నాన్నకు చెప్పి నవ్వించాను. ఏమనుకుని ఉంటుందో.

చిన్నప్పుడు కాలు కుదురుగా ఉండేది కాదు. పాత ట్రంకుపెట్టె తెరిస్తే అమ్మ ఫొటో కనిపించింది. చక్కగా, అందంగా, నాజూకుగా, సన్నటి నిలువు బొట్టు పెట్టుకొని...

'ఇప్పుడెందుకు ఇలా ఉన్నావు? రేగిన జుట్టేసుకొని' అని వెక్కిరించాను.

కూతురు పుడితే సేవ చేసి, కొడుకు పుడితే సేవ చేసి ఇవాళ నన్ను నేను చూసుకుంటే అమ్మ అలా ఎందుకు ఉందో అర్థమైంది. అద్దం ముందు అరగంటైనా చూసుకోకుండా కదలని నేను కూరగాయల బండి వచ్చిందంటే ఎలా పడితే అలా లిఫ్ట్ దిగేయడం లేదూ. నేను నయం. పక్క ఫ్లాటామె టీచరు. పెళ్లికి ముందు మేచింగ్ టీచర్ అనేవాళ్లట. అంత మేచింగ్ పాటించేదట. ఇప్పుడు ఉదయాన్నే లేచి, వంట చేసి, మొగుడికి బాక్స్ కట్టి, పిల్లలను రెడీ చేసి, అంతా అయ్యాక స్కూల్ టైమ్ అయిపోయిందని ఒంటి మీద బట్టుంటే చాలు అన్నట్టుగా ఏదో ఒకటి చుట్టుకుని పోతుంది. ఏం పేరు పెట్టి పిలుస్తున్నారో.

పిల్లలు పుట్టే వరకే దేహం. పుట్టాక వాహనం.

మా మేనత్త అంటూ ఉంటుంది ఇప్పటికీ– మీ అమ్మ నిన్ను పదేళ్లు వచ్చే వరకూ మోసి మోసి నడ్డి విరుచుకుంది... చంక దిగే దానివా నువ్వా? అని.

ఇప్పుడు చిన్నాడు చంక దిగుతున్నాడా. బయటకు ఎప్పుడు వెళ్లినా కూతురి చేయి పట్టుకుని, చిన్నాడిని చంకన ఎత్తుకుని నడవాలి. ఆయన బట్టలు ఏమీ నలగవు. నా చీర కుదురు నిలవదు. పెళ్లికి వెళ్లినా, సినిమా హాలుకెళ్లినా వాడు ఒళ్లో చేరి తొక్కుతూనే ఉంటాడు. అవునూ... తల్లులు మాత్రమే పిల్లల్ని ఎత్తుకోవాలా?

మూడైపోయింది.

స్కూల్ బస్ వచ్చే టైము.

కిందకు దిగి రోడ్డు దాక నడిచి వెయిట్ చేస్తుంటే ఫస్ట్ ఫ్లోర్ ఆమె కుంటుతూ వచ్చింది.

'ఏంటండీ కుంటుతున్నారు?'

'కొంచెం సాహసం చేశాను లేండి' నవ్వింది.

'అంటే'

'పిల్లల్ని ఈ యేడు నుంచి స్కూల్ మారుస్తున్నాం. ట్రాన్స్‌పోర్టేషను వాయించేలా ఉన్నారు. నేనే డ్రాపింగ్ పికప్ చేద్దామని ఆక్టివా నేర్చుకోవడం మొదలెట్టాను. నిన్న పడ్డాను. రాత్రంతా నిద్ర పట్టలేదు నొప్పితో' అదేం పెద్ద విషయం కాదన్నట్టు నిలుచుంది.

పిల్లలు వచ్చారు. పుత్రికా రత్నం ఎగిరెగిరి పడుతోంటే వంశోద్ధారకుడు డల్‌గా ఉన్నాడు.

'ఏంటి సంగతి' అంటే ఇద్దరూ చెప్పరు.

ఏడింటికి ఈయన రావడంతోటే కూతురు వెళ్లి 'నాన్నా.. ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చారు. నేనే క్లాస్ ఫస్ట్' అని షేర్ చేసుకుంది. అదేంటి? చదివించింది నేను. తిప్పలు పడి హోమ్‌వర్కులు చేయించింది నేను. పేరెంట్స్ మీటింగ్‌లకు హాజరయ్యింది నేను. ప్రోగ్రెస్ రిపోర్ట్ మాత్రం ఈయనకు చూపించాలి. సంతకం ఈయనే పెట్టాలి. కూతురిని మెచ్చుకుని బహుమానం ప్రకటించడం పూర్తయ్యింది.

'నీ సంగతి?' అని పుత్రరత్నాన్ని అడిగారు.

'సైన్స్‌లో ఫిఫ్టీన్ అవుటాఫ్ ట్వంటీ ఫైవ్' నసుగుతూ తల వొంచాడు.

వెంటనే ఈయన నా వైపు చూసి 'హూ.. ఇలా ఉంది నీ పెంపకం' అన్నారు.

అమ్మను కూడా నాన్న ఇలానే అన్నాడు.

అక్క అణకువగా అందంగా ఉందని తక్కువ కట్నానికి అబ్బాయి వచ్చాడు. అప్పుడు 'నా కూతురే' అని మెచ్చుకున్నాడు. చెల్లెలు ఎవర్నో ప్రేమించిందనగానే 'నీ పెంపకం ఇలా తగలడింది' అని అమ్మ చెంపకు పట్టి ఒక్కటి కొట్టాడు.

'ఆకలీ' కుటుంబ సభ్యులందరూ అలారం మోగించారు.

మళ్లీ వంట గదిలో పని మొదలు. ఆ గిన్నె దించాలి. మసిగుడ్డ కావాలి. ఈ మూత తీయాలి. మసిగుడ్డ కావాలి. వేడిని కాచుకోవాలి. మసిగుడ్డ కావాలి. అన్నింటికీ మసిగుడ్డ అవసరం. కాని దానికి విలువంటూ ఇచ్చామా ఎప్పుడైనా?

కథ ముగిసింది.

కుప్పిలి పద్మ రాసిన 'మసిగుడ్డ' కథ ఇది.

ఇవాళ డిజైనర్ కిచెన్స్ రావొచ్చు. అధునాతమైన వంట గదులను నిర్మిస్తుండొచ్చు. మసిగుడ్డ లేకుండా వంట మాత్రం జరుగుతుందా? స్త్రీ ఆధారం కాకుండా ఈ సమాజం క్షణం కూడా ఉనికిలో ఉండదు. కాని స్త్రీకి విలువ, గౌరవం, భాగస్వామ్యం ఇస్తున్నామా? ఇంట్లో అమ్మ ఉన్నా ఇంటి పేరు నాన్నదే. ఈ నలుపు ఇంకా ఎంత కాలం?

పునః కథనం: **ఖదీర్**


రాశీ
ఫొటో: శివ మల్లాల

“ఎవరూ ఎక్కువ కాదు.. ఎవరూ తక్కువ కాదు. ఆడ, మగ ఇద్దరూ సమానమే” అన్నారు రాశీ. సమానత్వం గురించి, ఇతర విశేషాలను ‘సాక్షి’తో ఇలా పంచుకున్నారు.

అమ్మాయికి నచ్చక్కర్లేదా?

● ‘పెళ్లి చూపులు’ అప్పుడు ‘అమ్మాయి నచ్చిందా’ అని అబ్బాయిని అడుగుతారు. కొన్ని చోట్ల ‘అబ్బాయి నచ్చాడా’ అని అడగకుండానే సంబంధం ఖాయం చేసేస్తారు. అమ్మాయి అభిప్రాయం అవసరంలేదా?

ఎగ్జాక్ట్‌లీ. అది మాత్రం చాలా దయనీయమైన స్థితి. జీవితాంతం కలిసి బతకాల్సిన వ్యక్తిని సెలెక్ట్ చేసుకునే హక్కు అమ్మాయికి ఉండదా? అబ్బాయికి నచ్చితే చాలా? అమ్మాయికి నచ్చక్కర్లేదా? పుట్టినప్పటి నుంచి జాగ్రత్తగా పెంచి, అత్తింటికి పంపాల్సి వచ్చినప్పుడు మాత్రం అమ్మాయి నిర్ణయం గురించి పట్టించుకోకపోవడం దారుణం అనే చెప్పాలి. జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే హక్కు అబ్బాయికి ఉన్నప్పుడు అమ్మాయికి కూడా ఉండాలి. ఒకప్పటితో పోల్చితే ఇప్పుడు ఫర్వా లేదు. ఇంకా మారాలి.

● డిపెండెంట్ ఉమన్‌కి ఇండిపెండెంట్ ఉమన్‌కి తేడా ఏంటి?

నేను మిడిల్ క్లాస్, అప్పర్ మిడిల్ క్లాస్ గురించి మాట్లాడుతున్నా. నాకు ఊహ తెలిసినప్పుడు భర్త జాబ్ చేయాలి భార్య ఇంట్లో వంట చేయాలి, ఇంట్లో విషయాలు చూసుకోవాలి అనుకునే దాన్ని. కానీ ఇప్పుడు పెరిగిన ధరల వల్ల కావచ్చు, ఇంట్లో ఏమీ తోచక.. ఇంకేదైనా రీజన్ వల్ల కావచ్చు ఆడవాళ్లు ఇండిపెండెంట్‌గా ఉండాలనుకుంటున్నారు. వాళ్లు చదువుకున్న చదువుకి తగ్గ జాబ్ లేదా ఏది చేయగలిగితే ఆ పని చేసి సంపాదించాలనుకుంటున్నారు. అది మంచి పరిణామం. నాకు తెలిసినంత వరకు ఉమన్ ఇండిపెండెంట్‌గానే ఉండాలి. ఉండటమే మంచిది. డిపెండెన్సీలో ఓ ఇన్‌సెక్యూర్టీ ఉంటుంది. ఏది చేయాలన్నా ఇతరుల మీద ఆధారపడాల్సిందే. సొంతంగా నిర్ణయాలు తీసుకునే ధైర్యం చేయలేరు. ఇండిపెండెంట్ ఉమన్‌లో కాన్ఫిడెన్స్ ఉంటుంది. ఇండిపెండెంట్‌గా ఉంటూనే ఫ్యామిలీ మెంబర్స్ మీద డిపెండ్ అవ్వడం తప్పు కాదు.

● సినిమా ఇండస్ట్రీ ‘మేల్ డామినేటెడ్’ అంటారు. చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్‌గా మీది లాంగ్ కెరీర్. ఈ డామినేషన్ గురించి మీరేమంటారు?

ఈ పరిస్థితిలో ఎప్పుడు మార్పు వస్తుందా? అని ఎదురు చూస్తున్నా. నేను, తమిళ్, మలయాళ సినిమాలు కూడా చేశాను. మలయాళంలో అంతగా డామినేషన్ కనిపించదు. అక్కడ అందరూ ఈక్వల్ అన్నట్లుగానే వ్యవహరిస్తారు. మనతో పోల్చితే తమిళంలో డామినేషన్ తక్కువ. మనకు చాలా ఎక్కువ.

● రెమ్యునరేషన్ హీరోలకు ఎక్కువ.. హీరోయిన్లకు తక్కువ. దీని గురించి ఏమంటారు?

ఒకప్పటితో పోల్చితే ఇప్పుడు కొంచెం బెటర్. నేను హీరోయిన్‌గా చేసినప్పుడు హీరోకి ఓ 70 లక్షలు ఇచ్చారనుకోండి.. మాకు 8 నుంచి 10 లక్షలు ఇచ్చేవారు. అంత డిఫరెన్స్ ఉండేది. ఇప్పుడు హీరోకి 3 కోట్లు ఇస్తే హీరోయిన్‌కి కూడా దగ్గర దగ్గర కోటి రూపాయలు ఇస్తున్నారు. ఆ మార్పు వచ్చినందుకు హ్యాపీ. అయితే ఎప్పుడూ హీరోకే ఇంపార్టెన్స్ ఉంటుంది. ఎందుకంటే సినిమా బిజినెస్ జరిగేదే హీరో మార్కెట్‌ని బేస్ చేసుకుని అంటారు కదా. అలాగని హీరోయిన్ లేని సినిమా ఉంటుందా? నెవర్. హీరో లేని సినిమాలు వస్తున్నాయి కదా. అందుకే హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలు బాగా ఆడాలని కోరుకుంటాను.

● కొందరు హీరోయిన్లు ‘ఫైనాన్షియల్ మేటర్స్’ని మీలా అమ్మకో, నాన్నకో, అన్నయ్యకో అప్పజెప్పేస్తారు. ఎందుకలా? ‘ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్’ చేత కాకపోవడం వల్లనా?

చేత కాదని కాదు. నేను చైల్డ్ ఆర్టిస్ట్‌గా వచ్చి, ఆ తర్వాత హీరోయిన్ అయ్యాను. చిన్నప్పుడు అమ్మానాన్న చూసుకున్నారు. పెద్దయ్యాక అదే కంటిన్యూ అయింది. నేను ఏ సినిమాలు చేయాలి? ఎంత బాగా యాక్ట్ చేయాలి? అనే విషయాల మీదే దృష్టి పెట్టేదాన్ని. నేనంటే చిన్నప్పుడే ఇండస్ట్రీకి వచ్చేశాను కాబట్టి నేను ‘డిపెండ్’ అయ్యాను. ఇప్పుడు కొందరు హీరోయిన్లు ‘ఇండిపెండెంట్’గా ఉంటున్నారు. అది మంచిదే. మా జనరేషన్ హీరోయిన్స్ కంటే ఇప్పుడు హీరోయిన్స్ చాలా బెస్ట్. మాలా 14, 15 ఇయర్స్, 20 ఇయర్స్ లోపు రావటం లేదు. చాలా బ్రాడ్ మైండెడ్‌గా ఉంటున్నారు. మాలాగా రైట్ సైడ్‌లో అమ్మ, లెఫ్ట్ సైడ్‌లో నాన్న ఉండాలనుకోవడంలేదు. వాళ్లంతట వాళ్లే షూటింగ్స్‌కు వెళ్లిపోతున్నారు. కేవలం స్టాఫ్ ఉంటే చాలు. మొత్తం వాళ్లే మేనేజ్ చేసుకుంటున్నారు. ఎవరి మీదా ఆధారపడటంలేదు. అలానే ఉండాలి. ఎలా ఇన్వెస్ట్ చేస్తే బాగుంటుందో తెలుసుకుంటున్నారు. ‘సేఫ్’గా లైఫ్‌ని ప్లాన్ చేసుకుంటున్నారు. హీరోయిన్లనే కాదు.. ఆడవాళ్లందరూ చాలా తెలివిగా ఉండాలి. మనకెందుకులే? మగవాళ్లు చూసుకుంటారు అనుకోకూడదు. ‘ఆధారపడటం’ అంటే మన లైఫ్‌ని వేరేవాళ్ల చేతిలో పెట్టేసినట్లే. ఉన్న ఒక్క లైఫ్ మన చేతుల్లో లేకపోతే ఎలా?

● ‘నీకేం తెలుసులే’ అని భార్యను భర్త అనడం చాలా ఇళ్లల్లో చూస్తుంటాం. ఇంట్లో ‘డెసిషన్ మేకింగ్’ ఎవరిదైతే బాగుంటుంది?

ఆడవాళ్లదైతేనే బాగుంటుంది. ఎందుకంటే పుట్టినింటి బంధువులను, మెట్టినింటి బంధువులను కలిపి ఉంచగలిగేది ఆడవాళ్లే. ఇంటి మేనేజ్‌మెంట్ ఆడవాళ్ల చేతుల్లోనే ఉండాలి. మా ఇంటికి సంబంధించినంతవరకూ చాలా వరకు నా నిర్ణయాలే. అయినా డెసిషన్ అనేది ‘విషయం’ మీద ఆధారపడి ఉంటుంది. ఆ విషయం మీద భర్తకు పట్టు ఉంటే తనే డెసిషన్ తీసుకోవాలి. ఒకవేళ భార్యకు ఉంటే ఆమెకే వదిలేయాలి. అంతేకానీ నేను మగాణ్ణి.. నేనే డెసిషన్ తీసుకోవాలి. నేననుకున్నదే జరగాలనుకోకూడదు. ఎందుకంటే ‘రాంగ్ డెసిషన్’ ఇంటిని ఛిన్నాభిన్నం చేస్తుంది. ఇద్దరూ ఓ అండర్‌స్టాండింగ్‌కి వచ్చి, ‘ఇదిగో ఈ విషయంలో నువ్వైతే బెటర్. నువ్వు ఏ డెసిషన్ తీసుకున్నా ఫర్వాలేదు’ అని మాట్లాడుకుంటే ప్రాబ్లమ్స్ ఉండవు.

● భార్య కన్నా భర్త ఎక్కువ సంపాదిస్తే భర్తకు డైజెస్ట్ కాదు. సొసైటీ ఆ భర్తకు పెద్దగా విలువ ఇవ్వదు. ఏం.. భార్య ఎక్కువ సంపాదించకూడదా?

సొసైటీ దాకా ఎందుకు? భార్యాభర్త.. ఇద్దరూ సంపాదిస్తున్న ఒక ఇంటిని తీసుకుందాం. భార్యకు భర్త కంటే ఎక్కువ ఇన్‌కమ్ ఉంటే.. ఇంట్లో పని చేసేవాళ్లు కూడా ‘మేడమ్ మేడమ్’ అని భార్యకే ఎక్కువ విలువ ఇస్తారు. భార్య ఆ విషయాన్ని మామూలుగా తీసుకుంటే ఓకే... తన గురించి తాను ఎక్కువ అనుకుని, భర్తను డామినేట్ చేయడానికి ప్రయత్నిస్తే అప్పుడు ప్రాబ్లమ్స్ మొదలవుతాయి. ఆటోమేటిక్‌గా పిల్లలకు, రిలేటివ్స్‌కు కూడా ఆ భర్త చులకన అయిపోతాడు. అలా కాకుండా ‘మన కుటుంబం కోసం సంపాదిస్తున్నాం’ అనే ఫీలింగ్‌తో భార్య ఉండాలి. బాగా సంపాదించే భర్త కూడా అలానే అనుకోవాలి. అప్పుడా సంసారం బాగుంటుంది. ఆడవాళ్లు ఎక్కువ సంపాదిస్తే తప్పేం కాదు. ఇద్దరూ సమానం అనుకోగలిగితే ఎటువంటి సమస్యలూ రావు.

- డి.జి. భవాని

సవ్యసాచి వస్తున్నాడు


నాగచైతన్య

సేమ్ పవర్. రైట్ హ్యాండ్‌కి ఎంత పవర్ ఉందో.. సేమ్ పవర్ లెఫ్ట్ హ్యాండ్‌కి కూడా ఉందతనికి. మరి ఈ ఎక్స్‌ట్రా పవర్‌తో అతను ఎక్స్‌ట్రీమ్‌గా ఏం చేశాడో తెలుసుకోవాలంటే ‘సవ్యసాచి’ సినిమా చూడాల్సిందే. నాగచైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఎర్నేని నవీన్, వై. రవిశంకర్, చెరుకూరి మోహన్ నిర్మిస్తున్న చిత్రం ‘సవ్యసాచి’. ఇందులో నిధి అగర్వాల్ కథానాయిక. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను మార్చి 18న రిలీజ్ చేసి, చిత్రాన్ని జూన్ 14న రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ‘‘ప్రస్తుతం నాగచైతన్య, భూమిక, ఇతర ముఖ్య తారాగణంపై హైదరాబాద్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాం. ఆ తర్వాత యూఎస్‌లో మరో కీలక షెడ్యూల్‌ను ప్లాన్ చేశాం. కీరవాణి సంగీతం చిత్రానికి అదనపు ఆకర్షణ’’ అన్నారు నిర్మాతలు. రావు రమేశ్, వెన్నెల కిశోర్, సత్య, తాగుబోతు రమేశ్ తదితరులు నటిస్తున్న ఈ సినిమాకు కెమెరా: యువరాజ్.

ప్రేయసిగా శ్రీమతి

మూడుముళ్లకు ముందు ముచ్చటగా మూడుసార్లు (ఏమాయ చేసావె, ఆటోనగర్ సూర్య, మనం) స్క్రీన్ షేర్ చేసుకున్నారు నాగచైతన్య, సమంత. మరోసారి వీరిద్దరూ కలిసి నటించబోతున్నారట. ‘నిన్ను కోరి’ ఫేమ్ శివ నిర్వాణ దర్శకత్వంలో నాగచైతన్య, సమంత కలిసి నటించనున్నారని, ఆల్రెడీ సినిమాకు ‘ప్రేయసి’ అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారని టాక్.


ఎన్టీఆర్

ఇంకా పూర్తి కాలేదు!

ఏమున్నావ్ బాసూ! లుక్ అదిరిందంతే! కిర్రాక్ ఉన్నావ్!... ఇదిగో ఇలాగే ఎన్టీఆర్ న్యూ లుక్‌ను చూసిన అభిమానులు అనుకుంటున్నారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా ఓ చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి ‘ఆన్ సైలెంట్ మోడ్’ అనే టైటిల్‌ను అనుకుంటున్నారని టాక్. హారికా హాసినీ పతాకంపై ఎస్. రాధాకృష్ణ నిర్మించనున్నారు. ఈ సినిమాలో న్యూ లుక్ కోసం ఎన్టీఆర్ కసరత్తులు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ లుక్‌లో ఎన్టీఆర్ ఎలా ఉంటారో చూడాలని ఫ్యాన్స్ వెయిటింగ్. అందుకే ఎన్టీఆర్ లేటెస్ట్ లుక్‌లో ఉన్న ఫొటోలు బయటకు రావడంతో ఆనందపడుతున్నారు. ఈ ఫొటోస్‌లో ఎన్టీఆర్ మునుపటి కన్నా స్లిమ్ అండ్ స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. అంతేకాదు ఎన్టీఆర్‌కు ట్రెనింగ్ ఇస్తున్న లాయిడ్స్ స్టీవెన్ ఇన్‌స్టాగ్రామ్ స్టేటస్‌లో ‘ఇంకా పూర్తి కాలేదు’ అనే కామెంట్ ఉండి, ఎన్టీఆర్ కసరత్తులు చేస్తున్న వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అంటే.. మొత్తం వర్కవుట్స్ పూర్తయ్యేసరికి ఎన్టీఆర్ ఇంకా స్లిమ్ అయిపోతారన్న మాట. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ఈ నెల 23న స్టార్ట్ చేయాలనుకుంటున్నారు. ఈ సంగతి ఇలా ఉంచితే.. రాజమౌళి దర్శకత్వంలో రామ్‌చరణ్, ఎన్టీఆర్ హీరోలుగా ఓ మల్టీస్టారర్ మూవీ రూపొందనుందన్న ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో అల్లు అర్జున్ నటించనున్నారని, ఆల్రెడీ రామ్‌చరణ్ సరసన సమంత, ఎన్టీఆర్ సరసన కాజల్ యాక్ట్ చేయబోతున్నారనే వార్త వినిపిస్తోంది.


వర్కవుట్స్ చేస్తున్న ఎన్టీఆర్

ఎందుకంటే నువ్వున్నావ్..


తల్లి శ్రీదేవితో జాన్వీ

శ్రీదేవి పెద్ద కుమార్తె జాన్వీ అంతరంగం ఇది. తల్లంటే తనకు ఎంత ప్రేమ, గౌరవం ఉన్నాయో జాన్వీ ఎమోషనల్‌గా రాసిన ఈ లెటర్ చదివితే అర్థమవుతుంది.

‘‘ఒక రకమైన బాధతో నా హృదయం నిండిపోయి ఉంది. అలాంటి ఆవేదనతోనే ఇకపై బతకటం నేర్చుకోవాలని నాకు అర్థం అవుతోంది. ఇలాంటి స్తబ్దమైన పరిస్థితుల్లో కూడా.. నీ ప్రేమను నేను ఫీలవ్వగలుగుతున్నాను. ఇంత బాధలోను, దుఃఖంలోను కూడా.. నువ్వు నన్ను ప్రొటెక్ట్ చేస్తున్నావనిపిస్తోంది. కనురెప్పలు మూసిన ప్రతిసారీ నీతో గడిపిన మధుర క్షణాలే గుర్తొస్తున్నాయి. నాకు తెలుసు అలా చేస్తుంది నువ్వే అని. నువ్వు మా జీవితాలకు దొరికిన వరం. మాలో ఒకదానిగా ఉండటం నిజంగా మా వరమనే భావిస్తున్నాను. అసలు నువ్వీ లోకంలో ఉండటానికి అర్హురాలివి కాదు. ఎందుకంటే యూ ఆర్ టూ గుడ్, టూ ప్యూర్ అండ్ మనస్సు నిండా ప్రేమతోనే నిండిపోయి ఉన్నదానివి. అందుకే.. ఆ దేవుడు అంత త్వరగా నిన్ను మా నుంచి లాగేసుకున్నాడు.

నా ఫ్రెండ్స్ ఎప్పుడూ అంటుండేవారు ‘నువ్వెప్పుడూ సంతోషంగా కనిపిస్తావు’ అని. నాకా విషయం ఇప్పుడు అర్థం అవుతోంది. ఆ సంతోషం అంతా నీవల్లే అని. నన్ను ఎవరేమన్నా బాధ కలగలేదు, ఏ సమస్య కూడా పెద్ద సమస్యగా అనిపించలేదు, ఏ ఒక్క రోజు కూడా డల్‌గా అనిపించింది లేదు. ఎందుకంటే నువ్వున్నావ్, నన్ను ప్రేమగా చూసుకునే నువ్వున్నావ్. నాకెవ్వరి మీద, దేని మీదా ఆధారపడాల్సిన అవసరం రాలేదు. ఎందుకంటే నువ్వున్నావ్. నేను బాగా కోరుకున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది నువ్వే. నా సోల్‌లో నువ్వు కూడా ఒక భాగం. మై బెస్ట్ ఫ్రెండ్.

నీ జీవితమంతా మాకు ఇస్తూనే ఉన్నావ్. ఇప్పుడు నేను కూడా నీకు అదే చేయదలిచాను. నువ్వు ప్రౌడ్‌గా ఫీల్ అయ్యేలా చేస్తాను. నేనెలా అయితే నిన్ను చూసి గర్వంగా ఫీల్ అవుతున్నానో, నువ్వు కూడా నన్ను చూసి అలానే ఫీల్ అవ్వాలి అనే హోప్‌తో ప్రతి రోజూ నిద్ర లేచేదాన్ని. నీకు ప్రామిస్ చేస్తున్నాను, ఇకపై కూడా అదే హోప్‌తో నిద్రలేస్తాను. ఎందుకంటే.. నువ్వింకా ఇక్కడే ఉన్నావు. నేనది ఫీల్ అవ్వగలను. నువ్వు నాలోను, ఖుషీలోను, డాడీలోను మా అందరిలోనూ ఉన్నావు. నువ్వు వదిలి వెళ్లిన జ్ఞాపకాలు మాలో ఎంత బలంగా ముద్రించుకుపోయాయి అంటే.. అవి చాలు మమ్మల్ని ముందుకు నడపటానికి. కానీ అవి చాలవుగా నీ లోటు తీర్చటానికి’’.

ఐ లవ్ యూ మై ఎవ్రీథింగ్

- జాన్వీ కపూర్

రైతు బతకాలి.. ప్రపంచాన్ని బతికించాలి


ఆర్. నారాయణమూర్తి

‘‘రైతే రాజు అన్న నానుడి ఇప్పుడు లేదు. రైతు పరిస్థితి దయనీయంగా మారింది. గిట్టుబాటు ధర లేకపోవడమే ఇందుకు కారణం. 2009 నుంచి ఇప్పటివరకు దాదాపు మూడు లక్షలకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకోవడం మన దౌర్భాగ్యం. రైతు బతకాలి. ప్రపంచాన్ని బ్రతికించాలి’’ అన్నారు ఆర్. నారాయణమూర్తి. స్నేహచిత్ర పిక్చర్స్ పతాకంపై ఆర్. నారాయణమూర్తి నటిస్తూ, రూపొందిస్తున్న చిత్రం ‘అన్నదాతా సుఖీభవ’. ఆయన మాట్లాడుతూ– ‘‘స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల కాన్సెప్ట్ ఆధారంగా తెరకెక్కించాం. వ్యవసాయం దండగ కాదు. పండగ అని చెప్పే చిత్రమిది. ఈ సినిమాలో వంగపండు రాసిన పాటను బాలసుబ్రహ్మణ్యంగారు ఎంతో చక్కగా పాడారు. ఆయనకు హ్యాట్సాఫ్. గద్దరన్న, గొరేటి వెంకన్న, సుద్దాల అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. ఈ సినిమాను మా గురువుగారు దాసరి నారాయణరావుగారికి అంకితం చేస్తున్నాం’’ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ– ‘‘డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ డిమాండ్స్‌కు వ్యతిరేకంగా ఇప్పుడు దక్షిణాది సినిమా పరిశ్రమ చేస్తున్న పోరాటం గొప్పది. సినిమా పరిశ్రమలు గురవుతున్న దోపిడీకి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటమిది. హాలీవుడ్, బాలీవుడ్ పరిశ్రమల్లో లేని రేట్స్ మన ప్రాంతీయ సినిమాపైనే ఎందుకు? ఈ పోరాటానికి ప్రజలు కూడా సహకరించాలి’’ అని అన్నారు.

ప్రేక్షకులను మాయ చేస్తుంది – శివకుమార్


శ్రీధర్, శివకుమార్

విజయ్ దేవరకొండ, శివాని సింగ్ జంటగా మల్కాపురం శివకుమార్ సమర్పణలో శ్రీధర్ మర్రి స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం ‘ఏ మంత్రం వేశావె’. ఈ నెల 9న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా శ్రీధర్ మర్రి మాట్లాడుతూ – ‘‘ప్రస్తుతం యూత్ అంతా సోషల్ మీడియా, కంప్యూటర్ గేమింగ్‌కు అడిక్ట్ అయిపోయారు. అలా బానిస కావడం వల్ల సమాజంతో సంబంధాలు తెంచుకుంటున్నారు. ఈ ధోరణి చాలా ప్రమాదకరం. అలా గేమింగ్‌కు అడిక్ట్ అయిన హీరోకు ఓ కొత్త ప్రపంచం, సొసైటీ, హ్యూమానిటీ ఎలా ఉంటుందో చూపిస్తుంది హీరోయిన్. ఫ్యామిలీ మెంబర్స్ అందరూ కలిసి చూసేలా ఉంటుంది. శివకుమార్ గారు ఈ సినిమాలో పార్టనర్ అవడంతో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నా’’ అని అన్నారు. చిత్రసమర్పకులు మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ– ‘‘నవంబర్‌లో ఈ సినిమా చూశాను. బాగా నచ్చింది. శ్రీధర్‌గారు అనుభవం ఉన్న డైరెక్టర్‌లా హ్యాండిల్ చేశారు. యూత్ ఎక్స్‌పెక్ట్ చేసే అంశాలన్నీ ఈ సినిమాలో ఉంటాయి. ‘పెళ్లి చూపులు, అర్జున్ రెడ్డి’ సినిమాలతో అతి తక్కువ సమయంలో అతి ఎక్కువ క్రేజ్ సాధించిన హీరో విజయ్ దేవరకొండ. ఈ చిత్రంలోనూ అద్భుతంగా నటించాడు. ప్రేక్షకులను మాయ చేస్తుందీ చిత్రం’’ అని అన్నారు.

బంద్ కాదు నిరసన

డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ వ్యవస్థపై చేస్తున్న బంద్ కాదు.. నిరసన ఇది.

శాటిలైట్ సిస్టమ్ ద్వారా సర్వర్‌లు ఏర్పాటు చేసుకొని థియేటర్స్‌లో ప్రొజెక్టర్‌లు ఏర్పాటు చేసి కంటెంట్ రిలీజ్ చేస్తే బావుంటుంది. అతి తక్కువ ధరలో అయిపోతుందని చెప్పి, కొన్ని సంవత్సరాల తర్వాత ఫ్రీ అని డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ అన్నారు. కానీ ఇంకా మమ్మల్ని దోచుకుంటూనే ఉన్నారు. ఈ డిజిటల్ ప్రొవైడర్స్‌కు ఇండస్ట్రీలో ఉన్న కొంతమంది దొంగలు కూడా తోడై చిన్న నిర్మాతల రక్తాన్ని తాగుతున్నారు.

డిజిటల్ వ్యవస్థకు చిన్న సినిమాలు ఆడినా ఆడకపోయినా డబ్బులు కట్టాలి. ఈ సమస్య కోసం సౌత్ నిర్మాతలు అందరూ ఏకం కావడం సంతోషం’’ అన్నారు మల్కాపురం శివకుమార్.

కట్టుబడాలి.. లేదా తప్పుకోవాలి – ప్రతాని రామకృష్ణ గౌడ్

‘‘సౌత్ ఫిల్మ్ చాంబర్ మెంబర్స్ అందరూ కలిసికట్టుగా 10 వేల థియేటర్స్‌ను బంద్ చేయటం రికార్డ్. ఈ బంద్‌కు సహకరించిన నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్, థియేటర్ కార్మికులు.. అందరికీ ధన్యవాదాలు’’ అన్నారు తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సిసి) చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్. డిజిటల్ సర్వీస్ (క్యూబ్, యూఎఫ్‌ఒ, పీఎక్స్‌డి) ప్రొవైడర్ల వైఖరిని నిరసిస్తూ దక్షిణ చలన చిత్రనిర్మాతలు థియేటర్ మూతకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. శుక్రవారం నుంచి థియేటర్స్ క్లోజ్ అయ్యాయి. శనివారం ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – ‘‘డిజిటల్ వ్యవస్థపై పోరాటం చేస్తూ అన్ని రాష్ట్రాలు ఒకే తాటి మీదకు రావటం చాలా గ్రేట్. హిందీ సినిమాలకు ఇది వర్తించదు. బట్ వాళ్లు కూడా బంద్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ వారు ఐదేళ్ల తర్వాత ఫ్రీ సర్వీస్ ఇస్తాం అని అగ్రిమెంట్ చేసి, ఇప్పుడు అధికంగా వసూలు చేస్తున్నారు. అగ్రిమెంట్‌కు కట్టుబడాలి.. లేదా తప్పుకోవాలి. మేం కొత్త సర్వీస్ ప్రొవైడర్స్‌ను తెచ్చుకుంటాం. ఇది తేలే వరకు బంద్ కొనసాగుతూనే ఉంటుంది’’ అన్నారు.


సాయి వెంకట్, ప్రతాని

‘‘డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ 5 ఏళ్లే అగ్రిమెంట్ అని చెప్పి 13 సంవత్సరాలుగా నిర్మాతల రక్తాన్ని పీల్చుకుంటున్నారు. కోట్ల లాభాలు ఆర్జించారు. ఈ బంద్‌ను కంటిన్యూ చేయాలి. ఇది వారం రోజులైనా పది రోజులైనా ఒకే మాట మీద ఉందాం. చార్జీలు కొంత వరకు పెట్టినా ఓకే కానీ చిన్న సినిమాలకు జీరోగా నిర్ణయించాలి’’ అని టీఎఫ్‌సీసీ సెక్రటరీ సాయి వెంకట్ అన్నారు.

సాక్షి పెళ్ళిచూపులు

ఆదివారం 4-3-2018

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కుమ్మరి/B.Tech / C. Govt. PO/ ఆంధ్రా బ్యాంక్ /40,000/–PM / 5'11" ఎత్తు/ 27 సం॥ల V.Fair వరునికి వధువు కావలెను. 9618008271 [HA-16614]

వాల్మీకి బోయ/B.Tech / C. Govt. Asst. మేనేజర్ / SBI బ్యాంక్ /45,000/–PM / 5'10" ఎత్తు/ 28సం॥ల V.Fair వరునికి వధువు కావలెను. 9618007823 [HA-16614]

మాల/M.Tech / C. Govt. డిజైనింగ్ ఇంజినీర్ (HAL) / 13 Lakhs PA / 5'10" ఎత్తు/ 28సం॥ల వరునికి తగిన వధువు కావలెను. 9703794175 [HA-16615]

రెడ్డి/30/5'10"/ B.Tech / SWE / 8.5 L PA / అందమైన వరుడికి జాబ్ చేస్తున్న వధువు కావలెను. (అర్జెంట్) 7077077441 [H-675307]

SC మాల /హిందు/B.Tech / 28 Years / 5'8" హైట్/Accenture / SW / Hyd/ 1 Lakh Sal/ చాలా అందమైన వరునికి తగిన వధువు కావలెను. 9705960270 [H-675307]

రెడ్డి /5'8"/35/MBBS / Govt. డాక్టర్/80,000/– PM / గల వరునికి 1వ, 2వ కుల /ఆస్తి ప్రసక్తి లేని వధువు కావలెను. 8886073965 [H-704793]

రెడ్డి/తండ్రి: రెడ్డి తల్లి: మరాఠి/26/ 5'9"/ B.Tech/ SWE/30KPM/ హైదరాబాద్‌లో Jobచేయు వరునికి B.Techచేసి Job చేస్తున్న అందమైన రెడ్డి వధువు కావలెను. నో బ్రోకర్స్. 8374152878. [HE-675307]

గౌడ: 27/5'6"/ Pvt Job స్థిరపడిన అందమైన వరునికి సాంప్రదాయబద్ధమైన వధువు కావలెను. డైరెక్ట్, నేరుగా సంప్ర: 8686428434 (నో మ్యారేజ్ బ్యూరోస్) [H-704793]

రెడ్డి State Bank of India Deputy Manager గా పనిచేస్తున్న 32సం.లు అందమైన(బ్లైండ్) ఉద్యోగికి మంచి సాంప్రదాయ కుటుంబంలోని వధువు కావలెను.కుల పట్టింపు లేదు. 099641 64461. [T-2689]

రెడ్డి /28/ డిగ్రీ/ సంప్రదాయ వరుడికి వధువు కావలెను. 1వ, 2వ, డైవర్సీ, విడో అయినా సరే మనీ సపోర్ట్ ఇవ్వువారు కావలెను. ఇల్లరికం OK. డైరెక్ట్ 9642549489 [K-595085]

కాపు రెండోపెళ్ళి 34 సం॥ Govt జాబ్ & బిజినెస్ చేయుచున్న యువకునికి సాంప్రదాయ వధువు కావలెను. (కుల పట్టింపులేదు) సంప్ర. సెల్ : 80088 27092 (నో బ్రోకర్స్) [R-980716]

కాపు: 2.వ.పెళ్లి విడోవర్ 54సం॥లు H.5'7" C.Govt (ONGC) P.M. 1.లక్ష, పిల్లలు ఇద్దరు, (పిల్లలు లేని) హిందు కులం వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర : వాట్సప్ : 9491068035, 9441102936, కొట్టు త్రినాథరావు విద్యా నగర్, ఏలూరు, ప॥గో॥జిల్లా, నోబ్రోకర్స్. [P- 926369]

Kapu/29/5'10" / B.Tech / MBA/ SWE/ Hyd / 17 Lakhs PA / 3 Crore Property / Seeks Suitable Bride . Cont: 9160065919 [HA-16615]

M.Sc / 32 Yrs / 172 Cm / 40K PM / Seeks Diabetic / Hypertension Bride / 9133479589 [HA-6319]

★

రెడ్డి/26/6'/B.Tech / MBA / బిజినెస్/ 120 Cr Property గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888 [H-704331]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015
Email: kcreddy43@gmail.com

వధువు కావలెను

Reddy/ B.Tech /MBA / Good Business / V. Smart Boy / 100 Cr (Prop) / Hyd/ 27/6' * * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech / MBA/ VJA/V. Smart /Needs -India Alliance/ 26/5'9"/75 Cr Fr-Good Business * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ USA /H1/ B.Tech (VIT) /MS / 30/5'7"/150K / 70 Cr (Prop) /Fr -Good Business * Cont: K.C. Reddy Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ Good Export Business / V. Smart Boy / 150 Cr (Prop) / Industry /31/5'10"* Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ Big Mining Business / V. Smart / 300 cr (Prop) /28/6' Feet / * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech/ IIT/ M.Tech (Dual Degree) / 30/5'7"/35 Lakhs / Year / 15 Cr (Prop) * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ IIT (B.Tech / M.Tech) PhD-USA / V.Smart / 300K / 10 Cr (Prop) /32/6' * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ (Now in India) B.Tech (VIT) / MBA (GMAT)/ USA /H1 / 200K / V. Smart / 30/5'11" * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ MBBS / PG * MS (Sur) DM/29/5'11"/80 Cr * MD / DM / 30/5'10"/ 50 Cr * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ (Catholic) MBBS / USA/ Res-Doctor / Now In Hyd - 31/5'7"/ V. Smart; / 10 Cr (Prop)* Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

వరుడు కావలెను

Reddy/ MBBS / 22/5'5"/30 Cr/V. Smart * 28/5'7"/100 Cr * Cont: K.C. Reddy Mar Bur, Banjara Hills, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/ USA / H1/BE (BITS)/MBA / USA/ Beautiful/ 30/5'5"/ 200K / 15 Cr (Prop) * Cont: K.C. Reddy Mar Bur, Banjara Hills, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/B.Tech /MS/H1/USA / Royal Family/ Most Beautiful / 26/5'3 1/2"/ 40 Cr (Prop) Cont: K.C. Reddy , Ph: 9849321309 / 9347807015

Reddy/BTech / Most Beautiful / 27/5'6"/ 100 Cr (Prop) / Hyd * Cont: K.C. Reddy Mar Bur, Banjara Hills, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/BA/MBA (USA) / Most Beautiful / 30/5'2 1/2" /100 (Crores) (Prop)* Cont: K.C. Reddy Mar Bur, Banjara Hills, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/B.Tech/ MBA / Very Good Business /MD to Company / 28/5'3"/ 20 Cr (Prop)/ Hyd* Cont: K.C. Reddy Marriage Bureau, Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/ MS/ Now in Business /Father - Famous Builder / Hyd/ 28/5'3"/50 Cr + * Cont: K.C.Reddy, Hyd. Ph: 9849321309

Reddy/ USA / Res-Doc- Most Beautiful / 26/5'7"/Most Beautiful / 50 Cr (Prop) / Father - Cardiologist * Cont: K.C. Reddy, Hyd. Ph: 9347807015

Reddy/ MBBS/ PG - Doc/ (Der) 27 /5'5"/(Rich) * OBG / 28/5'8"/10 Cr * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Arc / 26/5'6"/Father - Big Business / 30 Cr (Prop) / Most Beautiful / * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

[D-059]

రెడ్డి/26/5'8"/MS/B.Tech / M.Tech / USA/ 120K PA/ 20 Crores Property గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777 [H-704331]

రెడ్డి/27/5'10"/M.Tech (IIT) / SWE / 15 L PA / 10 Crores Property గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599 [H-704331]

కాపు/లేట్ మ్యారేజ్/40 Years / బిజినెస్ చేస్తున్న అబ్బాయికి సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను. 1st & 2nd అయినా పర్వాలేదు (డైరెక్ట్) 7032918043 [H-704130]

Reddy/26/5'11"/10Crore ప్రాపర్టీ /(US/MS)/ జాబ్ చేస్తున్న వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9182692214 [H-704887]

Reddy/27Yrs/5'9"/10Crore ప్రాపర్టీ /(MBA/IIM)/ జాబ్ చేస్తున్న వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9182692214 [H-704887]

కాపు/34Years/6'0"/5Crores ప్రాపర్టీ/(MBA/ IT Landon)/ 10Lakh per Annum/ States వెళ్లబోతున్న వరుడికి (కాపు/రెడ్డి) కులానికి చెందిన వధువు కావలెను. Ph: 9182692214 [H-704887]

వైశ్య 28 ఎరుపు, 5.6, M.Sc, M.Ed, TTC, ప్రైవేట్ లెక్చరర్, 40 వేలు, ఇల్లు, 3 ఎ. భూమి అబ్బాయికి వైశ్య అమ్మాయి కావలెను.నల్లగొండ, డైరెక్ట్ 96184 18981. వి. మ్యారేజెస్. [Y-461469]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm.
www.avinashreddy.com e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Residency Doctor, 29, 5'7" USA, Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, MBA, 27, 5'10", 30 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Canada, BE, MS, 27, SWE, 80 K, 5 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MS 26, 6', 150 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, Doctor, 24, 5'5", USA, Rich Family, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5'4", Business Analyst, 110K, USA, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 23, 5'2", CAP Gemini, SWE, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి 29, 5'5", BE, MS, 100 K, H1, Design Engineer, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, 29, 6', 100 K, SWE, 10 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MBA, 31, 5' 8", 10 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, H1, 27, 5'9", 70 K, USA, 4 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5'11", 140K, USA, Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 29, 5' 3", 3 Crores, USA, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE,MBA, 26, 5'6", 8.5 L P/A, 2 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Guntur, BE, 25, 5'4", Software, Hyd, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MSc, 27, 5'4", Manager, Hyd, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

Bengali Boy / Age 34 / Height 6 Ft 4 Inch / Colour Medium / Private Job / Caste No Bar/ Well Settled / Hyd Only / Genuine Person. Cont: MB 8639436821 [H-704922]

వరుడు కావలెను



వడ్డెర (మంజులస్)/32y/ లేట్ మ్యారేజ్/ B.Com / ఫెయిర్ వధువుకు వరుడు & 30y / MCA/ 28Y / B.Com అబ్బాయిలకు వధువులు కావలెను. Ph: 9398473206/8297265625 [H-704645]

వెలమ / 30లక్షల ఆస్తి/ B.Tech / SWE/ /40,000/–PM / 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9908222406 [HA-16614]

ముదిరాజ్/ 20 లక్షల ఆస్తి/ B.Tech / SWE/ /50,000/–PM / 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9618008271 [HA-16614]

వాల్మీకి బోయ/B.Tech / Govt. Asst ఇంజినీర్/ ఎలక్ట్రికల్ Dept/70,000/- PM / 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9618007823 [HA-16614]

రెడ్డి/విడో/29 Yrs/B.Tech / 22 కోట్ల ప్రాపర్టీ కలిగి పిల్లలులేని అందమైన ఒంటరి వధువుకు వరుడు కావలెను. (ఆస్తి, కుల, వయస్సు ప్రసక్తి లేదు) మీ ఫోటో, Details Whatsappలో send చేయండి. 7207214624 [H-704199]

రజక/BSc/C. Govt. Sr. Asst / రైల్వేస్/ 25,000/- PM / 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9618008271 [HA-16614]

పద్మశాలి/B.Tech / C. Govt. బ్యాంక్ P.O. (SBI) /32000/- PM / 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు SWE/ Govt. /C. Govt. / బిజినెస్ / డాక్టర్ వరుడు కావలెను. 8886957298 [HA-16615]

వెలమ/B.Tech / C. Govt. క్యాషియర్ (SBI) /22000/- PM / 5'5" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9985395014 [HA-16615]

KAAKATEEYA.COM (మ్యారేజెస్)

గత 36 సంవత్సరాలుగా 5 రాష్ట్రాలలో 25 బ్రాంచీలతో అన్ని కులాల వారికి వేలాది సంబంధాలు కుదిర్చిన అగ్రగామి సంస్థ కాకతీయ.కామ్ H.O.: 101,102 విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక, అమీర్‌పేట్, హైదరాబాద్ –73. మరియు కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, విజయవాడ, ఏలూరు, విశాఖపట్నం, ఒంగోలు, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం, బెంగళూరు, చెన్నై, కోయంబత్తూరు, పాండిచ్చేరి
www.kaakateeya.com / 9390999 999

వధువు కావలెను

REDDY INDIA 27/5.8/BE/MS/ SWE/ MNC/12LAK-PA * 26/6/BE/ME/ SWE/ PWC/8 LAK-PA * 27/5.9/BE/ME/ SWE/ WIPRO/8 LAK-PA * 9848535373

REDDY USA 27/5.10/BE/MS/SWE/Blue Cross/ $120 K * 28/5.11/BE/MS/ ENGINEER/MNC/$120 K * 27/5.8/BE/MS/ SWE/ MICRO/$90 K * 99482 97222

REDDY DOCTOR 28/5.8/MBBS/MS (Opthamology) * 28/5.10/MBBS/MD (Pediatrics) * 28/5.7/MBBS/DNB (General Medicine) * 98485 66733

INTER CASTE INDIA 27/5.8/BE/MBA/ SWE/MNC/14 LAK-PA * 28/5.9/BE/ SWE/ RAMCO/12LAK-PA * 27/6/BE/ MBA/ SWE /9 LAK-PA* 77025 45670

INTER CASTE USA 29/5.7/BE/MS/ SWE/MNC/$ 90 K-PA * 28/5.10/BE/MS /SWE/MNC $75K-PA * 27/5.11/BE/MS/ SWE/MNC/ $ 75 K-PA * 73373 20044

INTER CASTE DOCTOR 26/5.10/ MBBS/ MS (Orthopedics) * 27/5.11/ MBBS/ MD (Pediatrics) * 29/5.6/MBBS /MD (GeneralSurgeon)* 76808 39333

KAPU INDIA 26/5.8/BE/MBA/ MANAGER/ Amazon/14 LAK-PA * 27/5.7/BE/SWE/Bank of America/14 LAK-PA * 27/5.9/BE/ SWE/MNC/14 LAK-PA * 9177897788

KAPU USA 27/5.8/BE (IIIT)/AMAZON/ $160 K-PA * 28/6/BE/MBA/MS/ SWE/ FACE BOOK/ $120 K-PA * 26/6.3/BE/ MS/SWE/ MNC/$110 K-PA * 98481 23222

KAPU DOCTOR 26/5.7/MBBS/MD (Radiation Oncology) * 28/5.10/MBBS/MD (General Surgeon) * 27/5.9/BDS/ MDS (Conservative Denistry & Endodontics) * 73373 20066

BALIJA 27/5.7/BE/MBA/SWE/MNC/ $ 100-PA/100 CR * 29/5.11/BE/LLB/ SWE/ MNC/ 18 LAK-PA/50 CR * 29/5.7/MBBS /MD (Radiodiagnosis) * 9848535378

వరుడు కావలెను

REDDY USA 25/5.4/BE/MS/SWE/ JP MORGAN/$96K * 25/5.5/BE/MS/ SWE/COX/&90K * 25/5.6/BE/MS/ SWE/CTS/&85K * 9848944222

REDDY INDIA 24/5.4/BE/ME/SWE/CISCO/ 12LAKHS P.A * 24/5.7/BE/SWE/ Robert Bosch/6LAKHS P.A * 25/5.3/BE/SWE/ INFOSYS/6LAKHS P.A * 9618608877

REDDY DOCTORS 26/5.5/MBBS/MD (GENERAL MEDICINE) * 26/5.4 / MBBS/ MD (PEDIATRICS) * 25/5.3/ MBBS/ MS(ENT) * 9502888000

KAPU USA 25/5.6/BE/MS/SWE /$110K * 26/5.3/BE/MS/ SWE /$99K * 25/5.7/BE/MS/SWE/$70K * 9618658877

KAPU INDIA 25/5.4/BE/ME/SWE /12LAKHS P.A * 24/5.4/BE/MS/MBA/ SWE/6LAKHS P.A * 24/5.2/BE/SWE /MNC/ 5LAKHS PA.* 9392009391

KAPU DOCTORS 26/5.4/MBBS/MS (OBSTETRICS&GYNAECOLOGY) * 26/ 5.6/MBBS/MS(GENERAL SURGEON) * 24/5.4/BDS/MDS * 9966636222

CASTE NOBAR USA 27/5.2/BE/ MS/ SWE/&150K * 25/5.4/BE/MS/ SWE/ $100K * 27/5.6/BE/MS/SWE /$100K * 7680876060

CASTE NOBAR INDIA 26/5.4/BE/ME/BUSINESS /30LAKHS P.A * 24/5.4/BE/MS/ SWE/ 12 LAKHS P.A * 24/5.4/BE/MS/SWE/DELOITTE/ 5LAKHS P.A * 9346009348-------LALITHA VA

CASTE NOBAR DOCTORS 25/5.5/MBBS/ MD (GENERAL MEDICINE) * 25/5.6/ MBBS/DNB(OPTHALMOLOGY) * 26/5.3/ MBBS/DGO (GYNAECOLOGY) * 9848133377

REDDY DIVORCE 32/5.5/BE/MS/SWE/ & 80K * 32/5.7/ MCA/ SWE/ 17 LAKHS P.A * 33/5.2/MBBS/MD (GYNECOLOGY) * 7093200777

Letter

క్రిష్టియన్ మాదిగ/B.Tech / C. Govt. Jr. ఇంజినీర్ (రైల్వే) / 35000/- PM / 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9885055185 [HA-16615]

రెడ్డి/42/ విడో / 5'4"/ Election Department Officer / 2 L PM / Own House & Lands / 20 Cr ప్రాపర్టీ గల భర్తను కోల్పోయిన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. 7674033348 [HA-16615]

రెడ్డి/విడో/42/డిగ్రీ /Own ఇండస్ట్రీ/ 2 L PM / 9 కోట్ల ఆస్తి గల వధువుకి బిజినెస్ చూసుకొనే వరుడు కావలెను. నో బ్రోకర్స్. 9985035976/8142079654 [H-675307]

కాపు/విడో/39/10th/ గ్రానైట్ బిజినెస్/ 3 L PM / 7 కోట్ల ఆస్తి గల ఏ బాదర బందీలేని వధువుకి వరుడు కావలెను/CNB/ నో బ్రోకర్స్. 9703238657/9703247793 [H-675307]

రెడ్డి/డైవర్సీ/కుల పట్టింపులేదు/30/5'2"/ B. Pharma/ మంచి ఆస్తి మరియు నెలకు మంచి సంపాదన కలిగిన అందమైన వధువుకి ఇల్లరికం వరుడు కావలెను. 9581690158 [H-675307]

నాయుడు/డైవర్సీ/29y/5'5"/ఆటో ఫైనాన్స్ బిజినెస్/ 14 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. 8106499144 [H-704199]

కమ్మ/విడో/ కుల ధన ప్రసక్తిలేదు/ 14 కోట్ల ఆస్తి/వయస్సు 33y/5'6"/Qly: PG / వెరీ ఫెయిర్ / నెలకు 7 లక్షల సంపాదన గల అందమైన వధువుకు వరుడు కావలెను. 9515528286 [H-704199]

చౌదరి/1st మ్యారేజ్ /29y/5'4"/ ఆటో ఫైనాన్స్ /10 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులు లేని వరుడు కావలెను. 9010168909 [H-704199]

కాపు/డైవర్సీ/32/5'3"/M.Tech / Job (Tech Mahindra) / 50,000/- PM /Hyd లో ఇల్లు/ ప్లాట్లు/ వెల్‌సెటిల్డ్ గల ఏకైక సాంప్రదాయ వధువుకు FC/BC వరుడు కావలెను. 9603059815 [H-704199]

కుల ప్రసక్తిలేదు/లేట్ మ్యారేజ్/ 36/5'4"/ B.Tech / SWE (IBM) / 1 L PM / H1 Vissa / Own Plots / 10 Cr ప్రాపర్టీ గల వధువుకు FC/BC వరుడు కావలెను. 8340826530 [H-704199]

కాపు/విడో/5'5"/28/MA.B.Ed/Govt.టీచర్/3 5,000/-PM/ 7Cr ప్రాపర్టీ/ఈమధ్యనే ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు కుల/ఆస్తి ప్రసక్తిలేని ఇల్లరికం వరుడు కావలెను. 8341289913. [H-704793]

క్రిష్టియన్ మాల/M.Tech/Govt.Asst. Manager (ఆంధ్రాబ్యాంక్)/45,000/-PM/5'5" ఎత్తు/26 సం॥ అందమైన అమ్మాయికి తగిన అబ్బాయి కావలెను. Ph: 9642728299 [H-704793]

రెడ్డి/28/5'4"/MBBS(MD)/Hyd. * 28/5'6"/ B.Tech/Hyd/Empl. *28/5'2"/B.Tech/ MS/ USA/h1B QA Analyse.అమ్మాయిలకు వరులు కావలెను. "శుభమస్తు" 8790690309 [H-704793]

రెడ్డి/విడో/5'4"/B.Sc-B.Ed/Govt. టీచర్/ 42Y/35,000/-PM/కుల/ఆస్తి ప్రసక్తిలేని వధువుకు సాంప్రదాయ మధ్యతరగతి వరుడు కూడా (OK) పిల్లలున్నా (OK). Ph: 7095922464. [H-704793]

★

రెడ్డి/27/5'3"/B.Tech/ MBA/ HR Manager / 70,000/- PM /8 Crores Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999 [H-704331]

రెడ్డి/ 26/5'4"/MS/USA/ 25 Crores Property గల వధువుకి US/ India వరుడు కావలెను. 9866044439 [H-704331]

Catholic Reddy/26/5'4"/3Crore Property/(MBA/CBIT) చదివి Job చేస్తున్న వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9182692214. [H-704887]

Reddy/26yrs/5'7"/Motati/10Crore Property/(US/MS) చేసిన వధువుకి Well Settled Familyకి చెందిన వరుడు కావలెను. Ph:9182692214. [H-704887]

Reddy/26yrs/5'2"/Motati/50Crore Property/(US/MS) చేసిన వధువుకి Well Settled Familyకి చెందిన వరుడు కావలెను. Ph:9182692214. [H-704887]

వేదికలు



15007॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. info@rohinimarriages.com, ✆ 9849058673, 94418 29644, 94920 33897, 94407 85888 [B-1073]

నేడే JIO వివాహ వేదిక 30 వేలు ప్రొఫైల్స్‌తో 100 మంది Assioats తో అన్ని కులాల వారికి www.jiomatrimony.in. 8885410555, 8555800692. event@jiomatrimony.in [R-857984]

ఫ్రీ రిజిస్ట్రేషన్ బ్రాహ్మణ మరియు అన్ని కులాల వధూవరులకు సువర్ణ అవకాశం. Just Call : bhavanimatrimony.com/ Ph: 9704656103, 9533608887 [HA-20093]

గంగపుత్రుల పెళ్లి సంబంధాలకై శ్రీ గంగ భావాని గంగపుత్రుల వివాహ పరిచయాలు (అగ్ని కుల, క్షత్రియ, బెస్త, గూండ్ల, జాలరి, వాడ బలిజ & ఇతరత్రా) అంబర్‌పేట్. Hyd. 9000541008 [H- 684872]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS/IPS/ MBBS/MD/MCA/Abroad & Govt Job Holders సంప్ర॥ శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సౌరాం. Ph: 8008988513, 9000919182. [H-684483]

అన్ని కుల కులాంతర దేశ, విదేశ 1వ, 2వ, లేట్ ఉన్నత మధ్య తరగతి కుటుంబ సంబంధాలకై సంప్రదించండి. హేమ 7032252439 [HA-704707]

కావ్యశ్రీ మ్యారేజ్ బ్యూరో: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్/ అన్ని కులముల వారికి డైవర్సీస్/ విడోస్/ విడోవర్స్, పెన్షనర్స్‌కు సంబంధములు త్వరగా కుదర్చబడును. స్త్రీలకు ఫ్రీ రిజి॥ 7286931144 [H-704201]

సూజిత్ మ్యారేజ్ బ్యూరో అన్ని కులాలవారికి వయస్సుతో నిమిత్తం లేకుండా వ్యక్తిగత శ్రద్ధతో సర్వీస్ చేస్తూ 1 నెలలో సంబంధం కుదర్చబడును. స్త్రీలకు ఫ్రీ. పు॥ సర్వీస్ చార్జ్ ఓన్లీ. 7893688483 [H-684995]

★

ఫ్రీ రిజిస్ట్రేషన్. 2 రోజులు మాత్రమే. శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో. బ్రాంచ్ నూతనంగా దిల్‌సుఖ్‌నగర్, శిల్పి బావార్చి రెస్టారెంట్ Sh No. 3, దగ్గర, ప్రారంభించబడినది. 9701960229 [H-704331]

విశ్వబ్రాహ్మణ సంబంధాలకు తిరుగులేని సంస్థ. దేశ/విదేశ ఇంజినీర్స్/ డాక్టర్స్/ Govt/ Pvt జాబ్స్/బిజినెస్ 1వ/2వ/లేటు సంప్ర॥ చారి. 9885019024/www.vishwakarmafamily.com [HA-675161]

శుభం గౌడ్స్ మ్యాట్రిమోని గౌడ్స్ వధూవరులకై దేశ, విదేశ 1వ, 2వ, డాక్టర్స్, ఇంజినీర్, PG డిగ్రీ సంబంధాలకై సంప్ర॥ B.S. గౌడ్, హైదరాబాద్. 9246214511 [H-684539]

రాష్ట్రంలో వడగాడ్పులపై ప్రత్యేక ప్రణాళిక

ఉన్నతాధికారులతో సమావేశంలో సీఎస్ ఎస్‌కే జోషి



సాక్షి, హైదరాబాద్: ఈ వేసవిలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు వడగాడ్పుల తీవ్రత అధికంగా ఉంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి అన్నారు. ఈ మేరకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని అమలు చేయాలని ఆదేశించారు. శనివారం సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎస్ సమావేశం నిర్వహించారు. గత వేసవిలో 23 రోజులపాటు వడగాడ్పులు వీచాయని ఈసారి అంతకంటే ఎక్కువ రోజుల పాటు గాలులు వీచే అవకాశముందన్నారు. ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. వడగాడ్పుల తీవ్రతపై అధికార యంత్రాంగానికి, ప్రజలకు ఎప్పటికప్పుడు సూచనలను చేరవేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో తగినన్ని ఓఆర్ఎస్, ఐడీ ఫ్లూయిడ్స్ తదితరాలను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఎప్పటికప్పుడు హెల్త్ అడ్వైజరీస్ విడుదల చేయాలన్నారు.

వడగాడ్పుల తీవ్రతపై ప్రచారం..

సమాచార శాఖ ద్వారా వడగాడ్పుల తీవ్రతపై పోస్టర్లు, కరపత్రాలు, హోర్డింగ్స్, సోషల్ మీడియా, టీవీ, రేడియోల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు. అలాగే ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బందికి వేసవి ప్రణాళికపై శిక్షణనివ్వాలని సూచించారు. రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, మెట్రోస్టేషన్లు, బస్‌స్టాప్‌లలో మంచినీటిని ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలన్నారు. కార్మికులు పనిచేసే ప్రదేశాల్లో మంచి నీరు, ఐస్ ప్యాక్‌లను యాజమాన్యాలు అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ, అర్బన్ లోకల్ బాడీలకు సంబంధించి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని సీఎస్ చెప్పారు.

నేడో రేపో ఐపీఎస్‌ల బదిలీలు!

- హైదరాబాద్ కమిషనర్‌గా జితేందర్‌కు చాన్స్
- సీఐడీ అదనపు డీజీపీగా అంజనీకుమార్
- సైబరాబాద్ కమిషనర్‌గా స్వాతి లక్రా
- 49 మంది ఐపీఎస్‌ల బదిలీకి అవకాశం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో భారీ స్థాయిలో ఐపీఎస్ అధికారుల బదిలీలకు రంగం సిద్ధమైనట్లు పోలీసు వర్గాలు స్పష్టం చేశాయి. హైదరాబాద్ నగర కమిషనర్ సహా ఇతర కీలక స్థానాల్లో బదిలీలుంటాయని వెల్లడించాయి. మహేందర్‌రెడ్డి డీజీపీగా నియమితులవడంతో గతేడాది నవంబర్ నుంచి హైదరాబాద్ కమిషనర్ బాధ్యతలను అదనపు కమిషనర్ శ్రీనివాస్ రావు పర్యవేక్షిస్తున్నారు. ఈ స్థానంలో పోలీసు అకాడమీ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జితేందర్‌ను నియమించే అవకాశం ఉందని పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది. అదే పోస్టుకు అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న అంజనీకుమార్‌ను సీఐడీ అదనపు డీజీపీగా, అదనపు కమిషనర్ స్వాతి లక్రాను సైబరాబాద్ కమిషనర్‌గా నియమించనున్నారని సమాచారం. హోంశాఖ కార్యదర్శిగా గోపికృష్ణ లేదా గోవింద్ సింగ్‌ను, పోలీసు అకాడమీ డైరెక్టర్‌గా సందీప్ శాండిల్యాను నియమించే అవకాశం ఉందని తెలిసింది.

ఎన్నికలు సమీపిస్తుండటంతో..

జిల్లాల ఎస్పీలనూ పూర్తిస్థాయిలో మార్చనున్నట్లు తెలిసింది. ఎన్నికలు సమీపిస్తుండటంతో ముఖ్యమంత్రిపై మంత్రుల ఒత్తిడి పెరుగుతోందని, తమకు కావాల్సిన అధికారుల కోసం పట్టుబడుతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. వరంగల్ కమిషనర్ సుధీర్‌బాబును హైదరాబాద్ రేంజ్ డీఐజీగా బదిలీ చేస్తారని, ఆ స్థానంలో రవివర్మ లేదా ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ రవీందర్‌ను నియమిస్తారని సమాచారం. రీజియన్ ఐజీలు నాగిరెడ్డి, స్టీఫెన్ రవీంద్రలనూ కీలక విభాగాలకు బదిలీ చేయనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ శాంతిభద్రతల అదనపు సీపీగా పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ ఎండీ మల్లారెడ్డిని, హౌజింగ్ ఎండీగా అదనపు డీజీపీ సంతోష్‌మెహ్రాను నియమించనున్నట్లు సమాచారం. ఇక డీఎస్ చౌహాన్‌ను వరంగల్ కమిషనర్‌గా, అనిల్‌ను నార్త్‌జోన్ ఐజీగా నియమించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. శాంతిభద్రతల అదనపు డీజీపీ పోస్టులో ఐజీ ర్యాంకు అధికారిని నియమించనున్నారు. ఫైర్, జైళ్లశాఖ తదితర విభాగాల్లోనూ మార్పులుంటాయని తెలుస్తోంది. జాబితా కొలిక్కి వచ్చిందని, 49 మంది అధికారులతో కూడిన బదిలీ జాబితా 2 రోజుల్లో వెలువడే అవకాశం ఉందని సమాచారం.

అపెరల్ పార్కులో ఇతర యూనిట్ల లీజులు రద్దు: కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: గుండ్లపోచంపల్లిలోని అపెరల్ పార్కులో ఈ రంగానికి సంబంధం లేని యూనిట్లు ఉంటే వాటి లీజులను వెంటనే రద్దు చేయాలని పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అధికారులను ఆదేశించారు. అపెరల్ పార్కులో ఇతర యూనిట్లు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, పార్కులోని అన్ని యూనిట్లను తనిఖీ చేసి వివరాలను సేకరించాలని తెలిపారు. శనివారం అపెరల్ పార్కులో జరిగిన సమీక్షా సమావేశంలో యూనిట్ల పనితీరు, ఉపాధి కల్పన, విస్తరణ అవకాశాలపై జౌళిశాఖ, టీఎస్ఐఐసీ అధికారులతో మంత్రి చర్చించారు. మౌలిక వసతుల కల్పనకు మాత్రమే టీఎస్ఐఐసీ పరిమితం అవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. పార్కు నిర్వహణ, నూతన యూనిట్ల మంజూరు లాంటి కార్యక్రమాలను జౌళిశాఖ తీసుకుంటుందని తెలిపారు. అపెరల్ పార్కులో కనీసం 20 వేల మందికి నేరుగా, అంతకన్నా రెండు రెట్ల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే అవకాశం ఉందని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సాక్ష్యం చెబుతున్న భావన రాకూడదు

స్నేహపూర్వక వాతావరణంలో బాలల సాక్ష్యాలు నమోదు కావాలి

తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు నోటీసులు



సాక్షి, హైదరాబాద్: కోర్టుల్లో బాలల సాక్ష్యాలు నమోదు చేసేప్పుడు స్నేహపూర్వక వాతావరణం ఉండాలని, కోర్టుల్లో సాక్ష్యం చెబుతున్నారనే భావన బాలల్లో లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. బాలల న్యాయ చట్టం (జువెనైల్ జస్టిస్ యాక్ట్) నిబంధనల మేరకు జిల్లాల్లో బాలల స్నేహపూర్వక కోర్టులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ కొంగర విజయలక్ష్మిలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. బాల్య వివాహాలు, లైంగిక వేధింపు నేరాల నుంచి బాలల్ని రక్షించేందుకు ఈ చర్యలు అవసరమని కోర్టు పేర్కొంది. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లోని బాలల హక్కుల కమిషన్‌ల్లో ఖాళీల భర్తీకి కేంద్ర, రాష్ట్రాలన్నీ ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో దాఖలైన వ్యాజ్యాన్ని విచారణ జరిపింది. కోర్టు రాష్ట్రాలు బాలల హక్కుల పరిరక్షణకు వివిధ చర్యలు తీసుకోవాలని గత నెల 9న ఆదేశించింది. దీనికి అనుగుణంగా సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ రాసిన లేఖను విచారించిన ఉమ్మడి హైకోర్టు ఈ ఆదేశాలిచ్చింది. బాలబాలికలతో స్నేహపూర్వక విచారణలు జరిపేందుకు తీసుకునే చర్యల గురించి తెలియజేయాలని ధర్మాసనం ఆదేశిస్తూ.. ప్రతివాదులైన రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, హోం/శిశు సంక్షేమ శాఖల ముఖ్యకార్యదర్శులు, జైళ్ల శాఖల డైరెక్టర్ జనరళ్లు, న్యాయ సేవాధికార సంస్థల రాష్ట్ర సభ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది.

జన్మించినప్పుడు 2.5 కిలోల కన్నా తక్కువ బరువుండే పిల్లలకు పెరిగి పెద్దయిన తరువాత మధుమేహం, హృద్రోగ సమస్యలు తలెత్తుతాయని స్వీడన్ పరిశోధకులు ఒక అధ్యయనంలో తేల్చారు.



ఆ రోజు ఏం జరిగిందంటే..

శ్రీదేవి మరణంపై బోనీ కపూర్ స్పందన

- తొలిసారి ఓ స్నేహితుని వద్ద మనసు విప్పిన శ్రీదేవి భర్త
- దీనిని ట్వీటర్‌లో పోస్ట్ చేసిన బోనీ స్నేహితుడు కోమల్ నాహ్తా

ముంబై: ప్రముఖ సినీ నటి శ్రీదేవి హఠాన్మరణంపై వారం రోజులుగా అనేక కథనాలు ప్రచారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆమె భర్త, ప్రముఖ సినీ నిర్మాత బోనీ కపూర్ తొలిసారి స్పందించారు. తన స్నేహితుని వద్ద శ్రీదేవి మరణించిన రోజు ఏం జరిగిందనే విషయంపై పెదవి విప్పారు. తాను సడెన్‌గా దుబాయ్ వెళ్లడం.. అక్కడ శ్రీదేవిని సర్‌ప్రైజ్ చేయడం.. ఇద్దరం కలసి గడపడం.. చివరిగా బాత్‌రూమ్‌లో శ్రీదేవిని విగతజీవిగా చూడటం.. ఇలా ఫిబ్రవరి 24న సాయంత్రం జరిగిన ప్రతి విషయాన్ని బోనీ తన స్నేహితుడు, ట్రేడ్ ఎనలిస్ట్ కోమల్ నాహ్తాకు పూసగుచ్చినట్టు వివరించారు. బుధవారం శ్రీదేవి అంత్యక్రియలకు కొద్దిసేపటి ముందు వారిద్దరి మధ్యా జరిగిన ఈ సంభాషణలను యథాతథంగా కోమల్ తన బ్లాగ్‌లో రాసి ఆ తర్వాత దానిని అధికారిక ట్వీటర్ పేజీలో షేర్ చేశారు.

ఒంటరితనమంటే ఆమెకు భయం..

కోమల్ బ్లాగ్‌లో షేర్ చేసిన ప్రకారం(బోనీ కోణం నుంచి).. ఫిబ్రవరి 24 ఉదయం నేను శ్రీదేవితో మాట్లాడాను. ఆ రోజు సాయంత్రం నేను దుబాయ్ వస్తున్నట్టు ఆమెకు చెప్పలేదు. దుబాయ్ వెళ్లాలనే ఆలోచనకు జాన్వీ కూడా ఓకే చెప్పింది. ఎందుకంటే.. శ్రీదేవి ఒంటరిగా ఉంటే భయపడుతుందని, పాస్‌పోర్ట్, ఇతర కీలకమైన పత్రాలను ఎక్కడో పెట్టి మరిచిపోతుందనేది ఆమె భయం. గత 24 ఏళ్లలో నేను, శ్రీదేవి కలసి విదేశాలకు వెళ్లకపోవడం రెండుసార్లే జరిగింది. సినిమా ప్రదర్శనల కోసం న్యూజెర్సీ, వాంకోవర్‌లకు శ్రీదేవి వెళ్లింది. అప్పుడు నేను ఆమెతో లేను. అయితే నా స్నేహితుని భార్యను శ్రీదేవికి తోడుగా పంపాను. రెండు రోజులు శ్రీదేవి ఒంటరిగా ఓ విదేశీ గడ్డపై ఉండటం మాత్రం దుబాయ్‌లోనే జరిగింది. ఫిబ్రవరి 20న నేను, శ్రీదేవి, ఖుషీ ఓ వివాహం నిమిత్తం దుబాయ్ వెళ్లాం. ఫిబ్రవరి 22న లక్నోలో ఓ కీలకమైన సమావేశం ఉండటంతో దానికి హాజరయ్యేందుకు నేను ఇండియా వచ్చాను. ఫిబ్రవరి 22, 23వ తేదీల్లో జుమేరా ఎమిరేట్స్ టవర్ హోటల్‌లోని రూమ్ నంబర్ 2201లో శ్రీదేవి రిలాక్స్ అవుతూ.. జాన్వీ కోసం షాపింగ్ చేసింది. ఫిబ్రవరి 24న మధ్యాహ్నం 3.30 గంటలకు నేను విమాన టికెట్ బుక్ చేసుకున్నాను. దుబాయ్ కాలమానం ప్రకారం సాయంత్రం 6.20 గంటలకు శ్రీదేవి ఉంటున్న హోటల్‌కు చేరుకున్నాను. హోటల్ వద్ద శ్రీదేవిని సర్‌ప్రైజ్ చేశాను. ఇద్దరం 15 నిమిషాలు గడిపాం. అనంతరం నేను ఫ్రెషప్ అయి.. రొమాంటిక్ డిన్నర్‌కు వెళదామని ప్రతిపాదించాను. దీనికి ఓకే అన్న శ్రీదేవి.. స్నానానికి వెళ్లింది. శ్రీదేవి మాస్టర్ బాత్‌రూమ్‌కు వెళ్లింది. లివింగ్ రూమ్‌కు వచ్చిన నేను టీవీ చూస్తూ కొద్దిసేపు గడిపాను. 15–20 నిమిషాల తర్వాత సమయం 8 గంటలకు సమీపిస్తుండటం.. శనివారం కావడంతో హోటల్‌లో రష్ పెరిగిపోతుందనే ఉద్దేశంతో లివింగ్ రూమ్ నుంచే రెండుసార్లు బిగ్గరగా శ్రీదేవిని పిలిచినా పలక లేదు. టీవీ వాల్యూమ్ తగ్గించి మళ్లీ పిలిచినా స్పందన లేదు. దీంతో బెడ్‌రూమ్‌లోకి వెళ్లి డోర్ కొట్టి.. మళ్లీ శ్రీదేవిని పిలిచాను. ఎంతసేపటికీ డోర్ తీయకపోవడం.. లోపలి నుంచి ట్యాప్ అన్ చేసి ఉన్న శబ్దం రావడంతో ఆందోళన చెంది డోర్ తెరిచే ప్రయత్నం చేశాను. లోపల బోల్ట్ పెట్టకపోవడంతో డోర్ వెంటనే తెరుచుకుంది. లోపలికి వెళ్లి చూస్తే బాత్‌టబ్‌లోని నీటిలో పూర్తిగా మునిగిన శ్రీదేవి కనిపించింది. షాక్‌కు గురై ఎటువంటి చలనం లేకుండా శ్రీదేవిని చూస్తూ ఉండిపోయాను. శ్రీదేవి మునిగిపోయింది.. బోనీ ప్రపంచం బద్దలైపోయింది. శ్రీదేవిని బోనీ సర్‌ప్రైజ్ చేసిన రెండు గంటల్లోనే అంతా జరిగిపోయిందని కోమల్ తన బ్లాగ్‌లో పేర్కొన్నారు. తొలుత నీట మునిగి ఆ తర్వాత అపస్మారక స్థితిలోకి వెళ్లి ఉండొచ్చని లేదా మొదట నిద్రలోకి జారుకుని లేదా అపస్మారక స్థితిలోకి వెళ్లి నీట మునిగిపోయి ఉండొచ్చని కోమల్ అంచనా వేశారు. ఆమె ఒక్క నిమిషం కూడా వేదన అనుభవించిన దాఖలాలు లేవని, ఎందుకంటే బాత్‌టబ్ పూర్తిగా నిండినా చుక్క నీరు కింద పడకపోవడం దీనికి నిదర్శనమని స్పష్టం చేశారు.



రామేశ్వరంలో శ్రీదేవి అస్థికలు నిమజ్జనం

సాక్షి, చెన్నై: ప్రముఖ నటి శ్రీదేవి అస్థికలను ఆమె కుటుంబ సభ్యులు శనివారం సాయంత్రం రామేశ్వరం వద్ద సముద్రంలో కలిపారు. దుబాయ్‌లోని ఓ హోటల్‌లో ఫిబ్రవరి 24న ప్రమాదవశాత్తూ బాత్‌టబ్‌లో పడిపోయి శ్రీదేవి చనిపోయిన సంగతి తెలిసిందే. ఆమె భౌతికకాయానికి ముంబైలో ఫిబ్రవరి 28న అంత్యక్రియలు జరిగాయి. సంప్రదాయం ప్రకారం శ్రీదేవి మృతదేహాన్ని దహనం చేశారు. ప్రత్యేక విమానంలో శ్రీదేవి భర్త బోనీకపూర్, కుమార్తెలు జాన్వీ, ఖుషి, ఇతర కుటుంబ సభ్యులు శుక్రవారం చెన్నై చేరుకున్నారు. అనంతరం ఈసీఆర్‌లోని శ్రీదేవి ఫామ్ హౌస్‌లో బసచేశారు. శనివారం ఉదయాన్నే పూజలు నిర్వహించిన తర్వాత రామేశ్వరానికి వెళ్లి అక్కడి సముద్రతీరంలోని అగ్నితీర్థంలో శ్రీదేవి అస్థికలను బోనీకపూర్ కలిపారు.

నీరవ్, చోక్సీలపై వారెంట్లు

ముంబై: ప్రభుత్వరంగ పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.12,700 కోట్ల మేర మోసం చేసిన కేసులో వజ్రాల వ్యాపారులు నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలపై ఇక్కడి ప్రత్యేక కోర్టు శనివారం నాన్‌బెయిలబుల్ వారెంట్లు(ఎన్‌బీడబ్ల్యూ) జారీచేసింది. తమ ముందు విచారణకు హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మూడు సార్లు సమన్లు జారీచేసినప్పటికీ వీరిద్దరూ స్పందించకపోవడంతో ఆ సంస్థ ఫిబ్రవరి 27న కోర్టును ఆశ్రయించింది. దీంతో ఈడీ విజ్ఞప్తి మేరకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద న్యాయస్థానం నిందితులపై ఎన్‌బీడబ్ల్యూను జారీచేసింది.



చిత్రంలో కనిపిస్తున్న మొసలి పొడవు సుమారు 6 మీటర్లు. ఇండోనేసియాలోని మారుకంగాన్ నదీతీరంలో కాల్చి చంపిన ఈ మొసలి పొట్టలో ఓ వ్యక్తి కాలు, చేయి ఉన్నట్లు గుర్తించారు. మూడు రోజుల నుంచి కనిపించకుండా పోయిన తోట కార్మికుడిని అది చంపి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.

అభివృద్ధి కోసం ఉమ్మడి కృషి

- వియత్నాం అధ్యక్షుడితో ప్రధాని మోదీ చర్చలు
- మూడు ఒప్పందాలపై నేతల సంతకాలు



త్రాన్ దాయి క్వాంగ్‌తో మోదీ కరచాలనం

న్యూఢిల్లీ: స్వేచ్ఛ, అభివృద్ధితో కూడిన ప్రాంతీయ భద్రత కోసం కలిసికట్టుగా కృషి చేయాలని భారత్, వియత్నాం అంగీకరించాయి. భారత్‌లో ఉన్న వియత్నాం అధ్యక్షుడు త్రాన్ దాయి క్వాంగ్‌తో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ శనివారం విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మూడు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశారు. అణు ఇంధనం, వాణిజ్యం, వ్యవసాయం రంగాలతోపాటు ఆయిల్, గ్యాస్ నిక్షేపాల అన్వేషణలో సహకారం పెంచుకునేందుకు అంగీకరించారు. అనంతరం ఇరువురు నేతలు కలిసి విలేకరులతో మాట్లాడారు. సముద్ర సంబంధ అంశాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తృతం చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇండో– పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛ, స్వతంత్రం, అభివృద్ధి కోసం ఐక్యంగా పని చేయనున్నామన్నారు. సార్వభౌమత్వం, అంతర్జాతీయ చట్టాలకు లోబడి వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని మోదీ చెప్పారు. రక్షణ రంగంలో సహకారం, రక్షణ ఉత్పత్తులు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి సంబంధించి కొత్త అవకాశాలను అన్వేషిస్తున్నామన్నారు. ఆసియాన్ దేశాలతో అన్ని రంగాల్లోనూ అనుసంధానత కలిగి ఉండాలన్న భారత్‌ను వియత్నాం అధ్యక్షుడు బలపరిచారు. ఆసియాన్ ప్రాంతంలో స్వేచ్ఛా నౌకాయానం, విమాన యానం ఉండాలని అన్నారు. ఈ ప్రాంతంలో సైనికపరంగా విస్తరిస్తున్న చైనాకు ఈ ప్రకటన ఒక సందేశంగా పనిచేస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు.

హెచ్-1బీ భాగస్వాములకు ఊరట

- ఉద్యోగాల నుంచి తొలగించే అంశంపై నిర్ణయం వాయిదా
- జూన్ వరకు ఏ నిర్ణయమూ తీసుకోబోమన్న డీహెచ్‌ఎస్



వాషింగ్టన్: హెచ్–1బీ వీసాదారుల భాగస్వాములను ఉద్యోగాల నుంచి తొలగించే విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ట్రంప్ యంత్రాగం వెల్లడించింది. దీంతో పెద్ద సంఖ్యలో అక్కడ పనిచేస్తున్న భారతీయ ఉద్యోగులు, వారి కుటుంబాలకు తాత్కాలికంగా ఊరట లభించినట్లయ్యింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ(డీహెచ్‌ఎస్) ప్రకటించింది. ‘హెచ్–4 వీసాల మీద వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్–1బీ వీసాదారుల భాగస్వాములను ఉద్యోగాల నుంచి తొలగించే అంశంపై జూన్ వరకు ఏ నిర్ణయం తీసుకోం. ఈ నిర్ణయం దేశంపై ఆర్థికంగా ఎటువంటి ప్రభావం చూపుతుందనే దాన్ని పరిశీలించాల్సి ఉంది. అప్పటి వరకు హెచ్–1బీ భాగస్వాముల ఉద్యోగాలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు’ అని డీహెచ్‌ఎస్ వెల్లడించింది. 2015లో అప్పటి ఒబామా ప్రభుత్వం హెచ్–1బీ వీసాదారుల భాగస్వాములు, గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూసే వారి భార్యలు/భర్తలు అమెరికాలోని వివిధ కంపెనీల్లో హెచ్–4 డిపెండెంట్ వీసాల కింద పనిచేసేందుకు అవకాశం కల్పించింది. దాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి తొలగిస్తామని ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. కానీ, ఇప్పుడు హెచ్–4 వీసాదారుల తొలగింపుపై నిర్ణయం తీసుకోలేదని అందుకు కొద్దిగా సమయం పడుతుందని తాజాగా ట్రంప్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ విధానంలో గణనీయమైన మార్పులు చేయాలని.. వాటిని ఆర్థికపరంగా కూడా విశ్లేషించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని డీహెచ్‌ఎస్ పేర్కొంది. ఇందుకు మరికొన్ని వారాలు పడుతుందని తెలిపింది.

చిదంబరంను ప్రశ్నించనున్న సీబీఐ?



సాక్షి ప్రతినిధి, న్యూఢిల్లీ: బడ్జెట్ రెండో దశ సమావేశాలు, కాంగ్రెస్ ప్లీనరీ నేపథ్యంలో ఐఎన్‌ఎక్స్ మీడియా అవినీతి కేసులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి.చిదంబరంను సీబీఐ ప్రశ్నించే అవకాశాలున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇదే కేసులో ఆయన కొడుకు కార్తీ అరెస్టయిన సంగతి తెలిసిందే. పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ నాయకులు ‘నీరవ్ మోదీ..’ అని నినాదాలు చేస్తే తాము ‘చిదంబరం..’ అని నినదిస్తామని కొందరు బీజేపీ ఎంపీలు బహిరంగంగానే ప్రకటించారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణం ద్వారా తమ ప్రతిష్టకు జరిగిన నష్టాన్ని కొంతవరకైనా భర్తీ చేసుకోవాలని బీజేపీ యోచిస్తున్నట్లు సమాచారం.

సీషెల్స్‌లో ఆర్మీ కేంద్రం ఏర్పాటుపై కదలిక

విక్టోరియా: పసిఫిక్ మహాసముద్రంలోని సీషెల్స్ దీవిలో మిలటరీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న భారత్ ప్రతిపాదన పట్ల అక్కడి రాజకీయ నాయకులు సానుకూలంగా స్పందించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ 2015లో సీషెల్స్‌లో పర్యటించిన సమయంలో ఈ ప్రతిపాదన చేశారు. కేంద్రానికి నిధులు భారత ప్రభుత్వమే సమకూరుస్తుందని.. రెండు దేశాలు వినియోగించుకోవచ్చని ప్రతిపాదించారు. తీరప్రాంత రక్షణ, అక్రమంగా చేపలు పట్టడం, మత్తుపదార్థాల రవాణా, పైరసీ వంటి వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవటంలో ఈ కేంద్రం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

అమెరికాను వణికిస్తున్న ‘రైలీ’ తుపాను

న్యూయార్క్: అమెరికాను రైలీ మంచుతుపాను వణికిస్తోంది. తీవ్ర గాలులకు తోడు భారీ వర్షాలు, దట్టంగా మంచు కురుస్తుండటంతో ఆరుగురు పౌరులు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గాయపడ్డారు. దీని ప్రభావంతో తూర్పుతీరంలో ఉండే ప్రభుత్వ కార్యాలయాలు మూతపడగా.. న్యూజెర్సీ నుంచి మసాచుసెట్స్ వరకూ ఉండే నగరాలను వరద పోటెత్తే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. దాదాపు 3,000 జాతీయ, అంతర్జాతీయ విమానాలు రద్దయ్యాయి.

‘గౌరీ’ హత్య కేసులో మరో అరెస్ట్

సాక్షి, బెంగళూరు: గత ఏడాది సెప్టెంబర్‌లో హత్యకు గురైన సాహితీవేత్త, పాత్రికేయురాలు గౌరీలంకేశ్ హత్య కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం పురోగతి సాధించింది. ఈ హత్య కేసులో గోవాకు చెందిన వ్యక్తిని ప్రధాన సూత్రధారిగా గుర్తించింది. ఇతడే మహారాష్ట్రకు చెందిన ఇద్దరు షార్ప్ షూటర్లతో లంకేశ్‌ను హత్య చేయించినట్లు విచారణలో వెల్లడైంది. లంకేశ్ హంతకులే బెంగళూర్‌కు చెందిన సాహితీవేత్త భగవాన్‌ను గతనెల హత్య చేయడానికి పథకం రచించినట్లు సమాచారం.

జిన్‌పింగ్ కోసం రాజ్యాంగ సవరణకు సిద్ధం



బీజింగ్: కమ్యూనిస్ట్ చైనాలో వార్షిక పార్లమెంటు సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాల్లో ప్రస్తుత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ను నిరవధికంగా అదే పదవిలో కొనసాగేలా రాజ్యాంగంలో మార్పులు చేసే అవకాశముంది. చైనా పార్లమెంటు అయిన జాతీయ ప్రజా కాంగ్రెస్‌తో పాటు చైనీస్ పీపుల్స్ పొలిటికల్ కన్సల్టేటివ్ కాన్ఫరెన్స్‌సభ్యులైన దాదాపు 5,000 మంది ఈ సమావేశాలకు హాజరుకానున్నారు. ఎన్‌పీసీలో 269 మిలటరి ప్రతినిధులు సహా 2,980 మంది సభ్యులున్నారు. చైనాలో అన్ని రంగాల ప్రముఖులతో ఏర్పాటుచేసిన సీపీపీసీసీలో యాక్షన్ నటుడు జాకీచాన్ కూడా సభ్యుడిగా ఉండటం విశేషం.

గడ్చిరోలీ జిల్లా గిన్నిస్ రికార్డు

దాదాపు 7,000 మందితో పుస్తక పఠనం

గడ్చిరోలీ: పోలీసులు, మావోల మధ్య ఎదురుకాల్పులతో వార్తల్లో నిలిచే మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లా అరుదైన ఘనత సాధించింది. గడ్చిరోలీలో శనివారం నిర్వహించిన పుస్తక పఠన కార్యక్రమంలో దాదాపు 7,000 మంది ప్రజలు పాల్గొనడంతో, అత్యధికులు పాల్గొన్న కార్యక్రమంగా గిన్నిస్ రికార్డు సృష్టించింది. గతేడాది టర్కీలోని అంకారాలో 5,754 మందితో జరిగిన పుస్తక పఠన కార్యక్రమమే ఇప్పటివరకూ తొలిస్థానంలో ఉండేది. మావోల హింసకు పేరుగాంచిన గడ్చిరోలీకి ప్రపంచవ్యాప్తంగా సానుకూల గుర్తింపును తీసుకురావడానికే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ‘గాంధీ విచార్ ఆనీ అహింసా’(గాంధీ ఆలోచనలు–అహింస) అనే మరాఠీ పుస్తకంలోని ఓ భాగాన్ని ప్రజలు చదివినట్లు వెల్లడించారు. జిల్లాలోని విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి హన్స్‌రాజ్ అహిర్‌తో పాటు ప్రత్యేక అతిథులుగా గిరిజన నేత బిర్సాముండా కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

గద్దె దిగిన పేద సీఎం!

- 20 ఏళ్లుగా అప్రతిహతంగా కొనసాగిన మాణిక్ సర్కార్
- నిరుద్యోగం, అభివృద్ధి లేమితో పరాజయం



అగర్తలా: త్రిపుర ముఖ్యమంత్రిగా అప్రతిహతంగా 20 ఏళ్లు కొనసాగి పదవి నుంచి వైదొలుగుతున్న మార్క్సిస్ట్ నేత మాణిక్ సర్కార్ రెండు విషయాల్లో చరిత్రకెక్కారు. దేశంలో ‘అతి పేద’ సీఎం మాణిక్ అని ఆయన ఎన్నికల అఫిడవిట్ వెల్లడించింది. పశ్చిమ బెంగాల్ సీఎంగా 23 ఏళ్లకు పైగా పనిచేసిన జ్యోతి బసు తర్వాత అత్యధిక కాలం ముఖ్యమంత్రి పదవిని నిర్వహించిన సీపీఎం నేత మాణిక్ సర్కారే. అలాగే 1998లో సీఎం పదవిని ఆయన 49 ఏళ్ల వయసులోనే చేపట్టడం మరో రికార్డు. 60వ దశకం చివర్లో విద్యార్థిగా ఉండగానే త్రిపురలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చురుగ్గా ఉద్యమించిన మాణిక్ సర్కార్.. ఆ తర్వాత కమ్యూనిస్ట్ పార్టీలో చేరారు. సీపీఎం విస్తరణకు చేసిన కృషికి గుర్తింపుగా మాణిక్ 23 ఏళ్లకే ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అనంతరం 49 ఏళ్లకు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికైన కొద్దికాలానికే ఆయన్ను ముఖ్యమంత్రి పదవి వరించింది. అత్యంత నిరాడంబర, పేద సీఎంగా గుర్తింపుపొందిన సర్కార్‌కు సొంత ఇల్లు, కారు కూడా లేవు. ప్రస్తుతం తన ముత్తాతకు చెందిన చిన్న ఇంట్లో నివసిస్తున్నారు. సీఎంగా అందుకునే వేతనం మొత్తాన్ని పార్టీకి విరాళంగా ఇచ్చే సర్కార్.. పార్టీ ప్రతినెలా అందించే రూ.10 వేలు, భార్య పాంచాలీ భట్టాచార్యకు వచ్చే పింఛను మొత్తంతో సరిపెట్టుకుంటున్నారు. ‘నా కళ్లజోడు ఖరీదు రూ.1800. చెప్పులు చాలా చౌక. అయినా నీటుగా కనిపిస్తానంటే విలాసవంతమైన వస్తువులు వాడతానని అనుకోవద్దు’ అని మాణిక్ గతంలో చెప్పిన మాటలు అక్షరసత్యం. తనకు రోజూ ఓ చార్మినార్ సిగరెట్ ప్యాకెట్, చిన్న నస్యం పొడి ప్యాకెట్ ఉంటే చాలని ఇంతకుముందు ఓ ఇంటర్వ్యూలో సర్కార్ వెల్లడించారు. వరుసగా నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎంను విజయతీరాలకు చేర్చిన సర్కార్.. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడటం, నిరుద్యోగ సమస్యతో ఓటమి చవిచూశారు.

శూన్యం నుంచి శిఖరానికి..

త్రిపుర విజయంపై ప్రధాని మోదీ



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న మోదీ, అమిత్‌షా

న్యూఢిల్లీ: సున్నా నుంచి శిఖరానికి(శూన్య టు శిఖర్) బీజేపీ చేరుకుందంటూ త్రిపుర గెలుపును ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. కేంద్రానికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారానికి త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అద్భుత ప్రదర్శనే సమాధానమని ఆయన పేర్కొన్నారు. మూడు ఈశాన్య రాష్ట్రాల ఫలితాల అనంతరం బీజేపీ నూతన ప్రధాన కార్యాలయంలో పార్టీ కార్యకర్తల్ని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నడూ లేని స్థాయికి క్షీణించిందని ఆయన ఎద్దేవాచేశారు. పలు రాష్ట్రాల్లో విజయాల దిశగా పార్టీని నడిపిస్తూ బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా ముందుకెళ్తున్నారని, బీజేపీ విజయాలకు ఆయనే సూత్రధారని ప్రధాని పేర్కొన్నారు. త్రిపురలోని 25 ఏళ్ల లెఫ్ట్ ప్రభుత్వాన్ని బీజేపీ కూలదోసిందని, పార్టీ కార్యకర్తల శ్రమ వల్లే దేశ వ్యాప్తంగా బీజేపీ మర్రిచెట్టులా విస్తరించిందని, వారికే ఈ విజయం అంకితమని మోదీ అన్నారు. ఈశాన్య రాష్ట్రాల సమస్యల్ని పరిష్కరించేందుకు గత నాలుగేళ్లుగా కేంద్ర మంత్రులు ఎన్నో రాత్రులు అక్కడ గడిపారని గుర్తుచేవారు. వాస్తు శాస్త్రంలో ఈశాన్యం ఎంతో ముఖ్యమైన స్థలమని,.. ప్రస్తుతం అక్కడ ఎక్కువ రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని.. ఆ రాష్ట్రాలు దేశాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్నాయని చెప్పారు. త్రిపురలో ధనబలంతో గెలిచారన్న లెఫ్ట్ విమర్శలపై స్పందిస్తూ.. ఓటమిని ప్రతిపక్షాలు క్రీడాస్ఫూర్తితో తీసుకోవడం లేదని విమర్శించారు. పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్(కాంగ్రెస్) గురించి మాట్లాడుతూ ఆయన స్వతంత్ర సైనికుడని పేర్కొన్నారు. ప్రసంగం ప్రారంభానికి ముందు వివిధ రాష్ట్రాల్లోని రాజకీయ హింసలో ప్రాణాలు కోల్పోయిన బీజేపీ కార్యకర్తల మృతికి ప్రధాని మౌనం పాటించారు. పశ్చిమ బెంగాల్, కేరళ, కర్నాటకల్లో రాజకీయ హింసకు బీజేపీ కార్యకర్తలు బలయ్యారని, ఇప్పుడు ఒడిశాలో కూడా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

మోదీ విధానాలకు ఆమోద ముద్ర

ఎన్నికల ఫలితాలపై అమిత్ షా

త్రిపురలో బీజేపీ గెలుపు, నాగాలాండ్, మేఘాలయలో మెరుగైన ప్రదర్శనను ప్రధాని నరేంద్ర మోదీ విధానాలకు ప్రజామోదంగా బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా అభివర్ణించారు. ఎన్నికల ఫలితాల అనంతరం అమిత్ షా మీడియాతో మాట్లాడుతూ.. ‘ఈ గెలుపు చరిత్రాత్మకం. నాతో పాటు కోట్లాది మంది బీజేపీ కార్యకర్తలకు ఆనందకరమైన రోజు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృషి చేశారు. ఆయన పనితీరు, అభివృద్ధికి ఈశాన్య రాష్ట్రాల ప్రజలు ఆమోద ముద్ర వేశారు’ అని చెప్పారు.

కర్ణాటకలో ‘ఈశాన్య’ ప్రకంపనలు

- షాక్‌కు గురైన కాంగ్రెస్ శ్రేణులు
- కర్ణాటకలో గెలుపు తప్పనిసరి అయిన పరిస్థితి



బెంగళూరు: ఈశాన్య రాష్ట్రాల్లో పరిణామాల ప్రభావం కర్ణాటక రాజకీయాలపై సాధారణంగా ఉండదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. అసలే ఉండదు. కానీ, శనివారం నాటి పరిస్థితి వేరు. కర్ణాటక అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతలు ఉదయం నుంచీ టీవీలకు అతుక్కుపోయారు. త్రిపురలో బీజేపీ ముందంజలో ఉందన్న వార్తలు రాగానే ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి యడ్యూరప్ప సహా నేతల ముఖాల్లో ఆనందం తొణికిసలాడింది. ఢిల్లీలోని బీజేపీ పెద్దల చూపంతా ఇక కర్ణాటకపైనే ఉంటుందనీ, తమకు అధికారం ఖాయమనీ వారికి నమ్మకం కలిగినట్లుంది. అయితే, త్రిపుర, నాగాలాండ్‌లలో తుడిచి పెట్టుకుపోవటం కాంగ్రెస్‌ను షాక్‌కు గురిచేసింది. త్రిపురలో తమ పార్టీ అంతగా ప్రభావం చూపనప్పటికీ బీజేపీ దూకుడును మాణిక్‌సర్కార్ నిలువరిస్తారనీ, అదే మాదిరిగా కర్ణాటకలో పార్టీని తిరిగి అధికారంలో తెస్తామనే ఆశ ఇప్పటిదాకా కాంగ్రెస్ నేతల్లో ఉండింది. కానీ, తాజా ఫలితాలు వారి నమ్మకాన్ని వమ్ము చేశాయి. మేఘాలయలో అతి పెద్ద పార్టీగా అవతరించిన కాంగ్రెస్..గోవా, మణిపూర్‌లో మాదిరి రాజకీయాలతో బీజేపీ అధికారంలోకి వస్తుందేమోనని భయపడుతోంది. దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ నేత ఒకరు విశ్లేషిస్తూ..ఈశాన్య రాష్ట్రాల్లో ఫలితాలను కర్ణాటకతో పోల్చి చూసుకోవటం సరికాదన్నారు. అయితే, ఈశాన్య రాష్ట్రాల ఫలితాల ప్రభావం కర్ణాటకపై ఎందుకు ఉండబోదో చెప్పేందుకు కాంగ్రెస్ నేతలు ఇబ్బందిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఏకైక పెద్ద రాష్ట్రం కర్ణాటకనే. పంజాబ్‌లో అధికారంలో ఉన్నా అక్కడ ఖజానా ఖాళీగా ఉండటంతో ఏమీ చేయలేకపోతోంది. ఈ పరిస్థితుల్లో కర్ణాటకలో విజయం కాంగ్రెస్‌కు కీలకం. ఇక్కడ అధికారం కోల్పోతే జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించే అవకాశం చేజారటం ఖాయం.

బెంగాల్‌లో బీజేపీకి మార్గం సుగమం!

న్యూఢిల్లీ .. త్రిపురలో ఫలితాల ప్రభావం 2019 ఎన్నికల్లో పశ్చిమబెంగాల్, ఒడిశాలపైనా పడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. త్రిపురలో రెండు లోక్‌సభ స్థానాలే ఉన్నప్పటికీ.. 25 ఏళ్ల వామపక్ష కూటమిని కూలదోయటం ఇతర బీజేపీయేతర ఈశాన్య రాష్ట్రాలను ప్రభావితం చేస్తుంది. పశ్చిమబెంగాల్‌లో సీపీఎంకు ఆదరణ తగ్గిపోతుండటంతో.. బీజేపీ ప్రధాన పోటీదారుగా ఎదుగుతోంది. అయితే బెంగాల్ గడ్డపై మమత ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా బీజేపీ ఓటు శాతాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఇన్నాళ్లు ఎదగలేదు. త్రిపురలో భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటం ఇప్పుడు పశ్చిమబెంగాల్, ఒడిశాలపై ప్రభావం చూపనుంది. ఈ రెండు రాష్ట్రాలపై బీజేపీ లుక్–ఈస్ట్ పాలసీతో వ్యూహాలు రచిస్తోంది. ఇంతవరకు ఏ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ నష్టపోతున్న ఓట్లు సీట్లు.. బీజేపీకి అదనపు బలంగా మారుతున్నాయి. ఇది మోదీ–షా ద్వయం అనుసరిస్తున్న వ్యూహం కారణంగానే. అయితే మేఘాలయాలో హంగ్ పరిస్థితులనుంచి తప్పించుకుని ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు అహ్మద్ పటేల్, కమల్‌నాథ్‌ను రాహుల్ రంగంలోకి దించారు.

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్,
సాక్షి దినపత్రిక,
రోడ్ నంబర్-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో 27 ఖాళీలు

హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్)... రూరల్ డెవలప్‌మెంట్‌లోని సెంటర్ ఫర్ జియోఇన్ఫర్మేటిక్స్ అప్లికేషన్ (సీజీఏఆర్‌డీ)లో 27 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. పోస్టు-ఖాళీలు: సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్)/సీనియర్ రీసెర్చ్ అసోసియేట్ (ఎస్ఆర్ఏ)-4; జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్)/ సీనియర్ ప్రాజెక్ట్ సైంటిస్ట్ (ఎస్‌పీఎస్)-6; జూనియర్ ప్రాజెక్ట్ సైంటిస్ట్ (జేపీఎస్)-10; ప్రాజెక్ట్ టెక్నికల్ అసిస్టెంట్ (పీటీఏ)-5; ప్రాజెక్ట్ స్కానింగ్ అసిస్టెంట్ (పీఎస్ఏ)/ ప్రాజెక్ట్ అటెండెంట్ (పీఏ)-2. వేతనం: ఎస్ఆర్ఎఫ్-రూ.45,000, జేఆర్ఎఫ్/ఎస్‌పీఎస్-రూ.35,000; జేపీఎస్-రూ.25,000; పీటీఏ-రూ.20,000; పీఎస్ఏ/పీఏ-రూ.10,000. విద్యార్హతలు, వయసు, ఎంపిక విధానం, దరఖాస్తు విధానం, ముఖ్య తేదీలు తదితర వివరాలను www.nird.org.in ద్వారా తెలుసుకోవచ్చు.

నాలెడ్జ్ Bytes


Everyday Vocabulary

మనం ప్రతిరోజూ ఇంగ్లిష్ వార్తా పత్రికలు చదువుతున్నప్పుడు తరచూ కనిపించే ఇంగ్లిష్ పదాలు, వాటికి అర్థాలు తెలుసుకుందాం..



- EXORBITANT: unreasonbly high, అత్యధిక, (exorbitant price-అత్యధిక ధర)
- CACHE: secret storage space/ hoard (of documents/ammunitions); పత్ర కోశం, చిన్న కొట్టు.
- DELEGATION: representatives (of farmers), ప్రతినిధి బృందం.
- REPLICA: COPY (of statue), నకలు, ప్రతిరూపం.
- EXEMPLARY: worthy of imitation/model: ఆదర్శప్రాయమైన, అనుకరణయోగ్యమైన.
- ABDUCTED: kidnapped (for ransom), అపహరించడం.
- TRESPASS: enter unlawfully, చట్టవిరుద్ధంగా చొరబడటం.
- TRANSGRESSION: violation/overstepping, అతి క్రమణ.
- IMPLICATED: involved (in the robber case); ఇరికించు, చిక్కుల్లో పెట్టు, ఇరుక్కొను.
- PILFERAGE: stealing small amounts (of fund), దొంగతనం, చిల్లర చోరీ.
- SNAG: unseen obstacle; ఊహించని అడ్డంకి, చిన్న నష్టం.
- ELEVENTH HOUR: last minute /latest possible; చివరి క్షణంలో.
- LOGGER HEADS: opposition/deadlock/, గట్టిగా విభేదించడం.
- ILLUSTRIOUS: famed/widely known/glorious, ప్రఖ్యాత, ప్రసిద్ధ, ప్రముఖ.
- MARTIAL VALOUR: courage of warrier/couragious / heroic, సాహస, తెగువ, గుండెధైర్యం.
- REMISSION: absolve/let go for the rest of the sentence in punishment , క్షమాపణ, ఉపశమనం.
- CELESTIAL: related to sky, ఖగోళ సంబంధమైన.
- BULL IN THE CHINA SHOP: careless /destructive in a delicate situation, తీవ్రమైన అజాగ్రత్త, అసందర్భపు ప్రవర్తన.
- ELEPHANT IN THE ROOM: the obvious problem no one wants to discuss like gender bias at work place.
- DIABOLIC: wicked/ evil, రాక్షస, క్రూరమైన.


Quote of the Day



Concentrate all your thoughts upon the work at hand. The sun's rays do not burn until brought to a focus.

-Alexander Graham Bell

రీసెర్చ్ ఫెలోషిప్స్



అత్యున్నత పరిశోధనలకు.. పీఎంఆర్ఎఫ్!

సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాల్లో అత్యున్నత పరిశోధనలు చేసే దిశగా దేశంలోని ప్రతిభావంతులను ఆకర్షించేందుకు ఉద్దేశించిన పథకం... ప్రైమ్ మినిస్టర్స్ రీసెర్చ్ ఫెలోషిప్ (పీఎంఆర్ఎఫ్). దీనిద్వారా 23 ఐఐటీలు/ఐఐఎస్సీ, బెంగళూరులో పీహెచ్‌డీలోకి ప్రవేశం కల్పిస్తారు. మొదటి రెండేళ్లు నెలకు రూ.70 వేలు, మూడో సంవత్సరం నెలకు రూ.75,000, చివరి రెండేళ్లు నెలకు రూ.80 వేల ఫెలోషిప్‌ను కేంద్ర ప్రభుత్వం అందించనుంది. దీంతోపాటు ఎంపికైన ప్రతి ఒక్కరికి ఏడాదికి రూ.2 లక్షల రీసెర్చ్ గ్రాంట్ కూడా లభిస్తుంది. పీఎంఆర్ఎఫ్‌కు తాజాగా దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో పూర్తి వివరాలు..

అర్హులు

- ఐఐఎస్సీ, ఐఐటీలు, ఎన్ఐటీలు, ఐఐఎస్ఈఆర్‌లు, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఐఐఐటీల్లో బీటెక్/ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంటెక్/ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ/సైన్స్ అండ్ టెక్నాలజీలో ఐదేళ్ల అండర్ గ్రాడ్యుయేట్-పోస్ట్ గ్రాడ్యుయేట్ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్స్ పూర్తిచేసిన అభ్యర్థులు, (లేదా) ఫైనలియర్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- కనీసం 8 సీజీపీఏ పొంది ఉండటం తప్పనిసరి. డ్యూయల్ డిగ్రీ బీటెక్+ఎంటెక్ విషయంలో.. సీజీపీఏ వేర్వేరుగా ఇస్తే బీటెక్ సీజీపీఏను పరిగణనలోకి తీసుకుంటారు. డ్యూయల్ డిగ్రీ మొత్తానికి ఒకటే సీజీపీఏ ఇస్తే.. దాన్నే పరిశీలిస్తారు. బ్యాక్‌లాగ్స్ ఉన్న అభ్యర్థులకు అర్హత లేదు.
- గత అయిదేళ్ల కాలంలో సంబంధిత అకడమిక్ కోర్సులు పూర్తిచేసి ఉండాలి. 2014లో లేదా ఆ తర్వాత సంబంధిత అర్హతలు పొందినవారు పీఎంఆర్ఎఫ్ 2018కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.
- జేఈఈ/యూసీఈఈడీ, కేవీపీవై, ఎస్‌సీబీల ద్వారా ఐఐఎస్సీ, ఐఐటీలు, ఐఐఎస్ఈఆర్‌ల్లో నాలుగేళ్ల బీఎస్ లేదా బీఎస్సీ లేదా బీడీఈఎస్ కోర్సులు పూర్తిచేసిన వారూ అర్హులే.

ఎంపిక.. కఠినం

అత్యుత్తమ ప్రతిభావంతులను, నిజమైన ఆసక్తి కలిగిన వారిని ఎంపిక చేసేలా పీఎంఆర్ఎఫ్‌కు ఎంపిక ప్రక్రియ రెండు దశల్లో కఠినంగా ఉంటుంది. ఈ పథకం కింద 18 విభాగాల్లో పీహెచ్‌డీలోకి ప్రవేశం కల్పిస్తారు.

- మొదట అభ్యర్థులు తమకు ఆసక్తి ఉన్న సబ్జెక్టు, ఇన్‌స్టిట్యూట్లకు దరఖాస్తు చేసుకోవాలి. ఒకటి కంటే ఎక్కువ సబ్జెక్టుల ఆప్షన్స్ ఇస్తే ప్రాధాన్య క్రమాన్ని తెలపాలి.
- దరఖాస్తులను పరిశీలించడానికి ప్రతి నోడల్ ఇన్‌స్టిట్యూట్‌లో నిపుణుల బృందం ఉంటుంది. దరఖాస్తులను మొదట స్క్రీనింగ్ చేస్తారు. ఆ తర్వాత సెలక్షన్ కమిటీ ప్రతి దరఖాస్తును పరిశీలిస్తుంది. వీరు దరఖాస్తులను పరిశీలించి రాత పరీక్ష/ఇంటర్వ్యూలకు (ఏదైనా ఒకటి ఉండొచ్చు లేదా రెండూ నిర్వహించే అవకాశముంది) అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- తొలిదశలో ఎంపికైన విద్యార్థులు నోడల్ సంస్థలో జరిగే రాత పరీక్షలు లేదా ఇంటర్వ్యూలకు హాజరవ్వాలి. ఇందులో కనబర్చే ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను పీఎంఆర్ఎఫ్‌కు ఎంపిక చేస్తారు.

ఐదేళ్లకు రూ. 55 లక్షలు

పీఎంఆర్ఎఫ్‌కు ఎంపికైన స్కాలర్‌కు ఐదేళ్లలో మొత్తంమీద రూ.55 లక్షలు అందుతాయి. మొదటి రెండేళ్లు నెలకు రూ.70 వేలు, మూడో ఏడాది నెలకు రూ.75 వేలు; నాలుగు, ఐదు సంవత్సరాల్లో నెలకు రూ.80 వేలు పొందుతారు. వీటితోపాటు రీసెర్చ్ గ్రాంట్ పేరిట ఏటా రూ.2 లక్షలు ఇస్తారు. బీటెక్‌తో నేరుగా పీఎంఆర్ఎఫ్‌కు ఎంపికైతే ఐదేళ్లు, ఇంటిగ్రేటెడ్ కోర్సుల నేపథ్యం ఉన్నవారికైతే నాలుగేళ్లపాటు ఫెలోషిప్ లభిస్తుంది. పీఎంఆర్ఎఫ్‌కు ఎంపికైన విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఐఎస్సీ లేదా దేశంలో ఉన్న 23 ఐఐటీల్లో పరిశోధనలు చేయొచ్చు.

18 విభాగాల్లో ప్రవేశాలు

- పీఎంఆర్ఎఫ్ కింద 18 విభాగాల్లో ప్రవేశాలు కల్పిస్తారు. అవి.. అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ, ఆర్కిటెక్చర్ అండ్ రీజనల్ ప్లానింగ్, బయలాజికల్ సైన్సెస్, బయోమెడికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఇంజనీరింగ్ డిజైన్, సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో ఇంటర్ డిసిప్లినరీ ప్రోగ్రాములు, మెటీరియల్ సైన్స్ అండ్ మెటలర్జికల్ ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్, మైనింగ్-మినరల్-కోల్-ఎనర్జీ సెక్టార్, ఓషియన్ ఇంజనీరింగ్ అండ్ నేవల్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్, టెక్స్‌టైల్ టెక్నాలజీ.
- అభ్యర్థులు తమకు ఆసక్తి ఉన్న పరిశోధన విభాగానికి సంబంధించి ప్రాజెక్టు అబ్‌స్ట్రాక్ట్‌ను పీఎంఆర్ఎఫ్ వెబ్‌సైట్లో సూచించిన విధంగా సమర్పించాలి. టెక్నాలజీ, సైన్స్‌కు సంబంధించి, జాతీయ ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని పరిశోధన అంశాన్ని ఎంపిక చేసుకోవాలి.
- ప్రాజెక్టు ఎంపిక అనంతరం దానికి సంబంధించిన సారాంశాన్ని వెయ్యి పదాల్లో తెలియజేయాలి. ఆసక్తి ఉన్న విభాగం, పరిశోధన నైపుణ్యాలు, అనలిటికల్ స్కిల్స్, సబ్జెక్టు విషయ పరిజ్ఞానం ప్రస్ఫుటమయ్యేలా abstract రూపొందించాలి. అభ్యర్థుల వడపోతలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

విమర్శలు

పీఎంఆర్ఎఫ్ పథకానికి ప్రఖ్యాత సంస్థల్లో విద్యనభ్యసించిన వారినే అర్హులుగా ప్రకటించడం విమర్శలకు దారితీస్తోంది. ఇతర విద్యా సంస్థల్లో పరిశోధనలు చేస్తున్న, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారిలోనూ మెరికల్లాంటి విద్యార్థులు ఉంటారని.. వారిని పీఎంఆర్ఎఫ్‌కు అనుమతించకపోవడం సరికాదని కొందరు అభిప్రాయపడుతున్నారు. పెద్దమొత్తంలో ఫెలోషిప్స్, గ్రాంట్లు కేవలం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న విద్యాసంస్థలకు మాత్రమే వర్తింపజేయడం వల్ల ఇతర కాలేజీల్లో చదువుతున్న ప్రతిభావంతులు నష్టపోయేందుకు ఆస్కారముందంటున్నారు. అదే విధంగా ఐఐఎస్సీ, ఐఐటీల్లో పీహెచ్‌డీకి మాత్రమే పీఎంఆర్ఎఫ్ ఇవ్వడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ముఖ్య తేదీలు

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 31, 2018.
- **ఇంటర్వ్యూ తేదీలు:** 2018, మే 15 నుంచి.
- **ఫలితాల విడుదల:** 2018, జూన్ 1.
- **దరఖాస్తు రుసుం:** రూ.1000
- **వెబ్‌సైట్:** https://pmrf.in

పనితీరు మదింపు

పీఎంఆర్ఎఫ్‌కు ఎంపికైన వారిని రీసెర్చ్ ఫెలోగా పరిగణిస్తారు. వీరికి తాము ఎంపిక చేసుకున్న అంశానికి సంబంధించిన విభాగం.. మొదటే కొన్ని లక్ష్యాలను నిర్దేశిస్తుంది. వీటిని విద్యార్థులు ఎప్పటికప్పుడు చేరుకోవాలి. వార్షిక సమీక్షల్లో పనితీరును మదిస్తారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకున్న స్కాలర్స్‌కు మాత్రమే పీఎంఆర్ఎఫ్‌ను పునరుద్ధరిస్తారు. పీఎంఆర్ఎఫ్ ద్వారా సైన్స్, టెక్నాలజీ తదితర కీలక విభాగాల్లో పరిశోధనలకు వీలుంటుంది. పీహెచ్‌డీ తర్వాత విస్తృత ఉద్యోగావకాశాలు, ప్రఖ్యాత విద్యా సంస్థల్లో బోధన రంగంలో ప్రవేశానికి వీలుంటుంది.


- ప్రొఫెసర్ ఎన్.వి.రమణరావు, డైరెక్టర్, నిట్ వరంగల్.

సాంఘిక రంగం ఉపాధి..

సివిల్స్, గ్రూప్స్ ప్రత్యేకం

జనరల్ ఎస్సే

ఆర్థిక వ్యవస్థలో ఆరోగ్యవంతమైన, ఉత్పాదకతతో కూడిన జనాభా పెంపునకు మానవ మూలధనంపై పెట్టుబడులు అవసరం. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో సాంఘిక అవస్థాపనలైన విద్య, ఆరోగ్యరంగంపై పెట్టుబడులు తక్కువ. పరిమిత వనరులతో భారత ప్రభుత్వం.. విద్య, ఆరోగ్య రంగాల పటిష్టతకు ప్రాధాన్యమిస్తోంది. ప్రపంచంలో నాలెడ్జ్ ఎకానమీల్లో ఒకటిగా నిలవాలంటే విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం ప్రభుత్వానికి ప్రాధాన్య అంశాలుగా ఉండాలి.



తలసరి ఆదాయం-దేశాల వర్గీకరణ

గత దశాబ్ద కాలంగా భారతదేశం.. దిగువ మధ్యతరగతి ఆదాయ దేశాల జాబితాలో ఉంది. అమెరికా కొనుగోలు శక్తి సామ్యం (పీపీపీ) కంటే వాస్తవిక తలసరి స్థూల దేశీయోత్పత్తి 5 శాతం లోపున్న దేశాలు అల్పాదాయ దేశాలు. అమెరికా తలసరి ఆదాయంలో 5 నుంచి 15 శాతం ఉన్న దేశాలను దిగువ మధ్యతరగతి ఆదాయ దేశాలుగా వర్గీకరించారు. అమెరికా తలసరి ఆదాయంలో 15-35 శాతం తలసరి ఆదాయం గల దేశాలను ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశాలుగా ప్రపంచ బ్యాంకు భావిస్తోంది. ఏటా భారత్ తలసరి ఆదాయంలో వృద్ధి 6.5 శాతంగా ఉంటే.. 2020 దశకం మధ్య భాగానికి ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశం హోదాను భారత్ పొందగలదని 2017-18 ఆర్థిక సర్వే వెల్లడించింది.

దిగువ మధ్యతరగతి ఆదాయ దేశం హోదాను భారత్ 2008లో పొందింది. ప్రస్తుతం దేశ తలసరి ఆదాయం కొనుగోలు శక్తిసామ్యం (పీపీపీ) ప్రకారం 6538 డాలర్లు. ఇది అమెరికా తలసరి ఆదాయంలో 12 శాతం మాత్రమే. 1960లో భారత్ తలసరి ఆదాయం (పీపీపీ) 1033 డాలర్లుగా ఉండి, అల్పాదాయ దేశంగా నిలిచింది.

- తీవ్ర పేదరిక నిర్మూలన, సంపద సమాన పంపిణీ లాంటి అంశాల ప్రాధాన్యతను భారత్ గుర్తించాలని ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన ముసాయిదా 'సిస్టమాటిక్ కంట్రీ డయాగ్నోస్టిక్ (ఎస్‌సీడీ)' నివేదికలో అభిప్రాయపడింది. పెరుగుతున్న యువతకు ఉపాధి పెంపొందించాల్సిన ఆవశ్యకతను ప్రపంచ బ్యాంకు వెలిబుచ్చింది. ప్రస్తుతం ఉపాధి కొరతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇదే పరిస్థితి కొనసాగితే డెమోగ్రాఫిక్ డివిడెండ్ వల్ల కలిగే ప్రయోజనాలను భారత్ పొందలేదని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఉత్పాదకత ఆధారిత ఆర్థిక వృద్ధి
- వ్యూహం వల్ల దేశంలో జరిగే వృద్ధి సమ్మిళితం, సుస్థిరంగా ఉండగలదని ప్రపంచ బ్యాంకు అభిప్రాయపడింది.

విద్య, ఆరోగ్య సౌకర్యాల విస్తరణ

పరిమాణాత్మక సూచికలైన నమోదు నిష్పత్తి స్థాయి వంటి వాటితో పాటు భౌతిక అవస్థాపనలైన పాఠశాల భవనాలు, తరగతిగదుల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, ఉపాధ్యాయుల నియామకం తదితరాల్లో భారత్ ప్రగతి సాధించింది. పాఠశాలల్లో ప్రతి తరగతిగదిలో సగటు విద్యార్థుల సంఖ్యలో పెరుగుదల ఏర్పడింది. దేశ వ్యాప్తంగా ఈఎస్ఐ.. 152 ఆస్పత్రులు, 1467 డిస్పెన్సరీలు, 628 బ్రాంచ్ కార్యాలయాలు, 62 ప్రాంతీయ/ఉప ప్రాంతీయ కార్యాలయాలను కలిగి ఉంది.

సారాంశం

- సమ్మిళిత, సుస్థిర వృద్ధి సాధనకు భారత ప్రభుత్వం.. సాంఘిక అవస్థాపనలైన విద్య, ఆరోగ్యం, సాంఘిక భద్రతపై దృష్టిసారించింది. మానవ మూలధనంపై వ్యయాన్ని పెంచడంతో పాటు వివిధ పథకాల అమల్లో వ్యయ సమర్థతను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంది. అసంఘటిత రంగంలో నిమగ్నమైన వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు అనేక శ్రామిక సంస్కరణలు చేపట్టింది. మానవ సామర్థ్యాన్ని పెంపొందించే అభివృద్ధి వ్యూహంలో భాగంగా విద్యలో లింగ అసమానతలను తొలగించడం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనలను లక్ష్యాలుగా నిర్దేశించుకుంది.
- 2047 నాటికి ప్రపంచ వ్యాప్తంగా మధ్యతరగతి ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందాలంటే శాశ్వత, పెరుగుతున్న ఆదాయాలతో కూడిన వేతన ఉపాధి కల్పన అవసరమని ప్రపంచ బ్యాంకు తాజాగా ముసాయిదా 'సిస్టమాటిక్ కంట్రీ డయాగ్నోస్టిక్ (ఎస్‌సీడీ)' నివేదికలో పేర్కొంది. సమాజంలో పెరుగుతున్న అసమానతల నివారణకు ఉత్పాదకతతో కూడిన శాశ్వత ఉపాధి ఆవశ్యకత'ను ప్రపంచ బ్యాంకు గుర్తించింది.
- 2005-12 మధ్యకాలంలో ఏటా పనిచేసే వయోవర్గ జనాభాకు అదనంగా 13 మిలియన్ల మంది చేరుతుండగా, 3 మిలియన్ల కొత్త ఉపాధి సృష్టి జరిగినట్లు ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. ప్రపంచంలో నాలెడ్జ్ ఎకానమీగా భారత్ రూపుదిద్దుకునే క్రమంలో విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం ప్రభుత్వానికి ప్రాధాన్య అంశాలుగా నిలిచాయి. ఉత్పాదకత ఆధారిత ఆర్థికాభివృద్ధి, ఉపాధి పెంపుపై దృష్టిసారించే వృద్ధి వ్యూహం వల్ల భారత్ సాధించే వృద్ధి.. సమ్మిళితం, సుస్థిరంగా ఉండగలదని ప్రపంచ బ్యాంకు పేర్కొంది.

సాంఘిక సేవలు-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం

ఆర్థికాభివృద్ధి నేపథ్యంలో సాంఘిక అవస్థాపనలైన విద్య, ఆరోగ్యంపై ప్రభుత్వ రంగ పెట్టుబడులు ప్రధానమైనవి. 2012-13 నుంచి 2014-15 మధ్యకాలంలో సాంఘిక సేవలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం జీడీపీలో 6 శాతంగానే ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలతో పోల్చితే భారత్‌లో విద్య, ఆరోగ్య రంగాలపై ప్రభుత్వ రంగ పెట్టుబడులు తక్కువ. 2015-16లో సాంఘిక సేవలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి వ్యయం జీడీపీలో 5.8 శాతానికి తగ్గి, 2017-18లో 6.6 శాతానికి పెరిగింది.


- సవరించిన అంచనాల ప్రకారం 2016-17లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం వ్యయం రూ.40.60 లక్షల కోట్లు కాగా, 2017-18 బడ్జెట్ అంచనాల ప్రకారం ఇది రూ.43.96 లక్షల కోట్లుగా ఉంది. ఇదే కాలంలో ఈ మొత్తంలో సాంఘిక సేవలపై వ్యయం రూ.9.84 లక్షల కోట్ల నుంచి రూ.10.94 లక్షల కోట్లకు; విద్యపై వ్యయం రూ.3.95 లక్షల కోట్ల నుంచి రూ.4.41 లక్షల కోట్లకు పెరిగింది. ఆరోగ్యంపై వ్యయం మాత్రం రూ.2.26 లక్షల కోట్ల నుంచి రూ.2.25 లక్షల కోట్లకు తగ్గింది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం వ్యయం 2016-17లో సవరించిన అంచనాల ప్రకారం జీడీపీలో 26.7 శాతం కాగా, 2017-18 బడ్జెట్ అంచనాల ప్రకారం 26.4 శాతానికి తగ్గింది. ఇదే కాలంలో సాంఘిక సేవలపై వ్యయం జీడీపీలో 6.5 శాతం నుంచి 6.6 శాతానికి పెరిగింది. ఇదే కాలంలో సాంఘిక సేవలపై వ్యయంలో భాగంగా విద్యా వ్యయం జీడీపీలో 2.6 శాతం నుంచి 2.7 శాతానికి పెరగ్గా, ఆరోగ్యంపై వ్యయం జీడీపీలో 1.5 శాతం నుంచి 1.4 శాతానికి తగ్గింది.
- 2016-17లో సాంఘిక సేవల వ్యయం 24.2 శాతం కాగా, 2017-18లో 24.9 శాతానికి పెరిగింది. ఇదే కాలంలో విద్యపై వ్యయం 9.7 శాతం నుంచి 10 శాతానికి పెరగ్గా, ఆరోగ్యంపై వ్యయం 5.6 శాతం నుంచి 5.1 శాతానికి తగ్గింది.
- మొత్తం సాంఘిక సేవలపై చేసిన వ్యయంలో విద్యపై చేసిన వ్యయం 2016-17లో 40.2 శాతం కాగా, 2017-18లో 40.3 శాతానికి పెరిగింది. ఇదే సమయంలో ఆరోగ్యంపై చేసిన వ్యయం 22.9 శాతం నుంచి 20.6 శాతానికి తగ్గింది.

శ్రామికశక్తి భాగస్వామ్య రేటు

- శ్రామికశక్తి భాగస్వామ్య రేటులో జెండర్ వ్యత్యాసం భారత్‌లో 50 శాతం పాయింట్ల కంటే ఎక్కువ ఉంది. ఆర్థిక కార్యకలాపాల్లో మహిళా భాగస్వామ్యం తక్కువగా ఉండటం.. ఆర్థిక వ్యవస్థ సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. దీన్ని గమనించిన ప్రభుత్వం అనేక పథకాల ద్వారా ఉత్పాదక ఆర్థిక కార్యకలాపాల్లో మహిళా భాగస్వామ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటోంది. దీంతోపాటు పనిచేస్తున్న మహిళలకు సహాయ సేవలు, మాతృత్వ ప్రయోజనాలకు సంబంధించి చట్టపరమైన రక్షణను కల్పించింది.
- భారత శ్రామిక మార్కెట్‌లో మహిళా శ్రామికులను.. నిర్లక్ష్యానికి గురైన వారిగా గుర్తించొచ్చు. తక్కువ నైపుణ్యతతో కూడిన అసంఘటిత రంగ శ్రామికుల్లో మహిళల సంఖ్య ఎక్కువగా ఉంది. మహిళా శ్రామికులు తక్కువ ఉత్పాదకత, తక్కువ వేతనంతో కూడిన ఆర్థిక కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారు.
- ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా ఆర్థిక కార్యకలాపాల్లో మహిళా భాగస్వామ్యం పెంపునకు చర్యలు తీసుకుంది. ఈ పథకం కింద చేపట్టే ఆర్థిక కార్యకలాపాల్లో మహిళా భాగస్వామ్యాన్ని కనీసం 33 శాతంగా నిర్దేశించారు. 2017-18లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమానికి రూ.48,000 కోట్లు కేటాయించారు. ఇదే ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యక్రమం కింద 4.6 కోట్ల కుటుంబాలకు ఉపాధి లభించింది. మొత్తంగా 177.8 కోట్ల పనిదినాలు కల్పించగా, మహిళల భాగస్వామ్యం 50 శాతానికి పైగా ఉంది.

నిరుద్యోగ నిర్మూలన-ప్రభుత్వ విధానాలు

- భారతదేశంలో ప్రణాళిక ప్రక్రియ ప్రారంభంలో నిరుద్యోగాన్ని ఒక సమస్యగా గుర్తించారు. ఉపాధి కల్పనను అభివృద్ధి ప్రణాళిక లక్ష్యంగా తీసుకున్నారు. చిన్న తరహా పరిశ్రమలను ఉపాధి సామర్థ్య రంగంగా గుర్తించారు.
- ఆరో ప్రణాళికలో ఉపాధి సంబంధిత వేగవంతమైన ఆర్థిక వృద్ధి ఆవశ్యకతను గుర్తించారు. ఏడో ప్రణాళిక అభివృద్ధి వ్యూహంలో ఉత్పాదకతతో కూడిన ఉపాధి కల్పన కేంద్ర బిందువుగా నిలిచింది. ఏడో ప్రణాళికలో స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు.
- అనేక మంది ఆర్థికవేత్తల అభిప్రాయంలో సంస్కరణల కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ ఉపాధి రహిత వృద్ధిని చవిచూసింది. వ్యవసాయ రంగంలో వృద్ధి క్షీణించింది. పేదరిక నిర్మూలనా కార్యక్రమాల ద్వారా గ్రామీణ ఆదాయాల పెంపుపై ప్రభుత్వం దృష్టిసారించింది. పథకాల అమలులో నిర్మాణాత్మక బలహీనతలు కారణంగా లక్ష్య సాధనలో అవి విఫలమయ్యాయి. ఎనిమిదో ప్రణాళిక దాదాపు 6 కోట్ల ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంగా తీసుకున్నప్పటికీ లక్ష్య సాధనలో మాత్రం విఫలమైంది. ఎన్ఎస్ఎస్‌వో అభిప్రాయంలో 2004-05 నుంచి 2009-10 మధ్యకాలంలో 18 మిలియన్లు మాత్రమే ఉపాధి అవకాశాలు లభించాయి.
- 12వ ప్రణాళిక.. తయారీ రంగాన్ని వృద్ధికి ఇంజన్‌గా గుర్తించింది. తద్వారా 2022 నాటికి 100 మిలియన్ల ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావించింది. ఎకనమిక్ సెన్సెస్ ప్రకారం జీడీపీలో వృద్ధి సగటు 1999- 2014 మధ్య కాలంలో 6.6 శాతం కాగా, ఉపాధి వృద్ధి కేవలం 2.7 శాతం మాత్రమే.



డా॥ తమ్మా కోటిరెడ్డి
ప్రొఫెసర్, ఐబీఎస్, హైదరాబాద్

రెజ్లింగ్ ఒలింపిక్స్ చరిత్రలో తొలిసారి 1952లో కషభ దాదాసాహెబ్ జాదవ్ భారత్ తరఫున కాంస్య పతకాన్ని సాధించారు. మహిళా విభాగంలో సాక్షి మలిక్ 2016 ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన మొదటి మహిళ.



ఉమ్ముతో మధుమేహ పరీక్ష

- దయాబెటోమిక్స్ పరిశ్రమను ప్రారంభించిన కేటీఆర్
- ఆధునిక పరిజ్ఞానంతో షుగర్ పరీక్ష పరికరాల తయారీ
- ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామికవాడలో పరిశ్రమ ఏర్పాటు



మనోహరాబాద్(తూప్రాన్): టీఆర్ఎస్ పాలన వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం అయ్యాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామికవాడలో కొత్తగా నిర్మించిన దయాబెటోమిక్స్ పరిశ్రమను శనివారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, టీఐసీసీ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, పారిశ్రామికవేత్త వరప్రసాద్‌రెడ్డి తదితరులతో కలసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం పరిశ్రమలో డయాబెటిక్ పరీక్ష పరికరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. వైద్య పరీక్షల ఖర్చులకు భయపడి గ్రామీణులు ఆస్పత్రులకు వెళ్లడం లేదన్నారు. అలాంటి వారి కోసమే వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్లు రమేశ్, శ్రీనివాస్ బృందం ఏళ్లపాటు శ్రమించి ఆధునిక పరిజ్ఞానంతో డయాబెటిక్ పరికరాన్ని రూపొందించిందని, ఈ పరికరం ద్వారా ఇంటి వద్దనే ఒక డాలర్ ఖర్చుతో.. షుగర్ పరీక్ష చేసుకో వచ్చన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులకు ఈ పరికరం ఓ వరమన్నారు. ప్రపంచంలో ఇప్పటివరకు ఇలాంటి పరికరం లేదని, ఇందుకు డాక్టర్లు అభినందనీయులని కేటీఆర్ కొనియాడారు. శాంతబయోటెక్ సంస్థవ్యవస్థాపకుడు, డయాబెటోమిక్స్ సంస్థ చైర్మన్ వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. 20 సంవత్సరాల కృషి ఫలితమే ఈ డయాబెటోమిక్స్ పరిశ్రమ అని చెప్పారు. తాము రూపొందించిన పరికరంతో రక్త సేకరణ లేకుండా.. ఇంటి వద్దే ఉమ్మితోనే మధుమేహ పరీక్ష చేసుకోవచ్చన్నారు.

కన్నీళ్లతో ఇంటర్ పరీక్షకు..

- గల్ఫ్ నుంచి ఇంటికి చేరిన తండ్రి మృతదేహం
- పుట్టెడు దుఃఖంతో పరీక్షకు హాజరైన కూతురు



డిచ్‌పల్లి: నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ఖిల్లా డిచ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని డిచ్‌పల్లి తండాకు చెందిన రాథోడ్ శ్రీనివాస్ (38) మృతదేహం గల్ఫ్‌లోని సౌదీ అరేబియా నుంచి శనివారం ఉదయం ఇంటికి చేరుకుంది. శ్రీనివాస్ కూతురు మమత ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తోంది. శనివారం ఇంటికి చేరుకున్న తండ్రి మృతదేహాన్ని చూసి ఆమె కన్నీరుమున్నీరయింది. కుటుంబ సభ్యులు, బంధువులు నచ్చజెప్పగా ఉదయం 9 గంటలకు జరిగిన ఇంటర్ పరీక్షకు హాజరైంది. పుట్టెడు దుఃఖాన్ని దిగమింగుకుని పరీక్ష రాసి వెంటనే ఇంటికి చేరుకుంది. అనంతరం ఇంటికి చేరుకుని తండ్రి అంత్యక్రియలకు హాజరైంది.

మావోయిస్టులపై చక్రబంధం!

రాష్ట్రంలో చొరబాటుకు పోలీసుల అడ్డుకట్ట

- నిరంతరం బలగాల పెంపు.. ఆపై డేగకన్ను
- సరిహద్దు మండలాల్లో మరిన్ని ఠాణాల ఏర్పాటుకు నిర్ణయం



సాక్షి, కొత్తగూడెం: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యాన్ని షెల్టర్‌జోన్‌గా చేసుకుని కార్యకలాపాలు సాగిస్తున్న మావోయిస్టుల ఉనికి తెలంగాణలో మాత్రం మూడేళ్లుగా నామమాత్రమే. అయితే మూడు నెలలుగా రాష్ట్రంలో ఉనికి చాటుకునేందుకు కార్యకలాపాలు ముమ్మరం చేశారు. భద్రాచలం, ఏటూరునాగారం ఏజెన్సీ పరిధిలోని గోదావరి పరీవాహక ప్రాంతం ద్వారా రాష్ట్రంలోకి చొచ్చుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో ఇక్కడ వారి కార్యకలాపాలను ఆదిలోనే అడ్డుకునేందుకు పోలీసు యంత్రాంగం పక్కాగా ప్రతివ్యూహాలను అమలు చేస్తోంది. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల పోలీసులతో కలసి సంయుక్తంగా ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. దీనికి ప్రతిగా మావోయిస్టులు సైతం బీజాపూర్, సుక్మా, దంతెవాడ, బస్తర్ జిల్లాల్లో పలు విధ్వంసకర కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. గత డిసెంబర్ నుంచి భద్రాద్రి, భూపాలపల్లి జిల్లాల్లోనూ కార్యకలాపాలు సాగిస్తున్నారు. అయితే ఈ ప్రభావం వచ్చే ఎన్నికలపై పడే ప్రమాదం ఉందని గ్రహించిన పోలీస్ యంత్రాంగం సీరియస్‌గా తీసుకుంది. ఛత్తీస్‌గఢ్ నుంచి రాష్ట్రంలోకి వస్తున్న మావోయిస్టుల చొరబాట్లను నిరోధించేందుకు సీఆర్‌పీఎఫ్, స్పెషల్‌పార్టీ, గ్రేహౌండ్స్ బలగాలతో పెద్దఎత్తున కూంబింగ్ నిర్వహిస్తుంది. మావోయిస్టుల జాడను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం ఉపయోగిస్తున్నారు. మావోయిస్టులపై అడుగడుగునా నిఘా పెట్టి ఎక్కడికక్కడ చెక్ పెట్టేందుకు పోలీసులు వ్యూహాలు రచిస్తున్నారు.

షెల్టర్ జోన్‌గా బీజాపూర్ దండకారణ్యం

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కొందరు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ దండకారణ్యాన్ని షెల్టర్‌జోన్‌గా చేసుకుని తెలంగాణలో కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడికి సమీపంలోని వెంకటాపురం, చర్ల మండలాల్లో ముందుగా ప్రవేశించి తర్వాత ఆ ప్రాంతాల నుంచి గోదావరి దాటి ఇతర జిల్లాల్లోకి చొచ్చుకొచ్చేందుకు వ్యూహరచన చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో గత నవంబర్ 4న భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలం సూరవీడు వద్ద పోస్టర్ అంటించిన మావోయిస్టులు దానికి బాంబులు అటాచ్ చేశారు. అదే మండలంలోని ప్రధాన రహదారిపై మందుపాతర అమర్చగా, పోలీసులు ఈ రెండింటినీ నిర్వీర్యం చేశారు. జనవరి 24న భద్రాద్రి జిల్లా చర్ల మండలం సుబ్బంపేట పంచాయతీ క్రాంతిపురంలో మడివి రమేష్‌ని హత్యచేశారు. జనవరి 26న పినపాక మండలం జానంపేట పంచాయతీ పరిధిలోని ఉమేష్‌చంద్రనగర్ లోని ఇసుక క్వారీ వద్దకు 40 మంది మావోయిస్టులు వచ్చి పొడియం జోగయ్యను హత్యచేశారు. మరొకరిపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. బీజాపూర్ జిల్లాలో ఇటీవల ఇన్‌ఫార్మర్ల నెపంతో ఐదుగురు ఆదివాసీలను హత్య చేశారు. పినపాక మండలం ఉమేష్‌చంద్రనగర్‌లో జోగయ్యను హత్యచేసిన మావోయిస్టులు బీజాపూర్ జిల్లాలో అతని కొడుకును కూడా హతమార్చారు. ఛత్తీస్‌గఢ్‌లో సీఆర్‌పీఎఫ్ బేస్ క్యాంప్‌లపై పలుమార్లు దాడులకు పాల్పడ్డారు. వెంకటాపురం మండలంలో ఫిబ్రవరి 4న బీఎస్ఎన్ఎల్ టవర్ పేల్చివేశారు. ఇలా విస్తృతమవుతున్న వారి కార్యకలాపాలను నియంత్రించేందుకు పోలీసులు ముందుకెళ్తున్నారు.

సరిహద్దు మండలాల్లో ఠాణా ఏర్పాటు!

భూపాలపల్లి, భద్రాద్రి జిల్లాల్లోకి మావోయిస్టులు చొచ్చుకొచ్చే సరిహద్దు మండలాల్లో మరిన్ని పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని పోలీస్ యంత్రాంగం నిర్ణయించినట్లు తెలుస్తోంది. చర్ల మండల కేంద్రం నుంచి భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి 55 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ రెండింటికి మధ్య ఆలుబాకలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. చర్ల మండలంలోని దానవాయిపేట, దుమ్ముగూడెం మండలం పర్ణశాలలో కొత్తగా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు గతంలోనే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

అధికార పార్టీ నేతల్లో దడ

భారీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో మావోయిస్టులు ప్రతీకార చర్యలకు పాల్పడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఆ పార్టీ తెలంగాణ అధికార ప్రతినిధి జగన్ ప్రకటన విడుదల చేయడంతో అధికార పార్టీ నేతల్లో భయం నెలకొంది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించి అన్ని వ్యూహాలు భద్రాచలం కేంద్రంగా అమలు చేయడం, ఇందులో తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులే కీలకపాత్ర పోషించడంతో మావోయిస్టులు టీఆర్ఎస్ నేతలపై దృష్టి సారించే అవకాశం ఉందనే ఆందోళన వారిలో వ్యక్తమవుతోంది. దీంతో నాయకులు పట్టణాలు, నగరాల బాట పడుతున్నారు.

స్థానిక సంస్థలకు కొత్త రిజర్వేషన్లు!

సర్పంచ్‌ల ప్రాంతీయ సమ్మేళనంలో జూపల్లి

వాటి ప్రకారమే పంచాయతీ ఎన్నికలు • త్వరలో కొత్త చట్టం


మాట్లాడుతున్న జూపల్లి

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): స్థానిక సంస్థల్లో ప్రస్తుతం కొనసాగుతున్న రిజర్వేషన్ల స్థానంలో కొత్త రిజర్వేషన్లు అమలు చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కొత్త రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. మహబూబ్‌లో శనివారం జరిగిన సర్పంచ్‌ల ప్రాంతీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే కొత్త పంచాయతీరాజ్ చట్టం అమలులోకి రానుందని వెల్లడించారు. అయితే, పంచాయతీ ఎన్నికలు ప్రత్యేక్షంగా నిర్వహించాలా లేక పరోక్షంగానా అన్నది ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు.

అనేక సమస్యలకు పరిష్కారం

ఎన్నో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని జూపల్లి అన్నారు. 70 ఏళ్లలో పరిష్కారం కాని అనేక సమస్యలను కేసీఆర్ నాయకత్వంలో పరిష్కరిస్తున్నామని తెలిపారు. 24 గంటల విద్యుత్ సరఫరా, మిషన్ భగీరథ, కాకతీయ, టీఎస్ఐపాస్ వంటి అనేక పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నిధులు ఖర్చు చేయడమే సర్పంచ్‌ల విధిగా భావించొద్దని, ప్రజలను సంఘ టితం చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయా లని సూచించారు. గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణలో జరుగుతున్నాయన్నారు. పల్లెలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. 'మన ఊరు–మన ప్రణాళిక'ను తెచ్చామని.. దాని ప్రకారమే రానున్న రోజుల్లో నిధులు విడుదల అవుతాయని తెలిపారు. గ్రామాలకు 14వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా విడుదల చేస్తున్నందున, పంచాయతీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

500 కోట్ల నిధులు విడుదల

14వ ఆర్థిక సంఘం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలకు రూ.500 కోట్ల నిధులు విడుదలయ్యాయని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ నీతూప్రసాద్ వెల్లడించారు. ఇందులో పంచాయతీలు చాలా నిధులను ఖర్చు చేయడం లేదని, ఈనెలలో కూడా ఖర్చు చేయకపోతే నిధులు వెనక్కు పోయే ప్రమాదం ఉందని అన్నారు. భగీరథ పూర్తయితే నీటి సమస్య తీరడంతోపాటు నీటి కోసం నిధులను ఖర్చు చేసే అవసరం ఉండదన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, గువ్వల బాలరాజు, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ మాట్లాడారు. బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న సీఎంకు సర్పంచ్‌లు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ పాల్గొన్నారు.

2019లో తెలంగాణ బీజేపీదే

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్



నకిరేకల్ / నల్లగొండ టూటౌన్ : 'దేశంలో బీజేపీ గాలి వీస్తోంది.. ఇప్పటికే 21 రాష్ట్రాలలో బీజేపీ అధికారంలో ఉంది. తాజాగా త్రిపురలో కూడా విజయకేతనం ఎగరవేసింది. ఇక రాబోయే 2019 ఎన్నికలలో తెలంగాణలో కూడా బీజేపీ విజయదుందుభి మోగించడం ఖాయం'అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో జరిగిన బీజేపీ దళిత అదాలత్ సభలో, అలాగే నల్లగొండ జిల్లాకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ విజయం సాధిస్తుందన్నారు. త్రిపురలో 20 ఏళ్ళుగా అధికారంలో ఉన్న కమ్యూనిస్టులను ఇంటికి పంపించిన ఘనత బీజేపీదేనన్నారు. 2019 ఎన్నికలలో కూడా ఇదే తరహాలో తెలంగాణలో కాషాయజెండా ఎగురబోతుందన్నారు. రాష్ట్రంలో అమరుల త్యాగాలతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యంతరకర పదజాలంతో మాట్లాడడాన్ని ఆయన ఖండించారు. కాగా, నల్లగొండలో నాయకులు ఈశాన్య రాష్ట్రాల్లో పార్టీ విజయంపై సంబరాలు చేసుకున్నారు.

విషపు నీరు తాగి 8 నెమళ్లు మృతి

ఇల్లందకుంట: పొలాల్లో కలిపిన విషపు గుళికల నీరుతాగి ఎనిమిది నెమళ్లు మృత్యువాతపడ్డాయి. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని ఎర్రగుట్ట సమీపంలోగల చింతిరెడ్డి రాజిరెడ్డి, గోండ్ల శంకర్‌లింగం పొలం వద్ద శనివారం వేకువజామున ఏడు నెమళ్లు వచ్చి విషపు గుళికలు చల్లిన నీటిని తాగి అక్కడికక్కడే చనిపోయాయి. మరో నెమలి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా.. సర్పంచ్ పెద్దిస్వరూపకుమార్, ఎంపీటీసీ రామ్ స్వరణ్‌రెడ్డి పశువైద్యాధికారి, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. రెండుగంటలైనా వారు రాకపోవడంతో ఆ నెమలి కూడా చనిపోయింది.

'సోలార్' నిర్మాణానికి సిద్ధం

ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్‌సింగ్ వెల్లడి



జ్యోతినగర్ (రామగుండం): థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులతో సమానంగా సోలార్ ప్రాజెక్టులను నిర్మించాలని నిర్ణయించామని, ఇందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందని ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్‌సింగ్ తెలిపారు. శనివారం ఆయన పెద్దపల్లి జిల్లా జ్యోతినగర్‌లో విలేకరులతో మాట్లాడారు. భారతావనికి ఎన్టీపీసీ సంస్థ వెలుగులు అందించడంలో అగ్రభాగంలో నిలిచిందని.. దేశీయ విద్యుత్ వినియోగంలో 26 శాతం ఎన్టీపీసీ సంస్థనే అందించడం గర్వకారణమని చెప్పారు. 51,383 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు ఫిబ్రవరి 28న రికార్డు స్థాయిలో 907 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసిన ఘనత ఎన్టీపీసీ ఉద్యోగులకు దక్కిందన్నారు. ఉద్యోగులందరూ సమన్వయంతో ముందుకు సాగితే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ స్టేజీ–2 నిర్మాణానికి సంస్థ సిద్ధంగా ఉందని ప్రభుత్వపరంగా పీపీఏ పూర్తికాగానే నిర్మాణపు పనులు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ స్టేజీ–1 మొదటి దశలో నిర్మితమవుతున్న 800 మెగావాట్ల రెండు యూనిట్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు. నిర్దేశిత సమయంలోనే యూనిట్లను విద్యుత్ ఉత్పత్తి దశలోకి తీసుకొచ్చేందుకు సిద్ధంగా పనులు కొనసాగుతున్నాయని వివరించారు.

కొడుకుతో సహా మహిళ ఆత్మహత్య

రైల్లోంచి దూకి అఘాయిత్యం

నవీపేట: తన ఐదు నెలల కొడుకుతో సహా రైలులోంచి ఓ మహిళ దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ఉమ్రి మండల కేంద్రానికి చెందిన హంగిర్గ సునీత (25), భర్త రాజు, కొడుకులు కేశవ్, శివశంభులతో కలసి ఉపాధి నిమిత్తం శనివారం నిజామాబాద్ బయలుదేరారు. పుణే ప్యాసింజర్‌లో వీరు ప్రయాణిస్తున్నారు. భర్త రాజు, పెద్ద కొడుకు కేశవ్‌లు నిద్రిస్తున్న సమయంలో సునీత కొడుకు శివశంభుతో పాటు ఒక్కసారిగా రైలులో నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియదు.

వర్క్ వీసాలకు బదులు విజిట్ వీసాలు

- ఒక్కో వీసాకు రూ.1.40 లక్షలు వసూలు చేసిన ఏజెంట్లు
- పది రోజులపాటు అజర్‌బైజాన్‌లో తిప్పి ఇంటికి పంపించిన వైనం

మోర్తాడ్ (బాల్కొండ): ఉపాధి కోసం విదేశాలకు వెళ్లాలనుకునే వారిని ఏజెంట్లు మోసగిస్తూనే ఉన్నారు. గల్ఫ్ దేశాల్లో వీసాలు, వర్క్ పర్మిట్ల పేరుతో ఇంత కాలం వంచించిన ఏజెంట్లు.. తాజాగా యూరప్ దేశాల్లో ఒకటైన అజర్‌బైజాన్ దేశంలో పని పేరిట నిరుద్యోగులను నిండా ముంచారు. తెలంగాణ జిల్లాలకు చెందిన దాదాపు 60 మంది నిరుద్యోగులను అజర్‌బైజాన్‌కు పంపించిన ఏజెంట్లు పది రోజుల పాటు తిప్పి ఇంటి బాట పట్టించారు. ఒక్కో వీసా కోసం నిరుద్యోగులు రూ.1.40 లక్షల చొప్పున ఏజెంట్లకు చెల్లించారు. అజర్‌బైజాన్‌లో ఉపాధి మెండుగా ఉందని నిరుద్యోగులను నమ్మించిన ఏజెంట్లు ఇప్పుడు చేతులెత్తేయడంతో నిరుద్యోగులు లబోదిబోమంటున్నారు. అజర్‌బైజాన్‌లో విజిట్ వీసాలపై వెళ్లి పని చేయడానికి వీలు లేదు. అక్కడి చట్టాల ప్రకారం ఏదైనా వ్యాపారం చేయాలంటే ఆ దేశ పౌరసత్వం ఉన్న వారికే లైసెన్స్‌లను జారీ చేస్తారు. ఒకవేళ అజర్‌బైజాన్‌లో పని చేయాలంటే కచ్చితంగా వర్క్ వీసాను పొందాల్సి ఉంది. కానీ ఏజెంట్లు వర్క్ వీసా కోసం ప్రయత్నం చేయకుండా తక్కువ ఖర్చుతో విజిట్ వీసాలను జారీ చేస్తూ తమ జేబులను నింపుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం తిమ్మాపూర్‌కు చెందిన తొమ్మిది మంది జనవరి చివరి వారంలో అజర్‌బైజాన్‌కు వెళ్లి అక్కడ పది రోజుల పాటు ఉన్నారు. తిమ్మాపూర్‌కు చెందిన శేఖర్, చిన్నారెడ్డి, కొలిప్యాక శ్రీనివాస్, కొలిప్యాక అక్షయ్, మురళి, సాకలి భూమేష్‌లతో పాటు మరో ముగ్గురు అజర్‌బైజాన్ బాధితులే. వీరితో పాటు భీమ్‌గల్ మండలం చేంగల్, ఏర్గట్ల, జలాల్‌పూర్‌లకు చెందిన ముగ్గురు ఉన్నారు. నిజామాబాద్ పట్టణానికి చెందిన ఐదుగురు, నిర్మల్, ఆదిలాబాద్, జగిత్యాల్ జిల్లాలకు చెందిన యువకులు అజర్‌బైజాన్ వీసాల కోసం ఏజెంట్లకు సొమ్ము చెల్లించారు. తెలంగాణ జిల్లాల నుంచి 60 మంది యువకులు లోకల్ ఏజెంట్ల ద్వారా ముంబైలోని ప్రధాన ఏజెంటుకు రూ.1.40 లక్షల చొప్పున మొత్తం రూ.84 లక్షల వరకు చెల్లించారు. ఇంటికి చేరిన నిరుద్యోగులతో తాము ఒక్కొక్కరికి రూ.40 వేలకు మించి వాపసు చేయలేమని లేదంటే మరో దేశం పంపిస్తామని ఏజెంట్లు నమ్మబలుకుతున్నారు. పది రోజుల పాటు అజర్‌బైజాన్‌కు వెళ్లి వచ్చినందుకు రూ.లక్ష కోల్పోవాల్సి రావడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు.



దుబాయ్ ఓపెన్ రన్నరప్ పేస్ జంట

కెరీర్‌లో 55వ డబుల్స్ టైటిల్ సాధించాలని ఆశించిన భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్‌కు నిరాశ ఎదురైంది. శనివారం ముగిసిన దుబాయ్ ఓపెన్‌లో పేస్–జేమీ సెరెటాని (అమెరికా) జంట రన్నరప్‌గా నిలిచింది. 87 నిమిషాలపాటు జరిగిన ఫైనల్లో పేస్–సెరెటాని ద్వయం 2–6, 6–7 (2/7)తో జీన్ జూలియన్ రోజర్ (నెదర్లాండ్స్)–హొరియా టెకావ్ (రొమేనియా) జోడీ చేతిలో ఓడిపోయింది. 44 ఏళ్ల పేస్‌కిది 97వ డబుల్స్ ఫైనల్ కావడం విశేషం. రన్నరప్‌గా నిలిచిన పేస్ జంటకు 83,360 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 54 లక్షల 38 వేలు)తోపాటు 300 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

పోరాడి ఓడిన భారత్

- రియో ఒలింపిక్స్ చాంపియన్ అర్జెంటీనా చేతిలో 2–3తో ఓటమి
- అజ్లాన్ షా కప్ హాకీ టోర్నీ

ఇఫో(మలేసియా): స్టార్ ఆటగాళ్లు లేకున్నా... సుల్తాన్ అజ్లాన్ షా కప్ హాకీ టోర్నీ తొలి లీగ్ మ్యాచ్‌లో రియో ఒలింపిక్స్ చాంపియన్, ప్రపంచ రెండో ర్యాంకర్ అర్జెంటీనాకు భారత్ గట్టిపోటీ ఇచ్చింది. తుదికంటా పోరాడి ఓడిపోయినా ఆ ఓటమిలో గౌరవం కనిపించింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో సర్దార్ సింగ్ నాయకత్వంలోని టీమిండియా 2–3 గోల్స్ తేడాతో అర్జెంటీనా చేతిలో పరాజయం పాలైంది. స్టార్ డ్రాగ్ ఫ్లికర్ గొంజాలో పిలాట్ (13వ, 24వ, 33వ నిమిషాల్లో) హ్యాట్రిక్ గోల్స్‌తో అర్జెంటీనా విజయంలో కీలకపాత్ర పోషించాడు. భారత్ తరఫున అమిత్ రోహిదాస్ (26వ, 31వ నిమిషాల్లో) రెండు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచాడు. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో నమోదైన ఐదు గోల్స్ కూడా పెనాల్టీ కార్నర్‌ల రూపంలోనే రావడం విశేషం. ఆదివారం జరిగే తదుపరి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది.

తొలి పది నిమిషాల్లో బంతిపై ఆధిపత్యం చలాయించిన భారత్ అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఆ సమయంలో అర్జెంటీనాకు రెండు పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. వాటిలో తొలి షాట్‌ను భారత డిఫెండర్లు అడ్డుకోగా... పిలాట్ కొట్టిన రెండో షాట్‌కు తిరుగులేకుండా పోయింది. దీంతో మ్యాచ్ ప్రారంభమైన 13వ నిమిషంలో అర్జెంటీనా తొలి గోల్ నమోదు చేసి 1–0తో ముందంజ వేసింది. 24వ నిమిషంలో పిలాట్ మరో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచడంతో 2–0తో అధిక్యాన్ని పెంచుకుంది. ఆ తర్వాత రెండు నిమిషాల వ్యవధిలో భారత్‌కు మూడు పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. వాటిలో తొలి రెండు వృథా కాగా... మూడో ప్రయత్నంలో అమిత్ రోహిదాస్ గోల్‌గా మలచడంతో భారత్ 1–2తో ఆధిక్యాన్ని తగ్గించింది. 31వ నిమిషంలో అమిత్ మరో గోల్ చేయడంతో 2–2తో స్కోరు సమమైంది. అనంతరం పిలాట్ మరో గోల్ చేయడంతో అర్జెంటీనా 3–2తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ సమయంలో మ్యాచ్‌కు వర్షం అడ్డుపడటంతో దాదాపు గంట పాటు ఆట నిలిచిపోయింది. తిరిగి ఆట ఆరంభమయ్యాక భారత ఆటగాళ్లు తీవ్రంగా శ్రమించినా స్కోరును సమం చేయలేకపోయారు.



విండీస్‌కు విషమ పరీక్ష



- నేటి నుంచి ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నీ
- ఫైనల్‌కు చేరితేనే మెగా ఈవెంట్‌కు అర్హత
- రేసులో అఫ్గానిస్తాన్, ఐర్లాండ్, జింబాబ్వే

ప్రపంచ క్రికెట్‌ను శాసించింది వెస్టిండీస్. ఇది కరీబియన్ క్రికెట్ గతం... ఘనం. ప్రపంచకప్‌లో ఎదురులేదనిపించింది వెస్టిండీస్. ఇది ఒకప్పటి మాట. కానీ... ఈ మాట ఓ మూటగా అటకెక్కింది. విండీస్ క్రికెట్ అథఃపాతాళానికి పడిపోయింది. అది ఎంతగా అంటే... అప్పట్లో తమకు పోటీరాని జట్లపై సాటిలేని విజయాలు సాధించిన జట్టే... ఇప్పుడు మెగా ఈవెంట్ అర్హత కోసం కూనలతో తలపడాల్సినంత దైన్యంగా తయారైంది. ఇదంతా వెస్టిండీస్ కథైతే... ఇప్పుడు ప్రపంచకప్ క్వాలిఫయింగ్ గురించి తెలుసుకుందాం...



హరారే

ప్రపంచకప్ క్వాలిఫయింగ్ ఆటకు నేటి నుంచి తెరలేవనుంది. ఈ 'రెండు బెర్తుల' (తుది అర్హత 2 జట్లకే) పోటీలకు జింబాబ్వే ఆతిథ్యమిస్తుంది. బరిలో పది జట్లున్నా... 2019 వన్డే ప్రపంచకప్ వేదిక ఇంగ్లండ్‌కు చేరే సత్తా వెస్టిండీస్, అఫ్గానిస్తాన్‌లకే ఉండొచ్చు. ఎటువంటి సంచలనాలు లేకపోతే తుదకు అర్హత సాధించేవి ఆ రెండు జట్లేననే అంచనాలున్నాయి. జాసన్ హోల్డర్ నాయకత్వంలోని విండీస్ జట్టు క్రిస్ గేల్, కార్లోస్ బ్రాత్‌వైట్, ఇవిన్ లూయిస్, మార్లోన్ శామ్యూల్స్‌లాంటి అగ్రశ్రేణి ఆటగాళ్లతో పటిష్టంగా కనిపిస్తోంది. అయితే వార్మప్ మ్యాచ్‌లో అఫ్గానిస్తాన్ చేతిలో విండీస్‌కు అనూహ్య పరాజయం ఎదురైంది. ఈ నేపథ్యంలో విండీస్ తన ప్రత్యర్థి జట్లను తక్కువ అంచనా వేస్తే మాత్రం మొదటికే మోసం వచ్చే అవకాశముంది.

పది జట్లతోనే ప్రపంచకప్...

గతంలో వన్డే ప్రపంచకప్ 12 జట్లతో, 14 జట్లతోనూ జరిగాయి. బోర్ మ్యాచ్‌లు బోలెడు ఉండేవి. దీంతో చప్పగా సాగే ప్రపంచకప్‌కు చరమగీతం పాడుతూ మేటి పది జట్లకే ఈ భాగ్యం కల్పించారు. అయితే తమ అసోసియేట్, అఫీలియేట్ జట్లకు న్యాయం చేయలనుకుంది ఐసీసీ. ఈ ఉద్దేశంతోనే ర్యాంకింగ్స్‌లో టాప్–10లో మొదటి 8 జట్లకే నేరుగా ప్రపంచకప్ ఆడే అవకాశమిచ్చింది. మిగతా రెండు బెర్తుల కోసం క్వాలిఫయింగ్ ఈవెంట్‌ను నిర్వహిస్తోంది. అంటే ర్యాంకింగ్స్‌లో దిగువన ఉన్న జట్లు, ఐసీసీ శాశ్వత సభ్య దేశాలు (విండీస్, జింబాబ్వే, ఐర్లాండ్, అఫ్గాన్)తో పాటు మరో ఆరు అసోసియేట్, అఫీలియేట్ జట్లు ఈ అర్హత పోటీల్లో తలపడతాయి. ఇందులో చివరకు విజేత, రన్నరప్ జట్లు ఇంగ్లండ్ బయల్దేరతాయి.

మిగతా ఆరు జట్ల సంగతేంటి?

ఐసీసీలో అసోసియేట్, అఫీలియేట్ జట్లు ఎన్నో ఉన్నాయి. కానీ ఆరు జట్లే అర్హతకెలా వచ్చాయంటే... నెదర్లాండ్స్, స్కాట్లాండ్, హాంకాంగ్, పపువా న్యూగినియాలు ప్రపంచ క్రికెట్ లీగ్ (డబ్ల్యూసీఎల్) చాంపియన్‌షిప్ ద్వారా (టాప్–4) అర్హత పొందాయి. మిగతా రెండు జట్లు యూఏఈ, నేపాల్ డబ్ల్యూసీఎల్ డివిజన్–2 టోర్నీ ద్వారా క్వాలిఫయింగ్ ఛాన్స్ దక్కించుకున్నాయి.

లైవ్ లేదు... డీఆర్‌ఎస్ లేదు

గతంలో ప్రపంచకప్ అర్హత కోసం క్రికెట్ లీగ్ డివిజన్, చాంపియన్‌షిప్‌లు నిర్వహించారు. కానీ ప్రత్యక్ష ప్రసారం చేయలేదు. అయితే ఈసారి ఐసీసీ బ్రాడ్‌కాస్ట్ చేయాలనుకుంది. స్టార్ నెట్‌వర్క్ వద్ద హక్కులున్నాయి. కానీ స్టార్ చానెళ్లు తమకు గిట్టుబాటు కాదనో లేక ఇతరాత్ర కారణాలేవైనా... ఏవో కొన్ని తప్ప మొత్తం అన్ని మ్యాచ్‌లను ప్రసారం చేయడం లేదు. దీంతో అంపైర్ నిర్ణయ సమీక్ష పద్ధతి (డీఆర్‌ఎస్)కి అవకాశం లేదు. పైగా డీఆర్‌ఎస్ ఆర్థికంగా కూడా భారమే!

అఫ్గాన్, స్కాట్లాండ్‌ల మధ్య తొలి పోరు

పది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. మొత్తం 34 మ్యాచ్‌లు జరుగుతాయి. గ్రూప్ 'ఎ'లో వెస్టిండీస్, ఐర్లాండ్, పపువా న్యూగినియా, యూఏఈ... గ్రూప్ 'బి'లో అఫ్గానిస్తాన్, నేపాల్, హాంకాంగ్, స్కాట్లాండ్, జింబాబ్వే జట్లున్నాయి. ఒక్కో గ్రూపు నుంచి మూడేసి జట్లు సూపర్ సిక్స్‌కు అర్హత సాధిస్తాయి. ఇందులో టాప్–2 జట్లు ఫైనల్ చేరతాయి. అఫ్గాన్, స్కాట్లాండ్ జట్ల మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో క్వాలిఫయింగ్ పోటీలు మొదలవుతాయి.

8 2017 సెప్టెంబర్ 30లోపు ఐసీసీ ర్యాంకుల్లో తొలి 8 స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా అర్హత సాధించాయి.

4 కటాఫ్‌తో అర్హత కోల్పోయిన ఐసీసీ శాశ్వత సభ్య దేశాలు 4 (విండీస్, జింబాబ్వే, ఐర్లాండ్, అఫ్గాన్).

4 మే 2015 నుంచి డిసెంబర్ 2017 వరకు జరిగిన వరల్డ్ లీగ్‌లో టాప్‌-4లో నిలిచిన జట్లు. స్కాట్లాండ్, నెదర్లాండ్స్, హాంకాంగ్, పీఎన్‌జీ.

2 వరల్డ్ క్రికెట్ లీగ్ డివిజన్-2 టోర్నీలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు. యూఏఈ, నేపాల్.

వినోద్, బజరంగ్ 'కంచు'మోత



వినోద్




బజరంగ్

బిష్కెక్ (కిర్గిస్తాన్): ఆసియా సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత రెజ్లర్ల పతకాల వేట కొనసాగుతోంది. శనివారం జరిగిన పురుషుల ఫ్రీస్టయిల్ విభాగంలో భారత రెజ్లర్లు బజరంగ్ పూనియా (60 కేజీలు), వినోద్ కుమార్ ఓంప్రకాశ్ (70 కేజీలు) కాంస్య పతకాలు సాధించారు. కాంస్య పతక బౌట్‌లలో బజరంగ్ 10–4తో యూనిస్ అలీఅక్బర్ (ఇరాన్)పై గెలుపొందగా... వినోద్ ఆతిథ్య దేశానికి చెందిన ఎలామన్ డాగ్‌డుర్‌బెక్‌ను ఓడించాడు. క్వార్టర్ ఫైనల్స్‌లో బజరంగ్ 5–7తో దైచి తకతాని (జపాన్) చేతిలో... వినోద్ 3–6తో నవ్రుజోవ్ (ఉజ్బెకిస్తాన్) చేతిలో ఓడిపోయారు. అయితే తకతాని, నవ్రుజోవ్ ఫైనల్‌కు చేరడంతో బజరంగ్, వినోద్‌లకు కాంస్య పతకాల కోసం నిర్వహించే రెప్‌చేజ్ రౌండ్‌లలో పోటీపడే అవకాశం లభించింది. రెప్‌చేజ్ తొలి రౌండ్‌లో బజరంగ్ 12–2తో అబ్దుల్ (తజికిస్తాన్)పై నెగ్గి కాంస్యం కోసం అలీఅక్బర్‌తో పోటీపడ్డాడు. వినోద్‌కు నేరుగా కాంస్యపతక బౌట్ ఆడే అవకాశం దక్కింది. ఇప్పటివరకు ఈ టోర్నీలో భారత్‌కు ఒక స్వర్ణం, రజతంతో పాటు ఆరు కాంస్యాలు లభించాయి.

ఇండియన్ వెల్స్, మయామి టోర్నీలకు నాదల్ దూరం



ఫ్లోరిడా: తుంటి గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో స్పెయిన్ టెన్నిస్ స్టార్ రాఫెల్ నాదల్ ఇండియన్ వెల్స్, మయామి మాస్టర్స్ సిరీస్ టోర్నీలకు దూరమయ్యాడు. 'గాయం నుంచి ఇంకా కోలుకోలేదు. అందుకే ఇండియన్ వెల్స్, మయామి టోర్నమెంట్‌లకు దూరమవుతున్నాను. క్లే కోర్టు సీజన్ వరకు తిరిగి వచ్చేందుకు ప్రయత్నిస్తా' అని పేర్కొన్నాడు. 31 ఏళ్ల నాదల్ గతంలో మూడు సార్లు (2007, 2009, 2013) ఇండియన్ వెల్స్ టైటిల్స్ గెలుచుకున్నాడు. ఐదు సార్లు (2005, 2008, 2011, 2014, 2017) మయామి ఫైనల్‌కు చేరాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ క్వార్టర్స్‌లో ఓడిన అనంతరం నాదల్ కోర్టులో అడుగు పెట్టలేదు. మరోవైపు ప్రస్తుతం వరల్డ్ నంబర్‌వన్‌గా ఉన్న రోజర్ ఫెడరర్ తన ర్యాంక్‌ను కాపాడుకోవాలంటే ఇండియన్ వెల్స్ టోర్నీలో కనీసం సెమీస్‌కు చేరాల్సి ఉంటుంది. లేదంటే నాదల్ మళ్లీ నంబర్‌వన్ అవుతాడు.



జిమ్నాస్ట్ అరుణకు చెక్ అందజేస్తున్న తెలంగాణ రాష్ట్ర క్రీడల మంత్రి పద్మారావు, తదితరులు

అరుణకు రూ. 20 లక్షల నగదు పురస్కారం

సాక్షి, హైదరాబాద్: అంతర్జాతీయ వేదికపై భారత పతాకాన్ని రెపరెపలాడించిన తెలంగాణ జిమ్నాస్ట్ బుద్దా అరుణ రెడ్డికి శనివారం ఘన సన్మానం జరిగింది. లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి టి. పద్మారావు గౌడ్, శాట్స్ చైర్మన్ ఎ.వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని అరుణతో పాటు ఆమె కోచ్ బ్రిజ్ కిశోర్‌ను సత్కరించారు. ఇటీవలే మెల్‌బోర్న్‌లో జరిగిన ప్రపంచకప్‌లో అరుణ కాంస్య పతకం గెలుచుకుని ఈ ఘనత సాధించిన తొలి భారతీయ జిమ్నాస్ట్‌గా రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 20 లక్షల చెక్‌ను మంత్రి పద్మారావు అరుణకు అందజేశారు. మరోవైపు హైదరాబాద్ జిమ్నాస్టిక్స్ సంఘం అధ్యక్షుడు, సువర్ణ అవనిస్ సిటీ కంపెనీ యజమాని సురేందర్ రూ. 50 లక్షల విలువ చేసే విల్లాను బహుమతిగా ప్రకటించడంతో పాటు సువర్ణ అవనిస్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గానూ నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా కార్యదర్శి బుర్రా వెంకటేశం, శాట్స్ ఎండీ దినకర్ బాబు పాల్గొన్నారు.

విలియమ్సన్ శతకం వృథా

- మూడో వన్డేలో కివీస్ ఓటమి
- 4 పరుగులతో ఇంగ్లండ్ విజయం

వెల్లింగ్టన్: కఠినమైన పిచ్‌పై న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (143 బంతుల్లో 112 నాటౌట్; 6 ఫోర్లు, 2 సిక్సర్లు) అద్భుత సెంచరీ సాధించినా తన జట్టును గెలిపించలేకపోయాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డేలో తుది వరకు పోరాడినా చివరకు కివీస్‌కు ఓటమి తప్పలేదు. శనివారం ఇక్కడి వెస్ట్‌ప్యాక్ స్టేడియంలో హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 4 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 50 ఓవర్లలో 234 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ (48; 3 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్‌గా నిలవగా, బెన్ స్టోక్స్ (39; 2 ఫోర్లు) కీలక పరుగులు సాధించాడు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 71 పరుగులు జోడించారు. ఇష్ సోధికి 3 వికెట్లు దక్కాయి. అనంతరం న్యూజిలాండ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 230 పరుగులు చేయగలిగింది. మున్రో (49; 7 ఫోర్లు), సాన్‌ట్నర్ (41; 3 ఫోర్లు) రాణించారు. ఒక దశలో 80/1 పటిష్టంగా ఉన్న కివీస్...ఇంగ్లండ్ స్పిన్నర్లు మొయిన్ అలీ (3/36), ఆదిల్ రషీద్ (2/34) ధాటికి 23 పరుగుల వ్యవధిలో 5 వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలో విలియమ్సన్, సాన్‌ట్నర్ ఏడో వికెట్‌కు 96 పరుగులు జోడించి జట్టును గెలుపు దిశగా నడిపించారు. అయితే వోక్స్ ఫాలో త్రూలో దురదృష్టవశాత్తూ సాన్‌ట్నర్ రనౌట్ కావడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. వోక్స్ వేసిన చివరి ఓవర్లో విజయానికి 15 పరుగులు అవసరం కాగా... విలియమ్సన్ తొలి నాలుగు బంతుల్లో భారీ సిక్సర్ సహా 10 పరుగులు రాబట్టాడు. ఈ స్థితిలో ఒత్తిడిని అధిగమిస్తూ చక్కగా బౌలింగ్ చేసిన వోక్స్ ఆఖరి రెండు బంతులకు ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా ఇంగ్లండ్ విజయాన్ని ఖాయం చేశాడు. ఐదు వన్డేల ఈ సిరీస్‌లో ప్రస్తుతం ఇంగ్లండ్ 2–1తో ఆధిక్యంలో నిలిచింది. నాలుగో వన్డే బుధవారం డ్యునెడిన్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో 11వ సెంచరీ సాధించిన విలియమ్సన్ వన్డేల్లో 5 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు.



విలియమ్సన్

పాల్గొంది ఐదుగురు... అందరూ డిస్‌క్వాలిఫై!

వరల్డ్ ఇండోర్ అథ్లెటిక్స్‌లో అరుదైన ఘటన



టాప్లిన్

బర్మింగ్‌హామ్: అదో ప్రతిష్టాత్మక ఈవెంట్... గోల్డ్ మెడల్ ఫేవరెట్ సహా స్టార్ అథ్లెట్లందరూ బరిలోకి దిగారు. అయితే హీట్స్‌లోనే వీరంతా అనర్హతకు గురయ్యారు. విశేషం ఏమిటంటే ఐదుగురు అథ్లెట్లు ఈ హీట్స్‌లో పాల్గొనగా వేర్వేరు కారణాలతో వీరందరూ డిస్‌క్వాలిఫై కావడం! వరల్డ్ ఇండోర్ అథ్లెటిక్స్ పురుషుల 400 మీటర్ల విభాగంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గత ఏడాది ఈ విభాగంలో అత్యుత్తమ టైమింగ్ నమోదు చేసిన బ్రలోన్ టాప్లిన్ (గ్రెనడా) కూడా డిస్‌క్వాలిఫయర్స్ జాబితాలో ఉన్నాడు. లైన్ తప్పి పరుగెత్తడంతో బ్రలోన్‌తో పాటు స్టీవెన్ గేల్ (జమైకా), ఆస్టిస్ కార్పిన్‌స్కిస్ (లాత్వియా), అలోంజో రసెస్ (బహమాస్)లపై అనర్హత వేటు పడింది. అంతకు ముందే అబ్దుల్లా హరూన్ (ఖతార్) ఫాల్స్ స్టార్ట్‌తో డిస్‌క్వాలిఫై అయ్యాడు. వీరిలో ఇద్దరు అప్పీల్ చేసినా లాభం లేకపోయింది. ఒక మేజర్ చాంపియన్‌షిప్‌లో హీట్స్‌లో పాల్గొన్న అందరూ అనర్హతకు గురి కావడం చరిత్రలో ఇదే మొదటిసారి అని స్వయంగా అంతర్జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్య (ఐఏఏఎఫ్) ప్రకటించడం విశేషం.

పటిష్ట స్థితిలో ఆసీస్

డర్బన్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా పటిష్ట స్థితిలో నిలిచింది. మూడో రోజు ఆట నిలిచిపోయే సమయానికి ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. బెన్‌క్రాఫ్ట్ (53; 10 ఫోర్లు), స్మిత్ (38; 3 ఫోర్లు), షాన్ మార్ష్ (33; 5 ఫోర్లు) రాణించారు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 189 పరుగులతో కలుపుకొని ప్రస్తుతం ఆసీస్ 402 పరుగుల ఆధిక్యంలో ఉంది. కమిన్స్ (17 బ్యాటింగ్), హజల్‌వుడ్ (4 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. సఫారీ బౌలర్లలో మోర్కెల్, కేశవ్ మహరాజ్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. వెలుతురు లేమి కారణంగా శనివారం 71.4 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది.




ఆంధ్రప్రదేశ్ చెస్ గ్రాండ్‌మాస్టర్, భారత రెండో ర్యాంకర్ పెంటేల హరికృష్ణ ఓ ఇంటివాడయ్యాడు. శనివారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో సెర్బియా చెస్ క్రీడాకారిణి నాడ్జ స్టొయానోవిక్‌తో హరికృష్ణ వివాహం జరిగింది. ఈ వేడుకకు పలువురు రాజకీయ, క్రీడారంగ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర క్రీడల మంత్రి పద్మారావు గౌడ్, క్రీడాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, ఆయన సతీమణి పీవీవీ లక్ష్మి, భారత చెస్ గ్రాండ్‌మాస్టర్లు ద్రోణవల్లి హారిక, విదిత్ సంతోష్ గుజరాతి, లలిత్ బాబులతోపాటు తానియా సచ్‌దేవ్, పద్మిని రౌత్, ఇషా కరవాడే తదితరులు నూతన వధూవరులను అభినందించారు. - సాక్షి, హైదరాబాద్

సాక్షి రౌండప్

నల్లగొండ

ఆదివారం | మార్చి | 4 | 2018

పురాతన కాలంలో మల్ల యుద్ధంగా ప్రసిద్ధి చెందిన ఆటే తదనంతరం రెజ్లింగ్‌గా రూపాంతరం చెందింది.



సెల్ఫీల వీరుడు!



స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు ఈ మధ్య యువత తెగ సెల్ఫీలకు పోజులిచ్చేస్తున్నారు. కాస్త ప్రత్యేకంగా ఉండాలని ఒక్కోసారి ప్రాణాల మీదకు కూడా తెచ్చుకుంటున్నారు. అయితే సెల్ఫీలంటే ప్రాణంగా భావించే వారూ ఈ మధ్య పెరిగిపోతున్నారు. అయితే వారందరినీ వెనక్కు నెట్టేసి ముందువరుసలో నిలుస్తాడు ఈ ఫొటోలోని యువకుడు. బ్రిటన్‌లోని పీటర్స్‌బర్గ్‌కు చెందిన జునైద్ అహ్మద్‌కు సెల్ఫీలంటే మహా........... పిచ్చి. ఎంత పిచ్చి అంటే సెల్ఫీలు దిగే ముందు కనీసం మూడు గంటల పాటు తయారవుతాడట. రోజుకు తక్కువలో తక్కువ 200 సెల్ఫీలు దిగుతాడట. అంతేకాదు వాటిని వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తాడట. తన ఇన్‌స్టాగ్రామ్‌లో అహ్మద్‌కు 50 వేల మంది ఫాలోవర్లు ఉన్నారట. దీంతో వారందరికీ నచ్చేలా ఉండేట్లు గంటల తరబడి అద్దం ముందు నిల్చుని రెడీ అవుతాడట. అంతేకాదు వారానికోసారి ఫేషియల్స్, కంటిబొమ్మలను సరిచేసుకోవడం వంటివి చేస్తాడట. అలాగే ప్లాస్టిక్ సర్జరీలు కూడా చేయించుకున్నాడట. ఉదయం తన ఫొటో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగానే వందల కొద్దీ లైక్‌లు కామెంట్లు వస్తాయని, దీంతో తనకు ఎంతో ఆనందంగా ఉంటుందని చెబుతున్నాడు. తనకు సెల్ఫీ కింగ్ అని కూడా బిరుదు ఇచ్చుకున్నాడు. ఇంతకు మించి సెల్ఫీ అంటే 'పిచ్చి' ఉన్న వ్యక్తి లోకంలో ఉండడేమో!

చేతిలోన చెయ్యేసి చెప్పేయవా!



ఇష్టమైన వ్యక్తి పక్కన నిలబడి చేతిలో చేయ్యేసి అలా నడుచుకుంటూ వెళితే ఆ అనుభూతే వేరు! కాలం కాస్త అక్కడే ఆగిపోతే బాగుండు అని కూడా అనిపిస్తుంటుంది. ఇలా నడవటం వల్ల ఇద్దరి శ్వాస వేగం, గుండె కొట్టుకొనే వేగం సమానంగా ఉంటుంది. అంతేకాదు మెదడులోని తరంగాలు కూడా సమానంగా జరుగుతాయని ఓ అధ్యయనంలో తేలింది. దీనివల్ల బాధగా ఉన్న మనసు తేలికవుతుందని, ఇద్దరి మధ్య ప్రేమ పెరుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యూనివర్సిటీ ఆఫ్ కలొరడో బౌల్డర్, యూనివర్సిటీ ఆఫ్ హైఫా శాస్త్రవేత్తలు ఈ అధ్యయనం చేశారు. ఒకరి మెదడు తరంగాలతో మరొకరి తరంగాలు కలిసిన కొద్దీ బాధ తీవ్రత తగ్గుతూ, దూరమవుతూ ఉంటుందని పేర్కొన్నారు. మానవ స్పర్శకు ఉన్న శక్తి, ప్రాముఖ్యాన్ని తాజా అధ్యయనం వెల్లడిస్తుందని పవేల్ గోల్డ్‌స్టీన్ అనే శాస్త్రవేత్త వివరించారు. చేతిలో చేయి వేసి నడుస్తున్నప్పుడు ఇద్దరి వ్యక్తుల భావావేశాలు అచ్చు అద్దంలో చూసుకున్నట్లు ఉంటాయని చెబుతున్నారు. గోల్డ్‌స్టీన్ బృందం దాదాపు 23 నుంచి 32 ఏళ్ల మధ్య వయసుండే 22 జంటలపై జరిపిన అధ్యయనం ద్వారా ఈ అంచనాకు వచ్చారు.

25న సకల ఉద్యోగుల మహాసభ

సాక్షి, హైదరాబాద్: ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)కు వ్యతిరేకంగా ఈ నెల 25న సరూర్‌నగర్ స్టేడియంలో సకల ఉద్యోగుల మహాసభ జరగనుంది. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న డిమాండ్‌తో తలపెట్టిన ఈ సభను విజయవంతం చేయాలని ఉద్యోగ జేఏసీ కోరింది. సభకు సంబంధించి ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, సభకు హాజరయ్యే వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యుడు వి.శ్రీనివాస్‌గౌడ్ ఉద్యోగ సంఘ నేతలకు సూచించారు.

నేటి నుంచి ఎంసెట్ దరఖాస్తు ప్రక్రియ

సాక్షి, హైదరాబాద్: ఎంసెట్–2018 దరఖాస్తు ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 27న ఎంసెట్ నోటిఫికేషన్ జారీచేసిన ఉన్నత విద్యామండలి, ఫిబ్రవరి 28 నుంచి విద్యార్థులకు అందుబాటులో ఉంచింది. దరఖాస్తు ప్రక్రియ ఏప్రిల్ 4 వరకు కొనసాగుతుంది. ఏప్రిల్ 6 నుంచి 9వరకు దరఖాస్తులో పొరపాట్లు సరిదిద్దుకునేందుకు టీఎస్‌సీహెచ్‌ఈ అవకాశం కల్పించింది. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 11, రూ.వెయ్యి ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24, రూ.10 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వీలుంది. ఏప్రిల్ 20వ తేదీనుంచి మే1 వరకు వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 2 నుంచి మే 7 వరకు ఎంసెట్ పరీక్షలు జరగనున్నాయి.

13న ఇంటర్ పరీక్షలు వాయిదా వేయండి

డిప్యూటీ సీఎంకు విద్యార్థి సంఘాల విజ్ఞప్తి

సాక్షి, హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌లో భాగంగా ఈ నెల 13న తలపెట్టిన రాష్ట్ర బంద్ నేపథ్యంలో ఆ రోజు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు వాయిదా వేయాలని రాష్ట్ర విద్యార్థి సంఘాల ఐక్య వేదిక కోరింది. శనివారం ఈ మేరకు వివిధ విద్యార్థి సంఘాల నేతలు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కలసి వినతిపత్రం అందజేశారు.

'సీతారామ' కొత్త అంచనా 13,384 కోట్లు

సాక్షి, హైదరాబాద్: ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగునీటి అవసరాలను తీర్చే సీతారామ ఎత్తిపోతల పథకం అంచనా వ్యయం భారీగా పెరగనుంది. ప్రాజెక్టు పరిధిలో చేసిన రీ ఇంజనీరింగ్‌కు అనుగుణంగా గతంలో రూ. 7,926 కోట్లుగా ఉన్న వ్యయం రూ. 13,384 కోట్లకు చేరనుంది. ప్రాజెక్టు పరిధిలో ఆయకట్టు విస్తీర్ణాన్ని ఐదు లక్షల ఎకరాల నుంచి 6.7 లక్షల ఎకరాలకు పెంచడంతో అంచనా వ్యయం కూడా మరో రూ. 5,458 కోట్లు పెరిగింది. ప్రాజెక్టు రెండో విడతలో మరో 2.66 లక్షల ఎకరాలకు నీరివ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో దీని అంచనా వ్యయం కనీసం రూ. 5 వేల కోట్ల వరకు మేర పెరిగే అవకాశం ఉంది. అదే జరిగితే ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ. 18 వేల కోట్లకుపైగా చేరే అవకాశం ఉంది.

వ్యయ భారం దృష్ట్యా కార్పొరేషన్...

సీతారామ ఎత్తిపోతలకు ఫేజ్–1లోనే 13,384 కోట్ల నిధులు అవసరం అవుతుండగా ఇప్పటివరకు కేవలం రూ. 220 కోట్ల మేర పనులు మాత్రమే పూర్తయ్యాయి. వచ్చే రెండేళ్లలో కనిష్టంగా రూ. 7 వేల కోట్ల మేర పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ లెక్కన ఏటా ఈ ప్రాజెక్టుకు రూ. 3,500 కోట్ల మేర నిధులు అవసరం కానున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా రూ. 8 వేల కోట్ల మేర రుణాలను తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

పురుషోత్తంరెడ్డిపై మరో కేసు

తక్కువ ధరకు ఫ్లాట్ ఇవ్వాలని బెదిరించారు
ఏసీబీకి ఫిర్యాదు చేసిన నిర్మాణ సంస్థ ఉపాధ్యక్షుడు

సాక్షి, హైదరాబాద్: హెచ్‌ఎండీఏ ప్లానింగ్ విభాగం మాజీ డైరెక్టర్ పురుషోత్తం రెడ్డిపై ఏసీబీ మరో కేసు నమోదు చేసింది. ప్రెస్టీజ్ ఎస్టేట్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఉపాధ్యక్షుడిని అధికారంతో బెదిరించారని, తక్కువ ధరకే ఫ్లాట్ అమ్మాలని ఒత్తిడి చేశారని ఏసీబీకి ఫిర్యాదు అందింది. కొండాపూర్‌లో ఆ సంస్థ నిర్మిస్తున్న ఫ్లాట్స్ ఎస్‌ఎఫ్‌టీ రూ.5,850కి విక్రయిస్తుండగా, తాను హెచ్‌ఎండీఏ డైరెక్టర్‌నని, తన బావమరిది కోసం ఎస్‌ఎఫ్‌టీ రూ.1,500కి అమ్మాలని పురుషోత్తంరెడ్డి బెదిరించారని ఉపాధ్యక్షుడు ఏసీబీకి వాంగ్మూలం ఇచ్చారు. 2016 ఆగస్టులో జరిగిన ఈ వ్యవహారంలో పురుషోత్తంరెడ్డి బెదిరింపులకు తాము లొంగిపోయామని, నిర్మాణ రంగంలో ఉన్న తమకు భవిష్యత్తులో అనుమతుల విషయంలో ఇబ్బంది పెడతారేమోనన్న భయంతో ఎస్‌ఎఫ్‌టీ రూ.2,091కే 3,031 ఎస్‌ఎఫ్‌టీ అమ్మామని తెలిపారు. నిర్ణయించిన ధరకు కాకుండా తక్కువ ధరకు అమ్మడం వల్ల సంస్థ రూ.కోటి నష్టం వాటిల్లినట్టు తెలిపారు. దీంతో పురుషోత్తంరెడ్డిపై అధికార దుర్వినియోగం కింద కేసు నమోదు చేసినట్టు ఏసీబీ డీజీ పూర్ణచందర్‌రావు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పురుషోత్తంరెడ్డి ద్వారా బెదిరింపులకు గురైన వారు, మోసపోయిన వారు తమ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

సిరిధాన్యాలపై డా.ఖాదర్ ప్రసంగం నేడు

సాక్షి, హైదరాబాద్: సిరి (చిరు)ధాన్యాలను ప్రధాన ఆహారంగా తీసుకుంటే ఎటువంటి వ్యాధులనైనా నయం చేయవచ్చని అంటున్నారు మైసూరుకు చెందిన ప్రముఖ వైద్యులు, స్వతంత్ర ఆహార శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్ వలి. ఆయన ఆదివారం తొలిసారి హైదరాబాద్ వస్తున్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఖైరతాబాద్ జంక్షన్‌లోని విశ్వేశ్వరయ్య భవన్ ఆడిటోరియంలో భారతీయ ఇంజనీర్ల సంస్థ నిర్వహించే సభలో ఆయన ప్రసంగిస్తారు. కొర్రలు, అరికెలు వంటి సిరిధాన్యాలను క్రమం తప్పకుండా తినేవారు మధుమేహం, ఊబకాయం, కేన్సర్ వంటి జబ్బులను సైతం జయించవచ్చని ఆయన అంటున్నారు. ఎంతటి రోగగ్రస్తులైనా 6 నెలల నుంచి రెండేళ్లలో పూర్తి ఆరోగ్యవంతులు కావచ్చన్నది కర్ణాటకలో వేలాది మంది రోగుల సాక్షిగా తమ అనుభవంలో తేలిందని ఖాదర్‌వలి చెబుతున్నారు. 'సాక్షి'దినపత్రికలో డాక్టర్ ఖాదర్ కృషిపై అచ్చయిన ప్రత్యేక సంచికను తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల సంఘం ప్రచురించింది. ఈ సంచికను ఆదివారం సభలో ఆవిష్కరించి, సభికులకు ఉచితంగా పంపిణీ చేస్తారు.

బీఎస్‌ఎన్‌ఎల్ మెగా మేళా

సాక్షి, హైదరాబాద్: వినియోగదారుల సౌకర్యార్థం సోమవారం నుంచి మెగా మేళా నిర్వహిస్తున్నట్లు బీఎస్‌ఎన్‌ఎల్ తెలిపింది. ఐదు రోజుల పాటు జరిగే మేళాలో కస్టమర్ సర్వీస్ సెంటర్లు/రిటైల్ అవుట్‌లెట్స్/రోడ్‌షోల్లో ఉచితంగా 3జీ సిమ్‌లు పొందవచ్చని పేర్కొంది. కొత్త కనెక్షన్ తీసుకునే వినియోగదారులకు 351 ఎంబీ ఉచిత డేటాను అందించనుంది. మేళాలో ల్యాండ్‌లైన్, బ్రాడ్ బ్యాండ్, ఎఫ్‌టీటీహెచ్ కనెక్షన్లను ఇవ్వనున్నట్లు వెల్లడించింది. మరిన్ని వివరాలకు 1503 లేదా 1800 1801 503లో సంప్రదించాలని కోరింది.

టీఆర్‌ఎస్ నేతలే టార్గెట్

- దాడులు తప్పవు: మావోయిస్టు పార్టీ ప్రతినిధి జగన్ హెచ్చరిక
- ఎన్‌కౌంటర్‌లో పెద్ద నేతలెవరూ చనిపోలేదు
- ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సీఎంలు బూటకపు ఎన్‌కౌంటర్లకు పాల్పడుతున్నారు
- పార్టీ ద్రోహులు ఇచ్చిన సమాచారంతో పోలీసుల కాల్పులు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లోని అధికార పార్టీ నేతలే టార్గెట్‌గా దాడులు తప్పవని మావోయిస్టు పార్టీ తెలంగాణ కమిటీ అధికార ప్రతినిధి జగన్ హెచ్చరించారు. శుక్రవారం ఉదయం ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌పై శనివారం మధ్యాహ్నం ఆయన ఒక ఆడియో ప్రకటన విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం పుజారీ కాంకేర్‌లో ప్రజలతో మావోయిస్టు పార్టీ సమావేశం నిర్వహించి సేదదీరుతున్న సమయంలో పార్టీ ద్రోహులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఏకపక్షంగా కాల్పులు జరిపారని ఆరోపించారు. పోలీసులు ప్రచారం చేస్తున్నట్లు ఈ ఎన్‌కౌంటర్‌లో హరిభూషణ్, బడే చొక్కారావు, కంకణాల రాజిరెడ్డి చనిపోలేదని తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన 10 మందిలో హన్మకొండ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన జిల్లా కమిటీ సభ్యుడు దాడబోయిన స్వామి అలియాస్ ప్రభాకర్ ఉన్నారన్నారు.



మిగతా వారంతా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, దంతెవాడ జిల్లాలకు చెందిన వారని జగన్ పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు నీళ్లు, భూమిని ధారాదత్తం చేసేందుకే సీఎం కేసీఆర్ బూటకపు ఎన్‌కౌంటర్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇక నుంచి టీఆర్‌ఎస్ నేతలపై మావోయిస్టు పార్టీ దాడులను ముమ్మరం చేస్తుందన్నారు. ఆదివాసీలను, ప్రశ్నించే వారిని నిర్మూలించేందుకు ఛత్తీస్‌గఢ్ సీఎం రమణ్‌సింగ్, తెలంగాణ సీఎం కేసీఆర్ కలిసికట్టుగా దుర్మార్గమైన దాడులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఎన్‌కౌంటర్ తర్వాత చనిపోయింది ఎవరనేది తెలిసినా పోలీసులు... ప్రజల్లో గందరగోళం సృష్టించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీ నిర్మూలనే లక్ష్యంగా దాడులు చేస్తున్నాయని, ప్రజల సహకారంతో వాటిని తిప్పికొడతామని పేర్కొన్నారు.

ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన వారి వివరాలు ..

- దాడబోయిన స్వామి అలియాస్ ప్రభాకర్, డివిజన్ కమిటీ మెంబర్, సీఆర్‌బీ ప్రెస్
- ఐతూ, తిప్పాపురం, దళ సభ్యుడు
- బుద్రి, సింగం, దళసభ్యుడు, సుక్మా, ఛత్తీస్‌గఢ్
- రమే, వీరాపురం, సుక్మా, డాక్టర్ టీమ్, ఏరియా కమిటీ మెంబర్
- మల్లేశ్, ఇంద్రావతీ, ఛత్తీస్‌గఢ్, సీఆర్‌సీ ఏ సెక్షన్ కమాండర్
- కమల, వెస్ట్ బస్తర్, దళ సభ్యురాలు
- కోసి, రంగాయిగూడెం, సీఆర్‌సీ దళ సభ్యురాలు
- సుక్కి, గంగ్లూర్, దళ సభ్యురాలు
- రత్న, బీజాపూర్, దళ సభ్యురాలు
- సోంబి, దళ సభ్యురాలు



మృతదేహాల కోసం ఎదురు చూస్తున్న కుటుంబసభ్యులు



ఏరియా ఆస్పత్రి వద్ద పోలీసుల బందోబస్తు

వారక్కడ లేరు!

సేఫ్‌జోన్‌లోనే మావోయిస్టు అగ్రనేతలు

- ఎన్‌కౌంటర్‌లో మరణించారనేది ప్రచారమే
- మృతుల్లో తెలంగాణ వారు ఒక్కరే
- మరణించినవారిలో ఎక్కువ మంది ఆదివాసీలే
- దాంతో వ్యతిరేకత రాకుండా పోలీసు శాఖ యత్నం
- శనివారం భద్రాచలం చేరిన మృతదేహాలు
- ఆ వెంటనే కోడిపుంజుల గుట్ట వద్ద ఎదురుకాల్పులంటూ లీక్
- అదేమీ లేదని అనంతరం నిర్ధారణ
- పోస్టుమార్టం సందర్భంగా ఉద్రిక్తత

సాక్షి ప్రతినిధి, వరంగల్, భద్రాచలం:

తడపలగుట్ట ఎన్‌కౌంటర్ మృతుల్లో మావోయిస్టు అగ్రనేతలెవరూ లేరని మావోయిస్టు పార్టీ ప్రకటించింది. దీంతో ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి హరిభూషణ్ అలియాస్ యాప నారాయణ, ఆయన భార్య సమ్మక్క, కేకేడబ్ల్యూ కమిటీ కార్యదర్శి దామోదర్ అలియాస్ బడే చొక్కారావు, ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి గోపన్న ఆలియాస్ కొయ్యాడ సాంబయ్యలు మృతి చెందారంటూ జరిగినదంతా ప్రచారమేనని స్పష్టమైంది. ఎన్‌కౌంటర్ స్థలంలో ఏకే 47 తుపాకీ లభించడంతో అగ్రనేతలెవరో చనిపోయి ఉంటారని భావించారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు కూడా పోలీసు శాఖ నుంచి స్పష్టమైన సమాచారమేదీ రాలేదు. దాంతో మావోయిస్టు అగ్రనేతల కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాల్లో ఆందోళన వ్యక్తమైంది. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన వారి వివరాలను శనివారం మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ ప్రకటన విడుదల చేశారు.

దండకారణ్యంలోనే నేతలు..

కొంతకాలంగా తెలంగాణలో పార్టీని బలోపేతం చేసేందుకు మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే గోదావరి తీరంలో రాకపోకలు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే ఖమ్మం జిల్లా డివిజన్ కమిటీ సభ్యుడు దడబోయిన స్వామి అలియాస్ ప్రభాకర్ నేతృత్వంలో తెలంగాణ సరిహద్దుల్లో కేడర్ రిక్రూట్‌మెంట్ ప్రయత్నాలు జరుగుతున్నాయి. తెలంగాణ కమిటీ, కేకేడబ్ల్యూ కమిటీలతో పాటు ఇతర కమిటీలకు చెందిన ముఖ్యనేతలందరూ దండకారణ్యంలోనే ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆకురాల్చే కాలం కావడంతో అగ్రనేతలంతా దండకారణ్యంలో సేఫ్‌జోన్‌గా భావించే కాంకేడ్, నారాయణ్ పూర్, దర్భ ప్రాంతాల్లో విస్తరించి ఉండే మాడ్ ఏరియాలో ఉన్నట్లు సమాచారం. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన దడబోయిన సాంబయ్య 2001లో అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యుడిగా, సెంట్రల్ రీజనల్ బ్యూరోతో పాటు మావోయిస్టు పత్రిక క్రాంతి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

తడపలగుట్ట.. తడబాట్లెన్నో..!

తడపల గుట్ట వద్ద శుక్రవారం నాటి ఎన్‌కౌంటర్ నుంచి శనివారం మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం వరకు ఎన్నో ఘటనలు జరిగాయి, మరెన్నో రకాలుగా ప్రచారం జరిగింది. శుక్రవారం తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్, మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి హరిభూషణ్ మృతిచెందాడంటూ బ్రేకింగ్ న్యూస్‌లు.. ఆ వెంటనే మృతదేహాలను తరలిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో ప్రత్యక్షం.. కొంతసేపటికే మృతుల్లో మావోయిస్టులు బడే చొక్కారావు, కంకణాల రాజిరెడ్డి, గోపన్న ఉన్నారంటూ ప్రచారం.. శనివారం ఉదయం వరకు ఎన్నో ఊహాగానాలు కొనసాగాయి. ఇంత జరుగుతున్నా పోలీసు శాఖ నుంచి వివరణగానీ, స్పష్టతగానీ రాలేదు. చివరికి మావోయిస్టు పార్టీయే మృతుల వివరాలతో ప్రకటన విడుదల చేసింది.

కలవరం రేపుతున్న 'ఇన్‌సాస్'రైఫిళ్లు

మహదేవపూర్: అత్యాధునిక 'ఇన్‌సాస్' రైఫిళ్లను మావోయిస్టులు వినియోగిస్తుండటం పోలీసుల్లో కలవరం రేపుతోంది. శుక్రవారం తడపలగుట్టల్లో జరిగిన ఎన్‌కౌంటర్ స్థలంలో ఒక ఏకే 47తో పాటు ఐదు ఇన్‌సాస్ రైఫిళ్లు, ఎస్‌ఎల్ ఆర్, రెండు సింగిల్ బ్యారెల్ రైఫిళ్లు, పాయింట్ 303 రైఫిల్, మూడు క్లైమోర్ మైన్లు, ఆరు రాకెట్ బాంబులు లభించాయి. కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని 'ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ'ఉత్పత్తి చేస్తున్న ఇన్‌సాస్ రైఫిళ్లు సైనిక బలగాలు వినియోగిస్తుంటాయి. అవి మావోయిస్టుల వద్ద లభించడంపై పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేపాల్‌లో అధికారంలో ఉన్న మావోయిస్టు ప్రభుత్వం ఆ ఆయుధాలను సరఫరా చేస్తోందనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

పోస్టుమార్టం సందర్భంగా ఉద్రిక్తత

తడపలగుట్ట ఎన్‌కౌంటర్ మృతదేహాలను శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఉదయం 10 గంటల సమయంలో పోస్టుమార్టం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి పరిసరాల్లో భారీ స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. మావోయిస్టుల కుటుంబ సభ్యులు, పౌరహక్కుల సంఘాల నేతలు ఆస్పత్రిలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. మీడియా ప్రతినిధులను కూడా దూరంగా పంపించారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. భద్రాచలం మేజిస్ట్రేట్, ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ రాజేంద్రకుమార్, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు తహసీల్దార్లు పీవీ రామకృష్ణ, ఎలిజబెత్, సురేశ్, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో పోస్టుమార్టం జరిగింది. మృతుల్లో తెలంగాణకు చెందిన వారు ఒకరు ఉండగా.. మిగతా వారంతా ఛత్తీస్ గఢ్‌కు చెందిన వారని భద్రాద్రి జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్‌ఝా వెల్లడించారు. కాగా.. ఎన్‌కౌంటర్‌లో మరణించిన కానిస్టేబుల్ సుశీల్‌కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం స్వస్థలానికి పంపించారు.

వ్యతిరేకత రాకుండా పోలీసుల వ్యూహం!

తడపలగుట్టల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పోలీసుల ప్రణాళిక బెడిసికొట్టడంతోనే.. అగ్రనేతలు ఉన్నారంటూ లీకులు ఇచ్చి గందరగోళంలోకి నెట్టేశారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల గోదావరి తీరం వెంబడి జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో.. అటు తెలంగాణ సరిహద్దుగా ఉన్న ఛత్తీస్‌గఢ్ గ్రామాల్లోనూ మావోయిస్టుల కదలికలు పెరిగాయి. దీంతో నిఘా పెంచిన పోలీసులు.. సరిహద్దుల్లో అగ్రనేతలు మకాం వేసినట్లు సమాచారం అందుకున్నారు. నాలుగు గ్రేహౌండ్స్ దళాలతో గాలింపు చేపట్టారు. తడపలగుట్ట వద్ద మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్ జరిగింది. పది మంది మరణించగా.. అందులో ఏడుగురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. వారంతా ఆదివాసీలే కావడంతో ప్రజాసంఘాలు, జనం నుంచి వ్యతిరేకత తగ్గించుకునేందుకు పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించారని.. ప్రజల దృష్టి మళ్లించేందుకు అగ్రనేతల పేర్లను ప్రచారంలోకి తీసుకొచ్చారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మరోసారి కాల్పులంటూ ప్రచారం

శనివారం ఉదయం ఎనిమిది గంటలకే మావోయిస్టుల మృతదేహాలు భద్రాచలం ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నాయి. పది గంటల తర్వాత పోస్టుమార్టం ప్రక్రియ మొదలైంది. అదే సమయంలో కోడిపుంజులగుట్ట వద్ద మావోయిస్టులు, పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు జరుగుతున్నాయంటూ మరోసారి లీకులు అందాయి. దాంతో అందరి దృష్టీ అటువైపు మళ్లింది. కానీ కొద్దిసేపటికే అదేమీ లేదని వెల్లడి కావడం గమనార్హం.

ఫోరెన్సిక్ నిపుణుడి అసంతృప్తి?

మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం చేసే క్రమంలో వరంగల్ నుంచి ఫోరెన్సిక్ నిపుణుడు వచ్చారు. మార్చురీలో నిబంధనలకు అనుగుణంగా వసతుల్లేవని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో ఓ ఐపీఎస్ అధికారి జోక్యం చేసుకుని.. 'పైపైన పోస్టుమార్టం పూర్తిచేసి నివేదిక ఇవ్వండి' అన్నట్లు సమాచారం. దానికి అంగీకరించని ఫోరెన్సిక్ నిపుణుడు.. హైకోర్టు న్యాయమూర్తిని ఫోన్‌లో సంప్రదించారని, వారు సుప్రీంకోర్టు న్యాయవాదికి ఫోన్ చేశారని.. ఈ క్రమంలో పోలీసులు కొంత వెనక్కి తగ్గారని తెలిసింది. చివరికి స్థానిక ఆస్పత్రికి చెందిన ఓ వైద్యుడు కలుగజేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగిందని సమాచారం.

బీదర్‌లో సుశీల్‌కుమార్ అంత్యక్రియలు



సుశీల్‌కుమార్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు. చిత్రంలో డీజీపీ మహేందర్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్/న్యాల్‌కల్(జహీరాబాద్): తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ బి.సుశీల్‌కుమార్ (33) అంత్యక్రియలు శనివారం బీదర్‌లో నిర్వహించారు. భద్రాద్రి నుంచి ఆయన మృతదేహాన్ని శనివారం ప్రత్యేక వాహనంలో బీదర్‌కు తీసుకొచ్చారు. సుశీల్ మృతదేహం ఇంటికి రాగానే కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. అక్కడి నయాకమాన్, అఫ్జల్‌గంజ్ మీదుగా మంగల్‌పేట్‌లోని మెథడిస్టు చర్చి వరకు అంతిమయాత్ర కొనసాగింది. అనంతరం మంగల్‌పేట్‌లోని శ్మశానవాటికలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి కర్ణాటకలోని బీదర్‌లో ఉన్న సుశీల్‌కుమార్ ఇంటికి వెళ్లి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. అంత్యక్రియలకు నిఘా విభాగం అధిపతి నవీన్‌చంద్, సంగారెడ్డి ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, బీదర్ కలెక్టర్ మహాదేవ్, ఎస్పీ దేవరాజ్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792